

గ్రంథకర్త:

బి. మాధవరావు

పీ ఠి క.

సుధీవతంసులారా !

పండ్రెండు వత్సరముల క్రిందట కేవలకల్పితమగు ‘శారదా’యను మహారాష్ట్ర నాటకమును కన్నడభాషలో వ్రాసితిని. అందులో అనేకలోపములు నాకు కన్పట్టెను. అందుచే నవీనపాత్రలను చేర్చి కథాసంవిధానమును ప్రకృతకాలమునకు తగినట్లు మార్చి నూతనపద్ధతి నవలంబించి తెనుఁగుభాషయం దీ సుందరీవిజయ మను నాటకమును వ్రాసితిని. ఇది వృద్ధవివాహఖండనము నాచే ప్రప్రథమమున వ్రాయబడెను. అప్పటి కాలములో పురాణ, చారిత్రనాటకములకే మిక్కిలి ఆదరముండెను గాని సంఘసంస్కారనాటకములకు నుండ లేదు. కావున దీనిని ముద్రింపనైతిని. ‘నవనాగరిక యువతీప్రహసన’ మను నొక చిన్నినాటకము వ్రాసి ముద్రించితిని. దీనిని చదివినవారల ప్రోత్సాహమె నన్ను ఈ సుందరీవిజయమును ముద్రించునట్లు చేసెను. ఇందులో పునర్వివాహము చేసికోఁదలంచిన వృద్ధుల అవివేకమును, ద్రవ్యాపేక్షచే బిడ్డల గొంతు గోయు తండ్రులసాహసమును, సామ్ములకు లోఁబడు తల్లుల చంచలత్వమును, ద్రవ్యాశచే నీచకార్యములను చేయు మధ్యవర్తుల మోసమును, సంఘసంస్కారణలయం దాశక్తి కలిగి మేలుచేయ నెంచినవార్లకు కలిగిన కష్టములకును, అట్టిబలవంతమునకు లోఁబడక పట్టినపట్టు సాధింప నెంచిన బాలికల ధైర్యమును, మేలుచేయ నెంచిన మిత్రుల స్వభావమును బాగుగ విశదీకరింపఁబడినవి. చదువరులు దీనియందుఁ గల గుణదోషములు పరిశీలించి గుణములు గ్రహించి, దోషములు నాకు తెలిపిన, వందనము లొసఁగి రెండవ కూర్పులో సరిచేసెదను. నాటకరచనాపరిపాటియందును ముద్రించుటయందును నాకు సహాయము చేసిన బ్రహ్మశ్రీ, రావుబహద్దరు హనుమంత గౌడుగారికిని, పండిత సుబ్రహ్మణ్యశాస్త్రులవారికిని, వాకిలాల రామస్వామిశాస్త్రులు అండు సన్ వారికిని కృతజ్ఞతాపూర్వకముగ వందనము లాచరించువాఁడను.

శ్రీ వేణుగోపాలస్వామి ఛత్రం,
మడకశిర. 8-1-20.

ఇట్లు : బుధజనవిధేయుఁడు,
బా. మాధవరావు.

In Memory of Late G. Sanjeeva Rao Pleader, Presented by Nephews

ఉపోద్ఘాతము.

కోవిదశిరోభూషణులారా!

పరమయశశ్శ్రీయస్సాధనమగు కావ్యజాలమున నాటక మత్యంతసరసప్రౌఢపదము నధిష్ఠించియుండుట "కావ్యేషు నాటకం రమ్యం" అను నార్యోక్తియే చూపట్టుచున్నది గదా! తాదృశ సహృదయ హృదయాహ్లాదకరములగు దృశ్యనాటకరాజములు దేవభాషయందు మాత్రము అతివిరళముగ కన్పట్టుచున్నవి. కాని ప్రకృతవర్ణనీయమగు నాంధ్రమున 19-వ శతాబ్దమునకును కన్పట్టకున్నవి. నాటకలక్షణలక్షితములు గాక విష్కంభ పంచాభిసంధ్యాదిమాననీయ నియమముల నతిక్రమించిన యక్షగానములనబరగు వీథినాటకముల మాత్రము శ్రీనాథుడు రచించెననియు, తద్రూపకంబుల కవిపండితాగ్రేసరులే యభినయించుచుండిరనియు, నిగ్రంథమూలమగు కేవలవచనపరంపరాగతమగు కింవదంతి గలదు. అయినను తాదృశరూపకములు భరతశాస్త్రలక్ష్యములై కోవిదులమానసముల కెక్కుచుండెనే కాని, దృశ్యప్రబంధఖేలనముఖ్యకారణమగు నీతిని బోధించి వానిని గాంచియుండెనా యని సందేహ మమందముగ నావిర్భవింపక మానదు.

పిదప నాంధ్రయోషామణికి సముచితనాటకభూషణములు లేవను కొరంతను నిరంతరము మాన్పబూని యెందరెందరో విబుధకవిపురందరులు, నిరుపమాన నాటకరాజంబుల రచియించి దిగంతసత్కీర్తికాంతులైరి. తన్మూలమున నాంధ్రభాషామణి అనూననాటకభూషణాలంకృతయై నానాట వాసిగాంచుచుండెను. కాని, అట్టి నాటకములు సైతము జనసామాన్యమునకు ననుపమాననీతివివేకముల, వృద్ధిచేయక కేవల శృంగారరసమాత్రప్రధానములై తాత్కాలికజనితానందమును మాత్రము విబుధమండలి కొసంగుచుండెను.

ఇయ్యదియును మఱియు ప్రవచనీయన్యూనతగా గన్పట్టుచుండినంతన, నాంగ్లేయ భాషాపరిశీలనసంజనితవిజ్ఞానసంపన్నులగు, కొందఱు కవిసార్వభౌములు, నాంగ్ల భాషయందువలె నాటకములయందు తత్తత్కాల, తత్తత్ప్రదేశభేదముల ననుసరించి, అంక, రంగాది విభాగములఁ గల్పించి యనేకనవీనఫక్కికానాటకముల రచియింప సమకట్టిరి. మఱియు ననేక నీతిప్రాపంచికానుభవ, స్వాభావికరసోత్పన్నభాగములచే సర్వజనీనమగు నుపకారముచేసి సోద్యమమును సార్థకపరచుకొనిరి

అప్పటికిని ప్రాపంచికానుభవము జనసామాన్యమునకు బోధించి, వానివలన ననేక కార్యాకార్యవిబోధము గలిగించు నాటకములు, నాంగ్లభాషయందు కవికుల

తిలకుఁడని వన్నెగాంచిన షేక్స్పియరుచే ప్రకాశింపఁబడుచుండినట్లు, "దేశభాషల యందుఁ దెలుఁగు లెస్స" యను కీర్తిని సంపాదించిన యాంధ్రభాషయందును ప్రకాశింప చేయుటకయి యనేక భాషాప్రవర్తకులు నడుకట్టి కొంతవఱకు కృతకృత్యులైరి.

ఇప్పటికిని పౌరాణికకథలను, నాటకరూపముగ మార్చుట సర్వజన సమ్మోద దాయక మను సంపూర్ణవిశ్వాసము. మన విద్వత్కదంబమునకేమి పామరకదంబమునకేమి కలిగి యుండె ననుట తెల్లంబెగదా! అనేక కవిసార్వభౌము లీ మార్గముననే అవలంబించిరి. ఇం దైహికాముష్మికఫలము కలదని ఘంటాఘోషముగ వక్కాణింతుము కాని, యుగాంతరమున నుండు దైవాంశసంభూత, సుశ్లోకచారిత్రములు, దైవావతారచారిత్రములే నీతిబోధకములుగనున్న, కతిపయ కాలచారిత్రవిరాజిత, మహాపురుషుల శౌర్యౌదార్య, సత్యసాహస, ధర్మప్రజాపాలన, దేశాభివర్ధనాది, సమస్తసద్గుణ సముదయము, దృశ్యప్రబంధములచే జనులకు నభినయించి ప్రదర్శించిన నెంతయో, నాహ్లాదము జనింపక మానదనుట యొకయబ్బురము కాదుగదా.

అందు అంశములకయియే నవనాగరిక కవిపండితమండలి దేశచారిత్రముల నాటకరూపముగ రచియించి దేశోన్నతిసంస్తుతి నార్జించిరి.

అటుపిమ్మట, ప్రకృతకాలాచారసంస్కారి మత్యావశ్యకమై, పూర్వాచారానులు, ననంతానర్థదాయకములైనందున, సంఘసంస్కారము ముఖ్యముగ నాదరింపబడు కాలము చనుదెంచెను.

తాదృశమహాప్రయత్నమున ననేక సుధీవతంసులు శ్రమపడుచుండ, నా మిత్రుడు నన యథాశక్తి, సంఘదురాచారనేతచ్ఛేదన, పూర్వసంఘసంస్కారముల నాచరించు కుతూహలముచే నీ రూపకమున వ్రాసియున్నాఁడు.

ఇతడు ఆంధ్రకర్ణాటకదేశములం దంతట ప్రసిద్ధిగాంచిన సరసవినోదినీసభ జనరల్ మేనేజరు పదవిని నధిష్ఠించి తనకున్న యనుపమానకళానైపుణ్యముతో, హాస్యరస ప్రధానపాత్రల నభినయించి, చెన్నరాజధానీపురనివాసులచే సువర్ణపతకాది మన్ననల బొందినవాడు. తా నిదివరలో వ్రాసిన "నవనాగరికయువతీ" ప్రహసనమును జదివినవారు ఇతనికున్న పాత్రపోషణనైపుణ్యాది నాటకరచనాచమత్కృతిని నెఱుఁగఁగలరు. ఇట్టిరూపకప్రదర్శనములెగదా సంఘసంస్కారణము చేయ నుద్యమించిన భారతీయతరుణులకు సహాయకారిగా నుండును. ఇట్టి నాటకములు ప్రదర్శించిన దేశసేవయు, భాషాసేవయు నిక్కము గాఁగలదని దృఢముగా నమ్మియుండు.

బుధజనవిధేయుఁడు,

రావుబహద్దూరు సి. హెచ్. గం.

నాటకమున వచ్చు పాత్రలు

పురుషులు.

1. అప్పాజీరావు, శ్రీమంతుడు, మైసూరులో నుండు వృద్ధధనికుడు, విధురుడు.
   Act I Sc. 1,2, Act. III Sc. 1,3, Act IV. Sc. 2, Act V Sc. 2,6, Act VI Sc. 2, Act VII Sc. 4. (9)
2. కామేశ్వరదీక్షితుడు, తంజావూరులోని బ్రాహ్మణుడు.
   Act I Sc. 2,5, Act II Sc. 3, Act III Sc. 1,3, Act IV Sc. 2, Act V Sc 2,6, Act VI Sc. 3. (9)
3. ఆనందభట్టు, సుందరితండ్రి, తంజావూరులోని కృపణుడు.
   Act II Sc. 1,3, Act IV Sc. 3, Act V Sc. 6, Act VI Sc. 1, Act VII Sc. 3,4. (7)
4. వామనుడు, బ్రహ్మచారి, విద్యార్థి.
   Act I Sc. 2,3,5, Act III Sc. 2,3, Act V Sc. 3,6,7, Act VII Sc. 1,3,4, (11)
5. బాలశాస్త్రి, బ్రాహ్మణుడు దీక్షితుని మిత్రుడు.
   Act II Sc. 3, Act III Sc. 3, Act IV Sc. 3, Act V Sc. 6. (4)
6. శంకరుడు, బాలకుడు, దీక్షితుని శిష్యుడు.— Act I Sc. 2, Act II Sc. 3. (2)
7. అణ్ణాజి, అప్పాజీరావు తమ్మునికొడుకు, విద్యార్థి.
   Act V Sc. 1.3,6,7, Act VII Sc. 1,2,34. (8)
8. సుందరరాజు, ఆనందభట్టుభార్య చెల్లెలికొడుకు, విద్యార్థి అణ్ణాజిమిత్రుడు.
   Act V Sc. 1,3,6,7, Act VI Sc. 2 Act VII Sc. 3,4, (7)
9. విజయుడు, ఆనందభట్టుభార్య అన్నకొడుకు, సుందరిమగడు. Act VI Sc. 1,3,4,(3)
10. రాజు ఆనందభట్టు కొడుకు.—Act V Sc. 1,3, (2)
11. శ్యామాచార్లు, మైసూరుబ్రాహ్మణుడు, అప్పాజీపురోహితుడు.- Act I Sc 1, (1)
12. అప్పయ్యదీక్షితుడు, తంజావూరులో నొక బీదబ్రాహ్మణుడు.—Act V Sc. 7, (1)
13. రాణోజి, అప్పాజీరావు సేవకుడు.—Act III Sc. 1. (1)
14. బిచ్చగాడు.—Act I Sc. 1, (1)

(12) బ్రాహ్మణులు, (1) రైలుస్టేషనులో అంగడివారలు (1) పోలీసు ఇన్స్పెక్టరు (2) కానిస్టేబిలులు, 4 ప్లేగుమాస్టర్లు, 1 డాక్టరు 1 లేడీడాక్టరు 1 స్టేషన్ మాస్టరు, 2 పోర్టరులు, 3 బిచ్చగాండ్లు(పాటకుడు, గుడ్డి [illegible]) 6 ప్రయాణీకులు, 1 లేడీప్రయాణీకురాలు.—Act VI Sc. 2.

3 మేళగాండ్లు.—Act VII Sc.

బ్రాహ్మణులు Act V Sc 6,

నాటకమున వచ్చు పాత్రలు

స్త్రీలు.

1. సోనూబాయి, ఆనందభట్టుభార్య.

Act II Sc. 1,2,3 Act IV Sc. 3, Act V Sc 6 Act VI Sc. 1 Act VII Sc 3,4 (8)

2. సుందరి, ఆనందభట్టుకూతురు, కథానాయికా.

Act I Sc. 4,5, Act II Sc. 2,3. Act IV Sc. 1,3 Act V Sc 6 Act VI Sc. 1 Act VII Sc. 3,4. (10)

3 మంజరి, సుందరిసఖి, సుందరరాజునిచెల్లెలు.

Act I Sc 4,5. Act IV Sc. 1 3. Act V Sc 6. Act VII Sc• 2,3,4 (8)

4. గోపి, సుందరిసఖి, తంజావూరిలోని బాలిక.

Act I Sc 5 Act II Sc. 2 Act IV Sc 1 Act V Sc 4,6. Act VII Sc 4. (6)

5. గంగ, తుంగ, నాగమణి, రాజామణి.—తంజావూరిలోని బాలికలు, సుందరిసఖులు.

Act I Sc 5 Act IV Sc 1 Act V Sc 4,6, Act VII Sc 4. (5)

6. నాగూబాయి, విధవ, అప్పాజిరావు చెల్లెలు.

Act I Sc. 1, Act VI Sc 2. (2).

7. లేడిడాక్టరు,

8. లేడిప్రయాణీకురాలు.

Act VI Sc 2.

9. ముత్తైదువలు.

Act V Sc. 6.

శ్రీ

సుందరీ విజయము.

ప్రథమాంకము - ప్రథమరంగము.

మైసూరు, అప్పాజిరావుగృహము

(అప్పాజిరావు కూర్చుండియుండును)

అప్పాజి. (స్వగతము) ఎంత ద్రవ్యముండిన నేమి ప్రయోజనము? సుఖమనుభవించుటకు ప్రాప్తియుండవలెఁ గదా? ఒకటిఁగాక రెండు; రెండుఁగాక మూఁడు వివాహములఁ జేసికొంటిని. తుదకొక్కరైనను చేతిపై నీళ్లుపోయుటకు లేకపోయిరి. వారి కడుపున నొక కుమారుఁడైనఁ బుట్టియుండిన వానికి వివాహముఁజేసిన, నింటికివచ్చిన స్త్రీలకు కుంకుమ పెట్టుటకును, సకల శుభకార్యములకును లక్షణముగా నొక కోడలైనను నుండియుండునుగదా యని యోచించుట కవకాశముండి యుండును. అట్టి ప్రాప్తియుం నాకు లేదాయె. ద్రవ్యమో యేకరీతిగా వృద్ధియగుచున్నది. ఎంతయుండిన నేమి ప్రయోజనము? ఏ రీతి సుఖ మనుభవింపవలయునో తెలియకున్నది. ఎవ్వరు చూచినను నా చెంతకు వచ్చి "ఇంక మాత్రము లగ్నము చేసికొనవలదు. యిఁక పెండ్లి చాలును. తమ్ముని కుమారులలో నొకనిని దత్తుతీసికొనుము. వారికి వివాహముఁ జేసి యింటిపేరు నిలుపుము" అని చెప్పుచుందురు. తమ్మునికొడుకు తమ్ముని కొడుకగుఁ గాక, నా కొడుకెట్లగును? వానికేల నాపైఁ గరుణయుండును? ఎప్పుడు నేను గుటుక్కనెదను, ఎప్పుడు తా నున్నదంతయుఁ దిందు నని కాచియుండును. ఇఁక వాని భార్యయో దాని విషయమే చెప్పుట కష్టము. నన్నును నాయక్కను జూచిన విషముఁ గ్రక్కుచుండును. ఉన్నదంతయు వల్లయునఁట! వీరి కరుణ యీరీతి నున్నది. ఈ జనులో నాపైఁబడి మొత్తుకొనుచున్నారు. ఇఁక పెండ్లము వలద నెదరు. వీరి సొమ్మేమి పోయినదో! నేను పెండ్లి చేసికొనిన నా ద్రవ్యము నే వ్యయముఁ జేసికొందును. వారి సొత్తేమిపోయినది? ఒక్కరైనను మంచిమాట లాడరు. నా యక్క యొక్కతె

నాపై నెక్కింతకరుణఁ జూపుచున్నది. అక్కయన్నను నామెయే. అమ్మయన్నను నామెయే. ఆమెను జూచిన నొక్కరికిని సరిపడదు. ఆమె యొక్క లెయే నన్ను పెండ్లిచేసికొనుమనుచున్నది. ఎవ్వరేమైన నననీ. యింకొక సారి పెండ్లిచేసికొనియెద. "మూఁడు మృతనష్ట"మని చెప్పుచున్నారు గదా? నాలుగు లక్షణకరము. ద్రవ్యమున్నందుకు బాగు సుఖకరము. "భార్యా విహీనః పశుభిస్సమానః" అని గదా యున్నది. భార్య లేకపోయిన నేమి సుఖము? ఆపత్కాలమునకు భార్యయైనట్లెవరు కాఁగలరు? ఎవరుండిన నేమి ప్రయోజనము? భార్యతో సమాన మే పదార్థము కలదు? "భార్యాసమోనాస్తి శరీర రక్షణే".

సీ. వెలినుండివచ్చిన విరిదమ్మి యనవొప్పు
నెమ్మోము వాకిట నెమ్మిఁజూపు
చూపి యాదరమార సుదతి తా నేద్దు రేఁగి
తన కేలుపతికిఁ గైదండయొసఁగు
ఒసఁగి తీర్థములాఁడ వెసజలంబులఁగూర్చి
యనువార జలకము లాఁడఁజేయు
చేసి పక్వాన్నముల్ వాసిగావడ్డించి
యింపార నవి భుజియింపఁజేయు

గీ. ఎడరుఁగల్గినఁ దానెందు నడరుచుండు
మానసిక దుఃఖముల నెంతొ మానఁజేయు
ధర్మపత్నియ తనకున్నఁ దాపమార్త
సర్వసుఖములఁబొందు సంసారిధరణిఁ

[నాగూభాయి తొంగిచూచును.]

అప్పాజి.—రమ్మ. అక్కా! రమ్మ; సంకోచింపకుము. ఎవరునులేరు.

నాగు.—(దగ్గరకువచ్చుచు) తప్పాలు జవా నీ జాబు తెచ్చియిచ్చెను. వాఁడుండక్కొడు తన కేమి గర్వము! నేను "ఈ జాబే యూరినుండి వచ్చినది?" అని యడిగితిని. వాఁడు వెక్కిరించుచు, "ప్రతియొకరి జాబులు వచ్చిన యూరిపేరు చెప్పుటకు రాలేదు" అని గొణుఁగుకొనుచు పోయెను. ఈ జవానుపనికే

యింత గర్వము! ఇఁక తలవ్రాఁత బాగుండిన వాని గర్వము చెప్ప శక్యము కాకుండును. (అని జాబిచ్చును)

అప్పాజీ.—అమ్మా! నీచజనులు, నీచస్వభావము, పోవనిమ్ము! (జాబు విచ్చి చదువుకొని) కలకత్తానుండి జ్యోతిష్కుఁడు వ్రాసియున్నాఁడు.

నాగు.—జ్యోతిష్కుఁడేమైన జెప్పని; యేమైన వ్రాయని. వారి మాటల నమ్మకుము. ఎట్లన్నట్లు వారు తమ మాటల ద్రిప్పుదురు. మూఁడు వివాహములఁ జేసికొంటివిగదా? అప్పుడీ జ్యోతిష్కులు "అంతయు చక్కఁగా జరుగు"నని చెప్పిరి. వారిమాట యొక్కటైనను నిజమాయెనా? నీవింక ఒక్కరి మాటను వినకుము. నిక్కముగాఁ జెప్పెదను. నీవు తప్పక పెండ్లి యాడుము. లేకున్న నీ యాస్తినంతయు నెవరిపాలుఁ జేయవలయును? ఇఁక దాని బిడ్డల కివ్వవలయుఁగదా? బాగుగా నుండును. అది మమ్ముఁ జూచిన నిప్పుఁ గ్రక్కుచున్నది. దానిబిడ్డలు మన యింటికి భోజనమునకు వచ్చినపుడెల్ల భోజనమైనతోడనే యేలకులఁ దిననిచ్చుచుండును. నే "నేమది?" యని యాబాలకుల నడుఁగ "మాతల్లి మీయింట భోజనమైనతోడనే యేలకుల తినుమన్నది, అది విషహారమఁట!" అని చెప్పుదురు. తనబిడ్డలకు విషముఁ బెట్టిన నాకేమి లాభమో? ఇఁక దాని యాశ యందమా చెప్పనలవికాదు. ఉన్నవరకు మగని ప్రాణములఁ దీసెను. ఇప్పుడు నీచుట్టు నాచుట్టు పడి మొత్తుకొనుచున్నది. నీకో లేని పిచ్చి పట్టియున్నది. దాని కుమారునికి చెన్నపట్నమున చదువుకొనుటకు దుడ్డువేరే పంపుచున్నావు. వాఁడు చదివి నీకు పెట్టునదంతలోనేయున్నది. "నీవు నాల్గుసార్లూరకుండుము; దాని గర్వమణఁగు"నని నేనెంతచెప్పినను వినవు. లోలోననె యెవ్వరికిఁ దెలియకుండ దుడ్డుఁ బంపుచుందువు. ఏదియెట్లైననుండని. నీవు మాత్రము త్వరలోనే, యీలోపలనే పెండ్లియాడుము. మూఁడు నెల లింతటితో మీరిపోయెను. ఇఁక సర్కారువారి బాధగదా యుండునది? అది యీరాజ్యమున నేగదా? దక్షిణదేశమునకుఁ బోయిన మంచికన్యలు దొరకుదురు. అచ్చట సర్కారుబాధ యుండదు. చూచి పెండ్లియాడవచ్చును. తంజావూరు, కుంభకోణము ప్రాంతమునకుఁబోయిన 15,16 సంవత్సరములవఱకు కన్యలను పెంచి యుందురఁట. వారు గుఱ్ఱములవలె నుందురు. నూటితో, ఇన్నూటితో చేతికిచ్చిన మంచి సొగసైన పిల్లలు చిక్కెదరు. నీవిటులూరకున్న ప్రయోజనము లేదు. నీకెవరు చెప్పువారు? నీకెవరుదిక్కు? నీదుఃఖము నేఁజూడఁజాల. మొన్న షష్ఠిపూర్తి

మీరు చేసికొనినప్పుడు మిమ్ములఁ జూచిన, "దంపతు లెట్లున్నార"ని యందఱు పొగడుచుండిరి. (అప్పాజిరావు కొంచెము కన్నీరు నించును) అదిగో, అప్పుడే కంట తడి పెట్టుచున్నావు. ఇట్లు మాటిమాటికి దుఃఖపడిన నెట్లు? సహించుకొనుము. అదేమో యందురే, "భార్యాదుఃఖం పునర్భార్యా" యని యున్నది. కావున త్వరలో పెండ్లిచేసికొనుము. మూఁడు నెలలలోనే ఇంటికివచ్చును. ఏమో పెండ్లాము పుట్టినింటికి పోయి వచ్చినట్లగును. పోయినవారే పాపులు. నీకేల యాలోచన? ఎట్లును మగవాఁడవు. ఏదీ యాజ్యోతిష్కుఁడేమి వ్రాసినాఁడో విందము!

అప్పాజి.— (జాబుతీసిచదువును) "దూరదేశగమనం, శుభకార్యార్థం ద్రవ్యవ్యయం, ఉచ్చస్థానలాభం, నాందీస్థాపనయోగం, పుత్రలాభం, కన్యాలాభం, పునర్గృహప్రవేశ మితి ద్విమాసఫలం. శనిద్వితీయే......గురుదృష్టిః". అంతయు సరే. మేము కోరినట్లే ఫలమును వ్రాసియున్నాఁడు. కాని ఇదియేమి? "పుత్రలాభం" అని మొదట వ్రాసియున్నాఁడు? పిదప "కన్యాలాభం" అని యున్నది. ఇది పొరపాటున వ్రాసినాఁడు. మొదటనే "కన్యాలాభం" పిదప "పుత్రలాభం" అని వ్రాయవలయును. ఇంకొకటి సందేహము కలుగుచున్నది. "ద్విమాసఫలం" అని వ్రాసియున్నాఁడు. రెండు నెలలలో పుత్రలాభ మెట్లు? (కొంచెమాలోచించి) అబ్బ! దీనియందెంత గూఢార్థమున్నది? ఇప్పుడు తెలిసెను. పదునైదు దినములలో పెండ్లి; తర్వాత 15, 20 దినములలో భార్య ఋతుమతి యగుట; అటుతర్వాత 10 దినములలోనే గర్భవతియగుట. అన్నియు నప్పుడు రెండు నెలలలోనె సమకూరును. బళిరే! ఎంతప్రజ్ఞావంతులీ కలకత్తా జ్యోతిష్కులు? చూడవలయు నెంతనిశ్చయమగునో!

నాగు.— చూచునదియేమి? ఇదేరీతి మొన్న ఘన ప్రక్కయింటి ఆనందరావునకు కాలేదా? నాకబలియయిన మఱుదినమే పిల్ల పెద్దమనిషియాయెను. సంవత్సరము లోననే మగబిడ్డ నెత్తుకొని తిన్నెపైఁ గూర్చుండి యుండెను. దక్షిణదేశపు పిల్లలే యట్లు. చాలా పెరిగియుందురు. కావున నింక యాలస్యము వలదు. త్వరగా మన పురోహితునిఁ బిలిపించి మంచిదినముఁ జూచి తంజావూరికి ప్రయాణముఁజేసి నిశ్శబ్దముగ వివాహముఁ జేసికొని పిల్లను బిలుచుకొని వత్తము. "శుభస్య శీఘ్రం" అని గదా పెద్దలుచెప్పుదురు! నేను పురోహితునిఁ బిలుచుకొని వచ్చెదను.

(నిష్క్రమి)

అప్పాజీ.—ఎంతసామర్థ్యవంతుఁడీ జ్యోతిష్కుఁడు! ఇంత ఫలము నాకుఁ గలుగుచుండ పెండ్లి నెట్లు విడవవచ్చును? ఈజాతకఫలము నిశ్చయము మాత్రము కావలెను. ఏల కాదు? ఒక్కటే! ఒక సంవత్సరములో నాకు పుత్రలాభము! ఎంత యపూర్వజాతకము నాది! (అద్దమున ముఖముఁ జూచుకొని గడ్డముపై చేయిసవరి) ఎంత పెరిగియున్నది?

[ప్రవేశము: ఒక బిచ్చగాఁడు]

(అనుబంధము.)

అప్పాజీ.—పో. పో. అఱవవద్దు పో.

బిచ్చ.—(అది వినక మరల పాడఁ దొడఁగును)

అప్పాజీ.—ఏమిరా పొమ్మనిన మరల నఱచు చున్నావు? పో. పో.

బిచ్చ.—తాతా! అక్షయపాత్ర నిన్నటినుండి......

అప్పాజీ.—ఓరీ! 'కూయకుము. ఎవరురా తాత? నీయబ్బకు నేనేనా తండ్రి? ఏమిరా తాతా తాతా యని వదరుచున్నావు? తాత యఁట. తాత.

బిచ్చ.—(వినక) తాతా! కొంచెము భిక్షము.

అప్పాజీ.—అదిగో! అదిగో! మరల కూయుచున్నావు. నోరు మూయుము. ఆమాట ననకుము.

బిచ్చ.—ఎందుకు తాతా?

అప్పాజీ.—ఏమిరా నీకు తలపొగరా? పోయెదవా లేదా? గాడిద!

బిచ్చ—ఏమి తాతా! గాడిద......

అప్పాజీ.—(మిక్కిలి కోపముతో) ఛీ భడవా! పో.

(ప్రవేశము: నాగుబాయి, పంచాంగముతో శ్యామశాస్త్రి)

నాగు.—అబ్బ! బిచ్చమువారిపోరు తట్టుకొనుటయే కష్టము. ఈ సర్కారువారు...

బిచ్చ—ఏమి తాతా! పొయ్యేదా?

అప్పాజీ.—పో. పో. మరల నదే కూఁత కూయుచున్నావు.

బిచ్చ.— (నిష్క్రి)

అప్పాజీ.—శాస్త్రిగారూ! దయచేయుఁడు. నమస్కారము. ఈ బిచ్చము వారికెంత పొగరండి. నేను తాతయఁట. చూడుఁడు.

శ్యామ.—దీర్ఘాయుష్యమస్తు ! వాఁడనిన నేమి? తమ కేల కోపము ?

నాగు.—వాఁడు తాత యనినంతనే తాతవగుదువా ? ఇంకను తండ్రియే కాలేదు. తాత వెట్లగుదువు ?

శ్యామ.—ఏ కార్యము కొఱకై తాము నన్నుఁ బిలిపించితిరి ?

అప్పాజీ.—ప్రయాణమునకు మంచిదినమొకటి చూడుఁడు.

నాగు.—దగ్గర నే చూడుఁడు. చాల దూరము వలదు. కార్యము లన్నియు జరుగ వలెను. నేను పోయి తాంబూలము తెచ్చెదను. ఇంతలో తాము పంచాంగము చూడుఁడు. (నిష్క్రమి)

శ్యామ.—ఏ యూరికి ప్రయాణము ? ఏదిక్కునకు ?

అప్పాజీ.—తంజావూరికి ; దక్షిణమునకు.

శ్యామ.—ఏమి ? ఎకాయెకి తంజావూరికి ప్రయాణ మేల ?

అప్పాజీ.—కన్యను వెదకుటకు.

శ్యామ.—కన్య యెవరికి ?

అప్పాజీ.—"ఎవరికి ?" ఇంకెవరికి ? నాకే. ఏ మట్లు చూచెదరు ?

శ్యామ.—రామరామ ! మఱల లగ్నమా ? ఎన్నిమాఱులు లగ్నము.

అప్పాజీ.—నీ సొమ్మేమి పోయెనయ్యా ?

శ్యామ.—నా సొత్తేమియు పోవలేదు. అయినను నేను మీ యాశ్రితుఁడను. మీకు వివాహమైన నాకు లాభమే. అయిన, షష్ఠి పూర్తియయిన పిదప లగ్నమన్న మీరే చూడుఁడు యెంతబాగుగనుండునో. వయసెక్కువాయెను. వృద్ధాప్య కాలమున లగ్నమన్న నా కేమో సమాధానము......ఊఁ హూఁ. తమ్ముని కుమారులలో నొకనిని దత్తు......

అప్పాజీ.—అదిగో చూచితిరా. మీరుకూడ దానినే మాటలాడుటకు ప్రారంభించి తిరి. దత్తేమి దత్తయ్యా ? అగడదత్తు ? నా దుఃఖము మీ కేమి తెలియును ? నా కెవ రుపచారముఁ జేయుదురు ? ఈ కాలమున నొక్కరును చేయరు. ఇంత ద్రవ్యమున్నది. నా సౌఖ్యమునకు లేని ద్రవ్య మేలనయ్యా ? ఏ మైనను కానిమ్ము. లగ్నమును మానను.

శ్యామ.—సరే ! బాగుగనున్నది. ఈ వృద్ధాప్యమునసా తలవెంట్రుకలు నరిసి తల నల్లనల్లన నాడుచున్నది.

ప్రథమాంకము, ప్రథమరంగము

సీ. సంసార సుఖములు చాలు నిం కనుభంగి
శిశ్న మల్ల నల్లన తిరుగఁదొడఁగె
కోరికలన్నియు సీరిక లెత్తెనా
తెలతెల వెంట్రుకల్ మొలవఁజొచ్చె
ప్రాణంబు లింకను బాయునిట్లను భంగి
రారాను దంతముల్ రాలఁ దొడఁగె
మృత్యువు కౌఁగిటి మేలి చిన్నె లనంగ
చర్మంబు ముడుతల జారఁజొచ్చె
గీ. పటిమ తనువీడె నడయాడు పాటిఁ దీరె
కన్నులు కనవయ్యె శ్రోత్రముల్ వినకపోయె
ముదిమి కనిపించె రాగంబు ముదురఁజొచ్చె
ముసలి పెండిలి మోదంబు నొసఁగఁగలదె?

నాగు.—(ప్రవేశించును.)

అప్పాజి.—అక్కయ్యా! చూడుమమ్మా! ఈ శాస్త్రిగారు పెండ్లి వలదనుచున్నారు.

నాగు.—ఏమీ ? ఏమీ ? ఏమి శాస్త్రిగారూ !

శ్యామ.—కాదమ్మా. నే నెక్కడ వలదంటిని? నే నట్లు చెప్పలేదే! మంచిపిల్లలు చిక్కుట యరుదంటిని గాని; మంచి కన్యక దొరకిన నవశ్యము పెండ్లి చేసికొన వచ్చును. ఎవరి సొమ్మేమి పోవును?

నాగు.—కాదండీ! "మంచికన్యక చెడ్డకన్యక" యని ముఖముపైన వ్రాయఁబడియుండునా? మంచిది చెడ్డది అంతయు మనచేత నున్నది. ఇదంతయు మీ కేల అదేమో అన్నట్లు.

శ్యామ.—(స్వ) దీని నోటి కెవరు తాళుకొందురు. (ప్ర) నేఁడు సాయంకాలము చాల బాగుగానున్నది. ప్రయాణము చేయవచ్చును.

నాగు.—సరే. ఈ తట్టలో తాంబూలమున్నది. తీసికొని దయచేయుఁడు.

శ్యామ.—(తాంబూలము తీసికొని) చిత్తము పోయివచ్చెదను.

అప్పాజి.—ఒకవేళ కన్య కుదిరిన మీకు జాబు వ్రాసెదను. మీరు తప్పక రావలయును.

నాగు.—"కుదిరిన?" కుదిరిన ననఁగా నేమి? కుదిరిరేతీరును. (స్వ) ఇతఁడేల రైలుఛార్జి దండుగ. అక్కడ వచ్చి లేనిదిపోనిది చెప్పుటకు.

అప్పాజి.—శాస్త్రిగారూ! పోయిరండు, నమస్కారములు.

శ్యామ.—దీర్ఘాయుష్మమస్తు. (కొంచెము ముందటికి వచ్చి) (స్వ) ఇతని తమ్ముని కుమారుఁడు చెన్నపట్టణమునఁ జదువుచున్నాఁడు. అతని కీ సంగతి తెలిపెదను. చూత మెట్లగునో. (నిష్క్రమి)

నాగు.—అంతయు సిద్ధము చేసెదను. నేఁడే ప్రయాణముచేతము. తడవేటికి?

అప్పాజి.—మంచిది. అంతయు సిద్ధముచేయుము. నేను మిగిలిన యేర్పాటులను చేయుదును. (నిష్క్రమి)



శ్రీ

సుందరీ విజయము.

ప్రథమాంకము, ద్వితీయరంగము.

---:o:---

తంజావూరు

(దీక్షితుల గృహము)

(అనుబంధము. 2)

దీక్షిత.—ప్రపంచమున మావృత్తికి సమానమగు వృత్తి యేదియు లేదు. ఏ వృత్తికైనను మూలధన మావశ్యకము. అట్టి మూలధనముండినను, లేక వడ్డికి తెచ్చినను, అందుకు వడ్డి లెక్కకు తేవలెను. ఎన్నియో వృత్తులు మూలధనాభావముచేత ప్రారంభింపఁ బడక యున్నవి. కొన్ని వృత్తులు మూలధనమును సైతము నిర్మూలముచేసి మధ్యకాలముననే నాశనమగుచున్నవి. మూలధనాధారముచేత ప్రారంభింపఁ బడిన వృత్తులు మనఃక్లేశము నిచ్చుచుండును. ఇఁక మా వృత్తియన్ననో, మూల ధనము, మధ్యధనము, అంత్యధనము అన్ని ధనముల నిచ్చుచున్నది. ఈ మావృత్తి, వైదిక వృత్తి, నిశ్చింతవృత్తి.

సీ. మూలధనంబును మేలివడ్డియు లేక
  నే వృత్తి తనయంత, నెసఁగుచుండు
ఏకాలమునఁ గాని యేక్షణంబునఁగాని
  యేవృత్తి నష్టంబు నెనయకుండు
చింతలు, వంతలు, చెలఁగక మృష్టాన్న
  భుక్తి యేవృత్తిలో ముక్తి దొరకు
ప్రజ, దుఃఖజలరాశిఁ బడినఁ దానానంద
  వృత్తియై చెలఁగు నేవృత్తియందు

గీ. నేఁడు పెండిలి, శ్రాద్ధంబు, నిత్యకర్మ
వ్రతము, పండుగయని సౌఖ్యప్రతతి నిచ్చు
వృత్తి, సద్వృత్తి, నిశ్చింతవృత్తి తలఁప
జగతి వైదికవృత్తికి సాటి గలదే.

చూడఁగా నీవృత్తియొక్క యాదాయము మనుష్యులజననకాలమునుండి ప్రారంభమగును. అపుడు సీమంతము మొదలుగాఁగల ప్రయోజనములుండుగదా? తరువాత సంవత్సరాంతమువఱకు ప్రతిమాసమునను నేదియో యొక ప్రయోజనముండును. శుభమో, యశుభమో, యేదియో యొక ప్రయోజనము తప్పక యుండును. నామకరణము, చౌలము, విద్యాభ్యాసము, ఉపనయనము, వివాహము, నిషేకము, జననము, తుదకు మరణము, ఇంకను ననేక శుభాశుభ ప్రయోజనములయందు మాయావశ్యకత తప్పనే తప్పదు. బాలుర కేమి, వృద్ధుల కేమి, పురుషుల కేమి, స్త్రీల కేమి మేము ముఖ్యులము. స్త్రీలన్న రెండువిధములవారు. ముత్తైదువలు, ముండమోపులు. వారి కందఱికి మాయావశ్యకత కలదు. ఎవరైనను లోకమున దీర్ఘయాత్ర వెడలినవారు కొంత ద్రవ్యమును తీసికొనిపోయి యది చాలక మధ్య మధ్య కొంత ద్రవ్యమును తెప్పించుకొనుచుందురు. లేక యాయాస్థలములయం దప్పునైనను జేయుచుందురు. అదియు చాలకపోయిన చూడవలసిన స్థలముల నన్నిటిఁ జూడక ద్రవ్యమున్నంతవఱకు చూచి తుదకు ధనము లేమి నిల్లుఁ జొత్తురు. మేమో తీర్థయాత్ర వెడలవలెనని యుద్దేశించినది మొదలు ద్రవ్యార్జనకు ప్రారంభింతుము. అటుపిమ్మట తలంపని ప్రతిదేశమునకు వెళ్ళి, మాయాదాయమును వృద్ధిచేసికొనుచు రిక్తహస్తములతో వెళ్ళినవారము సంపూర్ణహస్తములతో నిల్లు వచ్చిచేరుదుము. పెండ్లి చేయవలెనన్నను ఇల్లు కట్టింపవలెనన్నను అందఱికిని అప్పులగును. మాకో ఆదాయమగును. అదియుఁగాక మాకు ద్రవ్యాశ యెప్పుడైన గలిగిన వలయు నెపములు దొరకును. ఉపనయనము నెపమున ధన మార్జింతుము; మాయింట నష్టుచేయుండదు. వివాహమను నెపమున నార్జింతుము; కన్యకయే యుండదు. ఇదేరీతి యాత్రనెపము, యజ్ఞనెపము, సత్రపునెపము, అన్నదానపు నెపము ఇట్లే దేశకాలానుసారముగ వేనవేలు నెపములు దొరకును. దీనియందు సైతము మా బుద్ధి నుపయోగించి ప్రకృత నాగరకత ననుసరించినచో నెపములనేకములు దొరకును. ద్రవ్యార్జనము ప్రారంభించినతర్వాత నసత్యము, పాపము, మోసము మొదలగువానికి వెఱచిన నెట్లు? వీటి నన్నిఁటిని కట్టిపెట్టవలయును. అదియుఁగాక నీ

స్థలమున విశ్వనాథాలయ మొక్కటి కలదు. ఆ విశ్వనాథుని దర్శించినచో ఆనాటిపాపము లానాటికి నశించుచుండును. ఇంక మాకు పాప మెక్కడిది? "ప్రాతఃకాలే శివం దృష్ట్వా నిశిపాపం వినశ్యతి" అని యున్నదిగదా.

గీ. శివశివాయని తలఁప నశించు నఘము
హరహరాయన్న శుభముల నందఁగల్గు
శివని కేతనమునుఁ జేరి శివుని పూజఁ
జేయఁగల్గిన ఫల మింకఁ జెప్పఁ దరమె?

కావున త్రికాలములయందును శివ దర్శనముఁ జేసికొని నిష్పాపుల మగుచుందుము.

(అటునిటుచూచి) ఏమిది మాశిష్యులలో నొక్కరును రాలేదు? ఓరీ! శంకరా!

ఓరీ! ధోండూ! బాళూ! ఒక్కరును లేరే?

(ప్రవేశము : శంకరుఁడు)

ఓరీ! శంకరా! మిగిలినవా రెక్కడ?

శంకర.—స్వామీ! ధోండు, బాళు వీరిద్దఱును మధుకరమునకుఁ బోయి యున్నారు. నేఁడు పండుగ కావున ప్రొద్దుకలుగ పోయియున్నారు. శాస్త్రిగారు సంకల్పములను చెప్పుటకు నదీతీరమునకు పోయినారు. కొందఱు శిష్యులు రైలు స్టేషనుకు పోయినారు. కొందఱు.........

దీక్షిత.—సరిసరి. రైలునకుపోయినవారు వచ్చినతోడనే నిన్న మైసూరునుండి వచ్చినవారిని బిలుచుకొని రమ్మని చెప్పుము.

శంకర.—చిత్తము.

(నిష్క్రమి)

దీక్షిత.—(స్వ)మాశిష్యులు మధుకరమును తెచ్చుచున్నారు. దానితోనే నేను భోజన ఫలాహారములను సవరించు కొనుచున్నాను. వీరందఱికిని జీతముల నిచ్చుటంపైతమ్ మీ మధురకరముతోనే సవరించుచున్నాను. ఈమధుకరవృత్తి వైదిక వృత్తిలోని యొక ముఖ్యాంగము. దానివలన దినదినమును మంచిభక్ష్యములు దొరకుచుండును. గ్రామమున శుభములో యశుభములో జరుగుచునే యుండుఁగదా? ఔరా! ఈ మధుకరవృత్తి సైత మెంత శ్లాఘనీయము.

చ. మధుకరబృంద మాకుసుమమాలిక మానక కందకుండఁగా
మధువు గ్రహించుమాడ్కి లసమాన గృహస్థనికేతనంబులన్
మధురపదార్థముల్ గొనుచు మధ్యదినంబున నొప్పుచుండు నీ
మధుకరవృత్తి పూజ్యమును మాన్యముగాదె ధరిత్రిమండలిన్.

కావున, మొదటిది దేశావరవృత్తి. ఇది అన్నావరవృత్తి. రెండును శ్లాఘనీయములే.

(ప్రవేశము : శంకరుఁడు)

శంకర.—స్వామీ ! మైసూరు అప్పాజిరావుగారు వచ్చియున్నారు.

దీక్షిత.—మంచిది. వారే నేను చెప్పినది. లోనికిఁ బిలుచుకొనిరమ్ము.

(ప్రవేశము : అప్పాజిరావు)

దీక్షిత.—(లేచి కొంచెము ముందటికిపోయి) దయచేయవలయు. కూర్చొనవలయు.

అప్పాజి.—నమస్కారములు. నమస్కారములు.

దీక్షిత.—దీర్ఘాయుష్యమస్తు. ఈప్సితార్థసిద్ధిరస్తు. రాత్రి తేమకు నిద్ర బాగుగ వచ్చెనా ?

అప్పాజి.—మొదట కొంచెము చీకటీగలు కఱచెను. దోమలతెఱ నుపయోగించితిని. బాగుగా నిద్రవచ్చెను. మీశిష్యుఁడు మిక్కిలి జాగ్రత్తగలవాఁడు. రాత్రియంతయు మాసేవఁ జేయుటయందే యుండెను.

దీక్షిత.—అంతయు తమయనుగ్రహమే. కాఫీ పుచ్చుకొంటిరా ? లేదా టీ, కోకో ! ఏది మీకు వాడుక ? అంతయు సిద్ధము చేయించెద.

అప్పాజి.—మీ శిష్యుఁ డంతయు సిద్ధము చేయించి యుండెను. ఇప్పుడే తీసికొని వచ్చితిని. తమతో కొంచెము రహస్యముగా మాట్లాడవలసి యున్నది. తమ కెప్పు డనుకూలమో ?

దీక్షిత.—ఆహా యవశ్యము మాట్లాడవచ్చును. ఓరీ ! శంకరా ! కొంతకాల మెవ్వరిని లోపల రానియ్యకుము.

శంకర.—చిత్తము. (నిష్క్ర—)

దీక్షిత.—ఏమియో సెలవీయండు.

అప్పాజి.—మేము వచ్చినది కన్యకల విచారించుటకు. ఈ యూరియందు మంచి పెరిగిన కన్య లున్నారని విని వచ్చినారము.

దీక్షిత.—కన్యకల కేమి, కావలసినన్ని దొఱకఁగలవు. ఎవరికిగాను ? తమ కుమారునికా మనుమనికా ?

అప్పాజీ.—కాదండి. నాకే. వారికిఁ గావలసియుండిన నింతదూర మేల రావలయు? మా యూర దొఱకరా? దాచి యేమి ప్రయోజనము? ముగ్గురు భార్యలు గతించిరి. బిడ్డలు లేరు. ద్రవ్యమో దేవుఁడు బాగుగానే యిచ్చియున్నాఁడు. కావున మీరు మంచి కన్యను విచారించి సరిచేయవలయును. మీ పేరువిని యిక్కడికి వచ్చినాము. మీకు తప్పదు.

దీక్షిత.—మీకా పెండ్లి? మీవయస్సు డెబ్బది యుండవచ్చునా?

అప్పాజీ.—ఎక్కడిదండి? ఏబది. కాదు; కాదు. (స్వ) గ్రహచారము చాలక షష్టి పూర్తి శాంతికూడా చేసికొంటిని. (ప్ర) అరువది నిండి కొన్నిదినములాయెను.

దీక్షిత.—(స్వ) భళిరే. మంచిసమయము. మంచియాసామిదొరికెను. మిక్కిలిద్రవ్య వంతుఁడట! మొదట కొంచెము భయము పుట్టించి పిదప నెంతసాధ్యమో యంత లాగవలెను.

అప్పాజీ.—ఏమిదీక్షితులవారూ? ఊరక యోచన చేయసాగితిరి కాని ప్రత్యుత్తర మివ్వరైతిరి?

దీక్షిత.—నాల్గవలగ్నమా?

అప్పాజీ.—ఔను.

దీక్షిత.—కన్యక పెద్దగియుండవలయుఁ గదా?

అప్పాజీ.—ఎంత పెద్దగియున్న నంతసంతోషము.

[దీ]క్షిత.—సంసారమునకు తగినట్లు సాధారణ రూపవతిగా నుండిన జాలునుగదా?

అప్పాజీ.—ఊఁ హూఁ హూఁ. అదికూడదు సుమండి. నాల్గవ పెండ్లిచేసికొనిన తర్వాత భార్య రూపవతిగా నుండవలయును. సలక్షణముగా నుండవలెను. మిక్కిలి సౌందర్యవతిగా నుండవలెను. ఇఁక ద్రవ్యవిషయమున మీరుయోచింపనక్కర లేదు. చేతికి కావలసినంత ధన మిచ్చినను చింతలేదు. కాని కన్యకమాత్రము పెద్దగినదిగాను చక్కగాను నుండవలెను

దీక్షిత.—(యోచన నభినయించుచు ఆకాశమును జూచుచుండును.)

అప్పాజీ.—ఏల యోచన చేసెదరు? మీకు తగిన సంభావన దొఱకును. మీయొక్క శ్రమకు మీరి బహుమాన మిచ్చెదను. యోచన.........

దీక్షిత.—(నవ్వుచు) దాని విషయ మేమియు యోచనలేదు. మీరును తెలిసినవారు.

అప్పాజీ.—అయిన నే విషయమున మీకు యోచన?

దీక్షిత.—మరేమియు లేదు. చేతికి విశేషము ధన మివ్వవలసివచ్చునని యోచించు చున్నాను.

అప్పాజి.—అందుకా? ధనవిషయమున ఏమియు యోచన వలదని చెప్పితినే? అందున కన్యక తండ్రికిచ్చుట కేల యోచన? అతఁడు నా భార్యకు తండ్రికాఁడా?

దీక్షిత.—అదిగాక కన్యకపైన బంగారుసొమ్ములు, వజ్రపుసొమ్ములు ఎక్కువ యుంచ వలసి వచ్చునేమో? మీకు వయస్సెక్కువ అందుకే యోచన.

అప్పాజి.—కన్యక కెంతసొమ్ముఁ బెట్టిన నెక్కడకుఁబోవును? మాదేకదా? ఇంటిలో నుండునది యిల్లాలిపైనుండును. దానికేమి నియమము? కావలసినంత పెట్టెదను.

దీక్షిత.—సరి సరి. అంతయు తెలిసెను. అయిన నామాటలు వినుఁడు. అదేలనో మిమ్ముఁ జూచినప్పటినుండి యేదోయొక యభిమానము పొంగి వచ్చుచున్నది. పాపము కళత్రవిషయమున మీకు చాలినంతసౌఖ్యము లేనట్లున్నది. ఇక్కడి సంగతులు మీకు విశదముగా తెలిపెదను. ఇక్కడి జనులు ద్రవ్యాపేక్ష చేతనే మంచిమంచి కన్యలను వయసుమీరునటుల పెంచియుందురు. అదంతయు రహస్యము. అట్లుండనిండు. మొదట వారియింటిస్త్రీలను సమాధానము చేయవలసివచ్చును. అందులో మీవయస్సు మిక్కిలి యెక్కువ. కావున కొంచెము యుక్తితో పనులు జరుపవలసియున్నవి. నేను నిష్కపటిని; న్యాయ స్థుఁడను. అయినను, తమకుగాను, నేనుకూడ కొన్నిదోషములకు లోఁ బడవలసియున్నది. అంతయు మీకొఱకుగాని వేరుకాదు. మీరు వేరుగా తలఁపగూడదు. ఇతరులకైన నేనీకార్యములో ప్రవేశించియుండను. కార్య సాఫల్యమునకుగాను కొన్నిదోషములకు లోఁబడవలసియున్నది. యత్నము లేదు. కావున నేను చెప్పినట్లు విని యీనాటకమును ముగింపవలయును. మొదట నేనొకబంగాళాను నద్దెకు తీసికొనెదను. (కొంచెము యోచించి) కావేరీతీరమున "మాధవబాగ్" అని యొకమంచితోట యున్నది. అందు "లక్ష్మీవిలాస" మను బంగాళా యున్నది. శ్రీమంతులందఱు నందే విడిదిచేయు దురు. దానికి నెలకు నూటయిరువదిరూపాయలు బాడుగ. మీ రొకనెల దానియందుండిన జాలును. మీపనియంతయు ముగించెదను. (స్వ) మీద్రవ్య మును ముగించెదను. (ప్ర) మీరొక శ్రీమంతులని చెప్పెదను. మీరు నిత్య బ్రాహ్మణసంతర్పణలు చేయుచుండవలెను. (స్వ) మాశిష్యమండలమునకు భోజనమునకు నిరాటంకము. (ప్ర) నేనీయూరనంతటను తమకీర్తిని ప్రకా శింపఁజేసెదను. మీరుమాత్రము మీమీసములకు వన్నె వేసికొనవలయును. ఆవన్నె యీయూరిలోనే దొఱుకును. ఒకసీసా వన్నె నుపయోగించిన మీ మీసములు నల్లపడును. మఱియు మీపండ్లూడి పోయినవి. అందువలన మీ

ముఖమున ముసలికళ కనుపించుచున్నది. కొన్ని దంతము లున్నను నవి వికారములుగాను అసహ్యములుగాను నున్నవి. వాటిని పీకించివేయవలెను. ఈ యూర నాకు తెలిసినవాఁ డొకఁడు మంచిపండ్లను కట్టును. మున్నూరు రూపాయ లిచ్చినఁ జాలును. క్రొత్తపండ్లు పెట్టుకొనిన నవి భోజనమునకును నను కూలము. అప్పుడు మీరు సొగసుగా కనుపింతురు. మీరు విలాసము చూపు చుండవలయును. ఎవరైన మీ వయస్సెంత యని యడిగిన 45 సంవత్సరము లని చెప్పవలయును.

సీ. నిగనిగలారుచు నెఱ్ఱప్రాయమును దెల్పు
వెలయుమీసలవన్నె వేయవలయు
పాలదంతములట్లు చాలుచూపుచునొప్పు
నిటుదంతపఙ్క్తి కట్టింపవలయు
కలనాణు లనువార వలచి పైఁబడునట్లు
తొనరసొమ్ముల మేనఁ దాల్పవలయు
ఎల్లరుఁగన్న శ్రీవల్లభుఁ డనుమాడ్కి
పెల్లువిత్తము వెదఁజల్లవలయు

గీ. బ్రాహ్మణార్చన లెప్పుడు పరగవలయు
చేరువారికి సంతుష్టిఁ జేయవలయు
అపుడు పదునారునేండ్ల ప్రాయంపుటింతి
బలిమిఁ జేపట్టు నిన్ను నప్పాజిరాయ.

ఓరీ! యెవరక్కడ?

(ప్రవేశము : శంకర)

శంకర.—స్వామీ!

దీక్షిత.—నీవు పోయి, జాతకములుంచిన మూటను తీసికొనిరమ్ము.

శంకర.—చిత్తము. (నిష్క్రమి)

దీక్షిత.—సరి. మీవయస్సు 45. నావద్దనుండు వ్రాయని జాతకములలో నొకదాని యందు మీ పేరుఁ జేర్చెదను. కాని మీగోత్రము?

అప్పాజి.—కాశ్యపగోత్రము.

దీక్షిత.—అదియుండనీ, గోత్రము నక్షత్రము నావల చేర్చెదను. కన్యకయొక్క గోత్ర నక్షత్రములు మొదట తెలిసికొనఁదగినవి. ముఖ్యము కన్యకను కుదిరింపవలెను. అది నన్ను చేరినభారము. నేనంతయు విచారించి భోజనానంతరము మిమ్ముఁ జూచెదను. వంట సిద్ధమైనది. తాము భోజనానంతరము కొంత విశ్రమింపుఁడు. నావద్ద కొంతధనముంచిన బాగుండును. ప్రకృతమొక నూరురూపాయ లుండినఁ జాలును. తర్వాత చూచుకొందును.

అప్పాజి.—"ప్రకృతము నూరురూపాయలు చాలును"? బాగుగనున్నది. ఇది క్షౌరమునకు ప్రారంభము. ఏమిచేయవలెను? లేదనిన గష్టము. మొదట ధారాళముగా నుండవలెను. లేకున్న కార్యములు కాఁజాలవు. (ప్ర) ఇదిగోనూరు రూపాయలు తీసికొనుఁడు (అని నోటునిచ్చును) కొంచెముచూచి ఖర్చు చేయుఁడు. నేను పోయివచ్చెదను. అంతయు నేర్పాటుచేయుఁడు.

దీక్షిత.—ఆవిషయము తాముచెప్ప నక్కరయేలేదు. మీద్రవ్యము నాద్రవ్యముగాఁ జూచి వ్రయముఁజేసెదను. (కనుసైగజేసి) మీరు యోచింపకుఁడు. పోయి వచ్చెదరా?

అప్పాజి.—పోయివత్తును. నమస్కారములు.

దీక్షిత.—సర్వేష్టసిద్ధిరస్తు.

అప్పాజి.— (నిష్క్రమి)

దీక్షిత.—భళిరే. మంచి ఆసామిదొరికెను. ఒక్కమాటలో నూరురూపాయలిచ్చెను. మొత్తము వెయ్యిరూపాయలు గ్రహింపవలయును. చూచెదను. వీనియొద్ద మావారినే పనికి నియమించి వీని విషయమంతయు తెలిసికొనియెదను.

(ప్రవేశము : శంకరుఁడు)

శంకర.—మహాస్వామీ! వామనుఁడను నొక చిన్న బ్రాహ్మణుఁడు తమ దర్శనార్థము కాచుకొని యున్నాఁడు.

దీక్షిత.—వామనుఁడన్న, చిన్నవాఁడని వేరే చెప్పవలయునా? మంచిది రానిమ్ము.

శంకర.—చిత్తము. (నిష్క్ర)

(ప్రవేశము : వామనుఁడు)

దీక్షిత.—(వాని ముఖవిలాసముఁ జూచుచు) (స్వ) బాలుఁడు బహు తేజస్విగానున్నాఁడు. ఈ చిన్నవాఁడు కన్యాన్వేషణార్థమే వచ్చినట్లున్నది. బాపురే! మంచిదినము. వీడెంత ద్రవ్యవంతుఁడో? చూచెద. (ప్ర) రమ్ము. కూర్చుండుము.

వామన.—నమస్కారములు. కామేశ్వరదీక్షితులు తామేనా?

దీక్షిత.—సర్వేష్టార్థసిద్ధిరస్తు. ఆహా నేనే. ఇంకెవ రనుకొన్నారు? తా మెవ్వరు?

వామన.—నేను పరదేశస్థుఁడను. తమ దర్శనార్థమై వచ్చియున్నాఁడను.

దీక్షిత.—సరి, అర్థమాయెను. నీకు లగ్నము కాఁదగియున్నది కాఁబోలు?

వామన.—ఔను. తాము చెప్పునది నిజమే. నాకు లగ్నము కాఁదగి యున్నది. (స్వ) చూచెద వీనియాశయము.

దీక్షిత.—తామేమి దేశస్థులా? కొంకణస్థులా? అథవా కర్నాటకులా?

వామన.—కర్నాటకులు.

దీక్షిత.—సరి. గోత్రము?

వామన.—అత్రి.

దీక్షిత.—సర్వమైత్రి. తమవయస్సు? ఇరువదినాల్గా? ఐదా?

వామన.—ఇరువదినాల్గు.

దీక్షిత.—మొదటిలగ్నమా?

వామన.—ఔను. మొదటిదే.

దీక్షిత.—మీ తల్లిదండ్రులున్నారా?

వామన.—చిన్నతనముననే గతించిరి.

దీక్షిత.—బాగు. అత్తమామలబాధయే లేదు. అక్కచెల్లెండ్రు?

వామన.—నే నొకఁడనే పుట్టినది.

దీక్షిత.—మిక్కిలి మేలాయె. ఒక్కరిబాధయు లేదు. వరుఁడు రాజు. కన్య రాణి. అయిన తమస్థితిగతు లెట్లు? వృత్తి యేమి?

వామన.—బహుదరిద్రుఁడను. ఊరిలో నిల్లు లేదు. అడవిలో చేను లేదు.

దీక్షిత.—(కోపముతో అసహ్యముతో వామనునిఁ జూచుచు) పో పొమ్ము. అవివేకీ! నీ తండ్రి యొక నిర్భాగ్యుఁడు. ఒక నిర్భాగ్యురాలిని పెండ్లిచేసికొని నీవంటి నిర్భాగ్యుని గనెను. ఇఁక నీవొక నిర్భాగ్యురాలిని పెండ్లియాడి నిర్భాగ్యులను గనెదవా! బుద్ధిహీనుఁడా. ఇక్కడినుండి వెడలిపొమ్ము. తంజావూరన్నఁ గన్యకలరాసు లున్నవనుకొంటివా యేమి? ఇచ్చవచ్చినవానికి సిద్ధముగా నున్న వనుకొంటివి కాఁబోలు. శుద్ధ యవివేకీ! లక్షాధికారిఁబోలె శ్రీమద్గాంభీర్యము

వహించి యడిగినదాని కంతయు "మేము; మాకు" అని ప్రత్యుత్తరమిచ్చి మోసముఁ జేయ నెంచితివా? వృథా కాలహరణముఁ జేసితివి. "మేము" అంట "మేము". నీవు. నీతల. నీవు శుద్ధ యవివేకివి. నీవంటి దరిద్రునితో నెంత కాలహరణ మాయెను?

వామన.—కాదండి స్వామీ! నేను లగ్నమునకుగాను తమయొద్దకు రాలేదే. మీరే నేను వచ్చినంతనే "లగ్నము కావలయునా" యని యడుగ నేను కావలె నంటిని గాని నేను తమయొద్దకు వచ్చినది లగ్నమునకుగాను కాదు.

దీక్షిత.—వచ్చినతోడనే నాతో నట్లు చెప్పవలయునా లేదా?

వామన.—నేను చెప్పునంతలో మీరే నన్ను ప్రశ్న వేయ సాగితిరి. అడిగినదానికి ప్రత్యుత్తర మియ్యకపోయినఁ దమకుఁ గోపము వచ్చునేమో యని యట్లు చెప్పితిని.

దీక్షిత.—అట్లనే యొక కన్య దొరకియుండినఁ బెండ్లిచేసికొన నెంచియుంటివి కాఁ బోలు? అది యుండని. ఎందుకై యిట వచ్చితివి? నీ కేమైనను విద్యవచ్చునా?

వామన.—ఏమో తమయొద్ద పని సంపాదించుకొనుటకు వచ్చితిని. భాగవతము, భారతము మొదలగు గ్రంథములనుఁ జూచినాను.

దీక్షిత.—మఱల మోసమే. "గ్రంథములఁ జూచినాను" అని యన్న నేమి? నీ తల. నేను వెయ్యిగ్రంథములను చూచినాను అంగడిలో.

వామన.—అట్లుకాదు స్వామీ! చదువుకొని యున్నాను. పురాణము చెప్పగలను. గీత కూడ............

దీక్షిత.—ఏమి? యేమి? యేమి? భారత భాగవతములను పురాణము చెప్పఁగలవా? అయిన నిట్లు కూర్చుండుము. (వామనుఁడు కూర్చుండెను). నీవు మంచి సమయమునకు వచ్చితివి. నీ కొక శ్రీమంతునియొద్ద పౌరాణికునిపదవి నిప్పించెదను. అతనియొద్ద పురాణముఁ జెప్పుచుండఁగలవా? నీకు దివ్యభోజనమును, దక్షిణయు దొరకఁగలవు. నీవు నా యిష్టానుసారముగా నుండిన లగ్నము కూడ చేయించెదను.

వామన.—చాల సంతోషము. మీకుఁ గృతజ్ఞుఁడనై యుండెదను. మీ రిష్టానుసారము వర్తించెదను. ఇంకేమి సెలవు?

దీక్షిత.—సరే. ఇక నేమియు లేదు. శ్రీమంతుల స్వభావము బహుసూక్ష్మము. వారి యొద్ద కండ్లుండియు గ్రుడ్డివానివలె నుండవలయు. చెవులుండియు చెవిటివాని వలె నుండవలయు. తెలిసెనా? నాకు మాత్రము నిజముఁ జెప్పుచుండవలెను. ఇది యంతయు నిష్టమా? నీ వూరక ఊఁగొట్టినఁ బ్రయోజనము లేదు. ఖండితము చెప్పుము.

వామన.—తెలిసెను. అంతయు తమయిష్టానుసారముగా నడిచెద నంటినే. మఱియు న న్నేల నడిగెదరు?

దీక్షిత.—అట్లయిన మేలాయె. స్నానముచేసి శీఘ్రముగ రమ్ము. భోజనము సిద్ధముగా నున్నది. భోజనానంతరము శ్రీమంతులయొద్దకుఁ బిలుచుకొనిపోవలయు. సిద్ధముగా నుండుము.

వామన.—చిత్తము. (నిష్క్ర—)

దీక్షిత.—(స్వ) అహరే! నా నాటకమునకు మంచిపాత్రలును, మంచియుపకరణములును దొరకుచున్నవి. వీఁడో మిక్కిలి విద్యావంతునిబోలె కాన్పించుచున్నాఁడు. అందున బహుదరిద్రుఁడు. లగ్నాపేక్షకూడ నున్నది. సందేహము లేదు. చూత మేరీతి దిగునో? అంగనాలగ్నమునకుఁ దగునో లేక నంగలగ్నమునకుఁ దగునో.

కార్యభాగములు రెండుగా నున్నవి. మునిసిపల్ కచేరిలో జనన మరణ పట్టిక యున్నది. నావద్ద కన్యకలయొక్కయు వరుండ్లయొక్కయు పట్టిక యున్నది. చూచెద మాశ్రీమంతునకుఁ దగినకన్యక యెం దున్నదో. (పుస్తకము నను చూచుచు) రూపవతులపట్టికఁ జూతునా? వలదు. మొదట వయసు పట్టికఁ జూచెదను. అటుతర్వాత రూపపట్టిక చూడవచ్చును.

కావేరి. వయస్సు 18. నిన్ననే లగ్నమునకు శ్రీరంగమునకుఁ బోయిరి.

కృష్ణవేణి. ,, 16. బహునలుపు. ఊఁహూఁ.

తుంగ. ,, 16. పిల్లికన్నులు. మాకన్యాపేక్ష.

గంగ. ,, 16. మెల్లకన్ను. యెఱ్ఱవెండ్రుకలు. కంటిలో నీరు కాఱుచుండును.

యమున. ,, 15. నవనాగరకసంఘమునకు చేరినది. సీమనుండి వచ్చు చిన్నవానికి నిశ్చయమైనది.

సుందరి. ,, 15. మంచిరూపవతి.

(పుస్తకము మూసి యోచించి) తండ్రియెవరు ? ఓహో తెలిసెను. ఆనందభట్టు. సరి. మిక్కిలి ద్రవ్యాపేక్ష గలవాఁడు. నాకు తెలియును. ఎందో చూచినట్లున్నది. (యోచించి) అవును. ఇప్పుడే జ్ఞప్తికి వచ్చుచున్నది. పోయిన సంవత్సరమున నే యెక్కడనో చూచినాను. నేనే పోయి ఆనందభట్టును చూచెదను. ఆనంద భట్టు నాకు తెలియును. అయినను పరిచయము తక్కువ. ఇదియే సరిపడ వచ్చును. పోయి విచారించిన నంతయు తెలియునుగదా? సరి. ఇదిగాక యింకెందరో యున్నారు. ఈ కన్య సరిపడకపోయిన ముందు చూతము. ఇప్పుడు స్నానమునకు వేళ యయినది. పోయెదను. (నిష్క్ర—)

శ్రీ

సుందరీ విజయము.

ప్రథమాంకము, తృతీయరంగము.

-:o:-

తంజావూరు - వీథి

(ప్రవేశము : వామనుఁడు నడికి పోవుచు)

వామన.—భళిరే! ఈదీక్షితుఁ డెంత నేర్పరి యనవలయు? నామిత్రుఁ డణ్ణాజీరావు నాకువ్రాసిన దీ యప్పాజీరావు విషయమే. ఈవృద్ధుఁడు తన వివాహమునకు మంచి మధ్యవర్తిని నేర్పఱచుకొనియున్నాఁడు. దీక్షితుఁడో కన్యాఘటన దీక్షయం దపూర్వప్రజ్ఞావంతుఁడని తోఁచుచున్నది. అయినను నీపాపాత్ముఁడు ధనాశాపిశాచావేశితుఁడై కసిగందువుల, నేమియు నెఱుఁగని చిఱుపాపల, మనోవివేకహీన బాలామణుల, అనురూపవరసముద్వాహపరమానందాపేక్షకలగు ముద్దుబిడ్డల వారితలిదండ్రులకు ధనాశఁ జూపి వృద్ధులకు, కురూపులకు, దుర్గుణులకు, దుష్టులకుఁ గట్టి పరమపావనఫలదాయకమగు వారిజీవనము నన్యాయముగ పాడుచేయుచున్నాఁడు గదా? ధనాశ మనుజుని నెట్టికార్యమునకైనఁ బూనఁజేయును గదా?

చ. వరగుణసంపదన్ దొలఁగి పాఱఁగఁజేయు, సుధర్మభావనల్
విఱియఁగఁజేయు, మైత్రినటు వేఱుగఁబోవఁగఁ జేయు, నీతినిన్
సరగునఁ బాపు, బంధులను చయ్యన దూరముఁజేయు, ధారుణిన్
పరగఁగ నీధనాశ మదిఁ బాసినవాఁడె కృతార్థుఁ డారయన్"

"నూరసత్యములఁ బల్కియైన నొక్కవివాహము చేయుము" అను సామెత యీ దీక్షితునియెడనే సమన్వయమగుచున్నది కాఁబోలు. చూచినంతనే లోకులందఱు "సాక్షాత్ విరూపాక్షుఁడ"న విభూతిత్రిపుండ్రములేమి, రుద్రాక్షమాలికలేమి, ఆ శివనామోచ్చారణయేమి, ఆవేషమేమి, అనక్కవినయంబు

లేమి, లోకమున వంచించుట కెట్టి వలను పన్నియున్నాఁడీ మాయకారిబాపఁడు? తనపాపము దినదినము సంచితమగుచుండ ధనసంచయంబుల నాశించుఁగాని యమనికేతనంబున దాను సంచితంబొనర్చు పాపసంచయంబుల నించుకంతయు గణింపఁడు. తనకతమున నితరులకు సైతము గల్గు ఘోరపాతకవిసరంబు లెన్నియోగలవని తలంపఁడు. అకాలవైధవ్యము, దురాచారము, గర్భపాతము, శిశుహత్య, హీనసంతానము, ఇత్యాదిపాతకంబులు వేనవేలు జగంబున నీదీక్షితుని మూలమున నల్లుకొనుచున్నవి. స్వార్థపరాయణుండై తాను చెడియు నొరుల నరకకూపావతరణంబుల గారించియు పరమమంగళప్రదమై, ధర్మప్రజాసంపత్త్యర్థకమై పురుషార్థప్రదాయక మయిన వివాహమును బాలికామాంసవిక్రయ రూపముగ నొనర్చియున్నవాఁడు గదా? ఏమిచేయుదును?

ఇఁక నీయప్పాజియో కడుంగడువృద్ధుఁడయ్యును కామగుణంబున వృద్ధుఁడుగాక దైవధ్యానగరిష్ఠుఁ గాలంబుఁ గడపుట మాని వయఃపురుషసంతోష సంతతిదాయకంబగు వివాహంబున కృతనిశ్చయుండై పాపమనక, హేయమనక, పరిహాసాస్పద మనక, ఆత్మమానససంకటంబుల నారయక, తుదకు ఆత్మవినాశమును సరకుగొనక నీదీక్షితునకు వలసినంత ధన మొసంగి యుద్వాహముఁజేసికొన నెంచియున్నవాఁడు గదా? అయ్యో! బ్రాహ్మణ్య మెట్టి వృత్తి నవలంబింపవలసివచ్చెను? వేదశాస్త్రపఠన మడుగంటెను. జపతపంబులు నీటఁ గలసెను.

సీ. వేదశాస్త్రంబులు బూదిలోఁగలసెను
నిఖిలధర్మంబులు నీటఁగలసె
వరనీతిగుంభనల్ ధరణిలో నడుగంటె
నఖిలకర్మంబులు నగ్నిఁజొచ్చె
జాతిధర్మంబులు జాఱెను సంధ్యాది
మహితకర్మంబులు మంటఁగలసె
యజ్ఞయాగాదు లయ్యంబరంబంటె
భూరితపంబెల్ల పేరడంగె

గీ. పరఁగ బాలావివాహముల్ పరిఢవిలె
ముసలిపెండ్లిండ్లు నెన్నియో నెసఁగఁజొచ్చె
భ్రూణహత్య లవెన్నియో పొలుపుమీఱె
నౌర! కలికాలమహిమ మత్యద్భుతంబు.

ఎట్టివారును స్వకులోచితవృత్తినిమాని నీచవృత్తిని నాశ్రయింప సమకట్టిరి. సమస్తవర్ణాశ్రమధర్మంబు లేయూర నున్నవో తెలియ శక్యము గాకున్నది. పరస్పరమతభేదంబు లనేకంబులయి మనుజు లంతఃకలహంబులఁ బెంచుకొనుచున్నారు. ఇట్టి ధర్మవిహీనమహీసురులఁ గాంచి యితరవర్ణంబులవారు నిందింపసాగిరి. అట్టిచోఁ బరస్పరైకమత్య మెట్లు కలుగును? కలుఁగనిచో దేశాభివృద్ధి యెట్లు పొసఁగు? సంఘసంస్కారము లెట్లు రాజిల్లును? రాజిల్లనిచో రాజనీతి యెట్లు ప్రవేశమున కెడమిచ్చు? కావున సంస్కారంబు సార్వజనీనంబై లోకంబున వెలింగినఁ గాక రాజనీతి చొర శక్యముకాదు. కావుననే కొందఱు బాలకులు యుక్తాయుక్తపరిజ్ఞానశూన్యులై రాజనీతిని ప్రవేశించి యనేకాధర్మకార్యతత్పరులై నాశిల్లుచున్నవారు. అట్టి యధర్మకార్యాచరణంబున రాజద్రోహమునకుఁ బాత్రులగుచున్నారు. కావున నేను సర్వప్రయత్నము లొనర్చి బాలకుల రాజనీతియందు ప్రవేశింపకుండఁజేసి వారికి రాజభక్తినే యుపదేశ మొనర్చెదను. ముఖ్యముగ సంఘసంస్కారంబులఁ దెలిపి తత్సంస్కారంబులవచించుటట్లుండ నాచరించునట్లు చేసి పిదప రాజనీతియందుఁ బ్రవేశించునట్లు బాలకుల కుపదేశ మొనర్చి రాజభక్తిని జక్కఁగాఁ దెలిపి వారి ప్రజ్ఞావంతులుగాఁ జేసెద. మన దేశస్థుల కైకమత్యము బోధించి స్వమత, స్వకుల, స్వజన, సంతతాభిలాష నెల్లెడల నెద కొల్పెద. వృద్ధవివాహ, విధవవివాహ, బాలావివాహ, కన్యావిక్రయ, వరదక్షిణాది సర్వవిధ దురాచారంబులఁ దొలఁగింపఁజేయుటకై నా యాయువును వినియోగించెద. ప్రపంచమున స్వదారపుత్రపోషణమున నెంతయు నసమర్థులై, స్వోదర పోషణవిధికై నను పరసేవాప్రయాసమున నెంతయో పాటుపడుచుండు నిర్ధనులు, నిస్సహాయులు, నిష్పాటవులు సయితము వైవాహిక మంగళకుతూహలబద్ధచేతస్కులై యుందురన్న కట్టా! యింతకన్న పరమహేయ దేశవినాశనప్రతి మొండు కలదే? తాము నిర్భాగ్యులై నిరస్తసౌఖ్యులై నిస్పృహులై యుండుటకుఁ దోడు తమ హతభాగ్యోదరమున పూర్వజన్మపాప పరి

పాక సంజాతు లగు తనయుల నైతము నిర్భాగ్యులుగను, హతభాగ్యులుగను, దారిద్ర్యదేవతాసమాలింగితులుగనుఁ జేయ నెంచుటకంటె ప్రపంచదుస్థితి వేఱొకటి కలదే? అందుకు నే నొక్కఁడ త్యాగాఋఁడనై, దారపరిగ్రహాభిలాషను దూరమునఁ బాసి, లోకదరిద్రజనవివాహాభిలాషభంగపరమోహదేశమహాగురుఁడనై స్వదేశంబు నుద్ధరించెదఁ గాక.

ఉ. ఆర్చెద భాగ్యహీనజనతా త్తవివాహమనోరథంబులన్
ఆర్చెద వృద్ధజంబుకకృతాంచితహీనవివాహవారముల్
ఓర్చెద నెన్నికష్టముల నొయ్యన దేశవివర్ధదీక్షచే
తీర్చెద భూమికష్టముల తీర్చెద నాదుప్రతిజ్ఞ ధారుణిన్.

నాకు శ్రీమంతునొద్ద సేవావృత్తి దొరకినది గదా? దీనిచే నావృద్ధుని వివాహభంగ మొనర్చుట నాకు సులభసాధ్యము. అయిన నిది మోసకార్యమేయగును. కాని మోసకార్యమును నాశమొనర్చుటకు మోసకార్యమే యుపయోగకారి. పరిణతఫలము దుష్టమా? నిర్దుష్టమా? యని యెంచవలయుఁ గాక మార్గముల విషయమున నాలోచించుట పరమవ్యర్థము. దినదినపురాణశ్రవణంబులచే వృద్ధవివాహానర్థముల వానికి బోధించుచుండెద. ఈ దీక్షితుఁడు నన్ను శ్రీమంతుని సేవయందుంచి నాచే నక్కడిరహస్యముల నెఱుఁగఁ గోరుచున్నాఁడు. వీనికిఁ దగినట్లు నటించుచు నామములఁ బెట్టెద. "చెవు లుండియు చెవిటివాఁడుగ నుండవలె" నఁట. "నో రుండియు మూకవానిగ నుండవలె" నఁట. అట్లే యుండెద వీని విషయమున.

అహా! ఈ యోచనలచే ప్రొద్దు చాలపోయినది. ఇఁక నదికిఁబోయి స్నానమొనర్చి, శివదర్శనముఁ గావించి, శ్రీమంతునియొద్దకుఁ బోయెద.

(నిష్క్ర-)

సుందరీ విజయము.

ప్రథమాంకము, చతుర్థరంగము.

తంజావూరు-దేవస్థానము

[ప్రవేశము. సుందరి; మంజరి]

(అనుబంధము. 3)

సుందరి.— మంజరీ! "ఏమో సంతోషసమాచారము వచ్చినది; తరువాత చెప్పెదను" అంటివే యదియేమి? మీయన్న సుందరరాజేమైనను వ్రాసినాఁడా? అతని స్నేహితుఁ డణ్ణాజిరావు కూడ ఈ సెలవుదినములలో నిక్కడికి వచ్చుచున్నాఁడా?

మంజరి.— అది యట్లుండనీ. విజయుఁడు సీమనుండి వెడలి నాఁడఁట. బొంబాయికి నేఁడో రేపో వచ్చునఁట. ఇంక మదరాసుకు నెనిమిది దినములలో వచ్చుచున్నాఁడు. ఇంకేమమ్మా కలెక్టరుభార్య కాఁబోదువు. నీకేమి తక్కువ?

సుందరి.— అణ్ణాజి మైసూరు డిప్టీకలెక్టరు పరీక్షను గడతేఱినందున నిన్ను నేను హాస్యము చేయుదునని ముందుముందుగా నన్నే హాస్యము చేయుచున్నావో? అదియుండని. సీమనుండి వచ్చినవారల కులబాహిరులఁ జేతురఁట నిజమేనా? ఈ యూరఁ గొందఱాక్షేపణఁ జేయుచున్నారు. తలఁచుకొన్న నాకు భయమగుచున్నది.

మంజరి.— ఇందుకా యోచన? ఇప్పుడెందఱో సీమనుండి వచ్చినారే వారినందఱిని ఏమిచేసినారు? అందునను గొప్పయుద్యోగముగలవారిని నేమియుఁ జేయఁజాలరు. మీ మేనమామ యూరకనిశ్చయించునా? అందులో కుమారునికి గొప్పపని యయినది. ఇఁక లోకమునే తలక్రిందుచేయును.

ఉ. ఆడుదు రెన్ని నిందలొ ధనాగమహీనదరిద్రులన్ ధరన్
గూడుదు రెన్ని పాపముల గొబ్బునఁ జేసిన స్వర్థశాలులన్
జూడఁగ రాజకీయపదశోభితులైన ననంగ లేరు తా
వేడుకఁ జేయ నెంతురు వివేకవిహీనులు వైదికోత్తముల్.

మాయన్న సుందరరాజు వచ్చినతోడనే యంతయుఁ జెప్పును. ప్రొద్దయినది. అందఱును కాచియుందురు. పోదమురమ్ము.

సుందరి.— అవును మఱచితిమి. పోదముగమ్ము

(నిష్క్రమింతురు.)

శ్రీ

సుందరీ విజయము.

ప్రథమాంకము, పంచమరంగము.

తంజావూరు - దేవాలయము

[ప్రవేశము. గోపి, గంగ, రాజామణి, నాగమణి, తుంగ]

గోపి.—గంగా! మన సుందరియు మంజరియు నింకను రాలేదేమి? అందఱు వచ్చినారే!

గంగ.—ఏమో నాకును దెలియదు. తుంగ వారి యింటివద్దనే యుండును. కావున నామెకు వారి విషయము తెలియును. తుంగా! నీకుఁ దెలియునా వారేల రాలేదో?

తుంగ.—తెలియకేమి? విజయునకు కలెక్టరు పని యయినదఁట. సీమనుండి యిఁకనెనిమిది పది దినములలో నిక్కడికి వచ్చునఁట.

రాజా—సరే. అంత గొప్పవానిని బెండ్లిచేసికొనఁబోవు సుందరి మా బోఁటివారితో నాడుకొనుటకు వచ్చునా?

నాగ—సరిపోయె. వానిని పెండ్లాడి వాని ప్రియురాలైనపుడు గదా?

తుంగ.—సందేహమేమి? వాని పేరు చెప్పినపుడెల్ల సుందరి మదిలో నుప్పొంగుచుండును, అదియుఁగాక వాఁడామె మేనమామకుమారుఁడు, ఆమెతల్లి యూరకుండునా?

నాగ.—ఏమో నమ్మక్క, దాని తండ్రి ఆనంద భట్టునకు దానిని విజయున కిచ్చుట కిష్టము లేదఁట. ఆ విషయమును గుఱించి మా తండ్రి మా తల్లితోఁ జెప్పుచుండెను. ఏమో కులాచారకలహమఁట.

గోపి—మీ రందఱు పొరపాటు పడియున్నారు. మైసూరు కలెక్టరుపనికి పోవునది అణ్ణాజియఁట; పోయిన సెలవుదినములలో నిక్కడికి వచ్చియుండెనే యతఁడు.

గంగ.—ఔను. సుందరరాజుతో వచ్చియుండెను. మంజరిని పెండ్లిచేసికొనుచున్నాఁడఁట. మైనూరు పిల్లవాఁడు.

తుంగ.—వాఁడా? నాకు తెలియును లెమ్మి, మంజరిని పెండ్లి చేసికొనుట నిజము. అంతయుఁ గుదిరినది కాని వాని పినతండ్రి సమ్మతింపలేదని మొన్న నే మనము వినియుండలేదా?

రాజా.—అవునవును. నాకును దెలియును.

తుంగ.— కావున నేనేమియు పొరపాటు పడలేదు. విజయుఁడే సీమనుండివచ్చునది, వానికే కలెక్టరుపని యయినది.

రాజా.— అదిగో! వారే వచ్చిరి. అడిగిన నన్నియుఁ దెలియును.

[ప్రవేశము. సుందరి, మంజరి]

అందఱు.—రండు; రండు; ఇటుదయచేయుఁడు, పైనదయచేయుఁడు. కలెక్టరు డిప్టీ కలెక్టరు వారిభార్యలు వచ్చుచున్నారు. దారి విడువుఁడు.

సుంద.—చాలును లెండే. కొంచెము తడవయిన నిదియేమి కుచేష్టయే? మీరెప్పుడును ఆలస్యముగా రాలేదో? మేమొక్కరమేనా యాలస్యము చేసివచ్చినది? ఇంకను సరస్వతి, యమున, గోదావరి వీరలు రాలేదే?

సుందరీ —కృష్ణవేణి యెక్కడ? కావేరి యెక్కడ?

గోపి — అందఱు సముద్రమునకుఁ బోయి యున్నారు.

మంజరి.—సరస్వతియు, యమునయు, గంగతో కలిసి యున్నారు.

గోపి.—సరి. మీహాస్యమునకేమిలే సుందరీ! మీ విజయుఁడు. రానున్నాఁడంట నిజమా?

గంగ.—మంజరీ! మీయన్నాజికూడ నింతలోనే వచ్చునఁట నిజమేనా?

సుందరి.—ఏమో నాకు తెలియదు పొమ్మి.

మంజరి.—అవును. నీమగఁడుకూడ వచ్చుచున్నాఁడఁట. నిజమేనా?

గోపి.—పోవనీ యెంతకోపమే నీకు. అది యుండనీ. పెండ్లిచేసికొను మునలివారందఱు ఈ యూరికేల వచ్చెదరే?

తుంగ.—(సుందరినిమాచుచు సమ్మదముగా) ఈ యూరి 17-18 సంవత్సరముల యీడుగల కన్యలు దొరకుదురఁట. అందు కేవత్తురు. అందునను బుద్ధిమతులైన కన్యలు దొరకవలెనన్న నీయూరు మొదటిది.

మంజరి.—అందుకే కాఁబోలు మీతండ్రి నీకు నాలుసంవత్సరము లప్పుడే పెండ్లిచేసినది. పావడవిడిచి చీరకట్టుకొనుటకు మునుపే పెండ్లి చేసికొనినది చాలదా? మగఁడనవెట్టివాఁడో తెలియకమునుపే పెండ్లిచేసికొనుటకంటె 18 యేండ్లప్పుడు పెండ్లియాడుటయే మేలు.

రాజా.—ఊరక మీరేల కలహమాడెదరే? ఇప్పుడెవరైనను ముసలివారు వచ్చినారా?

గోపి.—ఎవరో మైసూరునుండి శ్రీమంతుఁడు 60–70 సంవత్సరముల చిన్నవాఁడు, ధనికుఁడు వచ్చినాఁడఁట.

(అనుబంధము. 4)

తుంగ.—పెరిఁగినకన్య లందఱు కొంచెము జాగ్రతగా నుండవలెను. సుందరీ! నిక్కమే కదా?

సుందరి.—పెండ్లి నిశ్చయము కాని వా రందఱు బహు జాగ్రతతో నుండవలయును.

గంగ.—పెండ్లిముగియువఱకు నందఱు జాగ్రత్తగానే యుండవలసినది. ద్రవ్యమంతటిని త్రిప్పఁగలదు.

నాగమణి.—అవును. మా కావేరిగతి యేమాయె? ద్రవ్యాశచే నెట్టి ముసలివానికిచ్చిరి? ఒక ముసలివాఁడే కాదు. అదేమి రూపమే మాయమ్మ!

గంగ.—అయ్యో పాపము! ముఖ్యము స్త్రీజన్మమెత్తి భూమినిఁ బుట్టరాదు. ఆమె తండ్రి ధనాశచే నిట్లామె గొంతుకోసెను.

గోపి.—సుందరీ! చూడుమమ్మా! మీ తండ్రికి మిక్కిలి ధనాశ. దానివలన నీవు ముసలివానిని మాత్రము పెండ్లిచేసికొన వలదమ్మా.

సుందరి.—మా తండ్రి యెన్నఁడు నట్లు చేయఁడు. అంతయు మా తల్లిచేతిలో నున్నది. ఆమెకు తన యన్నపైన మిక్కిలి ప్రేమ.

గంగ.—ఔనౌను. మీ తల్లికి విజయుఁడనిన పంచప్రాణములు మేనల్లుఁడని. ఇఁక నీ కన్ననో చెప్పనట్లయే యనావశ్యకము.

గోపి.—ఏమైనఁగాని, శ్రీమంతుని పెండ్లి ముగియువఱకు కొంచెము యోచింపఁదగినదే.

మంజరి.—పోవని లెమ్మా మన కేల నీ పాడువిషయము? వచ్చి చాలకాల మాయెను. మన ఫలాహారముల నిర్వర్తించి, దేవతా దర్శనమునఁ గృతార్థులమై యిండ్లకుఁ బోవుదము.

(సుందరియు మంజరియు తప్ప నందఱు నిష్క్రమింతురు.)

సుందరి.—మంజరీ! ఏమే వీరిట్లు పలుకుచున్నారు? వీరిమాటల వినినప్పటి నుండి నాకు భయము పుట్టినది. మా విజయుఁ డింతలోననే వచ్చుననుట నిజమేకదా?

మంజరి.—మనకేలనే భయము? ఎందఱో వచ్చెదరు. ఎందఱో పోయెదరు. ఇఁక మీ విజయుఁడో, యింతలోననే వచ్చుచున్నాఁడు. పెద్దపని యయినది.

సుందరి.—ఏమోనమ్మా! నా కేమో యోచనగానే యున్నది.

(అనుబంధము. 5)

వామన.—(గర్భగుడిలో నుండి వెలుపల వచ్చును)

సుందరి }
మంజరి }.—(నమస్కరింతురు)

సుంద.—(మంజరితో రహస్యముగా) ఇదేమే! దేవుఁడు వచ్చె ననుకొంటి!

(మఱల బాలికలందఱు ప్రవేశింతురు, నాట్య మాడుదురు. తర్వాత దేవతాదర్శనముఁ జేసికొని పోవుచుండ దీక్షితులు ప్రవేశించి యందఱినిఁజూచును.)

తుంగ.—అబ్బ! ఆశాస్త్రిని చూచితిరా? ఎంత పెద్దకడుపు? బహుశః భోజనము చేసి వచ్చినట్లున్నది.

గంగ.—పండుగభోజన ముండవచ్చును.

సుందరి.—కాదే. బొట్టుకూడ పెట్టలేదు. భోజనమెట్లు చేసియుండును? భోజనము లేదు ఏమియులేదు. అతని కడుపే అంత పెద్దది. భుజించి యింతసేపటికి దేవస్థానమునకు వచ్చునా?

మంజరి.—అబ్బ! ఎంత పెద్దకడుపు! ముప్పది నలువది కుడుములు పట్టవచ్చును!

నాగ.—అదేమిగొంతే? కుడుములు లడ్డులు అట్లే మ్రింగుచుండును కాఁబోలు!

సుంద.—ఇతఁడే కాఁబోలు ఆనాఁడు కావేరియింటికి వచ్చినవాఁడు? రెండవపఙ్క్తి వారికి భక్ష్యములు లేకుండచేసెనఁట!

మంజరి.—కాదే సుందరీ! రెండవపఙ్క్తివఱకేల పోయెదవు? మొదటిపఙ్క్తిలోనే కొనవారికి లేకుండఁ జేసెనఁట!

గోపి.—ఇతఁడు భోజనమునకు కూర్చుండినపుడు నీళ్ళు త్రాగుటయే లేదఁట!

సుందరి.—ఊరకుండుఁడు: వచ్చుచున్నాఁడు. వినఁబడునేమో.

మంజరి.—వచ్చెవచ్చె. ఇఁక మనము పోదమురండు.

(దీక్షితులు ప్రవేశించును, అందఱు నిష్క్రమింతురు.)

దీక్షిత.—ఎంతగర్వము వీరికి? ఈచిన్నదియా సుందరి? ఎంత పెరిఁగిన పడుచు! చూడవలయు నీ శ్రీమంతుని పుణ్య మెట్లుండునో. ఇప్పుడేల; దేవతాదర్శనముఁ జేసికొనిపోయెద. (నిష్క్రమించును.)

ప్రథమాంకము—సమాప్తము.

శ్రీ

సుందరీ విజయము.

ద్వితీయాంకము - ప్రథమరంగము.

తంజావూరు-ఆనందభట్టుగృహము

(ప్రవేశము. ఆనందభట్టు)

ఆనంద.—ఆఁడుపిల్ల మాత్రము పుట్టఁగూడదు. పుట్టినప్పటినుండియు వరవిచారణ ప్రారంభమగును. పదునైదు పదునాఱు సంవత్సరములకైనను ముగియదు. ప్రపంచమున కోట్లకొలఁది జనులున్నారు. అందనేకులు తమ కన్యకలు ఋతుమతులైన తర్వాత వారికి పెండ్లిచేయుదురు. కాని బ్రాహ్మణులుమాత్రము తమ బిడ్డలు ఋతుమతు లగునంతలో చచ్చి సున్నమై యెక్కడనైనను వెదకి యెవరినో ముదుసలినో గ్రుడ్డినో తెచ్చి పెండ్లిచేయుదురు. "అష్టవర్షా భవేత్కన్యా" యని శాస్త్రముఁ జెప్పుదురు. దానిని "అష్టాదశవర్షా భవేత్కన్యా" యని మార్పవలయు నని నా యాశయము. అట్లయినచో, కన్య వయస్సెక్కువగుకొలఁద్ది కన్యాదక్షిణ యెక్కువ యగుచుండును. ఎవరో పాడు "వరదక్షిణ" యని యేర్పాటుచేసియున్నారు కాని "కన్యా దక్షిణ" యని నియమించియుండఁగూడదా? ఇట్టిదానికి శాస్త్ర మేల కావలయు? సందర్భములంబట్టి కన్యాదక్షిణ వరదక్షిణ యగుచున్నది. వరదక్షిణ కన్యాదక్షిణ యగుచున్నది.

నా పుత్రిక పెరిఁగియున్నది. అందువల్ల సుఖములేదు. "కన్యక పెరిఁగియున్నది. వరుఁడు బి. ఏ ప్యాసు అయియున్నాఁడో; పిల్ల సుఖపడవచ్చును" అని వ్యము చేసికొని యొక్కతూరి వెయ్యిరూపాయలు వ్యయమొనర్చి పెండ్లి చేయుదుమన్న నక్కడికి నిలుచునా? శ్రావణము, సంక్రమణము, దీపావళి మొదలగు పండుగలకు అల్లుని పిలుచుకొనివచ్చియే తీరవలయును.

వీటితో మేము దివాళి తీవవలసినదే. పోనీ. "పండుగ, అల్లుని నింటికిఁ బిలిపించినాము" అని యథాశక్తి నేమైన నిచ్చినతీసికొందురా? ఇప్పటి పిల్లకాయలు బైసికలు, గ్రామఫోను, గడియారము ఇవి వీరి కిప్పింపవలయునఁట. అంతటితో తీఱినదా? వీరు చదువునప్పుడు "మధ్యే మధ్యే పానీయం సమర్పయామి" యన్నట్లు అప్పుడప్పుడు వీరికి కావలసినంత డబ్బిచ్చుచుండవలయును. దీని నంతయు భరించినను నూఱకుందురా? వార్తాపత్రికలకు లేనిపోనిది స్వదేశియని, స్వరాజ్యమని, బాయికాటో, అబ్బాయికాటో, యేమో అందురే, ఏదో యొకకాటు వ్రాయుదురు. ఆకాటు తామే తెచ్చుకొని తుదకు కారాగృహమునకుఁ బోవుదురు. మేము దానికై కొంప దొడ్డి యమ్మి యున్న డబ్బంతయు వ్యయమొనర్చి వారిని విడిపించుటయగును. ఇంతలో గ్రహచారము చాలక నల్లుఁడే "గచ్ఛతి" యాయెనా చచ్చువఱకు వాని భార్యను బిడ్డలను కొంపపాడుచేసుకొని సంరక్షించుట మాప్రాణము చుట్టుపడును. పోనీ అల్లుఁడు పోయినను నతఁడుంచిన బంగారు బిడ్డయున్నది కద్దా దానితో సంరక్షిత యగు నందమా, వట్టి వరదక్షిణలు కావలయునని వెడిజంభమే కాని గురుగింజంత బంగారు కూడ వేయుటకు గతియుండదు. కావున చదువుకొనిన పిల్లవాండ్లని కన్యకనిచ్చి మాయిల్లు పాడుచేసికొనుటయే కాని వేరు కాదు.

ఇఁక కేవలము డబ్బుగలవాని కిచ్చితిమా యా యవస్థ యింకను కష్టము. ద్రవ్యవంతుల కండ్లెప్పటికిని పైననే యుండును. అత్తమామలు వారికి లక్ష్యము లేదు. సోడావాటర్ త్రాగుటయందు మేరయే లేదు. మాట యెత్తిన సోడా, లిమనెడ్, చుట్టలు, వీళ్ల పై, కాలరు, బూట్సులకే యున్న డబ్బంతయు పాడగును. ఇవన్నియు నట్లుండ, రూప మెట్లైన నుండని, నల్లఁగ నుండని యెఱ్ఱఁగ నుండని, క్రాప్ అఁట, క్రాప్ చేసికొనుట. మాదిగవారివలె తల యుంచుకొని సైకిల్ పైన తిరుగుట. దానిపై లంజల నుంచుకొనుట. రోగములో పడి చచ్చుచుండుట, పిల్లనుగోడు పెట్టి దానితో మాట్లాడకుండ దానిని విడిచిపెట్టుట, పోకిరిలతో సహవాస మొనర్చుట. ఇస్పేటు, మీసాఫ్ ఆడి అప్పుచేసి తీర్పఁజాలక నెక్కడికైనఁ బరుగెత్తిపోవుట. ఇవియే సుఖములు. విద్యావంతుని కిచ్చిన నాగోడు. ధనవంతుని కిచ్చిన నీగోడు. చిన్న పిల్లవాండ్ల కిచ్చి యిట్టి యవస్థ ననుభవించి యనుభవించి నాకు చాలైనది. పాపము బుద్ధి మతి యనుట నా ప్రాణమునకు వచ్చినది. అయిన నది బయటికి వచ్చుటెట్లు? భయములేదు. కావున అనుకూలుఁడగు వరుఁడు దొరకువఱకు కాచి యుండు

టయే మేలని తోఁచుచున్నది. నాకుఁ జూడ పై కారణములవలన కొంచెము వయస్సుచెల్లినవారి కిచ్చి పెండ్లి చేయుటయే మేలనియు లాభకర మనియుఁ దోఁచుచున్నది. అట్టివాఁడు ద్రవ్యవంతుఁడుగానే యుండును. రెండవ పెండ్లి కావలసినవాఁడే యై యుండును. వరదక్షిణ వ్యయము లేనేలేదు. దీపావళి మొదలగు పండుగలకు పిలుచుకొనివచ్చు బాధయులేదు. అందును మా సుందరి వలె కన్ను ముక్కు బాగుగనుండి రూపవంతురాలై పెరిఁగి యుండిన పక్షమైనయెడల నింకను మేలు. మేము వరదక్షిణ యిచ్చుట లేక పోవు ననుట యొక్కటియే కాదు. కావలసినంత కన్యాదక్షిణ చేతికి తీసికొన వచ్చును. మామకు గొప్ప బహుమానము దొరకును. పెండ్లివ్యయము కూడ అల్లుఁడే భరించును. పిల్లపై బహుదయగా నుండును. బావమఱఁదులను వాఁడే చదివించును. పడుచు అక్కచెల్లెండ్రను వెంటఁబెట్టుకొనిపోవును. కొన్ని సందర్భములలో అత్తమామలను కూడ తన యింటియం దుంచుకొనును. మఱికొన్ని సందర్భములలో వాఁడే వచ్చి అత్తమామల యొద్దనుండి అంతయు వీరి కొప్పగించును. ఒకవేళ వాఁడు గతించెనా అంతయు మామదే. ఏ దుఃఖమును లేదు. పిల్లకుమాత్రము రెండుదినములు దుఃఖము. తర్వాత నంతయు నభ్యాసమైపోవును. మంచి బాల్యప్రాయపు వారినిఁ బెండ్లియాడిన బిడ్డలు ముండమోయరా ? వారి వారి యదృష్టముతో ముత్తైదువతన ముండును. మొదటనే దేవుఁడు వారివారి నొసట వ్రాసియుండును. మనమేమి చేయఁగలము ? ఇదంతయుఁ జూడ, ఎక్కువ వయస్సు తప్ప మిగిలినవన్నియు ననుకూలతులు, లాభకరములు. కావున మా సుందరిని వయస్సు చెల్లినవానికిచ్చి పెండ్లి చేయుటయే అన్నివిధముల మేలని నాకుఁ దోఁచుచున్నది. అయిన, దానికి మేనమామ కుమారుఁడగు విజయునిపై నిష్టమున్నది. అయిననేమి ? పిల్లల యిష్ట మేమి యిష్టము? మే మెవ్వరిని బెండ్లాడ మనిన వారిని బెండ్లాడుదురు. ఇదియుఁగాక విజయుఁడు సీమకుఁబోయి మూఁడు సంవత్సరము లాయెను. వానిని మాసుందరి మఱచిపోయి యుండవచ్చును. అయిన నాభార్యకు మాత్రము తన యన్నకుమారుని కీయవలయునని యభిలాషయున్నది. వాఁడు సీమకుఁ బోయినది మేలైనది. లేకున్న నా గొంతుఁ బిసుకు చుండెను. ఇట్లున్నన్ను సీమకుఁ బోయినవారి కేమియు నాక్షేపణ లేదని పెద్దపెద్దవారి సామెతలఁ జెప్పుచున్నది. నేనును సందర్భానుసారము తలయూఁచు చుంటిని. ఇప్పుడొక క్రొత్తవార్త వింటిని. అది నా యిష్టానుసారముగ నున్నది. ఎవఁడో మైసూరునుండి యొక శ్రీమంతుఁడు వచ్చి "మాధవబాగ్" లో దిగియున్నాఁ

డఁట. 45 సంవత్సరముల ప్రాయము వాఁడట. మిక్కిలి ధనవంతుఁడఁట. ఏమి వైభవము ? దినదిన వైభవముగా జరుగుచున్నదఁట. వెండి నాణెములే దక్షిణ లఁట. ఇతఁడు నాకల్లుఁడైన నిన్నినాళ్ళు కాచియున్నందుకు సార్థకమగును. ప్రస్తావమేమో జరిగినది. అంతయు మా కల్యాణకామేశ్వరదీక్షితులచేత నున్నది. ఎవరేమి చేయుదురు లెమ్ము. ఆ శ్రీమంతుఁడు మాసుందరిని మాత్రము చూచెనా తనంతట తానే యల్లుఁడగును. దీని కెట్లయిన గుదుర్పవచ్చును కాని నాభార్యను మెప్పించుట మిక్కిలి కష్టము. అయినను నాకిది యెంతటిపని ? సీమకు పోయినది కులాచారమునకు విరుద్ధమనియు, జాతిభ్రష్టత యని యు మావిజయునియందు దోషారోపణ మొనర్చినఁ దానే సమ్మతింపఁగలదు. ఇన్నిదినములు పెంచినది వ్యర్థమగునా ? అదిగో ! నాభార్యయే యిచ్చటికి వచ్చుచున్నది. ఇఁక మాటయెత్తిన పెండ్లి మాటయే. దీనితో నేఁగుట మిక్కిలి కష్టము.

(ప్రవేశము. సోనూబాయి.)

సోనూ.—ఏమి మీ రిట్లు కూర్చుండి యున్నారు ? మన సుందరి పెండ్లి యోచనయే మీకు లేనట్లున్నది. జనులకు ముఖముఁ జూపుటయే కష్టముగనున్నది. చూచి తిరా యీ వారములో ముగ్గురు పడుచులు సమర్తాడి యున్నారు. వారిలో నిద్దఱు మన సుందరికంటె చిన్నవారు. మీకెట్లు నిద్రవచ్చుచున్నదో తెలియదు.

చ. కనులకునిద్రరాదు పరికాంతరసాన్నము నింపుగాదు నె
మ్మనమున సంతసంబు నభిమానము నూఱట గల్గ దెందు నా
తనయకు యౌవనంబు లసితం బిఁక నేమియొనర్తునంచు నా
కనయముచింతఁగల్గె సుతఁ గాంచినవారికి సౌఖ్యమబ్బునే ?

ఆనంద.—జాబు లక్కడక్కడకు వ్రాసియున్నాను. నేఁడో రేపో యుత్తరములు రాఁగలవు. వచ్చిన నేదోయొకటి నిర్ధారించెద.

సోనూ.—మిక్కిలి బాగుగనున్నది. "నేఁడో రేపో జాబులు రాఁగలవు," వచ్చిన గిచ్చిన నేదో యొకటి నిర్ధరించుటకాలోచించెదరా ? బాగుగనున్నది. ఊరక మావిజయున కిచ్చుచుంటిమి. వాఁడేల సీమకుఁ బోవలయు ? ఇంతలోనె నే వచ్చునఁట. కులభ్రష్టుఁడైన పిమ్మట నేమి ప్రయోజనము ! ఏమి కాఁగలదో, యెప్పుడు లగ్నమగునో యెప్పుడు నిద్రపోవుదునో తెలియకున్నది.

(ప్రవేశము : రాజా)

సోనూ.—మనసుందరి పెండ్లివలన మనరాజా వడుగుకూడ నిలచియున్నది. 14 సంవత్సరములు నిండవచ్చెను. బ్రాహ్మణత్వమునకు హానికలుగును. ఏమి చేయుదము?

రాజా.—అమ్మా, అక్కడచూడవే అక్క చిమ్మిలి తినుచున్నది. నాకిమ్మనిన నీయదు. కొట్టుటకు వచ్చుచున్నది. అమ్మా! యెవరో శాస్త్రులు వచ్చినాఁడు. నాకీ పండు నిచ్చియున్నాఁడు. నాయనతో మాటాడవలయునఁట. అతనియింటికి తత్ క్షణమే రమ్మని చెప్పి పోయెను.

ఆనంద.—ఓహో! వారు వచ్చినారా? వారితో వరుని విషయమై చెప్పియుంటిని. మాటాడివచ్చెదను.

(నిష్క్ర.)

సోనూ.—రాజా! సుందరియెక్కడ? చిమ్మిలి తినవలదన్నను తినుచున్నది. బుద్ధి లేదు. చూపు మెక్కడ నున్నది.

(రాజాతో నిష్క్ర.)

శ్రీ

సుందరీవిజయము.

ద్వితీయాంకము, ద్వితీయరంగము.

-:o:-

తంజావూరు - దేవాలయము

(ప్రవేశము; సుందరి)

(అనుబంధము. 6)

సుందరి.—అయ్యో! నేనేమిచేయుదును? ఎంత కష్టము వచ్చెను? ఏది తినవలయునన్నను కష్టము. ఎక్కడ పోవలయునన్నను కష్టము. ఎవ్వరు చూచినను హాస్యమాడుచున్నారు. వీరికేమివచ్చినదో! నాకు పెండ్లియయిన వీరికేమి, కాకున్న వీరికేమి? వీరి బాధను తాళుకొనుట కష్టముగా నున్నది. నా కెప్పుడు పెండ్లియగునో తెలియకున్నది. చిన్నపిల్లగనుండి యాడుకొనుదినము లెంత సుఖకరములుగ నుండెను! పెండ్లి యయియుండిన నొకరీతిగనుండును. ఇప్పుడో నేను కన్యకావివాహితావస్థమధ్య నున్నదానను. అయిన దీనిలో నాయపరాధమేమియును లేదు. నే నాబాల్యమునుండి మనసార వరించియున్న నా మురిపెంపు విజయుం డున్నతవిద్యాభ్యాసమునకై పాశ్చాత్యదేశమున కేల పోవలయును? అతని సన్నిధానము నన్ను రాజసన్నిధానమువోలె నెంతయు నానందముం గొల్పుచుండెంగదా! అట్టి నా నెయ్యంపుం జెలికాండు నన్ను వీడిపోవక యున్న నాకింతటి వంత కలిగియుండదు. అమ్మారాకారుండింతలో నిచ్చటికిం జనుదెంచునను వార్తాసుధాలహరి నావీనులం బడినయంతనే నా మేను పరవశమగుచున్నది. అయ్యో! వచ్చిననేమి రాకున్ననేమి? కులాచార విరోధి మహాసర్పమొకటి మా యానందమునకు భంగపాటొదవించుచున్నదిగదా! అట్లున్నను మదీయానురాగలత యంతటితో విరమింపకయున్నది. ఔరా! అనురాగమహిమ! బాల్యమునుండి యామోహనాకారునితో నాడి పాడి యత్యధిక ప్రేమచేత వరియించి పరస్పర ప్రేమము వెల్లడియగుటకు మున్నే మదీయ

ప్రేమ మతనికిఁ దెలియపఱచితిని. ఆ వన్నెకాఁడు సీమకొక్కఁడే చను సమయమున నన్నుద్వాహమాడెదనని సముచిత వాగ్దానమొనరించి నాచే వాగ్దానమునంది మఱియందు సందడిగొనుచున్న ప్రేమభారమున నను విడఁజాలక వీడఁజాలక వీడిచనిరె. అకటా! ఆతనికి నేను తగుదునా? ఇట్టి వట్టియాశయ మేల నాకు? నిరుపమానమగు కలెక్టరు పదవియందు ప్రతిభాసించు నావిజయుఁడు తనమానసమున నను మఱచియుండనోపు. అట్టి దివ్యపదవియందుండుః వాఁడు వేనవేలు కన్యకామణుల నుద్వాహమాడుఁగాక! పుట్టు నిర్భాగ్యురాలగు నన్ను వరించునే? అందును పురుషులమానసము లతిచంచలోపమానచంచలములని వినమా? అయ్యయో! సముచితవిద్యామహిమాత్త ప్రతిభావంతుఁడగు మావిజయునియం దనుమానముకలదా? సత్యవాక్పరిపాలనయం దాతనితో నీడుజోడగువా రీ లోకమునఁ గలరా? అయిననేమి ప్రయోజనము? మతవిరోధి నౌకాయాత్రారూపమహాదోష మాతనియందుండ మాతండ్రి నన్నాతని కిచ్చుటకు సమ్మతించునా? అందును మాజనకుఁడు దారిద్ర్య దేవతా సంపూర్ణ విలాసవంతుఁడగుటచే హెచ్చు పెరుఁగుచున్న ధనతృష్ణాగరిమచేఁ గన్యావిక్రయమునకుఁ బూనునేమో యని యొక్కొకతూరి డెందమున సందియము కలుగుచున్నది. మాజనని యెంతయుఁ బట్టుపట్టి సోదరసూనుఁడగు విజయునకు నన్నీయవలయునని నిక్కచ్చి యొనర్చుచుండును గాని కులవిరోధిపాశ్చాత్య దేశగమన మహాపరాధమున వెనుదీయుచున్నది.

సీ. చిన్ననాఁటనుగోలె ప్రీతిఁ బెంచిననాదు
విజయుఁడిచ్చటికెట్లు వేగవచ్చు?
వచ్చినఫలమేమి వరనౌకయాత్రచే
కలుగు దూషణలెట్లు తొలఁగిచనును?
చన్నను నేమాయె తన్మదేవులాతని
సహపంక్తివాసముల్ సలుపుటెట్లు?
సలిపిరి పో యాతఁ డలరు కన్నెలె మాని
నన్నెట్లు నుద్వాహమెన్ని చెలుపు?
గీ. చలిపిన ఫలమేమి తలఁప సర్వబంధు
వారమాతనితోడను జేరుటెట్లు?

అకట యేరీతి నాత్మలో నలరుదాన
చూడఁగలదాన సుందరుఁ గూడుదాన.

చ. సరసతమీఱువాఁడు వరసారససన్నిభనేత్రకాంతిచే
నరుదగువాఁడు సర్వసుకలాంచితసారమువాఁడు ధారుణిన్
మరుని హసించు రూపమహిమంబులవాఁడు దరస్మితాతిసుం
దరమగు మోమువాఁడు మది ధన్యతఁ గూర్పఁగఁజాలువాఁడు నా
సరసకు నెట్లువచ్చునోకో సన్నుతధీజయుండునక్కటా.

ఇట్టి మనోవికల్ప సంకల్పములచే ఫలమేమి ? పది దినములలో నావిజయుఁడిందువచ్చుననుటచే నామదికెంత యూఱటజనించు చున్నది. మదీయజనకులు పరస్పర మనోభేదములఁ గలిగియున్న వారు. జనకుఁడు సమ్మతించినవరుని జనని యొప్పదు. జనని యొప్పినవరుని జనకుఁడు సమ్మతింపఁడు. ఇదినాకు మిక్కిలి సహకారి. ధనాశాపిశాచావేశితుఁడగు నాజనకుఁడు ధనలోభమున నన్ను నా కననురూపపతి కిచ్చునో యని భయపడుచున్న నా మానసమున కించుక సంతృప్తి యొదవు చున్నది. లోకాపవాదము నెట్లడంతును ? లోకమునకు వెఱవవలయుఁగదా ? లోకులకు పరనిందాపరిగ్రహణ కార్యమొక్కటి దక్క వేఱొండు గలదే ? తోడిసఖులు తూలనాడుచుందురు. బంధువులు మృష్టాన్నభోజనము వలదని వాదించు చుందురు. అతిథులు " ఈకన్య కింకను నుద్వాహముకాలేదా?" యని ప్రశ్నించి యొకరిముఖమునొకరు చూచు చుందురు.

సీ. మృష్టాన్నభుక్తిచే మితిలేనికష్టంబు
కలదంచు బంధువుల్ పలుకుచుండ
జలకేళి సలుపుచో కలవాణులౌ సఖుల్
కూడి హాస్యోక్తుల నాడుచుండ
ఆటాడఁబోవ నాయతివలు నీబిడ్డ
తల్లిని గనరంచుఁ దనరుచుండ
అతిథులుగాంచి యీయబలకు నందనుల్
కలరెండఁ అని నన్నె కాంచుచుండ

గీ. దినదినంబును దుఃఖించి యనదనైతి
తోడిపఖులతో నిర్భీతిఁ గూడనైతి
పెండ్లియనుమాటఁ గననైతి వెకలినైతి
నిపుడు బంధులలో నెల్ల హీననైతి.

నాచెలియలు మంజరి మాత్రము సహోదరీప్రేమచే మదీయపక్షపాతము నవలంబించి మాటలాడుచుండును.

అదిగో గోపి వచ్చుచున్నది. ఇది హాస్యమాడుటలో నగ్రగణ్యురాలు. ఏమి వృత్తాంతముఁ దెచ్చెనో చూచెద.

(ప్రవేశము. గోపి: సుందరిని చూడని దానివలె లోనికి పోఁబోవ)

సుందరి.— ఏమేగోపీ! నన్నుమాటలాడింపకయే లోనికిఁబోవుచున్నావు? అంతటి యవసరమగు పని యేమున్నదే?

గోపి.— ఓహో నీవా; సుందరియా? ఎవరో క్రొత్తవారు కూర్చుండి యున్నారని మీతల్లిని నిన్ను చూచుటకు లోనికిఁ బోవుచున్నాను. నీవు దినదినమునకు గుర్తు పట్టని చందమున వర్తించుచున్నావు.

సుందరి.— ఔనమ్మా! మీయింట దినదినమును పిండివంటలు తిని గుర్తుపట్టఁజాలని విధమున నున్నాను. ఇది నీదోషముకాదమ్మా, నీనేత్రదోషము.

గోపి.— "ఉన్నమాటన్న నుండూరచ్చిరా" దను నట్లు ఉన్నమాటనిన నీకేలనే కోపము? నీయిష్టము వచ్చినట్లే చెప్పెదనులెమ్ము. నీవు చాల చిక్కిపోయి యున్నావు. పసిబాలవు. అయినదా? ఇఁకనైన క్షమింపుము.

సుందరి.—అవునే గోపి! నీవలెనే నేనును చిక్కిపోయి యున్నాను. నీవలెనే చిన్న పిల్లను. సఖీ! నీకును నాకును భేదముకలదా? అదిపోనీ ఏమి యింత సంరంభమున వచ్చితివి?

గోపి.—ఏమియులేదు. మా యమున సమర్తాడినది. పసుపు కుంకుమకు పిలువవచ్చితిని.

సుందరి.—మాతల్లి యింటిలోలేదు. వచ్చినపిదప వచ్చెదము. కాదేగోపీ! మన యమున యెంత త్వరగా సమర్తాడెనే?

గోపి.—బాగుగనున్నదే. అదేమి చిన్నపిల్ల యనుకొంటివా? ఇంక రెండు నెలలకు 15 యేండ్లు నిండుచున్నవి. త్వరయేమి త్వర? సరియయిన కాలమునకే సమర్తాడెను.

గీ. యమున సరివేళకే సమర్తాడెనమ్మ
అతివ సరివేళనే పెండ్లియాడెనమ్మ
ఇంతి వేళకె పతియింటి కేఁగునమ్మ
నీదు చరితంబు తెలియంగ రాదు కొమ్మ.

నీవుదానికంటె నైదాఱునెలలు పెద్దదానవు. కొంచెము జాగ్రతతో నుండుము. (స్వ) ఇంత పెద్దపిల్ల నెవరు పెండ్లిచేసి కొందురు? (ప్ర) నీవు పెరుఁగవలెనని మీతలిదండ్రులు పెండ్లిచేయక యూరకున్న వారు కాఁబోలు. నేనుపోయి వచ్చెద.

సుందరి.—పోదువుగాక, కొంచెము కూర్చుండుము. కుంకుమ తెచ్చియిచ్చెదను.

(నిష్క్రా.)

గోపి.—అబ్బ! ఎంత పెరిఁగిన దీ సుందరి? ఎవరైనను జూచిన పిల్ల తల్లి యనుకొన వచ్చును. తలిదండ్రు లెట్లు నిద్రింతురో తెలియదు.

(పునఃప్రవేశము. సుందరి.)

సుందరి.—(గోపికి కుంకుమ పెట్టి) పోయి రావమ్మ యింక.

గోపి.—మఱవక మీతల్లితోఁ జెప్పుము. నేను పోయివచ్చెదను.

(నిష్క్రా.)

సుందరి.—పీడ వీడినది. ఇది మాట్లాడిన నెకసక్కెములే. స్వభావమట్టిది. ఇది యన్నట్లు యమున యేమో సరియైన యీడునకే సమర్తాడె. నేన్నో నిక్కముగ దానికంటె నైదాఱు నెలలు పెద్దదాననే. ఏమిచేయవలెను? ఏమేమనర్థములు రానున్నవో? ఇందుకే నాపితరులు కావేరీదివ్యతరతోయస్నానంబుల కేఁగవలదందురు. ప్రియ సఖీ సహచార సల్లాప క్రీడా వినోదంబుల కరుగవలదందురు. ఇది యంతయు నాగ్రహచారముకాక వారిదోష మేమియులేదు.

(ప్రవేశము. సోనూబాయి)

సోనూ.—సుందరీ! ఏమిచేయుచున్నావమ్మ? ఏల యింకను స్నానముచేయలేదు? రఘునాథరావుగారియింటివారు పిలువవచ్చియుండిరిగదా? భోజనమునకు పిలువ వచ్చిన నెన్నిమాఱులో పిలిపించుకొనరాదమ్మ. త్వరగా స్నానముఁజేసిపొమ్ము.

సుందరి.—అమ్మ, నేను వారియింటికి భోజనమునకుఁ బోవనమ్మ. అందఱును నన్ను హాస్యము చేయుదురు. నాకు సిగ్గగుచున్నది.

సోమా.—సిగ్గేమి సిగ్గు? సరియైన బదులు చెప్పిన వారే యూరకుందురు. ఇంకేమున్నది? నీ పెండ్లి విషయమున హాస్యమైనర్థనికదా. వాఁడిగిన "నేను పెండ్లియాడను, ఇట్లే యుండెదను" అని నోటిమీఁద కొట్టినట్లు మాటాడిన చాలును. అందఱి యింటి దోసెలు గంధ్రములే. వారి జానకికి యెప్పుడు పెండ్లిచేసిరి? ఏమో హాస్యమఁట మహాహాస్యము. పొమ్మ. బయట మన రాజా యున్నాఁడు. వానినిగూడ పిలుచుకొనిపొమ్మ. వానిని ఏడ్పింపకుము.

సుందరి.—(పోవఁబోయి) అమ్మా! నీవు స్నానమునకుఁ బోయినపుడు గోపి కుంకుమ పసుపునకుఁ బిలువవచ్చి యుండెను. వారి యమున సమర్తాడినదఁట.

సోమా.—అందులకే యేమో వారియింట నాగస్వరము వాయించుచుండిరి.

సుందరి.—అమ్మా! యమున నాకంటె ౫-6 నెలలు చిన్నదికదా?

సోమా.—చాలునింకూరకుండుము. నీకేలయాదంతయు? అందఱియెదుట నిట్లు పిచ్చిపలుకులుపలుకకుము. ప్రొద్దయినది పొమ్ము; వారు కాచుకొనియుందురు.

సుందరి.— (నిష్క్ర.)

సోమా.— ఆహా! మాసుందరి చేసిన ప్రశ్నకర్థము నాకు తెలిసియు నూరక గదురుకొంటిని. ఏమి చేయుదును? మానసికపరిజ్ఞానము కలిగిన కన్నె కావునఁ దనలో తాను దినదినప్రవర్ధమానమానసపరితాపమణఁచుకొని ప్రత్యక్షముగ తన యాశయమును వెల్లడించుట మాని ప్రకారాంతరమునఁ దన మనోదుఃఖమును సూచించుచున్నది. యుక్తవయస్సు, తారుణ్యము, అవయవంబుల యందు పరిస్ఫురించుచున్నవి. తన యీడువారందఱు నుద్వాహితలై యుండుటయు, తాననుద్వాహితయై యుండుటయు నాయబల కెంతయుఁ దలవంపును మనస్తాపమునుకదా? నేను తలంచినట్లు సుందరిని మా విజయున కిచ్చుటయే మేలు. లేకున్న, ఇతరులు వయస్సునుబట్టి పరిపరి శంకించుచున్నారు. విజయుఁ డెప్పుడు వచ్చునో తెలియకున్నది. ఇంతలోననే వచ్చునఁట. వచ్చిన కులమర్యాదల ననుసరించి యోతని వైదికశిరోమణు లాక్షేపింపక యుందురా? ఏమికానున్నదో దైవమునకెఱుక! ఇన్ని దినములు మాసుందరి యుద్వాహము నుపేక్షించినదే చాలును. ఇంక నుపేక్షింపరాదు. మా యింటివా రెక్కడ పోయి యున్నారో తెలియదు. మాయాజమాను లెందుపోయిననండే ఇంటిచింతయే లేదు. ఏమిపనియో ఏమిపాడో! వారికి బిడ్డనిట్లుంచుకొని యెట్లు నిద్రవచ్చుచున్నదో తెలియదు. భోజనమువేళ యయినది. వారును రావచ్చును. ఈదినము సుందరి వివాహము నిర్ధరింపవలయును. (నిష్క్రమి.)

(అనుబంధము 7)

సుందరీ విజయము.

ద్వితీయాంకము, తృతీయరంగము.

———:o:———

ఆనందభట్టు గృహము.

———

[ఆనందభట్టు కూర్చుండియుండును]

ఆనంద.—ఈ దినమే సుదినము. ఎక్కడికిపోయినను జయమే కలుగుచున్నది. శాళా శాస్త్రి యంతయు ననుకూలముచేయుట కొప్పుకొనియున్నాడు. ఆసంగతు లన్నియుఁ దెలిసెను. వయస్సుకూడ 45 సంవత్సరములే. నే ననుకొన్నట్లే యున్నది. శ్రీమంతుఁడు నాకు మంచియల్లుఁడు దొరకెను. అయిన నా భార్య సమ్మతించునో లేదో! సమ్మతింపకున్న నెట్లయినను సమ్మతిపఁజేయవలయు. మిక్కిలి లాభకరమగు పని ఇది ఒప్పిననే కదా సాధ్యమగును? నా భార్య యాక్షేపణ వయస్సు విషయముననే కదా? మొట్టమొదట నే నాతని భాగ్యము, పుత్రహీనత, సొమ్ములు పెట్టుట మొదలగునవి చెప్పెదను పిదప వయస్సు విషయముఁ జెప్పెదను. దానిని చర్చకు రాకుండునట్లు చేసి పొట్టుమీఁద అలికినట్లు చేసెదను. నా భార్య యొప్పిన సుందరిని ఒప్పించుట కష్టము కాదు. నా భార్యవద్దనే నా సామర్థ్యమంతయు నుపయోగింపవలసినది.
ఎవరక్కడ? రాజా! సుందరీ!

[ప్రవేశము; సోనూబాయి.]

సోనూ.—వారు స్నానమునకుఁ బోయిరి. ఆతర్వాత భోజనమునకుఁ బోవుదురు.

ఆనంద.—అటులా. సరి. నీ విటురమ్ము. ఈ మూట లోపల పెట్టుము. వంటయాయినదా? ఆఁకలి యగుచున్నది.

సోనూ.—వంటయాయినది, అంతయునైనది. సరే. ఇంకేమి భోజనముచేయుట, నిద్రపోవుట. మీ కెట్లు అన్నము పోవుచున్నదో ఎట్లు నిద్ర వచ్చుచున్నదో తెలియదు. ఈ పనులు తప్ప వేఱుపనిలేదు.

సీ. పెండిలి శ్రాద్ధంబు తిండి కోరుటె కాని
తనయవివాహంబుఁ దలఁపవైతి
కడుపార మేసి యా పడక చేరుటె కాని
యీసుందరికిఁ బెండ్లి నెన్నవైతి
వైదికగొడ్లతో వాదించుటయె కాని
సుతకుఁ బెండిలిచేయఁ జూడవైతి
ఇంటికిఁ జనుదెంచి యిల్లాలి తిట్టుటె
కాని యీయపకీర్తిఁ గానవైతి
గీ. లోకనిందల నింతైన శోకగరిమ
తలఁపవైతివి ఏమంటితండ్రి మొంచు
కలఁడె యెందైన బిడ్డకుఁ గాంచిమూర్ఖ?
అహహ నిచర్య యరువారె నక్కటకట!

చూడుఁడు రాజా రామరావుగారి కూఁతురు ఇంకను 15 సంవత్సరములు మీర లేదు, సమర్తాడినదఁట. మన సుందరికంటె 5-6 నెలలు చిన్నది. ఏమైన పొర పాటు జరిగిన నెట్లు? ఎంత కులహాని కావలయునో? యెంత మానహాని కావల యునో మాత్రాఁత యెట్లున్నదో!

ఆనంద.—ఊరక అఱవకుము. కూర్చుండుము. నిదానముగ మాటలాడుదము. నే నందు కైయే యింత ప్రొద్దుపోయియుండినది. అంతయు నేర్పాటు చేసికొని వచ్చియున్నాను.

సోమా.—ఏమి యఱచుటయో యేమి కూర్చుండుటయో. నా కొక్కటియుఁ దోఁపకున్నది.

ఆనంద.—ఇన్ని దినములు నే నేమి చెప్పుచుంటిని? "మన సుందరి మిక్కిలి యదృష్ట శాలిని. మంచి భాగ్యవంతులయిల్లు చేరును. వరుఁడు తనంతటతానే వెదకుచు వచ్చును. నీ వేమియు యోచనచేయవలదు" అని చెప్పుచుంటినా లేదా?

సోమా.—(సింహాసనముత్తో దగ్గరకూర్చుండి) ఏమేమీ అట్లే యయినదా? నిక్క మా? ఎవరైనను వచ్చియున్నారా?

ఆనంద.—రాక యెట్లుపోవుదురు? మంచిది. చూతము. నీ కెట్టి యల్లుఁడు దొరకిన బాగు? చెప్పుము.

సోనా.—నేనేమి చెప్పుదును? మీకు తెలియదా? మీకు బాగుగనుండిన నాకును బాగే.

ఆనంద.—అదికాదు. నీ వెప్పుడు నిట్లేయనుట. పిదప కొట్లాడుట. చూడలేదా? ఇదేమి క్రొత్తయా? మొదట తల్లి యొప్పిన ఇల్లు ఒప్పును అని యున్నది. ముఖ్యము నీ వొప్పవలయును. అందును నీ యట్టి చతురురాలు, బుద్ధిమంతురాలికి మన స్సునువచ్చిన నందఱు సమ్మతింతురు. సిగ్గు వలదు. నేను నిక్కముఁ జెప్పు చున్నాను. అట్లు కాకపోయిన నేను నిన్ను వరించుచుంటినా? మా మా సంబంధము కలుగుచుండెనా?

సోనా.—(కోపముతో) ఆ మాట లిప్పుడేల? పాలికివచ్చినది పంచామృతము. అట్లు మీకు సమాధానము లేకయున్న వేరు పెండ్లి చేసికొనుఁడు. ఎవరు వలదను చున్నారు? అట్లు చేసిన నాకును మిక్కిలి సంతోషమే. (అని దూరముగా పోయి నిలుచుండును.)

ఆనంద.—అబ్బ! ఎంత కోపము. బహు కోపిష్ఠురాలు! హాస్యము నిజము తెలిసికొనఁ జాలదు. ఎప్పుడును కోపము ముక్కుపైననే యుండును. (దగ్గఱకుఁబోవుచు) కొంచెము మిటురమ్ము. రమ్ము. అట్లేల చేసెదవు? నిక్కముగా చెప్పరాదా అల్లుఁడెట్లుండవలెను?

సోనా.—నిక్కమైన సంతియుఁ జెప్పెద. హాస్యము, కుచేష్టయునైన నాకు సరిపడదు. సుందరియొక్క యోగక్షేమములు నాకొక్కతెకేనా? మీకును వలదా?

ఆనంద.—అందుకే నిన్ను బుద్ధిమంతురాలనుట. ఇద్దఱి మనస్సునకు సరిపోవలెననికదా యిన్నాళ్ళు కాచినది.

సోనా.—అట్లయిన నా మనస్సులో నుండునది చెప్పెదను. విశేషముగా సొమ్ములు పెట్టువాఁడుగా నుండవలయును. సాధారణముగా అందఱును సొమ్ములు పెట్టుదురు కాని, రవల బెండుకమ్మలు, వజ్రముల కత్తిరిబావిలీలు, వజ్రముల అడ్డిగ పెట్టవలయును. మోటారుబండి నుంచుకొను శక్తిగలవాఁడుగా నుండవలయును. ఏమట్లు చూచెదరు? మన సుందరి అందుకుఁ దగినది కాదనుకొంటిరా?

సీ. వజ్రాలసొమ్ములు వలువలు జలతారు
కోకలు మైనిండఁ గూర్పవలయు
బహుళోపచారసంపత్తికై వేవేలు
దాసదాసీజనుల్ తనరవలయు

బంగళాల్ సౌధముల్ రంగారుపూఁదోట
లుజ్జ్వలమోటారు లుండవలయు
వరుఁసు లేఁబ్రాయంబు వర్ణితరూపంబు
నొప్పారి వశములో నుండవలయు
గీ. విద్యయు కులీనతయు చాల వెలయవలయు
అత్తమామలపైఁ బ్రేమ యలరవలయు
తల్లిదండ్రుల దూరంబు దాఁపవలయు
కలిమి మా కట్టి యల్లుండు వలయు వలయు.

(అనుబంధము 8)

ఏమి ప్రయోజనము, సుందరి మంచి శ్రీమంతులింట్ల పుట్టవలసినదిగా నుండెను. రూపమున భారతి, గుణముల నసమాన.

మ. రతియే చక్కఁదనంబులోన సతియే రాజత్సుచారిత్రి భా
రతియే వైదుషిలో రమాసుదతియే రాజల్లుసంపత్తి భూ
సతియే తాల్మిని మాదుసుందరి వరక్ష్మాపాలసత్పుత్రియై
నుతిఁ జెన్నారఁగ యోగ్య యీయతివ సన్మోదంబు దీపింపఁగన్.

ఆనంద.—భళి. ఇట్లుండియు నీవేల నిరాశురాలై యుంటివి?

సోనా.—నిరాశురాలు కాకింకేమి యున్నది? మనకు మంచి యల్లుఁడు దొరకవలయు ననిన మనము కావలసినంత వరదక్షిణ యీయవలయును. మీరో తూర్పున నుదయించు సూర్యుఁడు పడమట నుదయించినను నొక్క కాసైనను వ్యయము చేయరు.

ఆనంద.—ఒకవేళ మన యదృష్టమున నట్టి యల్లుఁడు దొరకిన నెట్లు?

సోనా.—ఇంకేమి; పాలలో చక్కెర చిందినట్లయ్యె. అదేమి నిజమా లేక హాస్యమా?.

ఆనంద.—నిక్కముగా మైసూరునుండి యొక శ్రీమంతుఁడు వచ్చియున్నాఁడు అంతయు ననుకూల మగునట్లున్నది. మిక్కిలి భాగ్యవంతుఁడఁట.

సోనా.—ఉట్టిభాగ్య మొక్కటి యున్న నేమి ప్రయోజనము? మంచి రూపవంతుఁడు గాను బలవంతుఁడుగాను నుండవలయును.

ఆనంద.—నీవు చెప్పినదంతయుఁ గలదు కాని కొంచెము చాయనలుపు. మన సుందరి మిక్కిలి యెఱ్ఱగా నున్నందున నదేమి అంత చూడఁదగినది కాదు.

చ. "గనుగమతావ్రుల న్దెసలఁ గ్రమ్మదె కస్తురి నల్లనయ్యు శ్రా
వ్యమధురనాదము ల్దొరయఁ బల్కదె కోయిల నల్లనైయమూ
ల్యముగదయింద్రనీలమణి యాకృతిఁబట్టి గుణాగుణంబుల
న్గ్రమముగ నిర్ణయించుట మరాసదవకాఁజుమి యెట్టివారికిన్."

మాడుము జానకి యెఱుపు; శ్రీరాముఁడు నలుపు. రుక్మిణి యెఱుపు; కృష్ణుఁడు నలుపు. గంగ తెలుపు; సాగరుఁడు నలుపు. ఇట్లెన్ని యో యున్నవి. సొమ్ములు పెట్టుకొని వస్త్రముల ధరించిన నందఱును బాగుగనుందురు.

సా.—సరే. కన్ను, ముక్కు సరిగా నుండి మంచి తరుణుఁడుగా నుండిన నల్లని వాఁడైనను దోషములేదు.

ఆనంద.—నీవు చెప్పినదంతయుఁ గలదు. మంచి సొగసైనవాఁడు. చతురుఁడు. దేహ బలముఁ గలవాఁడు. నెఱిమీసములవాఁడు.

సీ. నెఱిమీసములవాఁడు నరుదారుసొగసారు
మేననిలపుచాయ మెఱయువాఁడు
నగుమోముఁ గలవాఁడు నడపాయమునమీఱు
నవయనపుష్టిచే నలరువాఁడు
హొయలుమీరెడువాఁడునుజ్వలమల్లికా
సుమములఁ బోలుదంతములవాఁడు
ముత్యాలహారముల్ మొనయుకంఠీసరుల్
మీఱుచు మారునిఁ గేరువాఁడు
గీ. ముద్దులొల్కెడి పల్కుల మొనయువాఁడు
సరసభావంబు సంపదల్ పరఁగువాఁడు
చూడచూడంగ నందంబు సొబగువాఁడు
పరఁగ శ్రీమంతునకు సాటివరుఁడు కలఁడె?
(అనుబంధము 9)

అది యుండనిమ్ము. "తరుణుఁడు; తరుణుఁడు" అని వదరుచున్నావే తరుణుఁ డనఁగా నేమి? 24, 25 సంవత్సరములవారు కేవలము బాలురు. 30 సంవత్సర ముల వారు మిక్కిలి మూర్ఖులు. ఆ నరహరిరావు కుమారునిఁ జూచితిమి కదా?

సోమ.—అవునవును. గొప్పయుద్యోగస్థుని కొడుకనియు, బాగుగా చదువుకొని పరీక్షలలో కడతేరినవాఁడనియు నమ్మి యిచ్చిరి. అదేమి బాధించుట. అబ్బ! తుద కాపిల్లగతి యేమాయె?.

ఆనంద.—వాఁడొక్కఁడే కాదు. అదేరీతి యెందఱో కలరు. ఆజహాగీర్దారు కొడుకు మిక్కిలి ధనవంతుఁడని రాజారామరావు కూఁతురు నిచ్చిరి. వాఁడు లంజను పెట్టుకొని దుడ్డంతయు పాడుచేసి భార్యను మాటలాడింపక దాని నెట్లు చేసెను?

సోమ.—నిజము. ఈ కాలపు పడుచువారి గతియే యట్లు.

ఆనంద.—అందుకే మన సుందరికి 30-32 సంవత్సరముల వయస్సుగలవాఁ డుండిన మేలు. ఇంకను 5, 6 సంవత్సరములు జాస్తిగానుండినను సమాధానమే. నే నూరక చెప్పను శాస్త్రముకూడ నట్లే యున్నది.

"శ్లో. పంచదశవత్సరా కన్యా పంచాశద్వర్షోవరః" అని యున్నది.

15, 16 సంవత్సరముల కన్యకలకు 35, 36 సంవత్సరముల వరుఁడు మేలు. మన సుందరివయస్సు కూడ నంతే.

సోమ.—ఏమి మన సుందరికి 35 సంవత్సరములవాఁడా వరుఁడు? బాగున్నది. మీ శాస్త్రమున కింత యగ్ని పెట్టుఁడు.

ఆనంద.—అందుకే నిన్ను కోపిష్ఠురాలవని నేననునది. శాస్త్రమట్లున్నదని యంటిని గాని వేఱు కాదు. మన సుందరి యెక్కడ? ఎంతసేపటికి వచ్చును? జడ గిడ వేసినావా లేదా? దీక్షితులు, ఇంక కొందఱు మన సుందరిని చూచుటకు వచ్చెదరఁట. ప్రొద్దయినది. భోజనమునకు పోదమురమ్ము. (స్వ) ఇంక వయస్సు విషయము చాల మాటలాడరాదు. ఇంతవఱకు వచ్చినది తర్వాత చూచెదను.

సోమ.—నిజమాయేమి? నే నెల్లప్పుడు ననుచునే యంటిని "బిడ్డకు రెండు సొమ్ములు చేయింపుఁ" డని. నామాటవిననికదా? ఇప్పుడేమి సొమ్ములు పెట్టి కూర్చుండఁ బెట్టవలయునో మీకే తెలియును. మీరే కూర్చుండఁబెట్టుఁడు.

ఆనంద.—ఇందుకేకదా స్త్రీలకు తెలివితక్కువ యనునది. సొమ్ములు కురూపులకు కావలయును గాక. రూపవతులకు సొమ్ము లేల కావలెను? చూడుము చూడుము వచ్చునట్లున్నది.

(ప్రవేశము. సుందరి)

సోమ.—అయ్యో! అదేమిచీర, అవియేమి వెండ్రుకలు విరియఁబోసికొనియుండుట. లోపల రమ్ము. సరియైన చేసెదను. నిన్నెవరో చూడవచ్చెదరఁట. తెలిసెనా?

(ప్రవేశము: రాజ)

రాజ.—నాయనా, నాయనా! అక్క భోజనమునకుఁ బోయినపుడు ఒకయామెతో కొట్లాడుచుండెను.

ఆనంద.—ఔనా సుందరీ?

సుందరి.—లేదునాయనా. నేనేల కలహమాడెదను? ఎవరోయొకతె "మీరాజాకుపనయనము చేయుటలేదా" అని యడిగెను. "నీకేల దానిచింత" యంటిని. దానికిట్లనుచున్నాఁడు.

రాజ.—కాదునాయనా. అబద్ధము చెప్పుచున్నది. ఆమె నన్నడిగెను. "మీఅక్కకు పెండ్లిచేయుటలేదా యేమి" అని. అప్పుడక్క దానితో కలహమాడెను.

(ప్రవేశము. శంకరుఁడు)

శంకర.—స్వామీ! దీక్షితులవారు వచ్చియున్నారు. "లోపలికి రావచ్చునా" అని అడిగిరమ్మని నన్నుఁ బంపినారు.

ఆనంద.—అయ్యో! వారు రానేవచ్చిరే, పొండు పొండు. మీ రందఱును లోనికిఁ బొండు. అయ్యా! రావచ్చునని చెప్పుఁడు. ఎవరక్కడ? రత్నకంబళి తీసికొని రండు. (అని అతియాతురముతో సన్నాహములఁ జేయుచుండును.)

(ప్రవేశము: దీక్షితులు, శాస్త్రి)

ఆనంద.— దయచేయుఁడు. నమస్కారములు. నమస్కారములు. పైన దయచేయుఁడు. ఇట్లు దయచేయుఁడు. (అందఱిని రత్నకంబళిపైఁ గూర్చుండఁబెట్టి తానును కూర్చుండును.)

శాస్త్రి.—ఆనందభట్టుగారూ! తా మీదీక్షితులవారినిఁ జూచియున్నారా? పరిచయముకలదా? వీరు మిక్కిలియోగ్యులు. చాల పెద్దలు. లోకోపకారులు.

ఆనంద.—విని యెఱుఁగుదును కాని పరిచయములేదు. చూచికూడ నున్నాను. పరిచయమునకు సమయము దొరకలేదు. నేఁడు మిక్కిలి సంతోషము. తమ దర్శనము లభించెను. తమబోఁటి పెద్దల ... ...

దీక్షిత.—ఆ-హా-హా-అంత స్తోత్రము వలదు. తమదర్శనమును పరిచయమును నైనది నాకును సంతోషమేకదా? పరస్పర మటులే. ఇందు విశేషమేమున్నది? మనమిరువుర మీయూరి కాపురస్థులమయ్యును నిన్నాళ్లు పరిచయములేకుండుట పరమాశ్చర్యము. దేనికిని సమయము దొరకవలయును కదా? మన మంతయు నేమండి? సూర్యుని తేజమునఁ జంద్రుఁడు ప్రకాశించినట్లు, ఎవరైనను శ్రీమంతుల యాశ్రయమునఁ బ్రకాశింపవలయును.

"శ్లో. నిరాశ్రయా నశోభంతే పండితా వనితా లతాః." అని కదా శాస్త్రము.
తాము శ్రీమంతో అప్పాజిరావు బహద్దర్ గారి పరిచయమును బొందలేదేమో.
బహు యోగ్యులు, మంచిసరసులు, నాకెంతయు వారి యాశ్రయమే.

ఆనంద.—లేదు. పరిచయములేదు. నిక్కము. వారు మంచివజ్రమువోలె నెంత ప్రకాశించినను కుందనములో వజ్ర మెట్లు మొదటికంటె విశేషముగాఁ బ్రకాశించునో యారీతి తమవంటివారికలన నింకింత విశేషముగాఁ బ్రకాశింతురు.

భాశా.—చూచితిరా దీక్షితులవారూ! మాభట్టుగారి యుపమాన మెట్లున్నది. గొప్పయోగ్యత.

దీక్షిత.—చెప్పవలయునా? ఉన్న యోగ్యత యెట్లు బయలుపడకయుండును?

భాశా.—బృహస్పతిని విడిచి దేవేంద్రునికి కాంతిలేదు. దేవేంద్రుని విడిచి బృహస్పతికిఁ గాంతిలేదు.

ఆనంద.—వాస్తవము. వాస్తవము. ఇట్టివారి స్నేహమువలన వారికని కీర్తి.
(దీక్షితులు బాభాశాస్త్రితో సంజ్ఞచేయును. బాశాశాస్త్రి ఆనందభట్టుతో సంజ్ఞచేయును.)

ఆనంద.—రాజా! రాజా! ఇటురమ్మా.

(ప్రవేశము: రాజ)

పోయి మీసోదరినిఁ బిలుచుకొనిరమ్మా. (రాజ నిష్క్ర.)

బాశా.—కన్యకను ఊరక చూడవలయుననిన చూడవలయునే కాని పేరు పెట్టునట్లు లేదు. శుద్ధవజ్రము, సలక్షణకన్య. భట్టుగారు బహుశ్రమపడి సంగీతసాహిత్య విద్యల నేర్పియున్నారు.

దీక్షిత.—ఇదంతయు నిప్పటికాలమున కాచారముగా నున్నది. మనకాలమున నివి యెక్కడివండి? ఏమి శాస్త్రిగారూ? అయినను భట్టుగారి సామర్థ్యము, యోగ్యత చాల ప్రశంసనీయములు.

ఆనంద.—నే నెంతటివాఁడను లెండు. అంతయు దైవసంకల్పము. నాచేత నైనంత శ్రమపడియున్నాను. కాని అది యంతయుఁ సార్థకమగుటగా తా మీకార్యమును జక్కపెట్టవలయును. నన్నుద్ధారముఁ జేసిన ట్లగును.

దీక్షిత.—నే నెంతటివాఁడనండి. తాముచెప్పినట్లు బ్రహ్మఘటనము కదా ముఖ్యము! నా శక్తికొలఁదిని నేనును తోడ్పడెదను. అందునకే కదా మే మిందువచ్చుట?

(ప్రవేశము. రాజ)

రాజ.—నాయనా! అక్క రాదు. అమ్మ రమ్మని చెప్పినను రాదు. సిగ్గట. అక్కడనే నిలిచినది. అదిగో! అక్కా రా రమ్మ. (అని యీడ్చును.)

ఆనంద.—రాజా! విడువుము. సుందరీ! రా అమ్మా, రా. ఇక్కడ క్రొత్తవారెవ్వరును లేరు.

(ప్రవేశము. సుందరి)

సుందరి.—(అందఱికిని నమస్కరించును)

శా.—అమ్మాయీ! నీ పేరున నెన్ని యక్షరము లున్నవి?

సుందరి.—మూఁడు.

శా.—మొదటి యక్షర మేమి?

సుందరి.—సుం

శా.—రెండవ యక్షరము?

సుందరి.—ద

శా.—మధ్యాక్షరము మొదటనుంచి యొక ఆఁడుదాని పేరుఁ జెప్పుము చూతము.

సుందరి.—(కొంచెము యోచించి) దమయంతి.

దీక్షిత.—భళి శాస్త్రిగారూ! ఈ యమ్మాయి మంచి చదువరి. ఈమె పేరు తెలిసికొనుటకు మంచి మార్గము వెదకినారే?

శా.—అందులో నేమి వింతకలదు? అమ్మాయీ! సుందరీ! ఈ యబ్బాయి నీ కేమి కావలయును?

సుందరి.—వీరికి కుమారుఁడు. నాకుఁ దమ్ముఁడు.

దీక్షిత.—సరి. భట్టుగారూ! కన్య జాతకమున్నదా?

ఆనంద.—ఆహా ఇప్పుడే తెచ్చెదను.

(నిష్క్ర.)

దీక్షిత.—సుందరీబాయీ! నీకు చదువను వ్రాయను వచ్చునా?

సుందరి.—దేవనాగరము, తెలుఁగు, ఇంగ్లీషు చదువను వ్రాయను వచ్చును.

రాజ.—హార్మోనియముకూడ వచ్చును. పాటలుకూడ పాడును.

దీక్షిత.—ఔనమ్మా? ఏమేమి పాటలు వచ్చును?

సుందరి.—కొంచెము కొంచెము వాయించుటకు వచ్చును. పాటలు అంతగా రావు.

రాజా.—అబద్ధము. అబద్ధము. పాటలు చాల వచ్చును. అందులో ముసలవాని పెండ్లిపాటలు మహబాగుగ పాడుచున్నది. అక్కా! దానిలో "ముసలి వాని భార్య పరుగెత్తిపోయెను" అని వచ్చునే ఆపాట పాడుము.

బాశా.—ఏమియును వలదు. ఆపాట పాడవలదు. ఇప్పు డేపాటయు పాడవలదు లెమ్ము. రాజా! మీ యక్కకు నింకేమేమి వచ్చును?

రాజ.—కుట్టుపని వచ్చును. గొంతుపట్టి వేయుటకు వచ్చును. ఇంక నేమేమో వచ్చును.

బాశా.—నీకు పాడుటకు వచ్చునా?

రాజ.—నా కంతగా రాదు.

(ప్రవేశము : ఆనందభట్టు; జాతకముతో)

ఆనంద.—(జాతకమును దీక్షితుల కొసంగును).

దీక్షిత.—(జాతకమును జూచుచు, వ్రేళ్లెంచుచు, తలయూఁచుచు) భళి భళి! ఎంత మంచి జాతకము! మంచి యదృష్టవంతురాలగును. ఏమిది! కర్కాటకములో గురువు ఉచ్చయం దున్నవాఁడై లగ్నమునకు నేడవయింట నున్నాఁడు! లగ్నములో చంద్రుఁడు, కన్యలో బుధుఁడు. భళిరే! మంచివిద్యావంతుఁడును భాగ్యవంతుఁడును నగు మగఁడు వచ్చును. (యోచించి) భాగ్యవంతుఁడా సరే. విద్యావంతుఁడా?

శ్లో. "యస్యాస్తి విత్తం సనరః కులీనః సపండితః."

భాగ్యమున్నవాఁడు విద్యావంతుఁడే. సందేహమేమి? (గణముల లెక్కించి) ఇద్దఱిది దేవగణమే. నాడి (వ్రేళ్లెంచి) భిన్ననాడి, "భిన్ననాడీ శుభావహా" సరి. అంతయు బాగుగా నున్నది. శుభగ్రహములును సరిగానే యున్నవి. లగ్న బలము కూడ బాగుగనే యున్నది. అంతయు శీఘ్రములోనే జరుగఁగలదు. అంతయు సరే. గోత్రమేమి? (జాతకముఁ జూచి) (స్వ.) ఓహో మంచి విఘ్నము కలిగెనే. గోత్ర మొక్కటియే యాయెనే. ఇన్ని యనుకూలము లుండియు గోత్రము సరిపోవదని విడువవచ్చునా? ఈ జాతకమునకు సరియగు నట్టు శ్రీమంతునిజాతకమును సవరించు టొక యబ్బురమా? మా యజమానులు శ్రీమంతు లెట్లో అటులనే గోత్రము. పేరు, స్థితి, వయస్సు ఎట్లో జాతకము నక్షత్రము, అంతయు నటులనే. అంతయు నాచేత నున్నది. మొత్తముమీఁద పని సులభము కాదు. కానిమ్ము. మాఁచెదను. (ప్రకాశముగా) భట్టుగారూ!

అంతయు ననుకూలముగానే యున్నది. శ్రీమంతులవారి విషయము మా శాస్త్రి గారు చెప్పియేయున్నారు గదా! ఇంక జాతకములు కూడ ననుకూలముగ నున్నవి. ఈ శ్రీమంతులవారి సంబంధము చేయుటకు తమ కిష్టమున్న లగ్న మీవారములోనే జుపుటకు నిశ్చయము చేయవచ్చును. అన్ని కార్యములును జరిగిపోవనిండు. "శుభస్య శీఘ్రం" అనికదా పెద్దలు చెప్పుదురు?

ఆనంద.—మిక్కిలి సంతోషము ఏమియు నాక్షేపణలేదు. అయినను లోపలపోయి ఒక్కమాట అడిగివచ్చెదను.

దీక్షిత.—ఓహో. అవశ్యము కావచ్చును. అందఱికిని సమాధానముగ నుండవలెను. (ఆనందభట్టు లోనికి పోవఁబోవ) కొంచెము నిలువుఁడు. శంకరా! ఏదీ ఆమూట నిటు తెమ్ము. (శంకరుఁడు మూట తెచ్చియిచ్చును. దీక్షితులు మూటవిప్పి ఒక తట్టనిండ పండ్లను, చీరయు ఱవికయు పెట్టి ఆనందభట్టుచేతి కీయఁబోవ.)

ఆనంద.—ఇవన్నియు నిప్పుడేల? తమ కేల శ్రమ?

దీక్షిత.—శ్రమయేమియులేదు. ఇదంతయు లక్షణకరము, మరిగ శకరము, తీసికొనుఁడు.

ఆనంద.— (తట్టను తీసికొని) ఇప్పుడు వచ్చెదను ఒకక్షణములో వచ్చెదను. (అని లోనికిఁబోవును. వెంటనే సుందరియు రాజాయు నిష్క్రమింతురు.)

శాశా.—ఇదంతయు పట్టిదండి అంతయు టక్కులు.

దీక్షిత.—నాకంతయుఁ దెలియును లెండు. నాకు చెప్పవలెనా? అయినను, ఇంటి యజమానురాలి యాక్షేపణ యేమియు లేదుకదా?

శాశా.—వారి యాక్షేపణ యేమియుండును? సొమ్ము లెక్కువగానుంచిన నంతయు సరిపోవును.

(ప్రవేశము. ఆనందభట్టు)

ఆనంద.—అంతయు సరిపోయినట్లే యాయెను. అయిన నొక్కసూరి శ్రీమంతుల వారినిఁ జూచిన బాగని యింటివారి యభిప్రాయము. నేను చూచివచ్చెదనని చెప్పితిని. కావున వారిని దర్శించినపిదప లగ్నము నిశ్చయము చేయుదము.

దీక్షిత.—అవశ్యము కావచ్చును. ఇదంతయు శిష్టాచారమే. ముందెట్టియనుమానమును నుండఁగూడదు.

ఆనంద.—శాస్త్రులుగారూ! తాము కొంచెము లోనికి వచ్చిపోయెదరా?

దీక్షిత.—శాస్త్రులుగారూ! మిక్కిలి మేలాయె. మీరే వీరినిఁ బిలుచుకొనిరండు. నేను మొదట శ్రీమంతులవారి యొద్దకుఁబోయి తగిన యేర్పాటు చేసెదను. భట్టుగారూ! నేను పోయివచ్చెదను.

ఆనంద.—(తాంబూలము నొసఁగి, నమస్కారములు.

దీక్షిత.—(తాంబూలమును తీసికొని) పోయివచ్చెదను. నమస్కారములు, (నిష్క్రమించుచు) (స్వగతము) మా శ్రీమంతులవారి నాటకమందిరమునకు భట్టుగారే వచ్చెదరఁట. వీరియెదుట మాపాత్రను సిద్ధపఱిచి నాటకమును బాగుగ నాడింపవలెను. కానిమ్ము చూచెదను.

(నిష్క్రా.)

ఆనంద.—శాస్త్రులు గారూ! రెండు లోనికిఁ బోవుదము.

(నిష్క్రా.)

సుందరీ విజయము

తృతీయాంకము - ప్రథమరంగము

-:o:-

తంజావూరు

మాధవభాగునందలి లక్ష్మీవిలాస మందిరము.

(అప్పాజీరావు కూర్చుండియుండును)

అప్పాజీ.—(అద్దముఁ జూచుకొనుచు) ఆహా! ఏమాశ్చర్యము! నాగుర్తు నాకే తెలియదే? అఱువది సంవత్సరములవానిని ముప్పది సంవత్సరముల వానినిగాఁ జేసెనే? ఇది యెంతమంచి వన్నె! తలవెండ్రుకలు మీసములు నల్లగ నాయెను. మంచిప్రాయమున సైతమింత నల్లగ నుండలేదు. ఔరా! ఇవి యేమి దంతములు! ఎంత సొగసుగ నున్నవి! మొదట నా దంతములలో కొన్ని పెద్దవిగను, కొన్ని చిన్నవిగను నుండెను. ఇప్పుడో అన్నియు సమముగను, అందముగ మల్లెమొగ్గలవలెను నున్నవి. ఈ పండ్లుంచుకొనిన రెండు మూఁడు దినములుమాత్రము శ్రమగా నుండెను. అన్నము తినుటయే కష్టముగ నుండెను. ఇప్పుడో చక్కిలము, లడ్డు నిమిషములో నమలెదను. తాంబూలము ధారాళముగా వేసికొనవచ్చును.

సీ. నిగనిగలాడుచు నింపుప్రాయముఁ దెల్పు
నెమ్మేన జిగిబిగి గ్రమ్మఁజేసి
తెల్లమీసము నీలకాంతిచే వెలుఁగొంద
పాలదంతములెల్ల భాతిఁజెందఁ
ముడుతలుగ్రమ్ముచు ముదికాంతిఁ గలమేను
పసిమిబంగరుకాంతి పరఁగఁజేసె
పుసిసిరుగల కన్నులసమపద్మములట్లు
సిరిమించి యలరార మెఱయఁజేసె

చెలువలెల్లను సనుఁగన్న నలరుపిల్లు
శాళి సోల్పఁగఁ జేసెనా భళిరె మందు
ఎంతపొగడుదు దీక్షిత నిన్ను జగతి
నఖిలజనులందు నీశక్తి యద్భుతంబు.

అయిన మాదీక్షితులు దీనికంతయు నాచే నధికద్రవ్యము ఖర్చుచేయించెను. నా కొక్కటియుఁ దెలియకయే దినదిన మొక్కపదార్థముఁ దెచ్చి దానివెల రెండంతలో పదంతలో చెప్పుచున్నాఁడు. మాటలాడిన పది యిరువది రూప్యములు క్షౌరము చేయుచున్నాఁడు. లేహ్యములఁట; హల్వాలఁట; భస్మములఁట; మాత్రలఁట; ద్రావకములఁట; పంపుచునే యుంటాడు. వానియందు సుగుణ మున్నదో దుర్గుణ మున్నదో తెలియదు. కొంచెము బలముమాత్రము వచ్చినది. అయిన దాని పదిరెట్లు ధనమును లేపియున్నాఁడు. వీని కంతయు నిప్పుడే యిన్నాళ్లు మున్నూరు రూపాయలు ఖర్చయినవి. ఏమిచేయవలెను? యత్నము లేదు. నా కార్యమునకు గాఢకాంక్షను పట్టవలెను. ఎంత ఖర్చయినను కానిమ్ము. దేహమునకు మంచిసామర్థ్యము కలిగినది. నా మొదలినైన ముడుతలు పడుచుండెను. 8,10 దినములలో నాయివలె నయినది. కొంతు అప్పు డప్పుడు కదలుచుండెను. అదికూడ గట్టిగ నిలచినది. (భుజము దప్పరించి) భళి! కుస్తీపైతము చేయఁగలను ఎవరైనను వచ్చిన. కంఠముకూడ బాగుగ నైనది: ఎంత ఉచ్చస్వరమున కైనను పోవుచున్నది.

(అనుబంధము. 10)

భళీ దీక్షిత! భళీ! (రెండుమూఁడు సారులు తిరిగి గడియారముఁజూచి) ఎవఁడక్కడ?

(ప్రవేశము; బ్రాహ్మణ సేవకుఁడు)

సేవక.—మహాప్రభూ! ఏమి సెలవు?

అప్పాజి.—ఓరీ! కాఫీ పండ్లు హల్వా తీసికొనిరమ్ము.

సేవక.—ఏమిహల్వా తెత్తునండి. సాలామిశ్రిహల్వా తెత్తునా? బాదామిహల్వా తెత్తునా?

అప్పాజి.—సాలామిశ్రిహల్వా రాత్రికి తేవచ్చును. ఇప్పుడు బాదామిహల్వా తెమ్ము.

సేవక.—చిత్తము.

(నిష్క్ర)

అశ్వా.— అంతయు పరే కాని యీ శ్రీమంతుపదవికి తాళుకొనుట మిక్కిలి కష్టముగా నున్నది. నేను పుట్టినప్పటినుండియు నిట్టి సామానులు చూచియుండలేదు. నే నెన్ని దినములు మైసూరులోనుండినను ఇట్టివైభవ మనుభవింపలేదు. గ్రహాచారము ఇంతవయసులో ఇప్పు డిట్టివి యనుభవింపవలయును. విధి లేదు. నాటకము ముగియవలయుఁగదా? ఇదియట్లుండ బ్రాహ్మణభోజనములు, అప్పుడప్పుడు సమారాధనలు, భూరిదక్షిణలు, సంభావనలు మొదలగునవి జరుపుచుండవలెను. "మీరు మంచివిద్యావంతులు; మీరు గాయకులు; మీరు పండితులు; మీరు మావారు" అని యడిగినట్లెంతయు సంభావన లిచ్చియిచ్చి వేసరితిని. విధివిలుగడలేదు. ఎవరబ్బసొమ్ము? వారి కెంతయిచ్చుచున్నాఁడో యీ నెపమున తా నెంత లేపుచున్నాఁడో దేవుని కెఱుక. దీని కంతయు లెక్కయే లేదు. పెద్దరాజువలె వేషమువేయించి కోఁతివలె నన్నాడించుచున్నాఁడు. నుస్యే ఉద్యే నా కాళఁ జూపుటయో మితియే లేదు. కార్య మంతయు ముగిసినట్లే నటించుచున్నాఁడు. పెండ్లిసామానులు తయారు చేయించుచున్నాఁడు; కన్యయే నిర్ధారము కాలేదు. నే నేమైన నడిగిన "మీ రూరకుండుఁడు! మీ కేమియు చింతవలదు; మీ పని యంతయు నొక్కవారములో ముగించెద" నని చెప్పుచున్నాఁడు. ఒక్కవారములో నేల? ఒక్కదినములో ముగియింపఁగలఁడు. ఇట్లు వ్యయము చేసిన నేమి యనుటకును లేదు; అనుభవించుటకును రాదు. ద్రవ్యవ్యయ మింతింత యని చెప్ప నలవికాదు. తుదకు పెండ్లి గిండ్లి లేక దివాలి లేపునేమో యని భయ మగుచున్నది.

మ. వలదీపాపివివాహమంచు మదిలో భావింతు నాయన్న నా
కల సొమ్మంతయు నవ్యచేత బడి భిక్షాపాత్రుఁడై పోవునా
ఫలమేమైన లభించెనా వెనుకఁ బోవన్ రాదు నే ముందుపో
వలనుగా నహహా వలంబడితినే వాంఛించి హా దైవమా!

అబ్బ! నాకు లగ్నమును వలదు; అంగలగ్నమును వలదు. ఊరక విడిచిన చాలును. వలదబ్బా పెండ్లివలదు. దీక్షితులు వచ్చినవెంటనే చెప్పెదను. మూఁడు పెండ్లిండ్లు చేసికొంటిని గదా? మగల పెండ్లియాడుబుద్ధి నాకేల గలిగె?

సీ. భార్యల మువ్వురఁ బరిణయంబైతిని
భువిఁబాసి వా రేల దివికిఁజనిరి?
చనిరిపో ప్రాయంపువనితను బెండ్లాడు
బుద్ధి వెంగియు నాకుఁ బుట్టనేల?

పుట్టిఁబో పరదేశభూమికి నేతేర
　　పాపి దీక్షితుఁడేల దాపరించె?
దాపరించిన నేమి పాపమంచనక స
　　న్నాహించి ద్రవ్యంబుఁ బడయనేల?

గీ. ఇల్లువిడనేల? నాసిరి యొగయనేల?
బంధుబలగంబు విడి బాధపడఁగనేల?
ఎట్లు మాపురిఁజేరుదు? నెల్లవారి
కెట్లు మోమునుజూపుదు నికమీఁద?

(యోచించి) అయ్యో, గతజలసేతుబంధమువలనఁ బ్రయోజన మేమి? ఇపుడు వెను దీసిన పోయినడబ్బైనను వెనుకకు వచ్చునా? ఊరుచేరఁగనే "వచ్చె నయ్యా అప్పాజిడావు. పెండ్లిచేసికొనిన ట్లున్నదే!" అని కడుపుకు కానివారు పరిహాసముఁ జేయుదురు ఏమివచ్చినను అనుభవింపవలయును. అయిన దయి నది చూచెద జాతకఫల మింకొకసారి. (పెట్టెలోనుండి కాగితముఁదీసి చూచు చు) "దూరదేశగమనం"—సరి "శుభకార్యార్థం ద్రవ్యవ్యయః"—ఇది దాని కంటెను సరి. "ఉచ్ఛస్థానలాభః"—ఈటక్కు శ్రీమంతుపదవికూడ ఉచ్ఛ స్థానమా? ఇదియు సరే. "బ్రాహ్మణభోజనం"—సరి! చాల బాగుగ వ్రాసి నాఁడు. "నాందీదేవతాస్థాపనం"—కన్య నిశ్చయమైన వెంటనే యిది జరు గును—మంచిదే. "పుత్రలాభః"—ఇక్కడనే పొరపాటు. ఇది మొదటనే యనుకొంటినిగదా? "కన్యాలాభః"—సరే. అంతయుసరే. (కాగితమును మడిచి పెట్టి) ఇట్లు జాతకఫలము నడువవలసి వచ్చినపుడు ఎట్లు పెండ్లిని విడువ వలయు? అంతయు మొదటనే బ్రహ్మచేత వ్రాయఁబడి యున్నది. దానికి సరిగ నంతయుఁ జరుగుచున్నది.

చ. నలువలిఖించు నెన్నొసట నంతయు మర్త్యునకాలిపిన్ వెసన్
మలినమ్మొనర్పనౌనె యనుమానముగల్గునె మానఁజాలునే
పల్లదిఁక వేఱుచింత వలనంతయువల్లెను వేగిరించినన్
ఫలమదియేమిఁ చూచెదను భావిఫలం బిఁక చింతయేటికిన్.

ఊరక త్వరపడిన నెట్లు? అయిన నీ మధ్యస్థుఁడు దీక్షితుఁడు మాత్రము నాకు మంచివాఁడు దాపురమాయెను. నోటినుండి యొక అక్షరము బయటవెడలిన వెంటనే సంచినుండి రూపాయలు బయటపడవలెను (దిక్కులుచూచి) దీక్షితులు వచ్చువేళ యయినది. నా మాటలు వినిన మిక్కిలి ప్రమాదము వచ్చును. అనర్థ మగును. ఎవరక్కడ? ఒకీ! రాణోజీ!

(ప్రవేశము; రాణోజి)

రాణోజి.—మహాస్వామీ!

అప్పాజి.—ఈ సామాను లన్నియుఁ దీసిపెట్టుము. (రాణోజిసామానులు తీయుటకు ప్రయత్నింప) కొంచెము తాళుము. ఓకీ! నేను ముసలివానివలె......(స్వ) ఊఁహూఁ అట్లడుగరాదు. (ప్రకాశము) ఓకీ! నావయస్సెంత చెప్పుము చూతము.

రాణోజి.—(నవ్వి) నా కెట్లు తెలియును? లోపల మీ అక్కగా రున్నారు. వారి నడిగి తెలిసికొని చెప్పెదను.

అప్పాజి.—ఛీ విధవ! అట్లు కాదు. నా వయస్సు నాకు తెలియదా? నీవు నన్ను చూచి యూహించి చెప్పుము చూతము.

రాణోజి.—ఆలాగా? (ఎదుటనిలిచి క్రిందినుండిపైకి రెండుసార్లు చూచి నరల ప్రక్కను నిలిచి) తాము కొంచెమిట్లు నిలువండి (అని నరల చూచి దగ్గరకుపోయి మీసములు తాఁకిచూచును)

అప్పాజి.—దూరముపొమ్ము. పొమ్ము. విధవ నన్ను తాఁకుచున్నావా?

రాణోజి.—ఏమండీ తమరిని తాఁకఁగూడదా? మడుగుతోనున్నారా?

అప్పాజి.—ఉండని. ఉండకపోవని. తాఁకెదవా? మీసములుతాఁకెదవా?

రాణోజి.—కాదండి. వన్నె......

అప్పాజి.—అదిగో గాడిద. ఆకూఁతకూయకుము.

రాణోజి.—కాదండి. మీమీసములు మొదటనెల్ల......

అప్పాజి.—పొమ్మిక్కడనుండి. విధవ. తన్నిపంపెదను.

(ప్రవేశము: దీక్షితులు)

దీక్షిత.—ఏమిస్వామీ! చాలకోపముతోనున్నారు?

అప్పాజి.—ఏమియులేదు. రండు. నమస్కారములు. ఎప్పుడువచ్చితిరి?

దీక్షిత.—సర్వేష్టార్థ సిద్ధిరస్తు. ఇప్పుడేవచ్చితిని. కాని యేమియీసంగతి?

అప్పాజీ.—(రాణోజీని చూపుచు) వీనిని "నాకుమనస్సైన యుండవచ్చును." అని యడిగితిని వీఁడు మీసముల తాఁకుచున్నాఁడు.

దీక్షిత.—ఒక్కరి నేల యడుగవలయును? మిమ్ముఁజూచిన ముప్పదిరెండు ముప్పదియైదు సంవత్సరములకంటె నెక్కువవయస్సని యెవరు చెప్పుదురో రానింకఁజూతము.

అప్పాజీ.—అదేమోనిక్కము. నాకు తెలియును. మొన్న భోజనమునకువచ్చిన ముత్తైదువలు "ఏమాశ్చర్యము! శ్రీమంతుల కింతచిన్నవయస్సున నిట్టి ధర్మగుణము కలిగినది" అని మాటలాడుచు పోవుచుండిరి.

దీక్షిత.—(స్వగతము) మాయింటివారే యుండవచ్చును. (ప్రకాశముగా) వారేల? మొన్నటిదినము మీరు మోటారుబండిలో పోవుచున్నప్పుడు ఎవరో జహాగీర్‌దార్ కుమారుఁడనుకొంటిని. తరువాత విచారింపఁగా మీరని తెలిసెను.

అప్పాజీ.—(నవ్వుచు) అంతయు మీదయ.

దీక్షిత.—ఆ-హా-హా-మాదేమున్నది? అంతయుమీదే.

అప్పాజీ.—మఱచితిని.— ఆముఖ్యము లేమైనవి? ఏమిచేసితిరి? ఎవరికో చూచెద మంటిరే?

దీక్షిత.—ఆహా. ఈనాఁడొకకన్యను చూచివచ్చితిని. ఏమిచెప్పవలయును? ఆవయస్సు, ఆరూపము, ఆగుణము. ఓహోహో! మాతంజావూరిలో నిదివఱకు నట్టి కన్యను చూచియెఱుఁగను. ఎందఱో యున్నారు గాని వారందఱిని ఈ కన్యకు దృష్టి దీసివేయవలయును.

అప్పాజీ.—ఏమియేమి!—ఆకన్య అంత బాగుగనున్నదా? కన్య నిచ్చుటకు దాని తలిదండ్రులు ఒప్పికొనిరా? ఏమి కన్య పెద్దదియేనా?

దీక్షిత.—అదేమిరూపము! అదేమియందము!

(అనుబంధము 11)

అప్పాజీ.—త్వరలో నేల నిశ్చయము చేయరాదు?

దీక్షిత.—అంతయు నిశ్చయమైనది. ఇంకేమియు ననుమానము లేదు అయిన...

అప్పాజీ.—అదిగో. "అంతయు నిశ్చయమైనది. ఇంకేమియు ననుమానము లేదు. అయిన" మరల "అయిన" యేల.

దీక్షిత.—అంతయు ముగిసినది. కన్యతండ్రి ఆనందభట్టు మిమ్ము దర్శనముఁ జేసికొని పోవలెనని యున్నాఁడు. ఇంకేమియు లేదు.

అప్పాజి.—ఏమి? మాదర్శనమా? అదేలకావలెను? ఇప్పుడేమి అవసరము? ఎట్లయి నను లగ్నకాలమునందు అగు నేయగుసుకదా? అంతయు ముగియుని.

దీక్షిత.—కాదుస్వామి!, మిమ్ముచూచి, అంతయు తెలిసికొని, మీ యెదుటనే మాట యిచ్చిపోవలయునని యున్నాఁడు. మీ రట్లేల భయపడుచున్నారు? నే నంతయు సరిచేసియున్నాను. 35, 40 సంవత్సరముల వయస్సని చెప్పినాను. దానికి ఒప్పుకొనియున్నాఁడు. మీ రేమియు యోచనచేయ నక్కరలేదు.

అప్పాజి.—అయిన, చూడవలసిన యావశ్యకతయేమి?

దీక్షిత.—ఎంతైనను స్వయముగ చూచిన సమాధానము. దానిలో నేమున్నదండి. నే నున్నానుకదా అంతయు సరిచేయుటకు! మీ రేల యోచించెదరు?

అప్పాజి.—అయిన నెప్పుడువచ్చును?

దీక్షిత.—నే నంతయు నేర్పాటుచేసియున్నాను. ఈనాఁడు సాయంత్రము కొంచెము చీఁకటిపడినప్పుడు దీపము వెలిగింపఁగా నే వచ్చునటుల చేసియున్నాను. మీకు మొదట కొంచెము చెవుడు. ఇపుడు కొంచెము మేలు. అయినను మీ కేమైన వినఁబడక సందేహము కలిగిన నన్నుచూపుఁడు. నేనంతయు సరిచేసెదను. మీ ప్రక్క విశేషముగ వెలుతురులేకుండునట్లు దీపము త్రిప్పి పెట్టెదను. మీరు సులోచనముల నుంచుకొనకయే పుస్తకములోని కాగితములను త్రిప్పుచుండుఁడు. ఎక్కువగా మాటలాడకుఁడు. గట్టిగా నవ్వకుఁడు. పండ్లు భద్రముగా లేవు. ఇట్లుచేసిన నతఁడు మోసపోవును. మీసములవన్నెయు, కృత్రిమదంతములును, చెవులు మధ్యమగుటయు తెలియకపోవును. కొంచెము ధైర్యమ్మూని తామీనాఁటి నాటకమును ముగింపుఁడు. అంతయు ననుకూలమగును. తెలిసెనా?

అప్పాజి.—సరిసరి. అంతయుఁ దెలిసెను. ఓరీ రాణోజీ! నా కోటు, పాగా తెమ్ము

రాణోజీ.— (నిష్క్రమి)

అప్పాజి.—ఏమిది? నా కాళ్లుచేతులు వణఁకుచున్నవి? నా కేమియు భయములేదే? ఇవియేల యిట్లు వణఁకుచున్నవి? (సరిగా నిలువఁబోయి) ఊఁహూఁ. వణఁకుచున్నవి. ఏమిది? కారణము తెలియదు.

త.—నాకు తెలియును. మీ రేమియు భయపడకుఁడు. అందున్నకే యీమందు తెచ్చియున్నాను. (అని ఒడిలోనుండి యొకసీసానుతీసి) మీ రిచ్చిన ముత్యములను భస్మముచేయించి దీనిలో వేయించి ఆయుంగరపు బంగారు, వజ్రము సహా అందులో వేయించి భస్మముచేయించియున్నాను. ఇది శరీరమును వజ్ర

ముపలె చేయును. శరీరము రాతివలె గట్టిగానగును వజ్రప్రభావమున. దేహ మెల్ల మెఱుగెక్కును; ఇది ముత్యముల ప్రభావము. దేహమంతయు బంగారు ఛాయ గలదై యుండును. నేత్రపటుత్వము కలుగును. ఇది యంతయు బంగారు ప్రభావము. ఏ మనుకొనియున్నారు?

అప్పాజి.—ఏమి? యేమి?—ఆ రెండుముత్యములను భస్మము చేయించితిరా? ఎంత వెలకలవే? 200, 300 రూపాయలు వెలకావచ్చునే?

దీక్షిత.—ఈ సమయమునకు వెయ్యిరూపాయలైనను తక్కువయే. మంచి సమయము. దేహపటుత్వము, ఇంద్రియపుష్టి, చెప్ప నలవికాదు.

అప్పాజి.—(స్వగతము) కొంప కాలిపోవుచున్నదే. ధృఢత్వమునైన మన్నుపోయని. (ప్రకాశముగ) కాదండీ వజ్రము ప్రాణనాశనమును చేయునుగదా?

దీక్షిత.—శుద్ధిచేయకపోయిన నట్లేయగును. కాని శుద్ధిచేసి శతపుటములువేసిన నే మనుకొనియున్నారు. ఓ-హో-హో- "శ్లో. శతధాతి వజ్రం అతిదివ్యమౌక్తికం పితామహం పూర్ణచంద్రోదయం మనుష్యస్తు ప్రాప్నోతి దేహం శతవజ్ర ం"

దీనినే సూర్యోదయమని చెప్పెదరు. పూర్ణచంద్రోదయ మని మీరు వినియే యుందురుకదా? అదంతయు దీనియెదుట పనికిరాదు. దీనిగుణము మిగిలిన యౌషధములవలె కాదు. ఆనందభట్టు వచ్చునుగద; అతఁడు వచ్చుటకు 5 నిమిషములు ముందు పుచ్చుకొనుఁడు. అప్పుడు దీనిప్రభావము మీకు తెలియును. మీరతనికి 25 సంవత్సరములు వయసుగలవారుగాఁ గానఁబడుదురు. మీ ముఖము నిగనిగలారుచు మెఱయుచుండును. అట్లు లేకపోయిన మీ రిచ్చిన ముత్యములను వైద్యుఁడు కిసన్‌జి భగవాన్‌జి కవిరాజ్ గారు అగ్నియెదుట మూఁడుదినములు రాత్రి పగలు కూర్చుండి యీ భస్మమును చేయుదురా?

సీ. ద్రావకషర్బత్తు ద్రాక్షాదిరసములు
వెలయు మేనున రక్తవృద్ధిఁ జేయు
తైలాంజనంబులు తగ కండ్లు మెదడును
చల్లఁ జేయుచుఁ జాల నుల్లసిల్లు
లేహ్యంబు చూర్ణంబు సహ్యంబులై మాంస
నరములబలిమిని నరయ నిచ్చు

మాత్రముకబ్బాలు మహితంపుశక్తిని
నస్థిచర్మంబుల స్వస్థపఱచుఁ
గీ. ఇట్టిమందులు మాకు వెయ్యేండ్లు నిచ్చు
విమలగుణములు నొక్కటె నిమిషమందు
నిచ్చు నీమందు నాయువు నెసఁగు వీర్య
వృద్ధిఁజేయును సేవింపు వృద్ధరాయ!

ఆలేహ్య మున్నదికదా సాలామిశ్రీ శిలాజిత్ లేహ్యము, దానిని తినవలయును. పిదప ఈ భస్మమును తీసికొని కొంచెముపాలు త్రాగవలయును. అప్పుడు కదా దీనిప్రభావము చూడవచ్చును. సొగసైనకన్యను పెండ్లిచేసికొనినతర్వాత ఇటువంటివాని కంతయు యోచించిన నెట్లు? ఇట్టిభస్మములు చేయువా రిప్పు డెవ రున్నారండి? మూఁడు నాలుగు వేలు రూపాయలు వేసి పెండ్లిచేసికొను నప్పుడు మూఁడు నాలుగు నూర్లు రూపాయల కొకయోచనయా? పెండ్లిఖర్చు లో నిది యొకఖర్చు. ఇతరసమయముల నిట్లు ఖర్చుచేయుటకు బుద్ధిపుట్టునా?

అప్పాజి.—కాదండి......

దీక్షిత.—వినండి. పూర్తిగ వినండి దీని సారస్యము. దీని ముఖ్యగుణము శత (అని యేమో చెవిలో చెప్పును)

అప్పాజి.—అట్లనా? భళి. భళి. దానిని మొదట నియ్యండి.

దీక్షిత.—(సీసానిచ్చి) భద్రముగా నుంచుఁడు. బహుదినములు వచ్చును. నేను చెప్పిన ప్రకార మంతయు సిద్ధము చేయించినాను. మీరు కూర్చుండి యుండుఁడు. నేను సమయము చూచి ఆనందభట్టుగారిని పిలుచుకొని వచ్చెదను. మీరు మాత్రము నేను చెప్పిన ప్రకారము భస్మము తీసికొని కూర్చుండుఁడు. దీనికి కూలికి, కట్టెలకు 50 రూపాయలు ఇయ్యవలెను. ఇచ్చివేయుఁడు, వైద్యుఁ డడుగుచున్నాఁడు. (లోపల ధ్వని) అదిగో యెవరో వచ్చుచున్నట్లున్నది. శీఘ్రముగ నిచ్చివేయుఁడు. నేను పోయి ఆనందభట్టును పిలుచుకొనివచ్చెదను. రెండు రెండు ప్రొద్దయినది. పోవలెను.

అప్పాజి.—(50 రూపాయల నోటు నిచ్చును)

దీక్షిత.—(దానిని తీసికొని) నే నంతయు చక్కఁబెట్టెదను. మీ రేమియు యోచింప కుఁడు. నేను పోయివచ్చెద. (స్వగతము) ఇతనికి మొదట బాగుగా వడుగుచేసి పిదప పెండ్లిచేసెదను. (నిష్క్ర)

అప్పాజీ.—(భస్మమును చూచుచు) ఏమి సూర్యోదయమో యేమి వజ్రభస్మమో? నా నాశనోదయము. నా ద్రవ్యము భస్మమగుచున్నది. దేనికిఁగానో యిచ్చిన ముత్యములు, వజ్రములు, బంగారు, దేనికిఁగానో ఉపయోగించితి నని చెప్పెను. చెప్పి పైన 50 రూపాయలు కూడ లేనైను. ఏమిచేయుదును? తిరుగఁబడ వలయు ననుకొనుచున్నాను కాని వీని ముఖము చూచిన మాటలేరావు. వీఁడు నాపై మందో మంత్రమో ప్రయోగించిన ట్లున్నది. నా యొద్దకు వచ్చి పోవలె నన్న 50, 100 రూపాయలు లేనిది పోవఁడే? ఏమిచేయుదును? గ్రహచారమా! నా యొద్దకు రాకున్న మానె. పెండ్లియైనను త్వరలో జరుగదే? అప్పుడైనను నీ శని విడుచుననుకొనియెద. ముఖ్యము నా దురదృష్టము. సుఖముగ నూరియుం దుండక యీ యూరి కేల వచ్చితిని? వచ్చిన నా కేల వీఁడు దాపురించెను? పెండ్లియు లేదు పెండ్లాము లేదు కాని నాకు మగఁడు దొరకెను. అనఁజాలను అనుభవింపఁజాలను. వలదబ్బ పెండ్లి వలదు. ఊరక మాయూరు చేరెదను. ఓరీ! రాణోజీ! (అని తటాలున కుర్చీపైఁ గూలఁబడి నిట్టూర్పువిడుచును)

(ప్రవేశము; రాణోజీ)

రాణోజీ.— ఏమి స్వామీ!

అప్పాజీ.—హుస్. రామా! (నిట్టూర్పు విడిచి) నన్ను లోనికిఁ బిలుచుకొని పొమ్ము.

రాణోజీ.—(అప్పాజి చేయిపట్టుకొని)

(నిష్క్ర—)

(అనుబంధము 12)

శ్రీ

సుందరీ విజయము

తృతీయాంకము - ద్వితీయరంగము.

-:o:-

తంజావూరు - వీథి

(ప్రవేశము - వామనభట్టు)

వామన.—కట్టా! ఇన్ని దినములు పురాణశ్రవణ మొనర్చియు నీముదుసలి యప్పాజి రావుకు వివేకము జనింపకున్నది కదా? అనేక ఇతిహాసముల నొనర్చి, కథలను వినిపించి వృద్ధవివాహ సంజనిత మహావిపత్పరంపరల నుడువుచున్నను నితనికి పరిణయ నిరాసము కలుగకున్నది. మృగమరీచికాసదృశము లగు భావిసుఖముల నెంచి యింగితపరిజ్ఞానశూన్యుఁడై భవిష్యదనర్థముల నింకేః మదినిఁ గొనకున్నవాఁడు. స్వబుద్ధి నించుక జ్ఞానలేశమెప్పుడైన నుదయించి, వివేకమెంచి, నిరంతర బాలావివాహ భవిష్యమాణ మానసికదుఃఖముల నాలోచించి దురాకృత సంఘటనకాంచనసంచయములకు వ్యయమొనర్చు విత్తరాసుల పరిగణించి లోకానుభవ సంభూత మహాశ్చర్య కార్యజాతముల మది నావహించి ప్రకృతపరిణయవాంఛానిరసనమును నాలోచించుచున్నను, ఆదీక్షితుఁ డున్నవాఁడుగదా అజస్రపాపకృతిరచనాధురీణుఁ డగు నాకలుషాత్ముఁడు రూపవన్నారీసంయోగమహాసుఖముల నోరూర వచించుచు, తద్రూపవర్ణనశృంగార రసంబు వెదఁజల్లుచు కామినీకటాక్షపాత ప్రణయ కోపసాంత్వనాది మహనీయమోద సంస్కృతిసారసర్వస్వము నాముదుకనిఁ గ్రోలఁజేయుచు మఱల పరిణయవాంఛాలతను నాటి, జలసేచన మొనర్చి పుష్పితఁగాఁ జేయుచున్నవాఁడు. నేను నీముదుసలిశ్రీమంతుఁ డుద్వాహ మొనర్ప సర్వసిద్ధుఁడై యున్నను నీశతవృద్ధున కెవ్వరు కన్యనిత్తురనియు ద్రవ్యనష్టము తప్ప ఫల మింతయేనియు లభియింపదనియు నెంచియుంటిని గాని యీ మాయోపాయమారీచుఁడగు

తుని వారిజమున నాటించిపెట్టి రిత్తకంపయులోభపరాక్రమనూతనుం డగుటచే తన కార్యసిద్ధి కుపయోగింపఁ [illegible] కోరిక యుద్వాహ మొనర్ప సిద్ధముగ నున్నాఁడుట. అకటా. కాదే యిట్టి [illegible] లైన భూమిని జనించిన కత ముకఁ గదా యనేక బాలికాపుత్రుల [illegible] కంటకములు తెగి చనుచున్నవి. ఏతాదృశులైన [illegible] ప్రబలియున్నకతముననే కదా భరతభూమాత నిరంతరంబు జలరుహాక్షీమణుల [illegible] కన్నీరుచేఁ గాంచక సుపుత్రవతి గాక యున్నది. ఇట్టి [illegible] చెడుటచేతనే కదా అనురాగవిహీనా [illegible] దుర్భర [illegible] సేచిత యై [illegible] చుచున్నది! ఇట్టి [illegible] జననముచేతనే కదా కన్యావిక్రయ [illegible] సముదయ నిబిడాంధకార మెల్లెడ వ్యాపించుచున్నది! ఇట్టి [illegible] యున్న కారణముననే కదా [illegible] భ్రూణహత్యా పతిహత్యా విధవావివాహాది దురాచార [illegible] సంకటించి [illegible] సద్వి వాహ [illegible] మొదలంటు నాశనమొనర్చుచున్నది? ఆహా! ఏతాదృశ [illegible] ధర్మనాశకులు [illegible] మింట ప్రజ్వ లించుచున్న, అజ్ఞాన లోకనాశక [illegible] పరిణయ మహోపద్రవల్లరుల వివేకఖడ్గ ధారల [illegible], [illegible] చ్ఛిన్నమారణ గర్భస్రావపాతక [illegible] సుజ్ఞానవజ్రధారల [illegible], అపూర్వ దుష్కృత [illegible] కలిస్వరూప దీక్షితోపము దుర్జనుల స్వకీయ సాహససంస్కారంబులచే సమూలఘాతముగ సన్మార్గమున ప్రవర్తింపఁ జేయుటకు నాకు నిదుర పట్టునే? పరమపురుషా! "పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం" అన్న నీవడే యేమిచేసితివి? ఇట్టి కలుషాత్ములను, నిట్టి లోకనాశకుల, నిట్టి పరబాధకుల నుపేక్షించియుందువే? భవదీయావతారంబులచే వీరిని నాశమొనర్చి భూమిని పరిశుద్ధఁ గాఁ జేయుము. భరతఖండమును సమగ్రబలప్రతిభావంతముగ నొనర్పుము. భారతీయజనంబుల నవివేకపరిశీలన దురాచార సేతుచ్ఛేదకులుగ నొనర్పుము. సకల గో ద్విజధర్మ వేదముల భూమిని నిలుపుము. ధర్మ్మముఁ బాలింపుము. నా యుద్యమముల నొనసాగింపుము.

సీ. పసిపాపలను దెచ్చి ముసలివానికిఁ గూర్చ
నరయఁ [illegible] బంచు నరయఁ [illegible]

కలుషమే మాంస విక్రయదోషమే యంచు
నెపుడును మదిని స్మరింపఁబోరు
ఈనాఁడో మరునాఁడో యెనయు వైధవ్యంబు
నలరు బిడ్డల కంచుఁ దలఁపఁబోరు
ధనతృష్ణచేఁ గన్న తనయుల నుత్తుక
నఱుకఁబూనుట యంచు నెఱుఁగఁబోరు
గీ. లోకనిందయు నపకీర్తి లోనఁ గొనరు
కరుణఁబూనరు ధనలోభ మరయ విడరు
సుతలగోడుల విని యింత చూడఁబోరు
ఇట్టి తలిదండ్రు లిలపైనిఁ బుట్టనేల.

ఆహా! సుందరి కురూపిణియో, కుత్సితగుణయో యన్ని యందమా, లోకమోహనదేవతవోలె రతి రంభా సతీ భారతులనైన జయించు సద్రూపిణియే? ఈకన్యారత్న ముదారమానసులయిండ్లఁ బొడమక ధనాశాపీడ్యమానుఁ డగు నానందభట్టుగృహమున నేల జనింపవలయు? ఐననేమి? కౌరవసభాంతరాళమున ద్రౌపదీమానరక్షకుఁ డగు కంసశిక్షకుఁ డామెపాల లేఁడా? అయిన నా కుమారి కీ యుదంతము తెలియునోలేదో. ఎట్లయిన నేమి? నా మేనఁ బ్రాణంబు లుండువఱకు ఇట్టి దేశవినాశనకార్యముల నాపి నా యోపినంత దేశసేవఁ జేసెద.

(నిష్క్ర—)

(అనుబంధము 13)

శ్రీ

సుందరీవిజయము

తృతీయాంకము - తృతీయరంగము

-:o:-

తంజావూరు - లక్ష్మీవిలాససౌధము

(అప్పాజి సోఫాపైఁ గూర్చుండియుండును)

అప్పాజి.—(స్వ) భళి దీక్షితా! భళి దీక్షితా! నీ శక్తి యత్యద్భుతము! నా కెంత ద్రవ్యము వ్యయ మొనర్చినను నిన్బోలు సాహసులు లేరు. ఆ యానందభట్టును దిగ్భ్రమఁ జెందునట్లు చేసి యొప్పించితివి కదా! నన్ను విశేషము మాటలాడకుండునట్లు చేసి, మధ్య మధ్య నీవే మాటలాడుచు నా గుట్టు బయటపడకుండఁ జేసితివి కదా! భళి! నీ సాహసమే సాహసము!

ఇంకేమి అంతయుఁ గుదిరిన ట్లాయెను. ఇంక మంచిదినము చూచి ముహూర్తము నిశ్చయము చేయుటయే పని. అదియు త్వరలోనే కాఁగలదు. కన్యాదక్షిణ మాత్రము కొంచె మెక్కువ. అయిన నేమి? నాభార్యయొక్క తలిదండ్రులు కదా ఆ ద్రవ్యము ననుభవింతురు? నా కొక స్త్రీశిశువు పుట్టిన నా భార్య తమ్మునికిచ్చి పెండ్లిచేసిన నంతయు సరిపోవును. అపు డంతయు నాదే కదా కాఁగలదు? ఎక్కడికి పోవుచున్నది? అబ్బ! ఎంత యోచనగా నుండెనే! ఎట్లు పెండ్లి జరుగునో యనుకొని యుంటిని. ఇంకేమి. భార్య దొరకెను. ఎక్కడ నైనను జాతక మబద్ధ మగునా? జ్యోతిష మసత్య మగునా? అటుతర్వాత "పుత్రలాభః" అని యున్నదిగదా! ఆదియు కాఁగలదు. మొదట పుత్రలాభము పిదప కన్యాలాభ మనునది పొరపాటనుట యిప్పుడు నిశ్చయ మాయెను.-అబ్బ! ఇప్పుడు మనస్సునకు నెమ్మది కలిగెను.

మ. ధనమెంతేసి నశింపనేమి బలువంతల్ చెందిన న్నేమి నా
తను వాయాస పడంగనేమి యథముల్ ప్రార్థించిన న్నేమి నా

మనమందే వరియించియున్న లలనన్ నార్యామణిన్ గొంటి యిం
పెనయన్ పుత్రుల గాంచెదన్ భళిరె నాయిష్టార్థముల్ గూడవే?

(అనుబంధము 14)

(ప్రవేశము : వామనుడు)

అప్పాజీ.—నమస్కారము. రండు కూర్చుండుడు.

వామన.—దీర్ఘాయుష్య మస్తు (కూర్చుండును)

అప్పాజి—నాకు కన్య నిశ్చయమాయెను. మీకు తెలియునుగదా?

వామన—ఆహా తెలిసెను. అదేవిషయమే.........

అప్పాజీ.—ఇంకేమున్నది ఆవిషయము? పెక్కుతులవారే స్వంతముగాఁ జూచి వచ్చినారు. కన్య సలక్షణగ నున్నదఁట.

వామన.—నాదొకవిజ్ఞాపన యున్నది తాము దయచేసి వినవలయును.

అప్పాజీ.—తెలియును. నాకంతయుఁ దెలియును లెండు. "శుభస్య శీఘ్రం" అని ముహూర్తమును త్వరలో జరుపవలెనని కదా మీ విజ్ఞాపన? ఇందుకు "విజ్ఞాపనయేల? "దయచేసి" యేల? నేనే చెప్పుచున్నానే దీనియం దెట్టి యాలస్యమును చేయఁగూడదని. దుష్టవిషయమై యొక్కఁడును నాలోచింప నక్కఱలేదు. మీరేమియు శ్రమవిషయ మాలోచింపఁ గూడదు. శాస్త్రోక్తగా పెండ్లి జరిపి వేయుఁడు. మంగళకార్యము జరుగనిండు. ఓహో తెలిసెను మీ విజ్ఞాపన. మీకు సంభావనయు, మర్యాదయు కదా? బాగుగా జరిగెదను లెండు. యోచింపకుఁడు.

వామన.—అయిన తా మీవిషయము బాగుగా నాలోచించినారా?

అప్పాజీ.—దీనికంతయు నాలోచనయేమునండి? ఇన్నాళ్లు పురాణముఁ జెప్పుచున్నారు నాకేమి తెలియదా?

వామన.—నావిషయము.........

అప్పాజీ.—మీవిషయమైన నేమండి? మీ రేమియు నాలోచింపవలదు. మీసంగతి దీక్షితులంతయు చెప్పియున్నారు.

వామన.—కాదండి. ఇంకను కొంచెము ఆలోచనచేసిన బాగుగానుందును.

అప్పాజి—ఏమియాలోచన? మహాయోచన. సంభావనకై యింతయోచన చేసిననింకేమి?

వామన.—నేను చెప్పునది లగ్నవిషయమండి.

అప్పాజీ.—అవునండి నాకుఁ దెలియదా! లగ్నసమయమున బాగుగా మర్యాద చేయ నెంచియున్నాను. ఇంకేమి!

వామన.—తాము లగ్నముచేసికొనుట యేల?

అప్పాజీ.—(ఆశ్చర్యమున) "లగ్నముచేసికొనుట యేల?" బ్రహ్మచారికి నీకేమి తెలియును? చేసికొనినవారి నడిగినఁ దెలియును.

తే.గీ. బాలునకు బ్రహ్మచారికి పరమమునికి
అంధునకు భ్రాంతునకు వెఱ్ఱి కభవ్యునకును
తరళ నవివేకికిని షండునకును నెట్లు
తెలియ నేర్చును భూమిఁ బెండ్లిసుఖమ్ము?

"లగ్నమేల" యఁట. ఏమి వింత! నీకేమి పిచ్చిపట్టినదా?

వామన.—అట్లుకాదు. మీరు కొంచెము చెప్పుఁడు చూతము.

అప్పాజీ.—ఏమి చెప్పవలెను! నీ వేమి కాచుకొనెదవు! ఏమిచ్చెదవు! సంసారసుఖములు తెలియనివాని కెట్లు చెప్పవలయును? భూమి, ధనసంపత్తి మొదలయిన వన్నియు నున్నతర్వాత భార్యయు బిడ్డలును లేకపోయిన నేమిసుఖము?

వామన.—నిక్కము, వీటి నన్నింటిని ననుభవించుటకు తగిన వయస్సుండవలయుఁ గదా?

అప్పాజీ.—వయస్సా వల్లకాఁడా? దేని కేమి వయస్సు? ఎంతైన నంతేవయస్సు. కొంచెమని యెవరు అడుగుదురు?

వామన.—అందుకు కాదండి. మీరు వృద్ధులు. కన్యకయా మంచి యౌవనవతి. మీకంటె మిక్కిలి చిన్నవయస్సు. పదునైదేండ్లెక్కడ అఱువదియేండ్లెక్కడ! ఒకటికి నాల్గింతలుకదా! అన్యాయము. మీకో వయస్సు, బలము, అంతయు తగ్గుచువచ్చెను. కన్యకకో వయస్సు వృద్ధియగుచు, యౌవన ముప్పొంగుచున్నది. ఇట్లుండ ముందు రాఁబోవు ననర్థముల మీరు యోచించియున్నారా?

శా. సారాసారధరిత్రిభాగ్యము మహాసౌధావళీభాగ్యముల్
ఆరామంబులభాగ్య మశ్వసమనిత్యానంతభాగ్యంబు నా
నాకారసురూపభాగ్య మిలపై నుప్పొంచి తన్గాంచినన్
శ్రీరామామణి భూషలు న్సుతులు సౌఖ్యశ్రీలు లేకున్న నా
ధీరోత్తంసున కేల భాగ్యములు నగ్ని న్దిద్చి తాఁగాల్పనే?

అప్పాజి.—ముందు జరుగఁబోవు ననర్థముల నే మేల యోచింపవలయు? నాతరు వాత నెట్లయిన మాకేమి? మీకేమి?

వామన.—కాదండి స్వామీ. మీ తరువాత కాదండి. మీ రుండఁగనే మీభార్య వ్యభిచారిణి...

అప్పాజి.—చాలును చాలును, నోరుమూయుము. ఈ తలహారటలు నీకేల? నీకీ ప్రపంచవిషయ మేమి తెలియును? వృద్ధులభార్యలెల్ల వ్యభిచారిణులు బాలుర భార్యలెల్ల పరమపతివ్రతలా? ఏమి నీజ్ఞానము! చెప్పినట్లేలేదు. ఊరక చదువు కొనినంతనే యేమిఫలము? అనుభవ ముండవలెఁగాక.

(ప్రవేశము. దీక్షితులు, బాలాశాస్త్రి)

దీక్షిత.—"అనుభవమయః ప్రపంచః" అని వేదోక్తి కూడ నున్నదే! ప్రతి విష యమునను అనుభవము ముఖ్యము. ఇప్పు డేమి పౌరాణికులతో వాదము?

వామన.—(స్వగతము) త్రికూటములు చేరెనే? ఇంకేమి చేయవలయును? రానిమ్ము వచ్చినది రానిమ్ము. ఇప్పుడు వెనుకకు తిరుగరాదు. ఇదియే మంచి సమయము. సాధించిన నిప్పుడే సాధింపవలయును.

అప్పాజి.—నమస్కారములు. రండు. మంచిసమయమునకే వచ్చితిరి. వింటిరా వీరు చెప్పినది. నేను వృద్ధుఁడఁట, కావున నేను పెండ్లిచేసికొనరాదఁట.

దీక్షిత.—ఏమి యేమి! తాము వృద్ధులా? సరి చాల బాగుగా నున్నది, నిక్కము, తాము చెప్పినట్లు పౌరాణికులకు అనుభవము తక్కువ (వామనుని నూర కుండుమని సైగఁజేయును.)

వామన.—(తన కది యిష్టము లేదని సైగఁజేయుచు) కాదండి......... (అని యేమో చెప్పుటకు ప్రయత్నించును)

దీక్షిత.—(స్వగతము) ఇదేమి వచ్చెను మధ్య. మంచిసమయములో ప్రతిబంధకము. శివపూజయందు భల్లూకము దూరినట్లు; అయిన వీఁడు సామాన్యుఁడు కాఁడు. మా గుట్టంతయుఁ దెలిసినవాఁడు. వీని కేమియు ద్రవ్యము చేరలేదు. కావున వీనికి కడుపుమంటి పుట్టియుండవచ్చును. వీని నెట్లైనను సరిచేయవలయును. చూచెద. (ప్రకాశముగా) కాదు పౌరాణికులవారూ! మీరు చెప్పుట మఱచితిని. మా భట్టుగారి భార్య చెల్లెలి కొక కూఁతు రున్నది. దాని పేరు మంజరి. మంచి చక్కనిది. దేవుఁడు వారికి తగినంత యాస్తి నిచ్చియున్నాఁడు. అల్లుఁడు ఇల్లరిక ముండవలయు నని వెదకుచున్నారు. నేను మీ విషయమై

చెప్పియున్నాను. ఒప్పుకొని యున్నారు. ఈ పెండ్లిలోనే మీ పెండ్లికూడ జరుపవలె నని అనుకొని యున్నాను. (స్వ.) బాగుగా సంగలగ్నము చేయించెదను.

వామన.—(కొంచెము ముందరికి వచ్చి) దీక్షితులవారూ! ఇట్టి టక్కులు చెప్పి నన్ను మోసగింపఁ జూచెదరా? నే నెప్పటికిని నట్టి...........

దీక్షిత.—కాదు పౌరాణికులవారూ. (అని వామనుని ప్రక్కకు పిలుచుకొనిపోయి) ఈ శ్రీమంతుని నాటకమువలె మీ సంగతియు మోస మనుకొన్నారా యేమి? అట్లెన్నఁటికిని కాదు. మీ కట్లనుమాన ముండిన నిదిగో మున్నూఱురూపాయలు తీసికొనుఁడు (అని నడుము వెదకుచుండఁగా)

వామన.—(శ్రీమంతుని యొద్దకు వచ్చి) ఛీ, ఛీ, ఏమి అన్యాయము! మీ కన్యయు వలదు. మీలంచమును వలదు, ఈపౌరాణికనటనమును వలదు. నే నా జన్మము బ్రహ్మచారిగనుండి నాశక్తికొలఁది దేశసేవఁజేసి దేశదురాచార వృక్షముల మొదల్లంటు నిర్మూలన మొనర్చి భవాదృశలోకవంచకవంచనా వాగురుల మదీయధీబలలవిత్రమునఁ దెగఁగ్రోసి, సుకుమారకుమారీజనవృద్ధ పరిణయమహాదుఃఖతృణరాశి నస్మదీయసాహసహుతాశకీలలఁ గాల్చి దురాచార మహా ప్రవాహమునఁ బడిపోవు మహాజనబాలవృక్షములఁ దరిఁజేర్చి మదీయ మాతృదేశమునకు వలయుసాయ మొనర్చి, ప్రపంచవిఖ్యాతినంది, సంఘసంస్కారములయం దేమి, విద్యావైభవంబున నేమి, శిల్పవిద్యయం దేమి, నాగరకదశయం దేమి, పరమార్థమునం దేమి, సముచితసౌభాగ్యమునం దేమి, యద్వితీయమని యెనలేనికీర్తిగడించిన భరతఖండమున మిముఁబోలు దుష్పథప్రవర్తకుల రూపడంచి దేశమాతకు సాయ మొనర్చి కాని మదీయపవిత్ర ప్రయత్న రాజపథము తొలంగనేర దనుకొన్నము. మిమ్మును దేవుఁడు బుద్ధివిజ్ఞానంబుల నొసంగియున్నను మీరు కేవలవిత్తాశాతత్పరులై పరులదుఃఖంబుల నావంతయైన లెక్కింపక బాలవితంతువుల యాజన్మపరితాపంబు నించుకంతయు సరకుఁగొనక తన్మూలంబునఁ గల్గు మహాపాతకంబుల నిముసంబైన నాలోచింపక యిట్టి నీచకార్యములకుఁ బూనుచున్నారు. క్షణచంచలమగు జీవితమును స్థిర మనుకొనకుఁడు. మన జీవితమును, పరులసంతోషమునకును, పరోపకారమునకును, మనదేశాభివృద్ధికిని వినియోగపఱచి లోకోన్నతకీర్తిని గడింపవలయుఁ గాక యిట్టి హీనకార్యములఁ జేయనగునే? మీ సహోదరుల దుఃఖముల మీదుఃఖములుగ నెన్నుఁడు. మీరు నాప్రశ్నలకు సరియైనప్రత్యుత్తర మొసఁగి నన్ను సమాధాన

పఱచినం జాలును. ఈలంచములచే నన్ను సమాధానపఱుప ప్రయత్నింపకుండు. లేకయున్న నీవు చేయు లోకవంచనాకార్యముల వెలిఁబెట్టి కృతకృత్యుండ నయ్యెద.

శ్రీమంత.—(స్వ) అయ్యో! గ్రహచారమహా! ఇదేమివచ్చె? నాకు వీం డెక్కడ దాపుర మాయె? వీఁ డీకట్టుబడియు నవటలెట్టి మా కవమానమును కార్యవైఫల్యమును చేయునేమో కదా?

దీక్షితులవారూ! విడిచిపెట్టుఁడు నన్ను; మా యూరికి పోయెదను.

దీక్షిత.—(రహస్యముగా) నిమిషమాత్రము ధైర్యపడుఁడు. వీనిని నేను నిమిషార్థమున నుక్కడంచెదను. (వామనునితో) వామనుండా! ఏమి నీవు పోకిరెక్కినదా? వారములు చేసికొని రెండక్షరములు నేర్చుకొని కుంద లేక తినకు లావు దున్న నీకింతయన్నము పెట్టించినవానికి, ఇచ్చినవానికని మంచి ప్రత్యుపకారముఁ జేయ నెంచితివే? బాగున్నది. అదేమి వాదముచేయుదువో చేయుము. కానిమ్ము చూచెదను. ఏమయ్యా, ఈ లగ్నమునకు నీ యాక్షేపణ యేమయ్యా? చెప్పుము. ఏమి తెనుఁగున వాదముచేయుదువా లేక సంస్కృతమున వాదము చేయుదువా చెప్పుము. మారిపటనము జేసెదను. ధ్వంసంకరోమి. నాశనం కరోమి. ఊఁ. ఊఁ.

వామన.—ఊరక సందడిచేయకుఁడు. సావకాశముగా వాదముచేయుదము. కూర్చుండుఁడు. నాయాక్షేపణ యేమన్న వృద్ధులు లగ్నముచేసికొనఁగూడ దని.

దీక్షిత.—ఏశాస్త్రమునుబట్టి మీరు చెప్పెదరు? ఏమి యాజ్ఞవల్క్యమా? పరాశరమా? మాధవీయమా? నారదీయమా? ఏదో యేద్వండి చూచెదను.

వామన.—శాస్త్రము కాదు. అనుభవమునుబట్టి.

దీక్షిత.—ఏమి అనుభవమును బట్టియా? శాస్త్ర మింత యేడ్చినది. నీవుచెప్పునది యశాస్త్రీయము.

బాలా.—ఓహో. అశాస్త్రీయము. అశాస్త్రీయము

శ్రీ:

వామన.—ఊరక సందడిచేయకుఁడు. వాదము ముగియనిండు.

దీక్షిత.—ఓహో మంచివాదము. శాస్త్రవాదమేమో క్రిందపడెను. ఇంక నశాస్త్ర వాదమున కేమి?

వామన.—ఔను. అనుభవమును బట్టియే వృద్ధులు వివాహముఁ జేసికొనఁగూడదు.

దీక్షిత.—అనుభవ మనఁగా నేమి? దినసాధనమునై ననుభవము. దినములు, వారములు, నెలలు, సంవత్సరములకొలఁదిగా యనుభవ మెక్కువయగును?

వామన.—ఔను.

దీక్షిత.—సరే. అనఁగా వయస్సెక్కువైనట్లంతయు ననుభవ మెక్కువయగునుగదా?

వామన.—ఊఁ ఊఁ కానిమ్ము.

దీక్షిత.—ఇంకేమి కానిమ్ము? నీకంటె నీశాస్త్రులవారును, శ్రీమంతులవారును, నేనును ఒక్కరొక్క రెక్కువవయస్సు గలవారు. కావున మాయనుభవ మెక్కువ కదా?

వామన.—అయిన?

దీక్షిత.—అయిన గియిన; నావాదము పూర్తిగా గనుము.

వామన.—ఊఁ.

దీక్షిత.—ఊఁయేమి? ఇంక ఊఁయేమి? నీకంటె, మాలో నొక్కొక్కరియనుభవము ఎక్కువ. అందులో ముగ్గురియనుభవము కలిసిన చెప్పవలసినదేమే లేదు. నీయనుభవమునకన్న నెంతో యెంతో శతాంశము, సహస్రాంశ మెక్కువ.

వామన.—సరే.

దీక్షిత.—వకీల మాట్లాడిన లక్షాంశము. కోట్యంశము. సాడఁబోయిన కేసేనన్నావు. అనుభవమఁట. వాదమఁట. ఏడ్చితివి. మాయెదుట మాటలాడుటకైన నీకు యోగ్యత కలదా? వాదమఁట; పూర్వపక్షమఁట. శాస్త్రమేవ ప్రథమం శూన్యం. అనుభవః కించిదపి నాస్తి. అయం బాలకః. మూర్ఖః. మూఢః. ఘాటీపటలం కరోమి. చూర్ణంకరోమి. భస్మంకరోమి. సర్వంకరోమి. ఊఁ. ఊఁ. (శ్రీమంతునిఁజూచి) సరి. వీని నేమనఁగునది? అంతయు నిటు వేయుదము. వీని నెవరు లక్ష్యముచేయుదురు?

వామన.—వీరితో నేమియు నావశ్యకత లేదు.

దీక్షిత.—సరి. వెళ్ళిపో. పండితునివాదము ముగిసెను. ఊరక హారటలు కొట్టకుము.

వామన.—శ్రీమంతులవారూ! వీరితో నాకేమియుఁ బనిలేదు. నాకు......

దీక్షిత.—అవునవును. మాతో నిప్పుడేమిపని. బాగుగ తింటివి. దక్షిణ సంభావనలు మూటఁగట్టుకొంటివి. మొదట మాతో పనియుండెను కాని యిప్పుడేమిపని?

వామన.—శ్రీమంతులవారూ! మీ హితమునకుఁగాను కొన్నిమాటలు చెప్పెదను. మీయుప్పు తినియున్నాను. కావున నుపకారము చేయనెంచియున్నాను. దయ

చేసి నామాటలు వినుఁడు. వృథా లోకాపహాస్యమునకును, నిందకును పాలు కావలదు.

శ్రీమంత.—లోకముతో నాకుఁ గాఁదగినదేమయ్యా?

దీక్షిత.—అట్లు. అట్లు. అట్లింకు బాణములు. శాస్త్రిలవారూ యెట్లున్నది?

శా. శా.— బాగు. బాగు. మిక్కిలిబాగు.

వామన.— చెప్పినట్లులేదు. ఇట్టి ముఖప్రశంస చేయువారిమాటలు విని నాయుపదేశమును తిరస్కారము చేయకుఁడు.

శ్రీమం.—మీరేమైనఁ జెప్పుఁడు, నేనేమో పెండ్లిచేసికొనుట నిక్కము.

దీక్షిత.— శాస్త్రిలవారూ! ఎట్లున్నది ప్రత్యుత్తరము?

శా. శా.— చెప్పవలయునా? భళి భళి. బహు బాగుగా నున్నది.

వామన.— మీరే మెచ్చుకొనవలయును. శ్రీమంతులవారూ! మీయట్టివృద్ధులు పెండ్లి చేసికొనుటచే పర్యవసానఫలమేమో తెలిసికొనుఁడు. మీవయస్సిప్పుడే యెక్కువ. ఇంకను దినదిన మెక్కువ యగుచుండును. అందువలన నింద్రియములకు బలముతగ్గిపోవుచున్నది. కన్యకకన్ననో దినదినాభివృద్ధిగ తారుణ్యము పెలంగుచున్నది. అందువలన మీయందు దనురాగము తగ్గిపోవును. స్త్రీమానసము లతిచంచలములు. వారు దుష్పథము నవలంబింతురనుట లోకానుభవసిద్ధము. దానివలన మీకు మనోదుఃఖమును, తుదకు ప్రాణాపాయమును కలుగవచ్చును. మీరు కాలమృతినే యొందినను విధవాత్వరూపలోకాపవాదమునకు భయపడి గర్భస్రావ శిశుహత్యాదులు ప్రవర్తిల్లును. అట్లు కాకపోయినను మీవలన నిస్తేజస్కనిర్బలులగు కుమారులుదయింతురు. దీనివలన మీకు సుఖమా? కన్యకకు సుఖమా? మీవలన వృద్ధవివాహమును, కన్యకసంతృప్తియు అది బలవన్మరణము నొందిన స్త్రీహత్యాపాతకమును గలుగును. మీవలన వ్యభిచారము వృద్ధియగును. మీవలననే భ్రూణహత్యాదిదోషము లుద్భవించును. మీవలన ననేకహింసలు ప్రబలును. మీవలన బ్రాహ్మణజాతికే యపకీర్తి సంభవించును. మీవలన సర్వము నాశమగును. యోచింపుఁడు. ద్రవ్యాశచే మోసముఁజేయు వీరిమాటల నమ్మకుఁడు. వివేకము వహింపుఁడు. "వృద్ధస్య తరుణీ విష" మ్మనుమాట మదియందునుపుఁడు. కష్టమున కొడిఁగట్టకుఁడు. పరిణయము మానుఁడు.

శ్రీమంత.—ఇదియేమి గ్రహచారము వచ్చె నాకు! నేను పెండ్లాడిన నీకమయ్యా దుఃఖము? నాభార్య వ్యభిచారిణి యైన నీకేమి? నా కెట్టిసంతతి కలిగిన నీకేమి?

నాకు తెలియుటయు నీ కేలనయ్యా? నీకు ప్రపంచానుభవమే లేదే! నేనేమి చేయుదును? వృద్ధుల భార్యలే వ్యభిచారిణులా? తరుణుల భార్యలు వ్యభిచారిణులు కారో? వ్యభిచారిణులైన వారివారి మగలకు మంచిదే కాని యితరుల కేమయ్యా? అందున నీ కేమయ్యా? నీ యక్క కాదు చెల్లెలు కాదు. ఇంక వాల వితంతువులైన నేమి యేమైన నేమి మాతరువాత? ఇంతయే కదేమయ్యా వినోదము? చాలు నింకూరకుండుము. ఏమైనఁ గానిమ్ము. అనుభవించుటకు నే నున్నాఁడను సిద్ధుఁడనై. వచ్చినది రానిమ్ము. నీ కేమియు సంబంధము లేదు. నేను నీ బంధువు కాదు; కన్య నీబంధువు కాదు. దయచేసి యూరకుండుమయ్యా నేఁడు కొందును. "నాఱుబద్ధములు చెప్పి ఒక పెండ్లిచేయుము" అనునది వినవా?

దీక్షిత.—శాస్త్రులవారూ! చూచితిరా శ్రీకంఠులవారి వాదము! ఎట్లున్నది! ఎంత బలవత్తరముగా నున్నది? ఏమి జ్ఞానము! ఏమి యనుభవము! భళీ. భళీ. అయ్యారే! నోరు పడిపోయెను.

బాల.—భలె. భళ్ళె. రామబాణము. ఇంకేమి. బ్రహ్మాస్త్రము విడిచినట్లాయె.

దీక్షిత.—వీనిమాటలలో నేమి స్వారస్య మున్నదో చూడుఁడు. తరుణులుమాత్రము పెండ్లి చేసికొనవచ్చునఁట. అశక్తులై బలహీనులై యున్న తరుణులు మాత్రము పెండ్లిచేసికొనవచ్చునా? ఏమో వదరుచున్నాఁడు. వయస్సేమి చేయును? సీమలో నెందఱో దొరలు 60 సంవత్సరములవారైన పెండ్లి చేసికొందురఁట. కావున ముఖ్యము సామర్థ్యమే కారణము కాని వయస్సు కారణము కాదు. ఇంక సామర్థ్య మన్న, ఎవరిసామర్థ్యము వారికేఁ తెలియును కాని యితరుల కెట్లు తెలియును? తరుణులు, వృద్ధు లని పరిమితి యెక్కడ?

వామన.—అయ్యా, అట్లు కాదు. వివాహమైనతర్వాత స్త్రీలు 15 సంవత్సరములైనను సుఖపడవలయును కదా? పురుషులకు 45 సంవత్సరములవఱకు సామర్థ్య ముండును. కావున పురుషులు 30 సంవత్సరములవఱకు పెండ్లిచేసికొనవచ్చును. కన్య వయస్సెంత పెద్దదైనను 15 సంవత్సరము లుండును. వీరి కప్పటికి ముప్పదిసంవత్సరము లగును. అప్పటికిని పురుషులు పెండ్లిచేసికొన తగినవయస్సు అగును. కావున ఖండితముగా ముప్పదిసంవత్సరముల వయస్సు మీఱినతర్వాత పెండ్లిచేసికొనఁగూడదు. అట్లుండ నఱువదివత్సరములు నిండిన యీవృద్ధుఁడు పెండ్లిచేసికొనుటయు, అందుకు మీరు సహాయముఁ జేయుటయు. మంచి త్రికూటము సంభవించినది.

శ్రీమంత.—ఏమయ్యా నీయధికప్రసంగములు బలమాయె. నీ కేమి తలపోటా? ముక్కు మొఱిగినట్లు మొఱగసాగితివి?

శా. శా.—“శునకశ్శ్వపాకేల గుడప్రహారః” అని చెప్పియున్నది. కాఁబట్టి మొదట నది చేయఁదగినదే.

వామన.—నేనా కుక్క? కుక్కకైనను తనయజమానునియందు ప్రేమయును నతనిక్షేమ చింతనమును నుండును. మీ కాకుక్కకంటె కనిష్ఠులు.

దీక్షిత.—ఏమిరా నోరెక్కువాయె? కూడు పెట్టినందుకు మంచియుపకారముఁ జేయుచున్నావే?

వామన.—నాకు కూడు పెట్టకలయునని నీ యుద్దేశముకాదు. నీయొక్క కపటనాటకమునకు నన్నొకపాత్రగాఁ జేర్చుట నీ యుద్దేశము. అయిన నది విపరీతమాయెను. మీరు తప్పుచేసితిరి.

దీక్షిత.—నిక్కముగా వీనిని మీయొద్దఁ జేర్చినది మాదే తప్పు.

శ్రీమంత.—మే మీనాఁటినుండి నిన్ను పనినుండి తీసివేసినాము. నీవు వెళ్ళిపోవలయును.

వామన.—(లేచి) నమస్కారము. బహుపుణ్యము కట్టుకొంటిరి. అవశ్యము నే నిప్పుడే వెళ్ళెదను. ఈకపటనాటకమున నున్న దినములు పాపమే కాని వేఱు కాదు. అయినను నే నెల్లప్పుడు నేదియో భారత భాగవత రామాయణపారాయణ మొనర్చుచుంటిని కాని వేఱుకాదు. నాపని స్థిరముకాదని నే నెప్పుడో తలఁచియుంటిని. ఇంక వీరి మధ్యస్థపదవియు తమ శ్రీమంతపదవియు నెంత స్థిరములో చూచెదను. (పోవఁబోవును)

శ్రీమంత.—(భయముతో) వామనశాస్త్రిగారూ! నిలువుఁడు. వామనశాస్త్రిగారూ! వామనశాస్త్రిగారూ! నిలువుఁడు.

దీక్షిత.—(వామనుని నిలుపవద్దని సైగచేసి బాళాశాస్త్రిని ప్రక్కకు పిలుచుకొని పోవును.)

శ్రీమంత.—వామనశాస్త్రిగారూ! కొంచెము నిలువుఁడు. నామాట వినుఁడు.

వామన.— (నిలుచును).

(శ్రీమంతుఁడు, దీక్షితులు, బాళాశాస్త్రి తమలో మాటలాడుకొని)

శ్రీమంత.—(వామనునిదగ్గఱకుఁ బోయి) వామనశాస్త్రిగారు! మీరిప్పటికి నేమియు చేయకుఁడు. మే మింతకష్టపడి యింతద్రవ్యవ్యయము చేసికొని యున్నాము. అన్నిప్రయత్నము లొక్కచేతూరి మాను మన్న నెంతకష్టమో నీవే యోచింపుము. మొదటనే నీవీరీతి మా కుపదేశ మొనర్చియున్న మానుకొనుచుంటిమి.

కావున ప్రకృతము ముందుజరుగఁబోవు కార్యముల మానుకొనెదను. మాయుక్తు-లోను, నితర శిష్యులతోను కలసి మాటలాడి నీతోను సఖుల నాలోచించి యేదోయొకటి నిర్ధారణ చేసెదను. ఇది నిక్కము. అంతవఱకు దయచేసి అంతయు గుప్తముగా నుంచుము. ఇంతమాత్రము నాయందు విడుము.

వామన.—(స్వ) ఇదియంతయు దీక్షితుని యుక్తి కాని యీశ్రీమంతుఁడేమో అంతటి మర్మజ్ఞుఁడు కాఁడు. అయిన వీఁడు చెప్పునది కూడ నిక్కమే. వీని యుప్పు నిన్నిదినములు తినియున్నాను. కావున వీనిమాటలు వినెదను. వీఁడు చెప్పినట్లు కొంతకాలము తడవెదను. అంతలో నేమిజరుగఁగలదు? రహస్యముగా జరిగెడుకార్యము కాదు. అంతకువచ్చిన నుండనేయున్నది. అంతయు బయట పెట్టెదను. (ప్ర) శ్రీమంతులవారూ! నిక్కమా? సఖుల నాలోచించి కార్యనిశ్చయము చేసెదరు కదా!

శ్రీమంత.—ఆహా. నిక్కము. అంతయేల మీసమ్మతిలేక నేనాపని చేయనే చేయను. ఇంకేమి?

వామన.— (స్వ) అంతవఱకు వీనియింటిలోనే యుండెదను. (ప్ర) సరి. పోయి వచ్చెదను. నాకొట్టడిలోనే యుండెదను. మీరు పిలిపించినప్పుడు వచ్చెదను. నమస్కారము. (నిష్క్రమి)

శ్రీమంత.— నాకేమో భయమగుచున్నది. వీఁడంతటివాఁడే. వీఁడెక్కడ నాకు దాపురమాయెను? బయటపోవు పిశాచమును నేనే మాయింటిలోనికిఁ దెచ్చు కొంటిని. ఎంతధనము వ్యయమాయెను! ఇంతయు నూరికిఁ బోయిన నెంత యవమర్యాద? ఎంతయపఖ్యాతి? గ్రహచారము.

దీక్షిత.— శ్రీమంతులవారూ! మీరేల వీనికి భయపడెదరు? మీభయమే వీని కంత బలమిచ్చెను. వీఁడెంతటివాఁడు? వీని నొకనల్లిని నలిపినట్లు నలిపెదను. వీనికి భయపడి మీకార్యమును మానుకొనవలయునా? నేనున్నాను. మీరేమియు భయపడకుఁడు. నేను బద్ధకంకణుఁడనై నపిదప నసాధ్యమనునది కలదా? నావిషయము మీకు తెలియదు. వానికిని తెలియదు. శాస్త్రులవారూ! ఇటు రండు. (చెవిలోనేమో చెప్పి) వెళ్లండి. ఊఁ ఊఁ త్వరచేయండి.

శాస్త్రి.— చిత్తము. ఇప్పుడు వచ్చెదను. (నిష్క్రమి.)

దీక్షిత.—(ఏదో యొకయుపాయము నాలోచించుచుండును.)

శ్రీమంత.—దీక్షితులవారూ! ఎట్లయినను చేసి వీనిని నోరు మూయునట్లు మాత్రము చేయుఁడు. పెండ్లిజరిగిపోవనిండు. తర్వాత నేమైనను భయము లేదు. దయచేసి పనిమాత్రము త్వరగా ముగింపవలయును. ఎంత వ్యయమైనను గానిండు.

దీక్షిత.— ఏమి? వాని నోరు మూయింపవలెనా? ఓహో హూం. ఎన్నటికిని కూడదు. వానినే మూయించెదను. విషసర్పము నూరక విడువరాదు.

శ్రీమంత.— (భయముతో) ఏమి? వానిహత్యయా! అబ్బ వద్దబ్బ. తర్వాత నాపై వచ్చునేమో. మీరంతటను యుక్తివంతులు. తప్పించుకొందురు. ధైర్యస్థులు. నేనును మాయక్కయు పిఱికివారము. మేమిూచిక్కిన చిక్కుకొందుము. పెండ్లియు గిండ్లియు నొక్కటియు లేక, ఉన్నదంతయు పోఁగొట్టుకొని తుదకు గొంతుకు త్రాడు తెచ్చుకొన్నట్లగును. వలదు స్వామీ. మీలగ్నమును వలదు ఏమియు వలదు. ఊరక యూరుచేరుకొనెదము. లేదా ఇట్లే కాశికో, రామేశ్వరముకో యాత్రపోయెదము కాని యిట్టిపనిమాత్రము వలదు స్వామీ.

దీక్షిత.—(నవ్వుచు) ఛీ. ఛీ. అట్టి అన్యాయపుపనిని నేను మాత్రము చేయుదునా? వాఁడు బ్రాహ్మణుఁడు. నేనును బ్రాహ్మణుఁడను. ఎక్కడనైనను అట్టి పని చేయుటకలదా?

శ్రీమంత—అట్లయిన వానిని మూయించుట యన్న నర్థమేమి?

దీక్షిత.—ఇంతయేనా? వానిని మూయించుటయన్న నిది యొకటేనా యర్థము? ఒకవారములో మీరు పెండ్లిచేసికొని యూరుచేరెదరు. అంతవఱకు వీనిని చెఱసాలలో నుంచునట్లు చేసిన సరిపోవును. మీరును మీభార్యయు మీ యూరు చేరుదురు. పిమ్మట కేసు ఋజువుకాలేదని వానిని విడిచిపెట్టెదరు. తర్వాత నేమైన మీకేమి మాకేమి?

శ్రీమంత.—భళి. భళి. దీక్షితులవారు! మీ యుక్తి మిక్కిలి సమంచితము. మంచి రాజులయొద్ద మీరు దివాన్జీగా నుండఁదగినవారు. ఒక్కవారములో పెండ్లి చేసికొని ఊరుచేరుదుమా? అంతత్వరలో?

దీక్షిత.—మొదటనే నేను మిక్కిలి శీఘ్రముగా కార్యము జరిపింపవలయునని యుంటిని. ఇంక తడవుచేయుదునా?

శ్రీమంత.—మీ యుపకారము నే నెట్లు తీర్చెదనో? ఏమి మీ యుక్తి! ఏమి మీ సాహసము! ఒక్కవారములో భార్యతో నిల్లు చేరెదను! భళి. ఒక్కవారములో......భార్యతో......

దీక్షిత.—(అటునిటు చూచి) ఏమి యింకను రాలేదు మా శాస్త్రులవారు?

(ప్రవేశము బాలశాస్త్రి)

మీకు నూఱేండ్లు వయస్సు శాస్త్రులవారూ! ఏమాయెను పోయినపని? పండా? కాయా?

బాళా.—స్వామీ, తాము చెప్పినపిదప కార్యము కాకపోవునా? ఒకనెల దినములు పంచెఖానాలో నుంచి తరువాత విడుదలచేసెదనని చెప్పెను. రేపు తెల్లవారు నంతలో కారాగృహమున నుంచును. ఖండితము. అంతయు నేర్పాటుచేసి వచ్చితిని.

శ్రీమంత.—అది యెట్లు చెఱసాలలో నుంచెదరు? ఏమియు నేరము చేయలేదే? అది యెట్లు సాధ్యమగును?

దీక్షిత.—పోలీసువారికి మేము చెప్పవలయునా? ఎటువంటి వారినైనను నిప్పటికాల ములో పట్టివేయఁగలరు.

శ్రీమంత.—అది యెట్లు? మా మైసూరులో జరుగదే యట్లు?

దీక్షిత.—మా దేశములో పోలీసువారి కెక్కువశక్తి కలదండీ.

శ్రీమంత.—అది యేలాగు?

బాళా.—బెంకాయబుడ్డీలోపల గన్‌పౌడరు, మగ్గుపౌడరు, గంధకము, కర్పూరము ఇవి. యేదో యొక పట్టి యిచ్చియున్నాఁడు; ఇది బాంబుచేయుటకై పట్టిక. ఈపట్టియు ఇదిగో ఈ రెండు ఫోటోగ్రాఫులు. ఒకటి బాలగంగాధర తిలకుగారిది. ఇంకొకటి అరవిందఘోషు గారిది. ఈ రెండును, సీసాలలో బెంజీను, పచ్చనీరును ఇచ్చియున్నాఁడు. ఇవి తిన్నఁగా వానియొక్క గదిలోనుంచి యీజాబు డబ్బాలలో వేసినఁజాలును. ఇది పోలీసువారికి వ్రాయఁబడియున్నది. రేపు తెల్లవారు నంతలో పోలీసువారు వచ్చి వానిగదిని సోదాచేసి బాంబులు చేయుచున్నాఁ డని వానిని పట్టుకొనిపోయి జైలులో నుంచెదరు. పదునైదు దినములలో కేసు విచారణ యొనర్పఁబడును. తరువాత నేమియు లేదని విడిచిపెట్టెదరు.

శ్రీమంత.—భళీరే. ఏమి యుక్తి యిక్కడి పోలీసువారిది!

దీక్షిత.—మనుష్యులను నిర్బంధమున నుంచవలయునన్న నిప్పుడిది మంచిమార్గము. ఎట్టి తరుణవయస్సువారిని పట్టుకొనుట కిది మంచియుక్తి. వీరికెవరు జామీ నగుదురు? ఈ యూరిలో వానినెవరు తెలిసినవా రొక్కరును లేరు. అయిన పోలీసువారి కేమైన నీయవలయును.

బాళా.—బయట పోలీసువాఁడు కాచుకొనియున్నాఁడు. వాని కేమైననిచ్చి పంప వలెను. తెల్లవారునంతలో పనిముగియును. (దీక్షితులు రెండువ్రేళ్లను చూపును) వానికి రెండునూర్లరూపాయ లిచ్చునట్లు మాటాడివచ్చియున్నాను.

దీక్షిత.—భళి. భళి. ఎంతకొంచెములో కార్యసాఫల్యము చేసితిరి? శ్రీమంతులవారూ! మొదట నిచ్చివేయుఁడు. వానిని పంపివేయుదము.

శ్రీమంత.—ఇది కొంచెమా? ఎక్కువకాదండీ యీ మొత్తము?

దీక్షిత.—అయ్యో. ఇట్టి సమయమున నిదియేమియెక్కువండీ? నాదాక్షిణ్యము వలన నింతలో సరిపోయినది. ఉన్నట్టుండి యేమియుచేయనివానిని చెఱసాలలో నిన్ని దినములుంచుట వలన నేమే మనర్థములు వచ్చునో వానికంతయు పోలీసు వారు జవాబు దారులు. కావున నింతమొత్తమిచ్చుట యేమి యెక్కువ? మొదట నిచ్చి వేయుండు. అలస్యము చేయకుండు. అలస్యము చేసిన నెక్కువ యగును.

శ్రీమంత.—సరే. సరే. మీరే యుందురు కదా అన్నిటికిని. కొంచె మెక్కువ యని నా యభిప్రాయము. అయినను తెచ్చి యిచ్చెదను. (నిష్క్రమి)

దీక్షిత.—పోలీసువారి కెంత మాట్లాడినారు?

బాళా.—డెబ్బది రూపాయలు మాటలాడియున్నాను.

దీక్షిత.—భలె భలె. ఈ వామనుండు చేసినదంతయు మా శ్లాఘమునకే. పోలీసు వారికి డెబ్బది రూపాయలిచ్చివేయుండు మీరు ముప్పది రూపాయలు తీసికొనుండు. ఆ వామనునితో మంచిమాటలాడుచు, వానికి హితోపదేశముఁ జేయుచు, వాని గదిలో నిక మెల్ల భద్రముగ పెట్టివేయుండు.

బాళా.—ఇది తాము చెప్పవలయునా! నేను తమ సేవాను సేవకుఁడను. అంతయు సరిచేసెదను.

దీక్షిత.—సరి. శ్రీమంతుఁడు వచ్చుచున్నట్టున్నది. ఊరకుండుఁడు.

(ప్రవేశము; శ్రీమంతుఁడు)

ఆహా! ఎంత యవివేకుఁడు? ఊరకుండరాదా? దివ్యభోజనము దొరకు చుండెను. దక్షిణ సంభావన చిక్కుచుండెను. నిర్భాగ్యుఁడు. ప్రాప్తముండ వలెఁ గదా?

శ్రీమంత.—వాని గ్రహచారము. వాఁ డేమిచేయును. ఎంత మూర్ఖత్వము! వానిని మఱల కలసి వాని సమ్మతి తీసికొనియే యే కార్యమైనను చేయవలెనఁట! వెధవ. ఇప్పు డేడ్వనిమ్ము. ఎంత భయపెట్టెను నన్ను! ఇదిగో రెండునూర్ల రూపాయలు తీసికొనుఁడు. అంతయు సమంజసముగ చేసివేయుఁడు.

దీక్షిత.—మీ రేమియు యోచనచేయకుఁడు. (నోట్లనుతీసికొనుచు) ఎక్కడనున్నాఁడా పోలీసువాఁడు? (తీసికొని) శాస్త్రిలవారూ! పోదమురండు.

బాశా.—బయటనేయున్నాఁడు. ఇంకను చేయఁదగినవి చాలనున్నవి. పోదమురండు

శ్రీమంత.—నమస్కారము. నమస్కారము. పోయిరండు.

దీక్షిత.—సర్వేష్టసిద్ధిరస్తు. (నిష్క్ర-)

బాశా.— (నిష్క్ర-)

శ్రీమంత.—అంతు, నాదుష్టాశనము. విధిలేదు.

శ్రీ

సుందరీ విజయము.

చతుర్థాంకము - ప్రథమరంగము.

.:o:.

ఉద్యానవనము.

(ప్రవేశము: గోపి, తుంగ, గంగ, నాగమణి, రాజామణి.)

తుంగ.—చూచితిరా అందఱును వచ్చిరి. సుందరియు మంజరియు నింకను రాలేదు.

గంగ.—ఏమో వచ్చెదరో రారో?

గోపి.—నాకేమో రారని తోఁచుచున్నది.

రాజా.—అట్లయిన మనమే కోలాట నాడుదము.

నాగ.—వారును వచ్చియుండిన బాగుగ నుండును. జడ వేయుటకు తిక్కుఁబట్టు చున్నది.

తుంగ.—మనము ప్రారంభము చేయుదము. అంతలో వారును రాఁగలరు. (అని జడ వేయుటకు ప్రారంభింతురు.)

గంగ.—(జడను విడిచి పెట్టి) వా రిద్దఱును లేనిది పరిపడదు. ఏల రారైరి?

గోపి.—తెలిసెను. లక్ష్మీవిలాసమున నున్న శ్రీమంతుఁడు సుందరినిఁ జూచుటకు వారి యింటికిఁ బోయియుండెనఁట. కావున నెట్లు వచ్చెదరు?

రాజా.—అట్లయిన మన సుందరి శ్రీమంతునిభార్య కాఁబోవునా! మంచి యదృష్టవంతురాలు. ఇన్నాళ్ళు కాచినందుకు సార్థకము.

తుంగ.—అదిగో వారును వచ్చిరి. వారి నడిగిన నంతయుఁ దెలియును.

(ప్రవేశము: సుందరి; మంజరి)

గోపి.—పైన దయచేయుఁడు; బాయి సాహెబు గారూ! పైన దయచేయుఁడు. ఎవరక్కడ? గంగ, తుంగ, రత్నకంబళి తెచ్చివేయుఁడు. విసనకఱ్ఱ తెండు. గాలి విసరుఁడు. (పాట)

సుందరి.—అబ్బ కొంచె మాలస్యమైన నెంత కుచేష్టరయే! మీ రందఱును ముందుగా వచ్చి సాధించిన కార్యమేమి? నా రాకకై యుండుఁడు. ఏ పనియైనంతయు నేనే చేసెదను.

మంజరి.—ఏమిపని యున్నది? మమ్ముల నెల్లు హాస్యము చేయుదమా యని యోచించుటయే పని.

గోపి.—అవునమ్మా. చిన్నబాయి సాహేబులగారూ! మాకేమియు పనిలేదమ్మా. హాస్యముచేయుటయే పని. సుందరీబాయి సాహేబులవారూ! వలదు. తాము పనిచేయవలదు. తాము పనిచేసిన నెట్లు? శ్రీమంతులవారి భార్య తాము.

తుంగ.—ఎవరా శ్రీమంతులవారు?

గోపి.—తెలియదా? మొన్న సుందరికి చీర యిచ్చినవారట.

రాజా.—ఔనా సుందరీ? నిక్కముగా? ఎవ్వారా శ్రీమంతులు?

సుందరి.—ఏమో నాకేమి తెలియును?

నాగ.—అబ్బబ్బ! బాయిసాహేబులవారికి కోపము వచ్చెనేమో?

గోపి.—చెప్పవలయునా కోపము? అయినను మన సుందరితో నదృష్టవంతు లెవరు!

తుంగ.—ఔనా సుందరీ! శ్రీమంతులవారు నిన్నుఁ జూచుటకు వచ్చినది నిజమా?

సుందరి.—నాకొక్కటియుఁ దెలియదు.

గంగ.—ఏమైనను గానిమ్ము. శ్రీమంతులభార్యవైనచో మమ్ముమాత్రము మఱచి పోవకుము.

తుంగ.—అంతయునసరే. ఆశ్రీమంతుఁ డెట్లున్నాఁడమ్మా? అతనివయస్సెంత?

గోపి.—(వంగినడచుచు) బహురూపవంతుఁడు. మంచివయస్సుఁ గలవాఁడు. అఱువది డెబ్బది సంవత్సరముల పిల్లవాఁడు.

సీ. కప్పుడాల్ వెలసిన యొప్పుమీసము లొప్ప
    వడల వెగ్గెడి వృద్ధబాలకుండు
ముత్తియమ్ములచాలు నొత్తుదంతపుబంతి
    మందహాసపు ముద్దుబాలకుండు
కంఠంబు నిలువక కదులాడఁ గొంట్రుల
    పల్కులొప్పెడి చిన్నబాలకుండు
కంటియద్దముఁ బెట్టి కఱ్ఱ చేతనుఁ బట్టి
    ప్రాలుచునడచు లేబాలకుండు

గీ. ఇట్టిబాలుఁడు బలశా లదృష్టశాలి
వయసువాఁడు సురూపుఁడు వగలకాఁడు
సుగుణవంతుఁడు శ్రీమంతుఁ డిపుడు మాదు
సుందరికి మగఁడు దొరకె చూడఁభళిరె!

గంగ.—అయ్యో అట్లనా? తరుణస్త్రీకి నట్టి వృద్ధుఁడైన నెంత విపరీతముగా నుండును? గోపీ! యేదీ ఆపాటపాడుము విందము.

(అనుబంధము. 15)

గోపి.—(పాట)

తుంగ.—సుందరీ! పాట వింటివా యెట్లున్నది? చాల బాగుగ నున్నది.

గోపి.—తుంగా! గంగా! చాలును లెండు. ప్రొద్దుకూకులు యేమి హాస్య మేపాప ము? సుందరీ! గంగ మిక్కిలి హాస్యకత్తె కాదమ్మా? (అని కనుసైగఁజే యుచు సుందరి తట్టు చూచును.)

సుందరి.—ఔనే నీవు మిక్కిలి సాధువు. ఏమియుఁ దెలియని దానవు. చాలును లెమ్మ నీవగలు.

రాజా.—సుందరీ! ఇదే మన్యాయమమ్మా? మీ తండ్రి కెంత ద్రవ్యాశ? ముసలి కోఁతికి చిలుక నిచ్చినట్లు నీ యట్టి సుకుమారిని యీ వృద్ధజంబుకమునకు ఇయ్య యత్నించి యున్నాఁడు? ఆయన యేమి కనినాఁడా కక్కినాఁడా?

నాగా.—కాదే సుందరీ! దీనికి మీ తల్లి యెట్లు సమ్మతించెనే?

గోపి.—తల్లి సమ్మతించు నదేమి? మన సుందరియే ఆ శ్రీమంతునిఁ జూచి మోహించి, వరించి, సమ్మతించియున్నది. కాదేమమ్మా సుందరి? నీవె మెచ్చుకొంటివి కద?

తుంగ.—మంజరీ! మీ విజయుఁ డింతలోనే సీమనుండి వచ్చినే వాని గతియేమి? అధోగతియేనా?

గంగ.—వాఁడు వచ్చిన మాత్రమేమి ఫలము? వాఁడేమిచేయఁ గలఁడు? వానితో సహపఙ్క్తి భోజన మెవ్వ రొనర్తురు?

మంజరి.—మీ కేల యింతయోచన? విజయుఁడు మాత్రము రానిండు. అంతయుఁ సరి పోవును. సుందరి తల్లి యూరకుండునా? అంతయు మీరు మీరే సిద్ధాంత పూర్వపక్షములఁ జేయుచున్న నెట్లు?

గోపి.—మా కేమియు యోచనలేదు కాని ఇట్టి చక్కని సౌందర్యము గల మా సఖి సుందరి కిట్టి వృద్ధజంబుక మెక్కడ జతపడునో యని భయమగుచున్నది. ద్రవ్యాశచేఁ దలితండ్రు లెక్కడ సమ్మతింతురో యని మాత్ర మాలోచన పుడముచున్నది. మీ రొక్క వృత్తాంతమును మాతోఁ జెప్పరైతిరి. ఊరిలో నెక్కడ చూచినను నీవార్తయే. ఇందుపై మీయిష్టము. మాకు ప్రాణసఖి యైనందున నింత దుఃఖింపవలసి యున్నది.

మంజరి:—మీ రేమియు భయపడకుఁడు. అల్లెన్నటికిని కాఁజాలదు.

తుంగ.—ఏమో యెవరెఱుఁగుదురు? విజయుఁడు వచ్చునంతలో నిక్కడ నంతయు ముగిసిపోయిన నెట్లు?

(ప్రవేశము: సేవకుఁడు)

సేవక.—అమ్మా సుందరీబాయీ! మీయింటియొద్ద బండి నిలిచియున్నది. శ్రీమంతుల వారి బంగళాకు పోవలయునఁట. మీతండ్రి శీఘ్రముగా పిలుచుకొని రమ్మనెను.

సుందరి.—వచ్చెదను పొమ్ము.

సేవక.— (నిష్క్రమించును)

గంగ.—ఇంకేమమ్మా ఇప్పుడంతయు నిశ్చయమాయెనా?

గోపి.—తలిదండ్రులే యిట్లు బిడ్డల గొంతుకోసిన నెవరేమి చేయుదురు?

ఉ. ఆదర మొప్పఁ బెంచి కనకాంచితభూష లమర్చి వ్యాధులన్
మేదిని మాన్చి విద్యలను మేలిమిఁ గూర్చి సమస్తఖేదముల్
పో దరిఁజేర్చి మోదములపొందుగఁ గూర్చెడుతల్లిదండ్రులే
యేదొకవృద్ధుఁగూర్చి వెతలెంచినఁ బ్రోచెడువార లెవ్వరో.
కఠిననిర్దయబుద్ధి యన్యాలపాశ
మునను బంధించి విత్తాశయనెడి ఖడ్గ
ధార బాలికలను పశువారములను
అరయ వృద్ధుకు బలియిత్తు రక్కటకట!.

ఇంకేమమ్మా సుందరీ! మంజరీ! మీ రేల మాతో వత్తురు? మేము పోయివచ్చెద మమ్మా

సుందరి.—నాకేమియుఁ దెలియదమ్మా. ఒక్కటియు తోఁచకయున్నది. విధిలేదు. మేమును పోయివచ్చెదము.

(సుందరియు మంజరియు తక్క నందఱు నిష్క్రమింతురు.)

(సుందరియు మంజరియు ముందటికివచ్చి)

సుందరి:—మంజరీ! పోవుదము రమ్మా. చెలియా! ఇంకేమిగతి? నాయట్టి దురదృష్టవంతురాలీ జగమున గలదే? సముంచితభాగ్యతత్పరులై, తోడి సఖీమణులు నిరంతరసతీపతుల సౌఖ్యముల నోలలాడుచుండ వ్యర్థజీవితనై నే నీ భువి మనవలసి వచ్చెఁగా? రాగరంజితభోగయోగముల నే నాశింపను. నిరుపమాన భూషావిసరముల నేఁ గోరను. సముల్లసమానచీనిచీనాంబరముల నే నభిలషింపను. విద్యోతమానవిభవంబుల నే నిచ్చయింపను. ప్రకాశమాన సౌధారామమందిరదాసదాసీజనంబుల నేఁ గాంక్షింపను. కాని మని సంతతకాలము విద్యారూపయౌవనంబుల పరిమాననీయుఁ డగు మానవశ్రేష్ఠుఁడు మగఁడు లభించిన నతని పరిచర్యఁ జేయుచు సర్వపురంధ్రీమణులొందు సర్వోత్తరకీర్తి సుఖపరంపరాశికంబుల మాత్రము కాంక్షింతును. చెలియలా! నాకట్టి భాగ్య మీ జన్మమున లేదనియె తోఁచుచున్నది. శ్రీమంతుఁడు వృద్ధుఁడా? నవనవోన్మేషుఁడు యౌవనశాలి యని మదీయజనకుఁడు వచించెఁగా? నన్ను వంచించెఁగా? లేక మదీయ పితృభాగ్యధారణులే వారి వంచనాసముద్రమున మునిఁగి దరిఁజేరఁ జాలకున్నారో తెలియదు. నా విజయుఁడు, అస్మదీయప్రాణధన విజయుఁడు, మదీయ హృదయకమలకర్ణికామధ్యమున ననవరతము పూజించుచున్న విజయుఁడు నన్ను సంతతము నేయే యనర్థవిషబిందుసందోహములు నాయసువుల మొదలంటఁ గ్రోలనున్నవియో తెలియదు కదా?

(అనుబంధము 16)

మంజరి:—మనకేమి భయమమ్మా సుందరీ? నీతల్లి యూరకుండునా? నీ మేనమామ యూరకుండునా? ఇఁక విజయుఁడును నొకవారములోనే వచ్చును. అంత లోనేమగును? అంత నీకు సందేహమున్న నీవే పోయి శ్రీమంతునిఁ జూచి రమ్ము. నేనును నీవెంట వత్తును. దీనికింతయోచన యేలా? నీవు విజయుని నీవీమానసమున దృఢముగ వరియించియున్నచో నేదియైన వలదని యొకపట్టుపట్టుము. ఇంతలోననే మీయన్న సుందరరాజుకూడ వచ్చును. ఇంకేమి భయము లేదు. పోవుదము రమ్ము. (సుందరిచేయి పట్టుకొని నిష్క్ర.)

(అనుబంధము. 17)

శ్రీ

సుందరీవిజయము

చతుర్థాంకము - ద్వితీయరంగము

-:o:-

లక్ష్మీవిలాససౌధము.

(ప్రవేశము, శ్రీమంతుడు)

శ్రీమంతు.—అబ్బ! ఈ పెండ్లి యెంత జాగ్రతగా ముగియునో తెలియకున్నది. ఈ దీక్షితుడు సామాన్యుడు కాడు. మోసకాడు. వాని యుక్తియేమి, వాని శక్తియేమి! అత్యద్భుతముగా నున్నది. వాని యుక్తి యెదుట చాణక్యుని యుక్తి పనికిరాదు. ఆ వామనుని దృఢచిత్తమును కనుగొని సామ, దాన, భేద, దండములచే నెంత చెప్పినను వాడు వినకుండిన వానిని చెఱసాలలో వేయించె. వాడు బ్రహ్మచారి యనియు, తన పేరు తెలియని యొక విద్యార్థి యనియు, రాజద్రోహులలో నొక్కడనియు వానిపై నేరము మోపి నిర్బంధితుని జేయించియున్నాడు. ఇక పదునైదు, యిరువది దినములకు వానిని విడువరు. అంతలో లగ్నసమారంభమంతయు ముగిసిపోవును. (యోచించి) ఏమో ముగియునో లేదో కాని నా ధనప్రాణములు మాత్రము ముగియుచున్నవి. ఆ సుందరి తన తల్లిదండ్రులతో వాదులాడి తనయింటికి నన్ను పిలిపించునట్లొనర్చెను. మా దీక్షితుడు, నేను శ్రీమంతుడననియు, అట్లు పెండ్లికాక మునుపు కన్యకయింటికి బోవుట యగౌరవమనియు చెప్ప దానిని దానిచెల్లెలు మంజరిని నా బంగళాకు వచ్చునట్లుచేసెను. నేనే యక్కడకు బోయియుండిన ప్రతియొకరును నన్ను జూచి మాట్లాడి నా వయస్సు కనుగొనియుండియుందురు. కావున మంచి యుక్తి పన్నెను. అయిన, సుందరి యొక్కతె మాత్రము వచ్చియుండిన బాగుగ నుండియుండెను. యుక్కాలి సిగ్గుతో నా చెంతకు రాక యేమియు దెలిసికొనజాలకపోవుచుండెను. దాని చెల్లెలు మంజరి నేరే నా ప్రాణమునకు వచ్చియుండెను. అబ్బ! అదే మహాసాహసురాలబ్బ! ఎంతయుక్తితో నేను మాటలాడునట్లొనర్చెను? మహాయుక్తిశాలిని. "బావా, నీచిత్రపటము

న్నదా?" యని యడిగెను. నేను "లేదు" అని యొకమాట చెప్పిన నంతతో విడువ రాదా? రెండు మూఁడు సార్లు తిన్నఁగ మాటాడెను. అది నాకు వినరాలేదు. అందువలన నాకొక చెవి మధ్యస్థమని తెలిసికొనియుండునేమో యని భయమగుచున్నది. కన్నులు మాపు తక్కువయని గుర్తించియుండదు. ఇదంతయు నట్లుండ నాగ్రహచారము, ఆసమయముననే యీపాపు పంక్లాడి క్రింద జాతి పడవలయునా? మఱియు నా మంజరి నా చెవిలోనివి రవల పోగులా యని చూచు నెపమున నాచెంత కరుదెంచి నా మీసములకు వన్నె యున్నదని పరీక్షింపవచ్చెను; కాని చాలమట్టుకు ఆగుట్టు దానికి తెలిసియుండదని తోఁచుచున్నది. ఇదంతయుఁ దెలిసికొని, మా దీక్షితుఁడు చెప్పవలయునా? యుగంధరుఁడు, ఆమంజరికి మంచిరవల కమ్మలనిచ్చి యేమియు చెప్పకుండునట్లు చేసెను. "ఏదివచ్చినను దీవటీవానిచుట్టు" అన్నట్లు యెవరువచ్చినను నాప్రాణముచుట్టే రవలు రవలని నాసొత్తంతయు రవరవయయ్యె.

అయినను ఆ సుందరినిఁ జూచినప్పటినుండి నాకీ ప్రపంచమే తెలియకున్నది. ఏమి రూపము! ఏమి చక్కదనము! ఏమి గాంభీర్యము! ఏమి వాలుచూపులు! ఏమి పలుకులు! ఏమి బెళుకులు! ఎంత వయస్సు! అబ్బ! ఆ కలకత్తా జ్యోతిష్కుఁడు చెప్పినట్లు పుత్రలాభము కూడ త్వరలోననే కలుగవచ్చును. జాతక మెన్నఁటికైన నబద్ధమగునా?

అయిన నిన్న రాత్రి నిద్రలో నాకొక చెడ్డకలపడి కొంచెము భయపడితిని. ఆ వామనుఁడు మంచి లగ్న సమయమున నోరుకొట్టుకొనుచు వచ్చినట్లును, దీక్షితుఁడు వానిని త్రోసినట్లును, వాఁ డూరకపోవక "ఇద్దరిది యొకటి, యిద్దరిది యొకటి" అని యఱవ దీక్షితుఁడు వాని నోటిపైఁ గొట్టెను. వానికి రక్తము వచ్చెను. బ్రాహ్మణు లందఱు లేచి సందడిచేయ నారంభించినట్లును కలఁగంటిని. అంతలో మెలఁకువ యాయెను. కలయైనందున నంతగా భయము కలుగలేదు; కాని యదియంతయు నిజముగ జరిగినట్లుండెను. లగ్నమునకు విఘ్నము కలిగెఁగదా యని యెంత యోచించితి? కల గనుక కొంచె మూరటఁ జెందితి. కల కల్లయే కదా? దాని నెవరు నమ్మెదురు? ఊరక రాత్రిం బవలు, "వామనుఁడు, లగ్నము" అని యోచించుచున్నందున స్వప్నములో కూడ నదియే కాన్పించెను. ఇం కెక్కడి వామనుఁడు? వానికి చెఱసాలయే మోక్షము.

భళిరే. ఎంత వ్యయమైన నేమి! ఎంత మంచికన్య దొరకెను! రూపము, వయస్సు, అంతయు బహుసారస్యముగా నున్నవి. ఇంక మాత్రము విఘ్నమేదియు రాఁ గూడదు. ఇంకేమి విఘ్నము? అన్నియు సరిపోయె. మాయక్క, సుందరిని మంజరిని లోనఁ బిలుచుకొనిపోయి వజ్రపు సొమ్ముల నన్నిటినిఁ జూపించుచుండెనఁట. సుందరి బహుసంతోషముతోఁ జూచుచుండెనఁట. దాని కంఠస్వరము కోకిలస్వరమఁట. గానము సరస్వతీ గానమఁట. నేను వినలేదు. ఇంకేమి మాయింటిలో దినదిన మదరమే పని. మంచి హార్మోనియము తెచ్చియిచ్చెదను. అబ్బ! ఈ పెండ్లి కెన్నియంతరాయములు వచ్చియుండెను? ఇటులనే. "లక్ష్మీఫల్" యనికదాయున్నది. కష్టపడినసుఖము. నిన్న రాత్రియంతయు కలలో మా సుందరిదే రాజ్యము. ఇంక నిజముగా మా సుందరిదే రాజ్యము. భళి భళీ. నా యదృష్టమే అదృష్టము.

సీ. మణిమయసౌధాళి మాపిసెమెఁ గూడి
ఘనమోదమునఁ బ్రొద్దుఁ గడుపుచుండ
వనమున హార్మోనియమ్మును వినుచు నే
నింతితో వని విహరించుచుండ
సుందరి మోటారు నందు నేఁ గూడి బ
ల్మెచ్చుట లాడుచు నెనయుచుండ
ఉవిదయంకముఁ జేర్చి యుయ్యాలలో నూఁగి
యదె స్వర్గసుఖముగా నరయుచుండ
గీ. సరస శుకవాణి నాచెంత సరస మాడి
లజ్జయును వీడి పల్కుల లహరిఁ గూర్చి
యున్నదదియె మోక్షపదవి యెన్నిచూడ
అదియె సామ్రాజ్యపదవి పో యరయ భళిరె.

(అనుబంధము. 18)

(నృత్యముఁ జేయును. ఆకస్మికముగ లోపల ధ్వని వినుపించును. కలవర సత్వరమున సోఫాపైఁ గూర్చుండి)

ఎవరక్కడ? (అటునిటు చూచి) ఎవరును లేరే. ఊరక భయపడితిని? ఇంకెక్కడి భయము? ఆనందము. ఆనందము. (మరల పైపాట పాడును)

(ప్రవేశము. దీక్షితులు)

దీక్షిత.—ఏమి శ్రీమంతులవారూ! మిక్కిలి యానందముతో నున్నారు? ఇంకేమైనను విశేషము జరిగెనా?

శ్రీమంత.— అంతయు మీదయ, మీయనుగ్రహము. ఇంకేమి విశేషమున్నది? పెండ్లియే విశేషము. తాము పోయిన పని యేమాయెను? నా భార్యతల్లి - కాదు కన్యతల్లి యేమనెను.

దీక్షిత.— భార్యతల్లియని యే యనుఁడు. సందేహమేల? మీ భార్యతల్లియే. మీ యత్తగారె. దానికేమియు సనుమానములేదు. నే నంతయు సరిచేసితిని. సుందరి మంజరి చేతిలో నున్నది. మంజరి మన చేతిలో నున్నది. సుందరి కాక్షేపణ లేకయున్న సుందరితల్లి యేమిచేయఁగలదు? "సర్వే జనాః కాంచనమాశ్రయంతి". ఆక్షేపణ చేసిన నామెకును రెండుసొమ్ములు. ఇంకేమి?

శ్రీమంత.— సరిసరి. (స్వ) "రెండుసొమ్ములు" నీయబ్బగంటేమి పోయినది? (తలయూఁచి) అంతే. ఇక్కడనే రెండున్నవి. తంజావూరు కత్తి మంచి సబ్బుడబ్బ (ప్ర) దాని తల్లి యొకతె యొప్పిన ముగిసెఁగదా? దీక్షితులవారూ! ఇంకెవరైనను ఒప్పవలయునా?

దీక్షిత.— అంతే. ఇంకెవరున్నారు? (స్వ) నే నొకఁడనే యిఁక నుండునది (ప్ర) మీ రేమియు భయపడవలదు. మీయత్తగారికిచ్చినది మీ భార్య కిచ్చినట్లేకదా? వేరు కాదు. ఇంక ముహూర్తము నిశ్చయము చేయుటొక్కటియే బాకి. లగ్నపత్రిక వ్రాయవలయును. నేనుపోయి బాలశాస్త్రిలను పంపుదును. లగ్నపత్రిక వ్రాయునట్లు వారిని ప్రోత్సాహపఱచి సర్వసన్నాహములు చేయించెదను. మీరుకూడ కాఫీ, ఫలహారము పుచ్చుకొని మంచియుడుపులను ధరించుకొని యుండుఁడు. మీరు మీయోగ్యతకు తగినట్లు మంచి శాలుజతయు, ఒక పేటాయు, రెండుజరీపంచలును లగ్నపత్రికవెంట పంపవలయును. అంతటి వెలగల వస్తువులను బంపుటకు వారు - శక్తిలేనివారు. కావున దానివలన తడవగునేమో యని సంకోచించుచున్నాను.

శ్రీమంత.— ఎందుకండి? వారి యోగ్యతానుసారము వారు తేనిండు; ఎవ రాక్షేపణ చేయుదురు?

దీక్షిత.— అట్లుకాదండి. ఈయూరి వారందఱును మిక్కిలి యాసక్తితోఁ జూచుచుందురు. మొట్టమొదట సమారంభము వేఱే. మీకే యగౌరవము. లగ్నమయిన తర్వాత నేమియు నాలోచనలేదు. ఆనందభట్టిదే యోచించుచున్నాఁడఁట. కావున మనమే వాటిని ముందుగా వారికిఁ బంపిన వారు బహిరంగముగా మన

కిచ్చెదను. ప్రకృతము చేయఁదగిన పని యిదియే. మీరు మున్నూరు రూపాయలు మాత్రమియ్యండి. మనకే వచ్చును కదా యెక్కడికి పోవును?

శ్రీమంత.—సరే. కాని అంతభాగ్యముద్దలేలనండి? నూటయేబదిరూపాయలైనఁ జాలవా?

దీక్షిత.—అట్లు కాదండి. ఎంతైననేమి? ఎంతయెక్కువయైన నంతమర్యాద మీకే. అదియుఁగాక నున్నది మనయొద్దనే యుండును.

శ్రీమంత.—సరి. అటులనే కానిండు. తీసికొనుఁడు. లగ్నపత్రిక వచ్చునది నిజమే కదా? ఇంకేసందేహమును దానియందు లేదే? (అని నోటు లిచ్చును.)

దీక్షిత.—(రూపాయలు తీసికొనుచు) ఇంక సందేహమా? నేను పట్టినకార్యము జయింపక పోయిన నేనుండి యేమి ప్రయోజనము? చూచితిరికదా వారి మని యవస్థ? నాకడ్డము వచ్చినవారి గతియంతయు నిట్లే. ద్రవ్య మొక్కటి యుండవలయుఁ గాక నేను చేయఁజాలని కార్యమే లేదు. మీరు యోచన చేయనక్కరలేదు. అన్ని చింతలు మాని సంతోషముతో నుండుఁడు. ఎక్కడ మీచెయ్యి యీయండి. (శ్రీమంతుని కుడిచేయిఁ బట్టుకొని) మీకు సర్వసుఖములు కలుగుఁ గాక. నేఁ బోయివచ్చెదను (అని షేక్‌హ్యాండు చేయును.)

శ్రీమంత.—పోయిరండు. మీప్రయత్నము లన్నియు జయమగుఁగాక. నమస్కారము.

దీక్షిత.—శీఘ్రమేవ కల్యాణమస్తు. (నిష్క్ర-)

శ్రీమంత.—కల్యాణము నాకు మొదటనుండి యగుచున్నది. ఇప్పుడు మున్నూరు రూపాయలు కల్యాణము చక్కఁగా నాయెను. వేయేల? దీక్షితులు వచ్చి నప్పుడంతయు నిన్నూరు మున్నూరు రూపాయలు కల్యాణము తప్పక నగుచుండును. అనుటకు రాదు, అనుభవింపను రాదు. యత్నము లేదు. మాటలు రావు. దేవుఁడున్నాఁడు. లగ్నమొకటి జరుగనీ.

(ఆలోచించుచు నిష్క్ర-)

శ్రీ

సుందరీ విజయము.

చతుర్థాంకము - తృతీయరంగము.

-:o:-

ఆనందభట్టు గృహము.

(సుందరియు సోనూబాయియు కూర్చుండియుందురు.)

సోను.—ఇదియేమే సుందరీ! ఒక్కమాటయైనఁ బలుకవు? ఆదేల యూరక యేడ్చుచున్నావు? దృష్టియేమైన తగిలినదా? లేక శ్రీమంతులయింటిలో నెవరైన నేమైన యనిరా?

సుందరి.—అమ్మా! ఎవరేమి యనెదరు? ఒక్కరును ననలేదు.

సోను.—అట్లైన తెలిసెను. సాయంత్రము చెడ్డ పక్షులు పారెడు సమయమునఁ బోయినందున ఇట్లయి యుండవచ్చును. రమ్మ దృష్టి తీసెదను.

సుందరి.—జననీ! చెడ్డపక్షులు ప్రపంచమున పగలు రాతిరి తిరుగుచుండుటచేతనే యనేకుల కనేకానర్థములు కలుగుచున్నవి. అనేకులు వానివలననే తమ తమ జీవితముల వ్యర్థముగఁ గోల్పోవుచున్నారు. అదియుండనీ! దృష్టితగిలి యనేక ప్రతిమలు పగిలి పోవుచున్నవఁట. నాకేను నట్లే కాఁగూడదా?

సోనూ.—ఛీ. ఛీ. ఏమట్లనెదవు? నీకు పెండ్లి చేయుటకు సర్వప్రయత్నములు చేయుచుండ నిదియేమి యిట్టి పిచ్చిమాటలాడెదవు?

సుందరి.—అమ్మా! నిన్ను వేఁడికొందును. ఎట్లయినను చేసి యీ పెండ్లిమాత్రము నిలిపివేయుము. నీ చరణసరోజములంటి ప్రార్థించెద. నీకు పుత్రికా ప్రేమయే యున్న, నాసౌఖ్య మారయుటయే నీకుఁ గర్తవ్యమైయున్న, నాజీవితమునందు నీ కభిలాషయేయున్న నాప్రార్థనను చెల్లింపుము. తల్లీ! యింతమాత్రము నాపై దయరాదా?

సోనా.—"పెండ్లి నిలుపవలయును" ఇదేమికోరికయే! పెండ్లికాలేదని వేకరుచున్నం మన సన్నవస్త్రములకుఁ గలిగి సర్వసౌఖ్యములబ్బి ఇంటికి నిన్నిచ్చుచుండ నీకేమి రిమ్మయే యిట్లనుచున్నావు?

సుందరి.—అమ్మా, నాకువలదమ్మా పెండ్లి. సర్వసౌఖ్యములువలదు, ఎసౌఖ్యములు వలదు. ఈడులేని పెండ్లి యేటిపెండ్లి యమ్మా?

సోనా.—అయ్యో ఇదేమి యిట్లనెదవు? బంగారువంటి శ్రీమంతుఁడు నీకు లభించి యుండ ఈడుఁకాని పెండ్లి యనెదవేమి?

సుందరి.—అమ్మా! నాకువలదమ్మా. బంగారువంటి శ్రీమంతుఁడు వలదమ్మా. అక్కడ నన్ను బలవంతమున గొంతుకోయుటకంటె నొకబావిలోనో చెఱువులోనో నను ద్రోయరాదా?

(అనుబంధము. 19)

సోనా.—ఇదియేమే సుందరీ! నిన్నెవ్వరు గొంతుకోయుచున్నారే! బలవంతమేమి! గొంతుకోయుటయేమి? బావిలోఁద్రోయుటయేమి! ఏమిమాటలే యివి?

సుందరి.—అమ్మా! సర్వకాలసువాసినీత్వము నాకుకలయునని నీవుకోరెదు పక్షమున నిట్టికార్య మొనర్పఁదగదు. పితరులే ప్రతికాసుఖతత్పరులు కాకయున్న నింక విచారించువారెవరు? నిరంతర కోమల కుసుమరాజంబుల కంటకశాఖపైఁ జేర్చుపగిది యననురూపపరిణయంబొనర్చి సమాదరణ పరిపాలిత సతీకుమారికలఁ గలకాలము దుఃఖపాత్రలగ నొనర్చుట వారి గొంతుకోయుట కాదా? అస్థిర ధనలాభ లాలస నిజమానసమును త్రిప్పఁజాలక స్వలాభైకదృష్టిని మాత్రము బఱపి తనయాదుఃఖము గణింపక, స్వాధీనలగు తనయలను దొరకినవారికిఁ జేఁకూర్చుట బలవంతముకాదా? మందారమాలికను మత్తద్విరదమున కొసంగు పగిది శ్రీమంతుఁడని యతనికి నన్నిచ్చుట మాంసమమ్ముకొనుటకాదా? ఇంకేమి చెప్పవలయును చెప్పుము?

సోనా.—సుందరీ! ఇదియేమే నీగ్రహచారము నేఁడు నీనోట నిట్టిమాట లాడించు చున్నది? నిన్నేమి? మేమమ్ముటయేమి?

సుందరి.—కాకున్న నిట్లేల యుద్వాహముఁ జేయనెంచితిరి?

(ప్రవేశము: మంజరి)

మంజిరి.—పినతల్లీ! సుందరి శ్రీమంతుని విషయమై యేమైనిచెప్పెనా?

సోనా.—అదేమోనమ్మ. అక్కడినుండి వచ్చినప్పటినుండియు యూరక నేమేమో పిచ్చిమాట లాడుచున్నది. ఏడ్చుచున్నది. ఒక్కటియుచెప్పదు.

మంజరి.—ఔనమ్మా. అదేమోనిశ్చయము. అట్టివారు దొరకుటమాత్రము దుర్లభము. అందువలన నానందాతిరేకమున పిచ్చిపిచ్చిమాట లాడుచున్నది కాఁబోలు? అదియుండని. మనసుందరిని శ్రీమంతుని కిచ్చుటకు నిశ్చయముచేసినారా?

సోనా.—ఇంకను చేయలేదు; కాని యేల మనసుందరిని శ్రీమంతుని కీయరాదు? అట్టి లక్ష్మీపుత్రుల సంబంధము మనకు లభించునా?

మంజరి.—ఔనమ్మా అట్టి లక్ష్మీపుత్రులు, అట్టి మాంధాతపుత్రులు, అట్టి మన్మథపుత్రులు మన కెక్కడ దొరకవలెను? అట్టి వయసుమగని చేసికొనిన కన్యకలు మన యూరియం దెవ్వరును లేరమ్మా. ఆహాహా! వెదకి వెదకి యెంతమంచివరునిఁ దెచ్చితిరమ్మా?

(అనుబంధము. 20)

సోనా.—ఇదేమమ్మా నీవును ఇట్లు చెప్పుచున్నావు? మాయజమానులవారుమాత్రము శ్రీమంతుఁడు సురూపుఁడనియు, యౌవనవంతుఁడనియు నెంతెంతో స్తోత్రముఁ జేసి చెప్పుచున్నారే? నీవు చెప్పుము నీవు చూచియే వచ్చియున్నావు గదా.

మంజరి.—అంతయు అబద్ధము. శ్రీమంతుఁడు గానే యుండవచ్చును; కాని యాయన మిక్కిలి ముసలివాఁడమ్మా! అతనికి చెవుడు. తెల్ల వెండ్రుకలు కనుపింపకుండు నట్లు మీసములకు వన్నె వేయఁబడియుండెను. పండ్లు ఊడిపోయిన కారణముచే కృత్రిమదంతములు పెట్టుకొనియున్నాఁడు. ఇదంతయు నాటకము. అతఁడు నాటకములోని వేషముకాని వేఱుకాదు. నామాట నిక్కము. నేను శ్రీమంతుని చెవిలోని రవలను చూచుదానివలె నంతయు దగ్గరనుండి చూచి వచ్చితిని. నన్ను నమ్ముము. నామాటనిక్కము. మాటకి, ముమ్మాటికి నిక్కము. నాయాన, నీయాన నిక్కము. నమ్ముము. వారి వీరిమాటలు నమ్మి మోసపోకుము. మా సుందరి గొంతుకోయకుము. నా కంతయుఁ దెలియును. మా పిన్నాయన మిక్కిలి ద్రవ్యాశ కలవాఁడు. ధనాశచే బాలిక నమ్మకుఁడు. అట్లైన ధనపాశబద్ధులై యమ్మితిరా మన సుందరి బావియో నెరువో చూచుకొనును. నిక్కము. నే నున్న సంగతి చెప్పితిని. ఇందుపై మీ యిష్టము. ఈ సంగతి యూరివారి కందఱికిని తెలియును.

సుందరి.—అమ్మా! ఇప్పుడైనను నిజము తెలిసెనా? నేను మాటాడిన గదిరించుచుంటివి. నీ పాదములపైఁ బడి వేడికొందును. మంజరి మాటప్రకారము నాకీ యుపకారము మాత్రము చేయుము. మాతృవాక్యము నుల్లంఘించిన దాసనని నన్నుఁ దెగడకుము. మా తండ్రికి సైతము నా ప్రార్థనము వచింపుము.

(ఆనందభట్టు ప్రవేశించి మరుగున నిలిచి వినుచుండును)

సోనా.—అయ్యో, సుందరీ! నాకీ సంగతి తెలియదమ్మా. తెలిసియుండిన నే నిట్లో వచ్చుచుంటినా? నీ వేమి పడ్డావవా? నీ వేమియు భయపడవలదు. నా శక్తి కొలది ప్రాణముండువంతవఱకు నిన్ను ముసలివానికిచ్చి పెండ్లిచేయుదునా? ఆ దీక్షితుల మాటలు నమ్మి యెంత మోసపోయితిని! కొంచెము విశదముగా నీ వృత్తాంతము తెలిసియుండిన నెంతయో సహాయపడుచుండెదను!

సుందరి.—జననీ! ఈ విషయమున మాత్రము మా తండ్రిమాటల నమ్మకుము. నేను చెప్పునది మిథ్యాభాషణ యని యెంచకుము. మా జనకునకు ధనపిశాచము పట్టియున్నది. అందువలన శ్రీమంతుఁడన్న మిక్కిలి సంతోషము. నన్నా ముసలి కీయఁదలఁచి యున్నాఁడు. నాకు నీవే శరణము. నీవే దిక్కు. నిన్ను నమ్మి నాజీవితముపై నాశ వహించియున్నాను.

ఆనంద.—(ముందరికి వచ్చి) ఏమే సుందరీ? నీ కేమి పలపోయినా? నోటికి వచ్చినట్లంతయు కూయుచున్నావు? (అని సుందరిదగ్గరకు వచ్చుచుండును)

సోనా.—(స్వ. ఓహో! మరుగున నిలిచి అంతయు వినినట్లున్నది. (సుందరి కడ్డము వచ్చి) సుందరీ! మంజరీ! లోనికి పొండు.

(సుందరి మంజరి పోవుచుండ)

ఆనంద.—నిలువుము. సుందరీ! నిలువుము. ఏమంటివి? నిన్ను నే నమ్మెదనా? నాకు ధనపిశాచము పట్టినదా? నీకు నాలుక పొడవైనది.

సుందరి.—నే నేమంటిని?

ఆనంద.—ఏమంటివో నీతల, నే నేమి చెప్పునది? చేసినా చెడెను. అతిగర్వము. పిల్లాటలు. నీదేహమునకు బుద్ధి చెప్పవలయును (అని కొట్టఁబోవును. సోనాబాయి అడ్డమువచ్చి వారించును)

సోనా.—సుందరీ! నీవు లోపలికిపొమ్ము. ఇక్కడనుండకుము. (ఆనందభట్టుతో) మిక్కిలి బాగాయె. ఊరకున్న బిడ్డను కొట్టుటయేమి? ఆబిడ తనదుఃఖమున తానుండ మీకోప మొకటియా? మంచిపనియాయె.

సుందరి.—నన్నుఁగన్న తల్లిదండ్రులే యిట్లుచేసిన నే నెక్కడికిపోవుదును?

(ఏడ్చుచు నిష్క్రాంత)

ఆనంద.—మరల నధికప్రసంగమే. నోరుమూయుము. టక్కు! శ్రీమంతుఁడట! వృద్ధుఁడట!

సోమా.—కాదేమి? మంచివయస్సుపిల్లవాఁడో? వానివయస్సు మనయూరివారి కందఱికినిఁ దెలియును లెండు. వికారుమాత్రము..........

ఆనంద.—ఆమెనాయెను. ఊరంతయు తెలియును లెమ్ము. ఎవరెవరో చెప్పుమాటలు విని సుందరికి లేనిపోనిది చెప్పి యిట్లు చేసినావు. ఊరివారికందఱి కేమి? మన కట్టి సంబంధము దొరకెఁ గదా యని మండిపడుచున్నారు. ఎట్లయినను చేసి యీ సంబంధమును తప్పింపవలయునని యున్నారు. నీవును వారికి తగినట్లే చేయుచున్నావు.

సోమా.—ఔను. నిజము. మనకీసంబంధము తప్పించిన ఊరివారికందఱికి భాగ్యము వచ్చుచున్నది. వారికేమిపట్టినది? మనమంజరియే చూచివచ్చినది. నిక్కముగా నా శ్రీమంతుఁడు ముసలికోఁతియఁట. ఇంకేమికావలయును?

ఆనంద.—చాలునింక నోరుమూయుము. ఇదియంతయు వారితట్టువారు విందురు. ఇది యంతయు మంజరి కుచేష్టయని తోఁచుచున్నది. మిమ్మేమియు దగునది. వాఁడు ముసలికోఁతియైనఁ గానిమ్ము. ఆ శ్రీమంతునికే మీరన్నట్లు దీనినమ్మెద. ఇంకేమిచెప్పుము.

సోమా.—బాగుగనున్నది. అమ్మాట కదియేమి మేఁకయనుకొంటిరా? నాబిడ్డకు పెండ్లి లేకున్నను మానెఁగాక అట్టి జాంబవంతునకు మాత్రము నేనీయను.

ఆనంద.—నిన్నడుగు వారెవ్వరు? నీకుబుద్ధియున్నఁగదా? ఆ శ్రీమంతులసంబంధము చేయుటవలన మనకుఁ గలుగఁబోవు లాభములైనను నీకుఁ దెలియునా?

సోమా.—నాబిడ్డ గొంతుకోసినపిమ్మట యెంతలాభము వచ్చినను నాకువలదు. నేను దానిని కొనలేదు. ఎవఁడో యొక బీదపిల్లవానికిచ్చి పెండ్లిచేయక ధనవంతుఁడగు జాంబవంతునకిచ్చి పాడుచేయవలయునా కన్నబిడ్డను? బాగుగ నున్నది. బీదరాలై యెక్కడనైనను నింత కుంకుమ పసుపుపెట్టుకొని లక్షణముగ నుండిన చాలును. దానికేమియు భాగ్యమువలదు.

ఆనంద.—చాలును చాలును. నీమాటలింక ముగింపుము. స్త్రీలకేమి తెలియును లోక వ్యవహారము? జ్ఞానశూన్యులు. వేసినదితిని, యిచ్చినదికట్టి, చెప్పినదివిని, యూరకపడియుండవలసినదే కాని అధికప్రసంగమువలన ప్రయోజనములేదు. "వృద్ధులు వృద్ధులు" అని కొట్టుకొనుచున్నావే. ముసలివారు మాత్రము శీఘ్రముగ గతింతురా? యువకులు మాత్రము కలకాలము జీవింతురా?

శా. పోరే బాలురు యౌవనుల్ మృతులునై మున్ముందు వృద్ధాళికిన్
లేరే వృద్ధులు పుత్త్రులం బడయుచున్ లీలన్ బ్రపౌత్రాళితో
వారేరీ స్థిరకాలజీవు లిలపై వర్తించువారందఱున్
నీరేజాక్షుకృపం గనందగుదురు న్నిద్రారోగ్యభాగ్యంబులన్.

సోనూ.—చాలును. మీ నీతిపై మన్ను పోయనిండు; మీ శాస్త్రములపై బండపడ నిండు. జనుల సామెత నాకువలదు. నా బిడ్డను మాత్రము నే నెన్నటికిని అమ్మ నీయను. మీకు సమాధానములేక యున్న సుందరిని రాజాను పిలుచుకొని నా పుట్టినింటికిఁ బోయెదను. నాకు శ్రీమంతుఁడును వలదు వానిసంపదయు వలదు.

సీ. మణిమందిరమ్ములు మందిరోద్యానముల్
కనవచ్చులోపల కాలనిమ్ము
కేదారక్షేత్రముల్ కృష్ణమేదినులును
ప్రవహించు నట్టేటఁ బడఁగనిమ్ము
భాగ్యంబు భూషణవారంబు వలువలు
నిలువీడి మింటికి నెగయనిమ్ము
అశ్వంబు లరదంబు లందలంబులు కరుల్
పలుమారు మంటిలోఁ గలయనిమ్ము
గీ. దాసదాసీజనంబులు తరుగనిమ్ము
వంశవర్ధిని కన్నియ బడుగు ముసలి
కిచ్చి నాబిడ్డగోడు నీక్షింపఁజాల
నిక్కువంబిది ముమ్మాట నిక్కువంబు.

ఆనంద.—పొమ్మా. నీ పుట్టినింటి కిప్పుడేపొమ్ము. నేను వలదనను. అవశ్యము రాజాను పిలుచుకొని పొమ్మా. నే నొక వక్కను నడుమున నుంచుకొని కన్యాదానముఁ జేసెద.

సోనూ.—దానము; కన్యాదానము. మంచి కన్యాదానము. కన్యావిక్రయ మనఁగూడ దా! నా ప్రాణముపోయినను చింతలేదు. ఇది యెన్నటికిని సాగనీయను. దానిని కట్టుకొని భావిలోఁబడి యిరువురును ప్రాణములఁ బోగొట్టుకొందుము. (గట్టిగా నేడ్చును)

ఆనంద.—(స్వగతము) ఓహో! ప్రారంభమాయెనా? ఇంకేమి చేయవలెను? (ముందతకి వచ్చి) ఏమియు తోఁచదే? ఎంత మూర్ఖురాలు! ఈ స్త్రీలు తుదకు తామనినంత చేయువారే. తుదకు బావియో చెరువో చూచుకొనువారే. ఎట్లైనను దీనిని మాత్రము సమ్మతింపఁజేసిన సుందరిని సొక్కానిమిషమున ఒప్పింపవచ్చును. ఏమిచేయుదును? నాకేమియుఁ దోఁచకున్నది. (యోచించి) దీక్షితులే దీనికి గురువులు. ఓరీ! యెవరక్కడ? (అని మెల్లఁగ పిలుచును)

(ప్రవేశము; బాలుఁడు)

నీవుపోయి యీసంగతి దీక్షితులవారికి తెలిపి జాగ్రతగా వారినిఁబిలుచుకొనిరమ్ము. ఎవరితోడను నీసంగతిఁ జెప్పకుము.

బాలుఁడు.—మంచిది. (నిష్క్రా)

ఆనంద.—(తిన్నగా సోనూబాయివద్దకుపోయి) ఏమే నేనొకమాటచెప్పెదను. కొంచెము సమాధానముతో వినుము. నీకిష్టములేనిది నేనుమాత్రము చేయుదునా? సుందరి నాకుమాత్రము కూఁతురుకాదా? దానికి సుఖముకలుగవలయుననికదా యిన్నిదినములు కాచినది? నీవే యిట్లు మౌర్ఖ్యముపట్టిన నేనేమి చేయఁగలను?

సోనూ.—(కండ్లుతుడుచుకొనుచు) అట్లుండిన నిట్లేల మాటాడెదరు?

ఆనంద.—నామాటలు పూర్తిగవినకయే యూరక సందడిచేసిన నేనేమిచేయుదును?

సోనూ.—అట్లైన నేనొక్కటియడిగెదను. నిక్కమువచింపుఁడు. ఆ శ్రీమంతుని వయస్సెంత? అతఁడేమి వృద్ధుఁడా కాఁడా?

ఆనంద.—ఇట్లడిగిన చెప్పెదను. అతఁడు వృద్ధుఁ డెన్నటికినికాఁడు. బాలుఁడును కాఁడు.

సోనూ.—అయిన నతనివయస్సెంత చెప్పుఁడు.

ఆనంద.—ఎంత పిచ్చిదానవు నీవు? మనకు తెలిసినట్లు ఎందఱు చిన్న పిల్లవాండ్లు కండ్లకు సులోచనము పెట్టుకొని తలనరసినవారులేరు? అట్టివారినిచూచి వృద్ధులని చెప్పవచ్చునా? ఎందఱువృద్ధులు సులోచనములులేక వెండ్రుకలు నల్లగనున్నవారు లేరు? వారిని బాలురనవచ్చునా? అంతయేల? నీవయస్సు మనకు తెలిసినట్లు 52 కదా! ఐదుగురుబిడ్డల కంటివి. చూచుట కిరువదినాలుగు, ఇరువదియైదుసంవత్సరముల యువతిగా కనుపించుచున్నావు.

సోనూ.—(సిగ్గుతో) ఔనౌను. 14, 15 సంవత్సరముల బాలను నేను. చాలును మీ హాస్యములు. నామాట యటుండనిండు: లోకసామెత లేలచెప్పెదరు? ఊరక

యున్నది చెప్పరాదా? చుట్టుమాటలేల? ఎట్లుకనుపించిన నేమి? అతనివయ స్సెంత మొదలు చెప్పండి.

ఆనంద.—అతఁడు చూచుటకు—కాదుకాదు—చూచినవారికి......

సోనూ.—మరల చుట్టేనా?

ఆనంద.—గ్రహచారమా! నన్ను మాటలాడనీయవే?

సోనూ.—కానిండు కానిండు. మీయిష్టమువచ్చినట్లు చెప్పుఁడు.

ఆనంద.—దూరమునుండిచూచిన ౬౦, ౩౫ సంవత్సరములవానివలె కనుపించును.

సోనూ.—దగ్గరనుండిచూచిన అరువదిడెబ్బది కాబోలు?

ఆనంద.—అదిగో అంతయు నీయూహాయే కాని వేఱులేదు. ఇంక నేనేమి చెప్పవలెను? నీమనస్సున నతఁడు వృద్ధుఁడని యొకనిర్ధారణము చేసికొనియున్నావు. అట్లుండ నేనెంతచెప్పిన నీకు నమ్మకముపుట్టును?

సోనూ.—మీ కేదైన సొమ్ముచిక్కిన చాలును. అతఁ డెట్లుకనుపించిన నేమి? అతని వయ స్సెంత? అదిమాత్రము చెప్పరే?

(ప్రవేశము: బాళాశాస్త్రి ఒకబాలునితో మూటమోయించుకొని,)

ఆనంద.—నీపుణ్యము కొంచెమూరకుండుము. బాళాశాస్త్రి యేమిచెప్పునో వినవలె. (బాళాశాస్త్రినిచూచి) దయచేయుఁడు శాస్త్రులవారూ; దయచేయుఁడు. ఏమి యిప్పుడువచ్చితిరి?

(సోనూబాయి లోనికిఁబోవ యత్నించును)

బాళా.—అమ్మా! మీరు పోవలదు. రండు కూర్చుండుఁడు. భట్టుగారూ! మరేమియు లేదు. ఈ దినము మంచిదినమఁట. శ్రీమంతులవారి యింటిపద్ధతిప్రకారము తమకు మర్యాదఁ చేయదగినదఁట. వారీ వస్తువులను పంపినారు. కన్య యింటి వారు సమ్మతించినందుకు వారి దేశాచారప్రకారము కన్య యింటివారికందఱికి మర్యాదచేయఁ దగినదఁట. ముఖ్యము సంతోషసమయము. ఇంతకును భాగ్య వంతుల యిండ్లమర్యాదలు మనకెట్లు తెలియును? ఇదిగో (మూటను విప్పి) ఈ జరతారుచీరయు, రవికెయు, కంఠాభరణమును, రవల అడ్డిగెయు, కన్యకీయండి. ఈ చీరయు, రవికెయు, వజ్రముల కమ్మలు కన్యతల్లికీయండి. ఈ శాలువజోడును రవల ఉంగరమును తాము స్వీకరింపుఁడు. ఈ జరతారు వస్త్రములును కడియ ములును మీ కుమారుని కీయండి. (అన్నియును నొక పళ్లెరమునఁబెట్టి. వారి

యెదుట పెట్టును) ఇది యంతయును తాము స్వీకరించి, యీ దినము శుభదినము, లక్షణకరము, అంతయు బాగుగానున్నది కావున లగ్నపత్రికను వ్రాయించి జాగ్రతగా పంపవలయును. ఈ నాఁడే బాగుగనున్నది. రేపుకూడ బాగుగ నున్నది. తమ అనుకూలమెట్లో అట్లు చేయవచ్చును. నాకు పనులు విశేషముగ నున్నవి. సొమ్ములు చాల చేయింపవలసియున్నవి. కాలములేదు. నేను పోయి వచ్చెదను. (లేచును)

ఆనంద.—కొంచెము తాళుఁడు. తాంబూలము తీసికొనిపోవుదురఁట.

బాళా.—అవశ్యము కానిండు.

ఆనంద.—(సోనూబాయితో) తాంబూలము తీసికొని రమ్మ. పొమ్మ.

సోనూ.— (నిష్క్రమించి)

బాళా.—(భట్టుతో) ఏమి ? యెట్లున్నది ? ఎంతవఱకు వచ్చినది ?

ఆనంద.—ఇంతవఱకు వచ్చినది (కంఠమును చూపును)

అయిన తాము మంచిసమయమున వచ్చితిరి. ఇదియంతయు దీక్షితుల వారి యుక్తికాఁబోలు.

బాళా.—వారు దీర్ఘదర్శులు అనుట నేను చెప్పవలయునా ? ఇంకొకరి కీయుక్తి తోఁచునా ? అదియుండని. అమ్మగారికి మౌర్ఖ్యము విశేషముగా నున్నట్టున్నదే ?

ఆనంద.—ఇప్పుడిప్పుడు కొంచెము మార్గమునకు వచ్చుచున్నది. అంతయు సమ్మతించినది కాని వయస్సుమాత్రము కొంచెము................

శ్రీమంతులు వృద్ధులని జనులు బాగుగా బోధించియున్నారు. నేను నిజ వృత్తాంతము నింకను తెలుపలేదు. మీరు కొంచెము బాగుగాచెప్పుఁడు. ఈ బహుమానములు మిగతపనిని చేయఁగలవు. వచ్చెను. వచ్చెను. ఊరకుండుఁడు.

(ప్రవేశము : సోనూబాయి తాంబూలముతట్టతో)

బాళా.—(తాంబూలముతీసికొని) అమ్మా ! ఈయూరిల్లో ననేకులువచ్చి మాదీక్షితులవారిని ఊరిక తొందరపెట్టుచున్నారు. "శ్రీమంతులవారికి మాపిల్లను సిఫారసుచేయండి మాపిల్లనుచూపండి" అనియు "మాకన్యకను శ్రీమంతులవారికి కుదిరించిన తమకు బహుమానము సంగతి" మనియు విరామములేకుండ జనులు తిరుగుచున్నారు. వారేమో భట్టుగారి స్నేహముపై దృష్టియుంచి మనసుందరి యెడఁగల వాత్సల్యమును బట్టి ఒక్కరిని లక్ష్యపెట్టక ఒక్కయాశయు పెట్టు

కొనకయున్నారు. మా పేష్కరు లట్లు లంచము తీసికొందురా? వారు మహా పెద్దలు. మీ రేమైన వారికి లంచమిచ్చినారా చెప్పుడు. మీకన్యపైన యెంతకరుణ వారికి చూడుడు. అందువల్ల ఈయూరివారందరు వారిపైన కోపముతోడను, మీకట్టి శ్రీమంతుడల్లుడుగా దొరికెఁగదా తమకు లేక పోయెఁగదా యను కడుపుమంటతోడను, ఎట్లైనను మీకన్యను తప్పించి తమతమ కన్యకల నీయవలయునవెడి దురుద్దేశముతోడను ఆశ్రీమంతులు వృద్ధులని యొక వదంతి పుట్టించియున్నారు. ఇంకను లేనిపోనివి కొన్ని కల్పించియున్నారు. మీరుమాత్రము అట్టిమాటలను నమ్మి మోసపోవద్దు. వారు నిక్కముగా వృద్ధులుకారు. బాలురునుకారు. ఇప్పటికాలములో వయస్సేమి ముఖ్యము? బలము ముఖ్యము. బలములేకుండిన నింతవ్యయము చేసి వారు పెండ్లిచేసికొందురా? అందులో శ్రీమంతులు. మావలె దరిద్రపుతిండి తిందురా? బంగరురేకులు దినమునకు మూడుసారులు భోజనమున నుపయోగింతురు. మాయట్టివారందరు 50,60, సంవత్సరములకే మిక్కిలి ముసలి వారై పోదురు. శ్రీమంతులకో 90, 100 సంవత్సరములకు ముసలితనము ప్రారంభమగును. 45 సంవత్సరములకు మంచియౌవనము ప్రారంభమగును. వారు 30 సంవత్సరములపైననే పెండ్లిచేసికొనుట. కావున వారిని సాధారణజనులవలె గణింపరాదు. కాఁబట్టి మీరేమియు యోచింపవలదు. శీఘ్రముగా లగ్నపత్రిక పంపుడు. నాకు వేళయాయె. పోయివచ్చెదను.

ఆనంద.—మంచిది. పోయిరండు. నమస్కారములు.

బాశా.— (నిష్క్రమి)

ఆనంద.—(రవలకమ్మలనుచూచి) ఆహా! ఇది యేమిసొమ్ము! అన్నియు వజ్రములే. 2000 రూపాయ లుండవచ్చును. (రవల అడ్డిగనుచూచి) ఔరా! ఇదియేమి నగ! ఇవి యేమివజ్రములు! అంతయు వజ్రమయముగా నున్నదే? 5000 రూపాయ లుండవచ్చును. ఎంత భాగ్యవంతులు! ఎంత ఔదార్యము!

సోనూ.—(సొమ్ములనుచూచుచు) ఇవి మంచిరవలే యుండవచ్చునా?

ఆనంద.—(నవ్వుచు) ఎంతపిచ్చిదానవు నీవు? శ్రీమంతుల యింటిలోనిరవలను "మంచి రవలా" అని యడుగవలయునా?

సోనూ.—ఈ శాస్త్రులవారు చెప్పినరీతిగా శ్రీమంతులకు 45 సంవత్సరములనుండి యౌవనము ప్రారంభమగునా? వారంతబలవంతులా?

ఆనంద.—చెప్పవలయునా? రాజులకు శ్రీమంతులకు బల్లమెక్కువ. వారి భోజనమేమి! వారి సౌఖ్యమేమి! ఆ గుఱ్ఱపు సవారియేమి! వారి లక్షణములే వేరు. అట్లు కాకుండిన నేను ప్రవేశించుచుంటినా? ఒప్పుచుంటినా? అంత యేల? మొన్న పెద్దవీధిలో నొక యాంబోతుకోడె యొకపిల్లవానిని తరుముకొనిపోవ అందఱును భయముచే పరుగెత్తిరి. అప్పుడకస్మాత్తుగా శ్రీమంతులవారు మోటారులో పోవుచుండి దానిని చూచి మోటారునుండి దిగి తామే దానిని పట్టి వెనుకకుఁ బంపిరి. వారి బలము చెప్పవలయునా?

సోనూ.—అట్లునా? అబ్బ! ఈ యూరివారి కెంతకడుపుమంట! శ్రీమంతులపై నెంత పుట్టించినారు? (సొమ్ములను చేతఁబట్టుకొని) ఎంత భాగ్యవంతులు! ఏమి మర్యాద! (యోచించి) అంతేయు సరే. మన సుందరిని సమాధానపఱచి పెండ్లి చేయవలయును కాని సమ్మతిలేనియపుడు బలవంతమునచేయుట నా కిష్టము లేదు.

ఆనంద.—నాకును నట్లే. బలవంతమునచేయుట నాకుమాత్రము సమ్మతమా? ఈ సొమ్ము లన్నిటిని చూపి, నిదానముగ నీవే దానిని ఒప్పింపవలయును. ఈ పని నాచేత కాదు. దానికెవరో నాపైన లేనిపోనివి కొన్ని బోధించియున్నారు. కావున నామాట నమ్మదు. ఎట్లైనను కష్టపడి నీవే దానిని ఒప్పించిన మన సుందరి సౌఖ్యపడును. అంతేగాక మనదారిద్ర్యమును అంతటితో తొలఁగి పోవును. నీవే నీ సాహసమంతయుఁ జూపి దానిని ఒప్పింపవలెను. మొదట మంజరిని వశపఱచుకొనుము. దానిమాట సుందరికి ప్రాణము. ఈ రాత్రియే దానితో మాటలాడుము. ప్రాతఃకాలము సుందరిని సమాధానపఱుపుము. రేపే లగ్నపత్రికవ్రాసి పంపవలయును. లేకున్న ఈ సొమ్ములను వస్త్రములను వెనుకకు పంపవలసివచ్చును. అది మనకు మిక్కిలి యవమర్యాద. ఇంక నెవ్వరును మనల నమ్మరు. కావున నిప్పుడే నీ బుద్ధినంతయు నుపయోగించి కార్యసాధనం చేయుము. పొమ్ము.

సోనూ.—కానిండు చూతము. (వస్త్రములపళ్ళెరముతో నిష్క్రమి.)

ఆనంద.—ఔరా! "సర్వేజనాః కాంచన మాశ్రయంతే". అన్నట్లు కాంచన మెంత పనినైనను చేయునుగదా! ద్రవ్యమువలన సాధింపఁగూడని పనియే లేదు. మొదట నాభార్య, నే నెంతకొట్టుకొనినను శ్రీమంతునివిషయము నమ్మక మౌర్ఖ్యముపట్టి

యుండెను. ఈదకు భావిలోపడుటకు సిద్ధముగనుండెను. పాముల్లను చూచిన తోడనే కోప మెక్కడికిఁబోయెనో? పట్టుదల యెచ్చటికిఁబోయెనో? ఇప్పుడు తానే సుందరిని సమాధానపఱుచుటకు సిద్ధముగనున్నది. స్త్రీలయోగ్యత యిప్రుడు కదా తెలిసెను? తమ కిష్టములేనిచో నొకరీతి, ఇష్టమున్నచో నొకరీతి. ఎంత బుద్ధిమంతురాలైననేమి? ఎంత యనుభవవంతురాలైన నేమి? ఎంత యుక్తిమంతురాలైననేమి? పాముల్లకు లోఁబడని స్త్రీలుండుట మిక్కిలి యఱుదు.

సు. అనవద్యంబగు విద్యనేర్చినను మహత్త్వంబెంత సేకూడినన్
ఘనసుజ్ఞానము నొందిన న్నితరలోకజ్ఞానమే నొందినన్
మనమత్యంత కుశాగ్రమైనను మహామార్ఖ్యంబు నేపట్టినన్
ధనముఞ్జూచిన వశ్యలౌదురు సతుల్ తథ్యంబు నీధారుణిన్.

ఇంక సర్వకార్యములు జయమైనట్లే. రేపే లగ్నపత్రికను బంప ప్రయత్నించెదను.

(అనుబంధము 21)

శ్రీ

సుందరీ విజయము.

పంచమాంకము - ప్రథమరంగము.

-:o:-

చెన్నపట్టణము - సుందరరాజు గృహము.

(ప్రవేశము; అణ్ణోజీరావు, సుందరరాజు - జాబుతో)

సుందర.—అణ్ణోజీ! అయిన నీవిదివఱకు చెప్పుచుండిన అప్పాజీరావు అను నతఁడితఁడే యుండునా?

అణ్ణోజీ.—సుందరరాజా! నీవింకను సందేహించెదవే? ఏదీ నీ చెల్లెలు మంజరి నీకు వ్రాసిన జాబు నింకొకతూరి చదువుము.

సుందర.—(జాబు చదువును.)

"ప్రియసోదరునికి మంజరి వినయపూర్వకముగ నమస్కారములు చేసి వ్రాయుట యేమనఁగా:—

ఇక్కడ యిదివఱకు క్షేమము. అక్కడి క్షేమాతిశయములు వ్రాయించ కోరెదను. సాం॥ నీవద్దనుండి యీ వారములో జాబులు రావయ్యె. కారణ మేమో తెలియదు. ఇచ్చోట మైసూరినుండి అప్పాజీరావు శ్రీమంతుఁడను 70 సంవత్సరముల వయస్సు గల ధనికుఁ డొకఁడు కొన్నిదినములనుండి లక్ష్మీవిలాస సౌధమున వచ్చి దిగియున్నాఁడు. ఇతని వివాహము రేపు భానువారము సాయంత్రము నాల్గుగంటలకు జరుగఁబోవుచున్నది. మాయక్క సుందరిని బలవంతముగా నిచ్చి లగ్నము జరుపుటకు ఆమె తండ్రి ఆనందభట్టు ఒప్పుకొని లగ్నపత్రిక పంపి సకల సన్నాహములు చేసియున్నాఁడు. అందుచే యేమి చేయుటకును తోఁచక మా యక్క ఆత్మవధ చేసికొనుటకు నిర్ధరించియున్నది. ఆమె దుఃఖము చూచుట మిక్కిలి కష్టము. కావున మీరు యీ జాబు చూచిన తక్షణము అందుండి వెడలి ఆదివారము తప్పక వచ్చి చేరవలయును. విజయుఁడు వచ్చియుండిన పిలుచుకొని రావలయును. అట్లు మీరు రానియడల యిక్కడ ఆదివారము సాయంత్రము నిక్కముగా వివాహము జరుగును. పిమ్మట మా సుందరియొక్క గతి యేమౌటయు తెలిసియే యున్నది. తప్పక త్వరగా వచ్చియే తీరవలయును. విశేషము వ్రాయఁజాలను: శిరస్సాష్టాంగ నమస్కారములు."

ఇట్లు విన్నవించు నీ ప్రియసోదరి,
మంజరి.

తంజావూరు,
శుక్రవారము.

అణ్ణోజీ.—సరి. ఇంక సందేహ మేల? ఈ అప్పాజీరావు నా పెదతండ్రి; అరవై రెండు సంవత్సరముల ముసలివాఁడు. ఇతనికిది నాల్గవ వివాహము. ఈవిషయములో కొన్ని దినముల క్రిందట మా పురోహితులగు శ్యామాచార్యులవారియొద్ద నాకు జాబువచ్చియుండెను. తంజావూరిలో నాస్నేహితుఁడగు వాసునకిని నేను జాబు వ్రాసియుంటిని. అక్కడివాఁ డొక్కఁడును తన కొమార్తెల నిట్టి ముసలి కిచ్చుటకు ఒప్పలేదని వాఁడు నా కప్పుడప్పుడు వ్రాయుచుండెను. కాని యిటీవల వానినుండి ఒక జాబైనను రానందున మా పెద్దతండ్రి ఆయూరు విడిచి యుండవలయు నని యెంచితిని గాని యిట్లు నీ చెల్లెలిని వివాహము చేసికొనుటకు సర్వసన్నాహములు చేసియుండుట అరయనైతి. రేపే ఆదివారము; రేపే లగ్నము. కావున యీనాఁడే యిందుండి వెడలవలయును గదా?

సుందర.—ఔను. ఈనాఁడు తప్పిన కార్యము మించిపోవును. విజయుఁ డిప్పుడు బొంబాయికి వచ్చియున్నాఁడు. వానికి అన్ని విషయములు తెలిపి అట్లనె తంజావూరికి తక్షణమె పోవునట్లు తంతియిచ్చెదను. వాఁడు తంజావూరు చేరువఱకు యెట్లైనను చేసి లగ్నము నిలుపవలయును. ఈ యానందభట్టు ప్రాణమున కేమి వచ్చియుండెను? విజయునికి మాటయిచ్చి యింటలో నిట్టి ముసలికి బలి యివ్వను సిద్ధముచేసినాఁడే? ఏమాశ్చర్యము?

అణ్ణోజీ.—అంతయు ద్రవ్యములోనున్నది. మాతండ్రి అతనికి వలయునంత "కన్యాదక్షిణ" యిచ్చి యుండవలయును. ఇదియంతయు నతని అక్క బలవంతమే యుండవలయు.

సుందర.—అణ్ణోజీ! నీవుకూడ నావెంట రావలయును. మా యితర స్నేహితులను సహితము పిలుచుకొని పోవుదము. నీవు నిక్కముగా రావలయును. నీవు వచ్చిన మా మంజరికి సహితము సంతోషము గదా?

అణ్ణోజీ.—మిత్రమా! నీ వింత అడుగవలయునా? నీవు రావలయు నని చెప్పిన నీ మాటకు వేరుగలదా? ఇంతకు మా పెద్దతండ్రి పెండ్లికి నేను రావలయుఁగదా? అతఁడు పిలువకున్నను నే నందుండవలసిన వాఁడను గదా?

సుందర.—సరి. చాలాసంతోషము. అతఁడు నీకు తెలుపక నిన్ను పిలువక పెండ్లి చేసికొనుటకు సన్నాహము చేసినందుకు తగినఫలము పొందునుగాక!

అణ్ణోజీ.—చూతము. ఇప్పుడేల. కాలముకొంచెమై యున్నది. కావున ప్రయాణ సన్నాహములు చేసి శీఘ్రముగా వెళ్లుదము. టెలిగ్రాఫ్ వ్రాసిపంపుము.

సుందర.—సెల్వి, అట్లనే చేయుదము.

(అందఱు నిష్క్రా).

శ్రీ

సుందరీ విజయము

పంచమాంకము — ద్వితీయరంగము.

తంజావూరు — లక్ష్మీవిలాస సౌధము.

(శ్రీమంతుఁడొక సోఫాపైన కూర్చుండి యుండును)

శ్రీమంత.—అబ్బ! ఇప్పు డన్ని చింతలును తీరెను.

ఉ. చింతలువాసె కష్టము నశించెను వేచనె కాయకష్టముల్
వంతలుమాసె వాసిగను భావము భాసిలె ముక్తశోకమై
సంతసమొందఁ జేసె నిటు సంతత వాంఛితరాజి నెమ్మినా
వంత కొరంతలేక చెలువారెను ధన్యుఁడనైతి బాపురే.

(అనుబంధము. 22)

ఇంత కెంత కష్టపడవలసి వచ్చెను? ఎంత ప్రయత్నము? ఎన్ని విఘ్నములు? ఈ దీక్షితుఁడే లేకయుండిన నెట్టి కార్యములు జరుగుచుండెనో? నా కార్యము నాశన మగుచుండెను. ఇతనికేమి సాహసము! ఏమి యుక్తి! ఆ వామనుని చెరసాలలో నుంచకుండియుండిన పెండ్లియను మాటయే లేక పెద్ద పెండ్లియగుచుండెను. ఇంకేమి వామనుని భయములేదు కద్దా? ఇంకెక్కడి వామనుఁడు? పాపము వాఁడును వీరివలె నా పెండ్లికి సహాయము చేసి యుండిన ఈ దినము వానికెట్టి బహుమానము నొసఁగుచుంటిని. నిర్భాగ్యుఁడు, పుణ్యముండవలయుఁగదా? ఇన్ని యనుమానములు ఉన్నను పెండ్లికూతురు సమ్మతింపనందున నా కష్టమంతయు బూడిదెలో హోమమగుచుండెను. ఇప్పుడా సుందరి సైతము ఒప్పియున్నదఁట! ఇది యంతయు దీక్షితుని యుక్తి. అయినను పూర్తిగ సమాధాన పడలేదఁట. అయిననేమి? మొదటనంతయు నిట్లేయుండును. తొలుత కొంచెము సమాధానము. పిమ్మట అర్ధసమాధానము. తరువాత పూర్తి సమా

ధానము. రెండ్లకు సంబంధించినట్లు తెచ్చియిచ్చిన సంతసము తానే సమాధానమగును. మా యింటికివచ్చి మా యిల్లు, మా లోగిలి, మా వైభవము చూచిన యంతను సమాధానమగును. ఇంకేమి? అన్నియు సమకూరినట్లయ్యె. ఇంకేమున్నది? కాని— పాయసాలకేల? కదా ముహూర్తము? నేటినుండి సరిగా ఎనిమిదవ నాడే. ఏమీ కాలంబనా దేవోత్థాని ద్వాదశియు క్షీణించినది. ఎంతహాయిగానున్నది? కన్నులవలనే కన్నవారికెల్ల ముఖము జూచుచుండిన బాలుని. అదియే లక్షణము. ఆనందము కలుగుచుండును. మాదుగారి వారంతయు కష్ట సౌభాగ్యము బొందెదరు. దీక్షితులవారి శక్తియే శక్తి. అయిన నావలనంతయు కాగ్రమించాను. నేనిచ్చిన ద్రవ్యములో సగము వీనిది సగము కన్యతలిదండ్రులదని లోలుచున్నది. అంతటితో తృప్తిచెందక నా ద్రవ్యమేమియును నాకు చేరినవారివలె నటించుచున్నారు. దీనికి సంభావన యేమి యున్నవలయునో తెలియకున్నది. రెండ్లి యొకటి లక్షణముగ జరిగిన తర్వాత నన్నియు చూచుకొందును. ఆహా! ఏమిది? కడుపులో నేదో ఒకవిధముగ నున్నది! భయమా? దయా? ఆనందముంచవలయును. (గుండెలు పట్టిచూచుకొని) ఆహా! నాగుండె లేల కొట్టుకొనుచున్నవి? ఇదియేమో తెలియదు. భయమో, ఆనందమో?

(ప్రవేశము : దీక్షితులు)

దీక్షిత.—ఆనందమే. సందేహమేమి? ఇంకేలనాలోచన?

శ్రీమంత.—(సంభ్రమముతో) నమస్కారము దీక్షితులవారూ! నమస్కారము. యెప్పుడు వచ్చితిరి?

దీక్షిత.—వివాహప్రాప్తిరస్తు. ఇప్పుడేవచ్చితిని. విశేషమేమి.

శ్రీమంత.—కడుపులో నెట్లెట్లో నగుచున్నది. అట్టి ఆనందమో భయమో తెలియకున్నది. గుండె తటతట కొట్టుకొనుచున్నది.

దీక్షిత.—ఆనందమండీ ఆనందము. అత్యానందకరమైన సన్నివేశము. భయమేల? త్వరలో నభ్యంజనము చేసికొనుడు. కొంచెము ఫలహారము పుచ్చుకొనవలెను. జాగ్రతగా స్నానముకానిండు. ముత్తైదువలు కాచియున్నారు. నాగస్వరము వారు కాచియున్నారు. హారతిచ్చి పంపిన్నాన మొదలుపెట్టవలయును. లెండు. ఆలస్యమేల?

శ్రీమంత.—ఇదిగో లేచితిని. కార్యములు మాత్రము త్వరలో ముగించవలయును. ఇంకేమి అంతేకదా?

దీక్షిత.—ఇంకేమియు లేదు. నా విషయము............

శ్రీమంత.—మీ విషయము తా మడుగవలయునా? అంతయు నీదే. తమకు తగిన మర్యాద చేసెదను. నాకు చెప్పవలయునా? తామావిషయము యోచనయే చేయకూడదు. అన్నియు తమవే. జరుగని, పెండ్లిజరుగని; ఇంతచేసితిరి, లగ్నమును జరుపండి; మిమ్ముల సంతోషపెట్టుభారము నాయది.

దీక్షిత.—ఆహా అవశ్యము జరుగును; అంతయు జరుగును; పిదపనే నాకు మర్యాద చేయుఁడు; ఇంతలో నా కేమైన ననుమానమా? తమసంతోషమే నా సంతోషము. కన్యా స్వీకారకాలమందు భూదానము, సువర్ణదానము మిక్కిలి పుణ్యకరములు. జ్ఞాపకముండ వలయును.

శ్రీమంత.—చెప్పవలయునా? మిమ్ములమఱచుట సాధ్యమా? మీయూహకు మీరి మీకు సంతోషము చేసెదను.

దీక్షిత.—శుభమస్తు, నేఁ బోయివచ్చెద.

శ్రీమంత.— నేమను పోయివచ్చెద. (నిష్క్రమి)

దీక్షిత —నన్ను మోసగించుటకు సాధ్యమా? కన్యాదానకాలమందు సువర్ణదానము బలవంతముతో చేయించెద. సాధ్యమగునంత త్వరలో నామర్యాద నేను పొందెదను. మాచెడ్డ, ఏమియు భయములేదు. ఆవామనునిమాత్ర మీనాఁడు విడువరాదు. ఇంకెక్కడి వామనుఁడు? అయినను మాజాగ్రతతో నే ముండ వలయును. శ్రీమంతుని విషయమంతయు కపటనాటకమే; అస్తిభారమే భద్రములేదు; ఇద్దరిగోత్రములు ఒక్కటియే. శ్రీమంతునిగోత్ర మెవరికి తెలియును? వారి గోత్రోచ్చారణ నేను చేసెదను. శ్రీమంతులకు మాత్రము వినబడక యుండిన చాలును. ఎట్లును వారికి చెవి మధ్యస్థము. ముఖముత్రిప్పి మాట్లాడిన వానికొక్కటియు వినఁబడదు. నాచుట్టును అందఱును మావారే ఉండునట్లు చేసెదను. ఇంకేమి? అంతయును జరిగిపోవును. కన్యావరుల గోత్ర మొక్కటియైనచో "మాతృవత్పరి పాలనయా" అని యున్నది. నాకును తెలియును. ఈవృద్ధునకు పడుచు కన్నియ దొరికిన మాతృవత్తే కాక ఇంకేమి చేయఁగలఁడు? ఉభయుల గోత్రము లొకటియైనను చింతలేదు. కాని కులభ్రష్టుఁడై సీమనుండి వచ్చిన విజయునికంటె మేలుకదా? సంఘసంస్కారమఁట! వీరి కిట్లు చేయుటయే మేలు. రానిమ్ము, విజయుఁడు రానిమ్ము, వామనుఁడు రానిమ్ము చూతము. కార్యభాగములు చాలనున్నవి. ఈనాటి నాటకములోని కడపటి యంకముమాత్రము మంగళాంతముగా జరుగవలెను. చూచెద.

(నిష్క్రమి)

శ్రీ

సుందరీవిజయము.

పంచమాంకము - తృతీయరంగము.

తంజాపూరు.

(ప్రవేశము: వామనుఁడు, అణ్ణోజీ, సుందరరాజు)

వామన.—అణ్ణోజీ! నీవును నీస్నేహితుఁడును ఒనర్చిన యుపకారమును నాప్రాణ మున్నంతవఱకును స్మరించుచుండెదను. మీ ప్రయత్నము లేకుండిన నాకీ భూలోకనరకము తప్పకుండ లేదు.

అణ్ణోజీ.—వామనా! నీవొనర్చిన సాహసమునకు మేమందఱమును నీకుఁ గృతజ్ఞులమై యుండవలయుఁ గాక నీవు మమ్మింత స్తోత్రముచేయతగునా? నీవు పడిన బాధకు మేమేమిచేసినను లెక్కకురాదే యగును. ఏమి అన్యాయము! మాకు గాను నీవీబంధనము ననుభవింపవలసి వచ్చెఁగదా? పాప మెంత కష్టపడితివి?

వామన.—నేనేమిచేయుదును, ఆ దీక్షితుఁడను దురాత్ముఁ డీవిధమునఁ జేసెను. ఆ బాలశాస్త్రి నాతో మంచిమాటలాడువానివలె నుండి నాగదిలో నాకు తెలియకయే యొకమూట నుంచిపోయెను; ఆ పోలీసువారు విమర్శన జ్ఞానశూన్యులై నన్నపరాధిగ నెంచి నిర్బంధమున నుంచిరి; నా గ్రహచారవశమున నొక్కరైనను నాకు జామీనుపడలేదు; కావున విధివశమున ప్రాప్తమగు కారాగృహవాస మింతవఱకు ననుభవింపవలసి వచ్చె. లోకోపకార పరాయణుఁడనై రాజద్రోహము సకలపాపకదంబ సంపాదకమని పెక్కురీతుల నుపన్యసించి జనసముదాయమునకు రాజభక్తిని బోధించు నాపై రాజద్రోహము మోపిన నెంతవ్యసనకరముగా నుండునో మీరే యోచింపుఁడు.

అణ్ణోజీ.—నీవేమియు యోచింపకుము; దేశమునకు క్షేమము చేయనెంచిన వారికెల్లను యిట్టి కష్టములు తప్పవు. నీగదిలో దొఱకిన వస్తువులన్నియు అనపాయకరములని నిర్ధారణమైనది; నీపై యేనేరమును లేదు. అయిన దీనిని చేసినవారిని శిక్షిం

చుటకు లేకయున్నది కదా యని చింతించుచున్నాను, కానిమ్ము, ఆ దీక్షితుని బట్టి కొంతమాత్రమైన శ్రమ నెట్టుకలయా.

వామన.—కానిమ్ము. ఆ శ్రీమంతుని లగ్నమాయెనా లేదా? ఆప్రయత్నము లెంత వఱకు వచ్చినవి?

సుందర.— ఈనాఁడు సాయంకాలము పెండ్లిచేయ నిశ్చయించి అన్ని కార్యములను చేయుచున్నారు

వామన.—ఐన సుందరి యిందుకు సమ్మతించెనా?

సుందర.—ఆసుందరి నడుగువారెవరు? ఆమెమాట వినువారెవరు? ఆమె సమ్మతి లేకయే జరుపుటకు నిశ్చయించినారు. బలవంతే మొనర్ప నిర్ధరించినారు. విధి లేక వచ్చినది; పాప మాకన్య యేమిచేయకలదు?

వామన.—ఇదే సున్యాయము?

(అనుబంధము. 23)

సుందర.—వామనా! ఈ లగ్నమెట్లు విఘ్నము చేయనగును? ఏమియు తోఁచ కున్నది.

వామన.—మీ రేమియు యోచింప నక్కరలేదు. కన్యావరుల గోత్రములు రెండును నొక్కటియే. ఈ దీక్షితుఁ డాశ్రీమంతుని గోత్ర మెవరికి తెలియనివ్వక యిట్లు చేసియున్నాఁడు. ఈ సంగతి శ్రీమంతునికి సైతము తెలియదు. ఆ దీక్షితుఁడును శాకశాస్త్రియు కలిసి మాట్లాడు నపుడు నాకు తెలిసినది. కావున సమయమువచ్చి లగ్నమునకు విఘ్నము చేయుదము. మీరేమియు యోచింపకుఁడు.

సుందర.—ఏమియేమి? ఇద్దరిగోత్రము లొక్కటియేనా? ఏమన్యాయము? ఈదీక్షితుఁ డెంతదురాత్ముఁడు? ఎట్టి యన్యాయపు కార్యములఁ జేయుచున్నాఁడు? అయిన నిదియు మా కనుకూలమే యని తోఁచుచున్నది. ఇప్పటిసందర్భములఁ బట్టి లగ్నమునకు విఘ్నమొనర్చి యీ సుందరి గోడుదీర్చుటకు దైవము మంచి యనుకూలము చేసెను.

వామన.—అట్లైన నమ చేయఁదగిన కార్యములఁ జేయుటకుఁ దగిన ప్రయత్నములు చేయుదము.

సుందర.—నాల్గుగంటలకు ముహూర్తము. మంచిసమయమే. అర్ధగంట తడవైన రాహుకాలము వచ్చును; మంచిసమయము చూచి ప్రవేశింతము. నాచెలియలు

మంజరి అన్ని సంగతులను మనకుఁ దెలుపుచుండును; పోయెదము రండు. వామనశాస్త్రిగారూ! బంధనకాలమందు కారాగృహమున నీకుపచారము లెట్లు జరిగెను? అక్కడి భోజనము మొదలగునవి యెట్లుండెను?

వామన.—ఏల నడిగెదవు, అక్కడికష్టములు చెప్ప నక్కఱలేదు.

(అనుబంధము. 24)

కారాగృహమున ప్రవేశింపఁగనే కులము నాశనమగును, ఆచారవ్యవహారములును, కులజాతి భేదములేదు, ఉచ్చ నీచభేదములేదు, అంతయు నొకటే, ఎట్టి యపరాధము చేసినను, దొంగతనము, హత్య, రాజద్రోహము మొదలగు నపరాధ మొనర్చినవారును, న్యాయసభాసదుల పొరపాటుచే న్యాయాధిపతులచే శిక్షింపబడిన నిరపరాధులును, బీదలును, భాగ్యవంతులును బందీశాలలో నెట్టి భేదము లేకయే యేకరీతిగా చూడఁబడుదురు. వారిచే సమస్త కార్యములును చేయింపఁబడును.

సీ. భిక్షలబ్ధనిధుల వెదకించి యందులే
　　ధనమెల్లను హరించు ఘనుఁ డొకండు
లేనినేరముమోప ప్రాణి పోవఁ జంపుచు
　　బాధింపఁబడు మహాసాధు వొకఁడు
నమ్మినవారిని నట్టేటఁ బడద్రోసి
　　దోషియగు నమ్మకద్రోహి యొకఁడు
తనమాటవినకున్నఁ గినిసి ద్రోహింపబడుచు
　　వేధింపఁబడు సద్వివేకి యొకఁడు
గీ. అరయ నరపోషకులు నరహంతకులును
　　కలయ సాధువులు నసాధువులును నొక్క
　　రీతి బాధింపఁబడుదురు నీతిదూరఁగ
　　మేలి చెఱసాలయందు నో మిత్రులార.

ఎట్టి యాహారము భుజించు నభ్యాసమున్ననేమి దీనియందు మాత్ర మొక్కటే విధమగు భోజనమును, ఒక్కటేవిధమగు పనియు, ఒక్కటే విధమగు వస్త్రమును, శయ్యయు నివ్వఁబడును. ఐన పశుపాతజాతులకు మాత్రము వారెట్టి యప

రాధ మొనర్చియున్నను, ఎట్టి నీచవృత్తి నవలంబించియున్నను, ఎంత బీదవాఁడైనను వానికి దొఱకుపనికిని, భోజనమునకును, వస్త్రములకును, తారతమ్యము మిక్కిలి కలదు. ఎట్టి నేరములొనర్చి కఠినశిక్ష విధింపఁబడినను వారికి జరుగు నుపచారములే వేరు. అంత యేల కొన్ని సంవత్సరముల క్రిందట యొక గొప్ప బిరుదువహించిన అర్బత్ నట్ అను నొక మోసకాఁడు మన దేశములోని యనేకుల ద్రవ్యము మూఁడుకోట్లవఱకు నపహరించి వేనవేలుజనులను వంశపారంపర్యము పడరాని యిడుమలఁబడఁజేసిన వానికి నొకసంవత్సరము కఠినశిక్షవిధింపఁబడెను. అయినను వాఁడు కారాగృహమున చేయుపని యేమన్న, అచ్చువేయుచోట కాగితము లందిచ్చు పనియఁట. ఎంత కఠినశిక్షయో యిది మీరే యోచింపుఁడు. అంతయేల పొగబండిలో హిందువులిచ్చు పైకమే వీరను ఇచ్చినను వీరికి కలుగుసౌఖ్యములే వేరుకదా? జైలులోను బందీఖానలోను పక్షపాతముండుట నిక్కము, కావున వీటిలో ప్రవేశించువారికి భూలోకనరకప్రాప్తియు, సశరీర నరక దుఃఖమును గలుఁగును. సమస్త పాపకార్యములకును నిందు ప్రవేశించిన వెంటనే తగుఫలము ననుభవించెదరు. ఇంక కొన్ని నెలలు మాత్ర మందుండిన రాఁబోవుజన్మమున చేయఁబోవు పాపకార్యములకుఁ దగు ఫలము మున్ముందే దొఱకఁగలదు. కావున జనులు సర్వప్రయత్నముల బందీశాలలలోఁ ప్రవేశింపకుండునట్లు నటింపవలెను. అందులో నుండు నిబంధనలు మార్చి సంస్కార మే మహానుభావుఁడు చేయునో తెలియదు. ఇదియంతయు నాకు దీక్షితుని యుపకారమువలనను, అనుగ్రహమువలనను తెలిసెను.

(అనుబంధము. 25)

సుందర.—రామరామ! ఏమన్యాయము? ఎంతపాపము? మనమేమి చేయఁగలము? "సర్వతః పాతు కేశవః". ఆకేశవునకే దయ కలుఁగవలయు. పోదమురండు మాయింటికి. కార్యములు మెండుగ నున్నవి.

(నిష్క్రి)

శ్రీ

సుందరీ విజయము.

—:o:—

పంచమాంకము - తురీయరంగము.

తంజావూరు - వీధి

(ప్రవేశము; గోపి, తుంగ, గంగ, రాజామణి, నాగమణి - వీరిలో గోపి, తుంగ మొదట వత్తురు)

గోపి.—తుంగా! ఏమే ఎంత యాలస్యము చేసితివి? నీ శృంగార మెంతసేపటికిని ముగియదు. మూఁడు గంటలకే నాగస్వరము ప్రారంభమాయెను. నీ కొఱకు కాచికాచి వేసరితిని.

తుంగ.—నా శృంగార మెంత శృంగారమే? ఇంకను మన గంగకూడ రాలేదు.

గంగ.—(ముందటికి వచ్చి) ఎక్కడ చూచుచున్నావో? నేను వచ్చి యెంతసేపైనది! నీ ధ్యాన మేప్రక్కననో తెలియకున్నది.

తుంగ.—వచ్చియున్నావా? నా ధ్యాన మేప్రక్కను లేదు కాని సుందరిప్రక్కమాత్ర మున్నది. ఏమియుండి యేమి ప్రయోజనము? మన సుందరికి మాత్రము మంచి మగఁడు దొరకలేదు. మన మేమిచేయుదము. కన్న తల్లిదండ్రులే యిట్లుచేసిరి.

రాజా.—అణ్ణోజియు సుందరరాజును వచ్చియున్నారఁట కదా?

నాగ.—ఔను. వారును పెండ్లికి వచ్చియుండవలెను.

గంగ.—విజయుఁడును వచ్చినాఁడా?

తుంగ.—విజయుఁ డింకను రాలేదు. వచ్చిన నేమి ప్రయోజనము?

గోపి.—అట్లనకుము. వాఁడు వచ్చినా వేరు విధమగును. వాఁడు రేపు వచ్చెదనని తంతి యిచ్చినాఁడఁట. నా కేమో యీ పెండ్లి జరుగునని నమ్మకము లేదు. మంజరినిచూచి మాటాడితిని. అది కూడ శృంగారించుకొనక యున్నది. నేను కారణ మడిగితిని. "పెండ్లి అయినఁగదా శృంగారము చేసికొనుట. మా సుందరి మిక్కిలి వ్యసనముతో నుండ నాకేమి సంతోషము" అని చెప్పెను.

తుంగ.—ఏమో నమ్మ. నాకును నట్లే తోఁచుచున్నది. పెండ్లి ముగియువఱకు నిజముగా నమ్మకము లేదు. ఈ పెండ్లి మిక్కిలి చమత్కారముగా నున్నది.

గంగ.—సుందరి గౌరీపూజ చేయునప్పుడు నేను పోయియుంటిని. కంటినిండ నీరు పెట్టుకొని యుండెను. పూజయందు ధ్యానమే యుండలేదు.

రాజా.—ఔను. పాపము. ఎట్లు మనసు నిలుకడగా నుండును?

సీ. అనువార నను రాగమున నేక దేహమై
సతి కేడుగడ భూమి పతియె కాఁడె
ఇహపరంబులఁగూర్చి యింపు నానందంబు
సతికిఁగూర్చెడువాఁడు పతియె కాఁడె
జనకుల బంధుల స్మరియింపనివిధాన
సతినిఁ బ్రోచెడువాఁడు పతియెకాఁడె
శోడినీడనుఁబోలె జోడుఁబాయక నుండ
సతికిమోదముఁగూర్చు పతియెకాఁడె

గీ. అట్టి పతి వృద్ధుఁడై మది మిట్టిపడెడు
భూతమై లభియించిన పొలతికెందు
సుఖము, మోదంబు, నూరట, శుభము, జీవి
తాశగల్గునె భూమిపై నతివలార.

తుంగ.—ఎవరేమి చేయఁగలరు? ఆదేవదేవుఁడే రక్షింపవలయు.

గోపి.—అదిగో బ్రాహ్మణు లందఱును పోవుచున్నారు. ఇంక మనమును పోవుదము రండు.

(నిష్క్రాన్తి)

శ్రీ

సుందరీ విజయము.

-:o:-

పంచమాంకము - పంచమరంగము.

తంజావూరు - వీథి

(ప్రవేశము:— రాజాచార్యులు, శ్యామాచార్యులు, జయరామాచార్యులు, వేదవ్యాసాచార్యులు, పరశురామశాస్త్రి, త్రివిక్రమశాస్త్రి, విశ్వనాథశాస్త్రి, కాశీనాథశాస్త్రి, గోవిందభట్టు, సుబ్రహ్మణ్యదీక్షితులు, దామోదరదీక్షితులు, కొండమాచార్యులు, అప్పశాచార్యులు, రామానుజాచార్యులు.)

కొండమా.— ఏమి త్రివిక్రమశాస్త్రిగారూ! నేఁడు లగ్న మెట్లు?

త్రివిక్రమ.— "లగ్న మెట్లు?" ఏమట్లన్న; మీ యర్థము తెలియలేదే! దక్షిణ, భోజనము బాగుగానుండిన లగ్నమును బాగే.

శ్యామ.— ఏమండి, ఇంకేమి; వీరు చెప్పినది సరిగా నున్నది.

గోవింద.— లగ్న మెట్లైననుండని. దక్షిణవిషయమై మీకెట్లు తోఁచుచున్నది?

అప్పశా.— నాకేమో (ఐదు వ్రేళ్లను చూపుచు) ఇంతవట్టుకు రావచ్చునని తోఁచుచున్నది.

దామోదర.— ఇంతవఱకు మనకు ముట్టును. సందేహములేదు. (అని పది వ్రేళ్ళను చూపును) చూపుటకేమి ఇరువది వ్రేళ్ళను చూపవచ్చును. ఇచ్చువారెవరు?

విశ్వనాథ.— అదేమండి? తుదకు వీరు చెప్పినదానిలో అర్ధమైనను వచ్చునా లేదా?

రాజా.— ఆహా! అర్థము వచ్చునో లేదో కాని అర్ధచంద్ర మేమో తప్పకవచ్చును.

విశ్వనాథ.— అదేమండి అట్లనెదరు?

రాజా.— వారినడుగుఁడు. ఆవిషయము వారికి బాగుగా తెలియును.

విశ్వనాథ.— ఏమండి సుబ్రహ్మణ్య దీక్షితులవారూ! మఱల నేమి తెచ్చితిరి?

సుబ్రహ్మ.— మక్షేమియులేదు. అంతయు మాదీక్షితులవారి ప్రాజాపత్యము కావున నేమివచ్చునో తెలిసినది కాదు.

కొండమా.—మీ రేమైన చెప్పండి. శ్రీమంతులు మిక్కిలి గొప్పవారు. చాలాబాగుగా జరుగవచ్చును.

రాజా.—ఆహా మిక్కిలి గొప్పవారు. చాలాగొప్పవారు. 70 సంవత్సరముల కన్న గొప్పవారు.

అప్పశా.—మీ పుణ్యమగును. ఊరకుండుఁడు. వయస్సు విషయమై మన కేమి యోచన? ఎవరైనను వినిన అసలు దక్షిణ కే చక్రముపడును.

రాజా.—(చుట్టుప్రక్కల చూచి) ఎవరును లేరే ఇప్పుడేమి భయము? ఈ యానంద భట్టు కేమి రోగమండి; అంత ముసలివానికి ముత్యమువంటి కన్య నమ్మినాఁడు? వాని కొంపకూల; ఎంత అన్యాయమండి?

అప్పశా.—ఓహో! మీ రేమో ఖండితముగా దక్షిణకు చక్రము వేయునట్లున్న దే?

రాజా.—మేము చక్రమువేసిన మీరు శంఖము వేయండి.

అప్పశా.—సరే. మీరు మాత్రము కొంచె మూరకుండుఁడు. దూరమున నుండుఁడు. అక్కడను ఏమైన చెప్పిన చెప్పెడి వారె మీరు.

కొండమా.—అదంతెయు మన కేలనండి? అప్పుడే కన్యార్థము తీసితిరె?

విశ్వనాథ.—ఏమో నండి. ఈ లగ్నము జరుగువఱకు కొంచె మనుమాన మే.

అప్పశా.—అదేమండి? మీరు పూర్తిగ సున్న వేయుచున్నారు?

గోవింద.—అదేమియు లేదు. ఎవరో కొందరీలగ్నమునకు విఘ్నము చేయవలయు నని యున్నారని యొకవార్త కలదు.

అప్పశా.—వా రెవ్వరో నాకు కొంచెము తెలుపండి. నేను వారియొద్దకుఁ బోయి "అయ్యా మీ పుణ్యమగును; మాకు దక్షిణవచ్చువఱకు మాత్ర మూరకుండుఁడు" అని వేఁడుకొందును.

రాజా.—మీ యోచనయే మాకు. పెండ్లికుమారుఁ డేమైన నేమి? పెండ్లి కూఁతు రేమైన నేమి? మీ దక్షిణ మీకు చిక్కిన చాలును.

త్రివిక్రమ.—ఇదేమి కలికాలమండి? కాటికి కాలుచాచిన యింతటి ముసలివాఁడు పెండ్లిచేసికొనుట? నే నెన్నఁడును చూడలేదు.

అప్పశా.—అదిగో! మఱల మీమాటలే. ఎవరైనను విసెద రండి. అచ్చట చూడుఁడు; ముత్తైదువలు వచ్చుచున్నారు; నాగస్వరము ప్రారంభమై చాల సేపయినది. పోదమురండు.

రాజా.—వీరికి దక్షిణయెక్కడ సున్నచుట్టెదరో యని మిక్కిలి భయమగుచున్నది. కానిండు చూతము. అక్కడ పోయిన నన్నియును తెలియును. (నిష్క్రమి)

శ్రీ

సుందరి విజయము.



పంచమాంకము - షష్ఠమరంగము.

లగ్న మంటపము.

(శ్రీమంతుఁడు బాలికముతో వేదికపైన కూర్చుండియుండును. ఎదురుగ మధుపర్కముతో సుందరి కూర్చుండియుండును. ఆమె ప్రక్కన ఆనందభట్టును సోనాబాయియు కూర్చుండియుందురు. దీక్షితులును, బాలాశాస్త్రియు అంతఃపటమును బట్టియుందురు. మంజరి సుందరి సమీపమున కూర్చుండియుండును. బ్రాహ్మణులు, ముత్తైదువలు మొదలగువారు నుందురు).

దీక్షిత.—"గంగా సింధు సరస్వతి......" (ప్రవరచెప్పుచు) శ్రీమంత బాజరాయ స్యపౌత్రాయ, చంద్రరాయ స్యపుత్రాయ నారాయణాయ వరాయ.

బాలా.—"కన్యాం కనక సంపన్నాం......" గోవిందభట్టస్య పౌత్రీం, ఆనందభట్టస్య పుత్రీం, లక్ష్మీం కన్యాం.

బ్రాహ్మణులు.—సుముహూర్తసావధానా......(అక్షతలు వేయుదురు. నాగస్వరము ప్రారంభమగును).

(ప్రవేశము : వామనుఁడు.)

వామన.—(మధ్యవచ్చి) నిలుపుఁడు. వివాహమును నిలుపుఁడు.

దీక్షిత.—(ఆశ్చర్యమున చూచి) జరుగనిండు. అంతయు జరుగనిండు. గంగా సింధు సరస్వతి......

వామన.—"జరుగనిండు"; ఎట్లు జరుగనిందు? కొంచెము నిలువుము. ధర్మశాస్త్రనిపుణులైన వైదికగృహస్థ సమాజమునకు చేయు విజ్ఞాపన. కొంచెము.........

దీక్షిత.—(స్వ) వీఁడిక్కడికెట్లువచ్చెను? (ప్ర) ఎవరక్కడ? పిచ్చివాఁడు; పిచ్చివాఁడు. త్రోయుఁడు; బయటత్రోయుఁడు. ఓరీ! పొమ్ము; బయట పొమ్ము.

దక్షిణ తర్వాత యిచ్చెదము. పొమ్ము. బాళా శాస్త్రిలవారూ! జరుగని. ఏల ఊరకున్నారు? జరుగనిండు. నేను దీనిని చూచుకొనెదను.

శ్రీమంత.—ఎవరక్కడ? ఎవరది?

దీక్షిత.—ఎవరును లేదండి. దక్షిణకు గలభ చేయుచున్నారు. (అని లేచి వామనుని యొద్దకుఁ బోయి దక్షిణ యివ్వఁబోవ)

వామన.—(దానిని తిరస్కరించుచు) కొంచెము తాళుఁడు. త్రోవతీయుఁడు. నాకా దక్షిణయిచ్చునది? దక్షిణకా నేనువచ్చినది? పిచ్చివాఁడనా నేను?

శ్రీమంత.—(భయముతో) ఎవరది? ఎవరక్కడ? వామనునిధ్వని యున్నట్లున్నది?

వామన.—ఔను. నేనే. నేనే. వామనుఁడను.

దీక్షిత.—భాళాశాస్త్రులూ! మీరు రండు. ఇంకను అచ్చట నుండువారందఱును రండు. వీఁడు పిచ్చివాఁడు. బయట త్రోయుదము రండు.

అప్పశా.—ఇదేమండి మనదక్షిణకు సున్నపడునట్లున్నదే! పిచ్చివాఁడు. పిచ్చివాఁడు. త్రోయుదమురండు. (అనిలేచును)

వామన.—తాళుఁడు; కొంచెముతాళుఁడు. నేనుపిచ్చివాఁడను కాను. ఈ ముదుసలి శ్రీమంతుఁడు పిచ్చివాఁడు. ఈ దీక్షితుని నమ్మి......

దీక్షిత.—నీవెవరురా నీవు? బయటికిపొమ్ము. నీకేమిరా రోగము; లగ్నమును విఘ్నము చేయుచున్నావు? పొమ్ముబయటు, అవివేకీ.

వామన.—నేనెవరైనది నీకు తెలియదా; ఈ శ్రీమంతులకు తెలియదా? నేను పిచ్చివాఁడనా? నేనెవరో చెప్పెదను వినుము. నేను బాలావివాహ, విధవ వివాహ, బలవంతవివాహ, కన్యాశుల్కాది దుష్కార్యములఁ జేయుచు నుభయ పక్షములనుండి ద్రవ్యాపహరణముఁ జేసి యెల్లర మోసపుచ్చెడు పండితునివలె నటించు దీక్షితుఁడను; తెలిసెనా?

దీక్షిత.—(కొట్టఁబోయి) నీవెవరురా దుర్మార్గపుకూఁతలు కూయుచున్నావు? మా యానందభట్టుగారి యింటిలో నక్రమముగా ప్రవేశించినందుకు నీకు దండనవిధింప వలసినదిగా నున్నది. రండు ఆనందభట్టుగారూ! వీనిని తరుముదమురండు.

శ్రీమంత.—వామనా! వామన శాస్త్రిలవారూ! మీరు మాకీమధ్య కనుపింపరైతిరి. లగ్నమంతయుఁ ముగియుచు వచ్చెను. దయచేసి కొంచెము ఊరకుండుఁడు. మీకు నమస్కారము చేసెదను. లగ్నవిఘ్నమును చేసినపాపమును కట్టుకొనకుఁడు.

వామన.—ఏమండి శ్రీమంతులవారూ! నేను మీకు కానరాలేదా? మీకు తెలియదో నన్నెక్కడికిఁ బంపినది? ఆటే యుండని. పట్టి లగ్నమునకు విఘ్నము చేసినఁ బాపమా? ఈ వివాహమునకు మొదటినుండి యన్యాయమే. కన్యా విక్రయము మొదటి పాపము. రెండవది విషమవివాహము. ముసలికోఁతికి వేషమువేసిన బాలుఁడగునా? ఇది మూఁడవది. కన్యా సమ్మతిలేకయే బలవంతముగ పెండ్లిచేయుట నాల్గవది. గోత్ర......

దీక్షిత.—(వామనుని నోరుమూసి బయటత్రోయును. వాఁడు విడిపించుకొనును).

శ్రీమంత.—తాళుఁడు. తాళుఁడు. కొంచెము తాళుఁడు. వామనా! ఇదిగో యీ సంభావన తీసికొనుము. (అని కంకీసరము తీసి యివ్వఁబోవును).

దీక్షిత.—(వలదని సైగచేయుచు దానిని తాను తీసికొని) ఆనందభట్టుగారూ! రండు. అక్రమ ప్రవేశము చేసినందుకు వీనిని పోలీసువారికి కప్పగింతము. పోలీసు వారినిఁ బిలుచుకొని రండు. (బాలశాస్త్రులు, దీక్షితులు, ఆనందభట్టు మొదలగువారు వామనుని బయట త్రోయుదురు).

వామన.—ఒక్కటే. కన్యావరుల గోత్ర మొక్కటే. కాశ్యపగోత్రము. (అని బిగ్గరగ నరచును).

దీక్షిత.—ఇద్దరిది ఒక్కటే పెండ్లిఅయిన తర్వాత. ఇప్పుడెవరు లేదనిరి? పిచ్చివాఁడు. జరుగని; అంతయు జరుగని.

(ప్రవేశము; అణ్ణోజీ, సుందరరాజ, వామనుఁడు, ఇద్దరు పోలీసువారు)

వామన.—ఆనందభట్టుగారూ! రండు. పోలీసువారు వచ్చియున్నారు. "అక్రమ ప్రవేశము" రండు. (అణ్ణోజీని చెయిపట్టుకొని) శ్రీమంతులవారూ! తమగోత్ర మేమండి? దయచేసి నిజము చెప్పండి. మీ కుమారుఁ డిదే ఇందున్నాఁడు.

శ్రీమంత.—నాది కాశ్యపగోత్రము. ఇప్పు డదేల?

వామన.—(సుందరరాజా జేయిపట్టుకొని) ఆనందభట్టుగారూ! మీ గోత్ర మేమండి? నిజము చెప్పండి మీ కుమారుఁ డిందున్నాఁడు.

ఆనంద.—నాగోత్రము కాశ్యపగోత్రము.

వామన.—వినుఁడు; సామాజికులందఱును చక్కఁగ వినుఁడు. ఆచార్యులవారూ! శాస్త్రులవారూ! దీక్షితులవారూ! వినుఁడు. మంచివివాహము చేయించుచున్నారు. నేను పిచ్చివాఁడను కదా? ఎక్కడ? దీక్షితులవా రెక్కడ? (అంతటను వెదకిచూచి) దీక్షితులవా రెక్కడను కనుపింపరే?

బ్రాహ్మణులు.—అన్యాయ మన్యాయము. మాకు గోత్రోచ్చారణయే చక్కఁగ వినఁబడలేదు. గోత్రము చెప్పునప్పుడెంత సందడి? ఏమివాద్యము? అయ్యో! ఎంత మోసము? ఎంతపాపము? మేమందఱము ఎదురుగ నుండఁగనే యింత మోసము చేసినాఁడే. మంచిదీక్షితులవారే. ఎక్కడ? వారెక్కడ?

వామన.—ఇంకెక్కడి దీక్షితులు? "శీఘ్రబుద్ధిః పలాయనం". అయినను వానిని విడువఁదగునా?

అప్పళా.—(స్వ) అదియేమోకాని అంతు మాదక్షిణకు చక్రము పడెను.

అందరు.—వానిని పట్టుదము. పట్టుదము. రండు.

(నిష్క్రమి)

శ్రీ

సుందరీ విజయము

పంచమాంకము - ప్రథమరంగము.

———:o:———

తిరువాన్మారు - వీధి.

ప్రవేశము అప్పయ్య దీక్షితులు,

అప్పయ్య.—ఏమి చేయవలయును ! పిల్లలను మహాకష్టము. అయిన గ్రహచారమో కాని మాయింట్లో నిరుపేదలకే బిడ్డలెక్కువ. ప్రతి సంవత్సరము యొకొక్క బిడ్డవంతున పుట్టుచున్నారు. గ్రహచారము చాలక ఒకసంవత్సరము కాశీ రామేశ్వరము యాత్రచేసివచ్చితిని. ఆ సంవత్సరము సంతానము లేకపోయినదని సంతసించితిని. మరుసటి సంవత్సరము ఇద్దఱుబిడ్డలు పుట్టవలయునా ! ఆ యిద్దఱును ఆడుబిడ్డలు. ఒకపిల్ల ఊరకున్న మఱియొకపిల్ల యేడ్చుచుండును. వేళకు అన్నములేదు. కంటికి నిద్రలేదు. మాయింట నెప్పుడును శంఖధ్వనియే.

సీ. బుడుతలకు నన్నంబు పెట్టెదమన్నను నింట
గీచిన బియ్యపు గింజలేదు
అంగడిలోనైన నప్పుతెచ్చెదనన్న
పుచ్చిన గవ్వైన పుట్టలేదు
కోడిపిల్లలంబోలె కొంపకులు కూంతుంద్రు
నన్నమన్న మటంచు నఱచుచుంద్రు
"తిరిగిద్రవ్యంబును తెమ్మ"ని రేపగల్
నాభార్య పోరుచు నన్నుతిట్టు

గీ. ఏమి చేయుదు నేనింక నెందుఁ బోదు
బీదతనమునబిడ్డలు వెయ్యటంచు
పలుకుసార్థక మాయె నో పరమపురుష!
ఏలపుట్టించితివి నన్ను నిందిరేశ!

అది యట్లుండని. ఈ నాఁడు శ్రీమంతుల పెండ్లియని తెలియక శ్రాద్ధమున కొప్పుకొంటిని. బ్రాహ్మణార్థమునకు పోవునప్పటికి వారియింటి వంటవాఁడు దొరకనందున సాయంత్రము నాల్గుఘంటలకు భోజనమాయెను. అందువల్ల పెండ్లి శ్రాద్ధము నొక్కసారియే జరిగెను. పెండ్లిముహూర్తము తెల్లవారి పెట్టి యుండిన నెంతబాగుగ నుండెను? పెండ్లి అయినవెంటనే శ్రాద్ధమగుచుం డెను. ఇంతకష్టపడినను అర్ధరూపాయ దొరకెను. రాహుకాలము వచ్చినది; లగ్నదక్షిణ దొరకునో లేదో?

(ఇద్దరు పోలీసువారు ప్రవేశించి మరుగున నిలుచుందురు)

ఏమి చేయవలయును? ఎంతలభించిన నంతేలాభము!

1 పోలీసు.—(స్వ) ఎంతైతే అంతేలాభము.

2 పోలీసు.—(స్వ) వీఁడే; వీఁడే యుండవలయును.

అప్పయ్య.—మేము కోరినంత దొరకవలయునన్న దొరకునా? దీక్షితులని యేమైన నెక్కువ యిత్తురా?

(పోలీసువారు ముందటికివచ్చి అప్పయ్యను పట్టుకొని)

1 పోలీసు.—అయ్యా, నీపేరేమి?

2 ,, నిజము చెప్పుము.

1 ,, ఎక్కడనుండి వచ్చితివి?

2 ,, ఎక్కడికి పోయెదవు?

1 ,, ఎప్పుడు వచ్చితివి?

2 ,, అంతయు సరిగ చెప్పుము. అబద్ధము చెప్పకుము.

అప్పయ్య.—(వణకుచు) తాళుఁడయ్యా; కొంచెము తాళుఁడు. ఎప్పుడు వచ్చితిని; ఎక్కడనుండి వచ్చితిని; ఎక్కడికి పోయెదను; ఎప్పుడు పోయెదను; నేనెవరు. అన్నియు నొక్కసారి యడిగిన నేనేమిచెప్పఁగలను? (స్వ) ఈపాడు ముండ కొడుకు లేల వచ్చిరి?

1 పోలీసు.—ఏమయ్యా అది; చెప్పుమంటే?

అప్పయ్య.—కొంచెము తాళుమయ్యా; అంతయు నొక్కసారియే యెట్లు చెప్పుదును?

2 పోలీసు.—చెప్పెదవా లేదా? ఊరక ఆలస్యము చేయకుము. నీపేరేమి?

అప్పయ్య.—అప్పయ్య.

1 పోలీసు.—అప్పయ్యయులేదు అమ్మయ్యయులేదు. దాచక చెప్పుము. నీ పేరేమి?

అప్పయ్య.—అయ్యో! అప్పయ్య.

2 పోలీసు.—మాకంతయు తెలియును లెమ్ము. వీఁడే. వీఁడే.

అప్పయ్య.—నేను కాదయ్యా; నేను కాదు.

1 పోలీసు.—ఏమికాదు; నీతల?

అప్పయ్య.—మీరనుకొన్నది. నాపేరు నిక్కము చెప్పితిని. అప్పయ్య.

2 పోలీసు.—మఱల ఆమాటే. నిశ్చయముగా నీపేరేమి చెప్పెదవా లేదా?

అప్పయ్య.—ఇంకేమి చెప్పుదును? నాపేరు అప్పయ్యదీక్షితులు.

1 పోలీసు.—సరే. నీకేమి ముట్టినది?

అప్పయ్య.—నన్నా? నన్ను మీరే ముట్టినది.

2 పోలీసు.—(మొదటివానితో) వీఁడే మసాధ్యుఁడురా!

అప్పయ్య.—కాదయ్యా; నేను కాదు.

1 పోలీసు.—ఊరక కూయకుము. మాకంతయు తెలియును లెమ్ము. మాకంతయు నివ్వవలసివచ్చును.

అప్పయ్య.—అయ్యా, నేను బీదవాఁడను; బహు దరిద్రుఁడను. నాయొద్ద నేమియు లేదు. ఇదిగో ఈ యర్ధ.

2 పోలీసు.—అదిగో! అర్ధము గిర్ధము మేమొప్పము; పూర్తియివ్వవలయును.

అప్పయ్య.—నాయొద్ద అర్ధరూపాయకంటె యెక్కువలేదు. అయ్యో! గ్రహచారమా! పెండ్లిసంభావన యేమియు దొరకకపోయినను మానెఁగాక చిక్కిన అర్ధరూపాయకూడ పోయెనే. అయ్యో! ఇదితప్ప నాయొద్ద నింకేమియులేదు. మీరు నన్ను చంపినను లేదు.

1 పోలీసు.—(అర్ధరూపాయ తీసికొని) వీఁడు మిక్కిలి యసాధ్యుఁడు. వీనిని పోలీసు స్టేషనుకు తీసికొనిపోవుదము.

అప్పయ్య.—అయ్యో! అయ్యో! (క్రిందపడును)

కూయుచుండ వానిని సహించితి. ఇప్పుడో జీవచ్ఛవంబనై, బ్రాహ్మణ్యము వాసి, కులమువాసి విడిచి, ద్విజపురంధ్రీమణిసమాజసమ్మేళనంబును త్యజించి, సహాసఖీ క్రీడా సల్లాప సౌఖ్యముల నావల ద్రోలి పరమ హేయ చండాల సద్రుశవర్తననై, కలకాలము నపకీర్తి రూప ప్రచండ హుతాశకీలలు దహింప, లోక నిందావాక్యశస్త్రంబు నను ఛేదింప, క్షణక్షణ పరివర్ధమాన పశ్చాత్తాప మహారోగము నను దినదినము నాశిల్లఁ జేయుచుండ నెట్లు జీవింతును? ఎట్లు తోడివారికి మోముఁ జూపుదు? ఎట్లు నూరటఁ గాంతు? హా! దైవమా! సకల ప్రాణి సముదయంబులఁ గాపాడు నీకును నేను భారమైతినా? కన్న తలిదండ్రులకు భారభూతనైతిని. ద్విజత్వమునకు భారభూతనైతిని. భూమికి భారభూతనైతిని. గతి చెడితిని. రెంటికిని దప్పితిని. హీననైతిని. మనుగడమానితిని. మాధవా! గోవిందా! ఆపన్నశరణ్యా! హాజనకా! హా! పురాకృత కర్మమా! హా జననీ! జననీ!

(మూర్ఛిల్లును).

నా —(కొంచెము గాలి విసరి) అమ్మా! సుందరి! ఊఱడిల్లుము. తల్లీ! నీకు మేము తలిదండ్రులము కాము. కఠిన కిరాతక హంతకులము. మా యట్టి నిర్భాగ్యుల గర్భమున నీవంటి సుగుణచరిత్ర, సౌందర్య విభాసిత, కుమారీ రత్నము జనింప నేల? అకటా! నిన్ను చేపట్టిన వాని చెంత నీవు సౌఖ్యమును నొందుచుండ నొక్కనాఁడైనను నా పాపి కన్నుల చూడనైతిని. మా కెక్కడలేని ధనలోభమేల జనించె? ఆ దురాత్ముఁడగు దీక్షితుఁ డేల దాపురించె? ఈ శ్రీమంతుఁ డేల మాకు పగదాయ యై వచ్చె? ఏమియుఁ దెలియని పసిబిడ్డకు నింతటి సంకటము కలిగించిన మా యట్టి చండాలు లుందురే?

(అనుబంధము: 27)

సుందరి.— మాతా! నాయాశవిడువుము. హతాశయగు పరమ పాతకినినగు నేనొక్కతె దుఃఖించు టటుండ తలిదండ్రులను నపార శోకజలరాశి ముంచెడిదాన నయితిఁ గదా? మీరు సుఖింపుఁడు. నేను జీవితముఁ బాసెదను. నాసోదరుఁడున్న వాఁడు గదా; వానిని జూచి అంతయు వాఁడేయని యెంచి యూరటనొందుఁడు. నేను మీకు జనింపలేదనియే భావించుకొనుఁడు. నావిజయుఁడు వచ్చిన నామాటగా తన కాశాభంగము గలిగించినందులకుఁ దగుఫలము ననుభవించితినని చెప్పుము. మంజరికి, నాప్రియమంజరికి తన యుపకృతి కెన్నఁటికిని మఱవనని చెప్పుము.

సీ. అమ్మరో! విజయుండు నరుదెర "సుందరి
తలఁచె నిన్న"ని చాల పలుకరమ్మ
మీగర్భమునఁ బుట్టి మీఋణంబునుఁ దీర్ప
బూనితి నది కాకపోయెనమ్మ
రెంటికి చెడినట్టి రేవణనై యెట్లు
నీభూమి నీకచరియింతునమ్మ
జననిరో! నాయట్టి చండాలిని తనయఁ
యుంచిన మీకపకీర్తి యుండునమ్మ

గీ. తల్లి! నాయపరాధముల్ తలఁపకమ్మ
చెలుల కక్కడి వార్తను దెలుపుమమ్మ
పరమపురుషుండు మిమ్ముఁగాపాడునమ్మ
మాతః! యీభూమినన్నింక మఱవుమమ్మ.

పోమా.—సుందరీ! అట్లనకుము. ఇదియంతయు నాదోషముకాని వేఱుకాదు. అయినను మించిపోయినదేమి? వివాహము సమాప్తము కాలేదు. నేనంతయు విచారించి కార్యము చక్కఁబెట్టెదను. తల్లీ! నీవింటిలోనికిఁ బొమ్మ. విజయునితో మాటలాడి యేవిప్లవమును రాకుండ చేతును పొమ్ము. ఊరడిల్లుము. నేనును వచ్చెదను రమ్మ. (నిష్క్ర—

(ప్రవేశము; ఆనందభట్టు)

ఆనంద.—అయ్యో! ఇదియేమి గ్రహచారము? ఈవామనఁ డెందుండి వచ్చెను? కొంచె మాలస్యముచేసి వచ్చియుండిన సప్తపది ముగిసిపోవుచుండెను. అంతలో నింతకావలయునా? • ఈ శ్రీమంతుఁ డెన్నిసొమ్ములు, ఎన్నివస్త్రము లిచ్చినాఁడు; ఎంతద్రవ్య మిచ్చియున్నాఁడు. ఇవియన్నియు మఱల నేనతని కివ్వవలసివచ్చును కదా? ఇవ్వను; ఇవ్వను. ప్రాణమైన నిచ్చెదనుగాని వీనినివ్వను. మాదీక్షితుఁడుండ నాకేమిభయము? అంతయు సమంజసము • చేసియుండును. ఈ రాత్రి యెట్లైనను చేసి సుందరినిమాత్రము శ్రీమంతుని వెంట మైసూరికిఁ బంపివేసిన నంతయు నచ్చట జరుపవచ్చును. దీక్షితుఁడు కూడ పోవునఁట. రెండుదినములు తాళి మేమును పోయి అంతయు ముగింప

వచ్చును. ఎవరితోడను చెప్పక యీ కార్యము చేయవలయును. ఇంక నా యిల్లాలి అభిప్రాయ మెట్లున్నదో తెలిసికొనియెదను. నా భార్యమాత్రము దీనికి సమ్మతించిన సన్నియు జరిగి పోవును. దీక్షితులు మంచి యుక్తిచేసినారు. ఎవరులోపల. రాజా! రాజా!

(ప్రవేశము : సోనూబాయి)

సోనూ.—ఏమి పిలిచితిరి? రాజా యింటిలోలేదు. మరేమి విశేషము? మనసుందరి యవస్థయేమి? పెండ్లి అయినట్లా కాదా? అందరు విఘ్నమాయెనని చెప్పుచున్నారు.

ఆనంద.—(నవ్వుచు) ఈ జనులెంత యవివేకులు! వీరి కెంత కడుపుమంట! నేను మొదటనే చెప్పియుంటినే; వీరందరును కలిసి యిట్లు చేసిరి. ఏమి దుర్మార్గులు! మా పుణ్యవశమున పెండ్లి ముగిసిన వెంటనే వచ్చిరి. కొంచెము ముందుగా వచ్చియుండిన నెంత ప్రమాద మగుచుండెను! ఎన్ని సొమ్ములు! ఎన్ని వస్త్రములు! ఇవి యన్నియు మఱల వారి కివ్వవలసి వచ్చుచుండెను. దైవానుగ్రహమున కార్యము ముగిసిన వెంటనే వచ్చినది క్షేమ మాయెను.

సోనూ.—ఏమి; యేమి? పెండ్లి యింకను సంపూర్తి కాలేదంట. అంతయు విఘ్నమై నందున నిలచినదంట!

ఆనంద.—ఎవరుచెప్పిరి నీకు? తలపై బియ్యపుగింజలు పడి తాళిబొట్టు కట్టినతర్వాత ఇంకను పెండ్లి అయినదా యని సందేహామా? ఎవరైనను నవ్వెదరు. ఇది యంతయు అసూయ. ఇంక కొన్ని మంగళకార్యములు మాత్రము జరుగవలెను. వాని నన్నిటిని మైసూరులో జరుపవచ్చును. కొంచెము నీవిటురమ్ము. (సోనూబాయి కొంచెము దగ్గఱకువచ్చును) ఎవరితోను చెప్పకుము; బహు రహస్యముగా జరుపవలయును. సుందరితోకూడ చెప్పకుము; దానితో చెప్పిన మంజరితో చెప్పును; మంజరి అందఱికిని చెప్పును. ఈరాత్రి మనసుందరిని శ్రీమంతులవారి వెంట మైసూరునకు పంపవలయును. ప్రక్కయూరువఱకు మోటారుబండిలో పంపవలెను. అక్కడ రైలెక్కి మైసూరికి పోవుదురు. వారివెంట మన దీక్షితులుకూడ పోవును. అందఱును ఆయూరు చేరినతోడనే మనమును పోవుదము. అక్కడనే అన్నికార్యములు జరుపుదము. గృహప్రవేశమున కెట్లును పోవలసియుండెగదా? ఇప్పుడే పోవుదము. మన ఖర్చుకుగాను శ్రీమంతులే ఇన్నూఱు రూపాయ లిచ్చియున్నారు. అక్కడ మన కింకను మర్యాద జరుగగలదు.

సోనా.—అబ్బ! ఈజను లేమేమో చెప్పిరి. ఎంత కడుపుమంట వీరికి! లగ్నము మాత్రము ముగిసెంగదా యింకేమి! శ్రీమంతు లెంతభాగ్యవంతులు! మన సుందరి కేమియు భయము లేదు.

ఆనంద.—ఇంకేమిభయము? మనసుందరిని కొంచెము సమాధానము చేయుము. ఎవరికిని యీరహస్యము తెలుపకుము. పొమ్ము. ఇంతలో నే నంతయు సరిచేసెదను. బహురహస్యము. హెచ్చరిక.

సోనా.— (నిష్క్ర)

ఆనంద.—అబ్బ! ఇంక భయములేదు. ఇది నామాటలను నమ్మినది. ఇంక అంతయు సరిచేయును. మాయింటిని వామనుఁడు మొదలగువారు కాచుచుందురేమో! కాఁబట్టి సుందరిని మంజరియింట నుంచెదను. అక్కడనుండి రాత్రి మాయింటికి పిలుచుకొనివచ్చెదమని చెప్పి బండి నెక్కించి ముందటి యూరికిఁ బంపెదను. అందఱిని మోసగించినట్లగును. వారెక్కడ నుండునదియు తెలియకుందురు. సుందరికి కొంచెము దేహాయాస మైనదని యూరి వారందఱికిని చెప్పెదను. తర్వాత వారేమి చేయుదురో చూచెద.

(నిష్క్ర)

శ్రీ

సుందరి విజయము.

షష్ఠాంకము - ద్వితీయరంగము.

:o:

జోలార్పేట రైల్ స్టేషన్.

(ప్రవేశము: రైల్వే పోలీసు ఇన్‌స్పెక్టరును కొందఱు బంట్రోతులును).

ఇన్‌స్పెక్టర్.—ఛబులారా! మీరందఱును మిక్కిలి హెచ్చరికతో నుండవలెను. నే నిప్పుడు చెప్పఁబోవువారినందఱిని నిర్బంధమున నుంచవలయును. (కాగితము చూచి చదువుచు.)

(౧) "అప్పాజిరావు; మైసూరు శ్రీమంతుఁడు; వయస్సు అఱువదిరెండు; చూచుటకు నలువదిసంవత్సరములవానివలె నుండును. కొంచెము చామనలుపు. మీసములకు రంగు వేయఁబడినందున నల్లఁగనుండును. కృత్రిమదంతములు పెట్టుకొనియుండును. సుమారు ౫½ అడుగులయెత్తు. పలుచనివాఁడు. చెవులలో వజ్రపుపోగులున్నవి. బహుశః రెండవతరగతిలో నుండును. తంజావూరుప్రక్కన స్టేషన్ నుండి మైసూరికి పోవుటకు టిక్కెట్టు తీసికొనియుండును."

(౨) "నాగూబాయి. విధవముండ. అప్పాజిరావు చెల్లెలు. ఆయన వెంటనే యుండును." ఆమెను విడిచిపెట్టవలెను.

(౩) "సుందరీబాయి; పదునైదేండ్లపడుచు. తండ్రిపేరు ఆనందభట్టు. మంచి రూపవతి."

(౪) "కామేశ్వరదీక్షితులు. సుమారు ౪౦ సంవత్సరముల వయస్సు. కొంచెము నలుపు చాయ. సుమారు ౫½ అడుగుల యెత్తుండవచ్చును. లావుగా బలిసియుండును. పొగడైనమీసములు; రంగు వేసినందున నల్లఁగ నుండవచ్చును. వైదికబ్రాహ్మణుఁడైనను చూచుటకొక గొప్పయుద్యోగస్థునివలె నుండును. ఎట్టియుడుపులు ధరించియుండునో చెప్పుటకు వీలు లేదు". ఇతఁడే ముఖ్యుఁడు. ఇతఁడు చిక్కకయున్న నేరము రుజువుకాఁబడదు. కావున నితనిని పట్టినవారికి మంచిబహుమానము దొరకును.

హెడ్ కానిస్టేబిల్! ఈ ఖైదీని కనిపెట్టి హెచ్చరికతో నుండుము. నేను చెప్పిన కుర్తులను చూచి కార్యము జరుపవలెను. సిద్ధముగా నుండుడు. స్టెడీ; రైట్ అబౌట్ టర్న్; మార్చ్; Steady; Right-about turn March.

అందఱు నిష్క్ర—,

(ప్రవేశము; ప్లేగు ఉద్యోగస్థులు వెంకటరామ అయ్యర్; నారాయణస్వామి అయ్యర్; వైద్యనాథ అయ్యర్; గోవిందస్వామి నాయుడు; ఒక డాక్టరును.)

డాక్టర్.—వైద్యనాథయ్యర్! మీరు చేయు అశ్రద్ధవలన మాకు మాట వచ్చుచున్నది. నిన్నటి దినము కోయంబుత్తూరునుండి వచ్చినవారికి ఇద్దఱికి ప్యాసుపోర్టు (Passport) ఇచ్చితిరికదా! వారు కనబడనే లేదు; వారి పోలికలుగలవారే కానరారు. మీ రేల వారివెంట పోలీసువారిని పంపలేదు?

వైద్యనా.—మే మేమి చేయుదుమండీ? పోలీసువారిని వారివెంట పంపితిమి. వారు వారిని విడిచియుండవలెను. ప్రశాంతికైమున! అట్లుగాయి ఉండియుండ వచ్చును.

డాక్టర్.—బాగున్నది. మీరు పోలీసువారిపైన చెప్పుదురు. వారు మీపైన చెప్పుదురు. మధ్య మాకు వచ్చినది యీ కష్టము.

వెంకట.—మే మేమి చేయుదుము? ఇప్పుడు న్యాయమునకు రాక పోకలేదండి? వారిని పిలుచుకొని వచ్చిన మేము కష్టపడితిమి.

డాక్టర్.—ఒహో! చాల బాగున్నది! వారిని పిలుచుకొని వచ్చిన తిరుగా మీరు గుర్తించునదేమి? నారాయణస్వామయ్యర్! ఇక్కడకు రండి. దీనికి మీరేమి ప్రత్యుత్తర మిచ్చెదరు? నిన్నటి దినము నలుగురికి ప్యాసుపోర్టు యిచ్చితిరో విడిచి పెట్టినారంట నిజమా?

నారాయణ.—అబద్ధమండి. ఇదియంతయు పోలీసువారు పుట్టించినారండి. అందఱికిని ఇచ్చినాము.

డాక్టర్.—సరే; అదియుండనీ. పునహాదేశమునుండి భార్యాభర్తలిద్దరు వచ్చియుండిరట. ఏమియు నమానము లేనిదే వారిని ప్లేగు కుడిసెయందు ఖైదుచేసి ఇంకొక గుడిసెకు పంపినారనియు, ఇప్పటివఱకును వారి పోలికయైనను చిక్కలేదనియు తంతివచ్చినది. ఏమిసంగతి?

వెంకట.—అది గోవిందస్వామి యిలాకా. మాకు తెలియదండి.

గోవిందు.—అవునండి. మొదట నాకుమారునకు ప్లేగు తగిలినది. కావున వానిని ప్లేగు గుడిసెకు పంపితిమి. భార్యను వేరొక గుడిసెలో నుంచితిమి. ఆమెకును ప్లేగు తగిలెను. ఆమె ప్లేగు గుడిసెకు తీసికొని పోవునంతలో చనిపోయెను.

డాక్టరు.—సరే. అయిన ఆమెపైన నగలుండెనట నే, అవి యేమైనవి?

గోవిందు.—"నగలు!" నగ లేమియు నుండలేదండి.

డాక్టరు.—ఇది మిక్కిలి యనుమానాస్పదమైనది. మీ యందఱిపైనను రిపోర్టు వచ్చినది. మీ యదృష్టము.

గోవిందు.—నే నేమి చేయుదునండీ! ఇదియంతయు పోలీసువారి కృత్యము.

డాక్టరు.—మీరందఱును ఒకవాఁడు కాకున్న నొకవాఁడు జైలునకుఁ బోవువారే. నిన్నటిదినము ఇద్దరు వర్తకులు తమభార్యలతో వచ్చియుండఁగా వారందఱికిని ప్లేగు తగిలినదని ప్లేగుగుడిసెకుఁ బంపి వారియొద్దనున్న నగలు రూపాయలు అపహరించి వారి పాలకుదమ లేకుండఁ జేసినారఁట గదా?

గోవిందు.—అయ్యో! అయ్యో! ఏ మన్యాయమండి! ఏమి యన్యాయము! వెంకట రామయ్యగారు ఇచ్చినారండి. ఇది యంతయు సర్వథా అబద్ధము. మిక్కిలియను రాకను. అంతయు పోలీసువారి కుట్ర.

వెంకట.—నేను ఎక్కడను రాలేదండి. వచ్చిన వారందఱికిని ప్యాసుపోర్టు ఇచ్చియే యున్నాను.

డాక్టరు.—మీ సంగతి యటుండనిండి. రిపోర్టు వచ్చినది. పెద్ద కేసు అయినది. మీరే జవాబు చెప్పవలయును. అదియటుండని. మైసూరు అప్పాజిరావు, సాకుబాయి, సుందరీబాయి, కామేశ్వరదీక్షితు లను నలుగురు తంజావూరు ప్రక్కనుండి మైసూరికి పోవువారు ఈ రైలులో వచ్చెదరు. వారిని మీరు పోలీసువారికి ఒప్పగించవలయును. పోలీసు సూపరింటెండెంటువద్దనుండి మాకు తంతి వచ్చినది. హెచ్చరికతో పనిచేయవలయును. లేడీ డాక్టరుతో కూడ చెప్పవలెను. జాగ్రత్తగా నుండుఁడు. పొండు. (అందఱు నిష్క్రమింతురు.)

(ప్రవేశము: స్టేషన్ మాస్టరు, పోర్టరులు)

స్టేషన్.—పోర్టర్! బెల్. బెల్.

పోర్టరు.—(గంటకొట్టును). (ప్రయాణికులు; ప్లేగు ఉద్యోగస్థులు; ఒక త్రాటిని పట్టుకొని పోలీసువారు; పోలీసు ఇన్స్పెక్టరు; పోలీసువారు; డాక్టరు; లేడీ డాక్టరు; టికెట్ కలెక్టరులు; కూలివారు కాచుకొనియుండ రైలువచ్చును.)

కూలివాడు.—కూలి; కూలి.

పిడాతాండి ; పీస్తాతారండి.

పాల్; పాః.

బీడీ; సిగరెట్; కత్తెర సాకు.

బిస్కట్; సోడి.

కలకండ; కలకండ.

బొమ్మలు; బొమ్మలు.

మసాలవడె; మురుక్; సుంకేల్.

సోడా; లెమనేడ్.

మొగలిపచ్చెండు; మొగలిపచ్చెండు.

పేపర్; మద్రాస్ టైమ్స్ (Madras Times); న్యూ ఇండియా (New India); సౌత్ ఆఫ్రికన్ న్యూస్ (South African News); గాంధీస్ ప్యాసివ్ రెసిస్టెన్స్ (Gandhi's Passive Resistance); ఒన్ అణా సార్; ఒక్క అణా (One anna Sir, One anna); రైల్వే గైడ్ సార్; రైల్వే గైడ్ (Railway Guide Sir, Railway Guide).

ఐసుఖానా; కేలంజముఖానా; ఈరోడ్ ఐసుఖానా.

(ఈవిధముగ పలువురు వ్యాపారము చేయుచుందురు)

(ప్రవేశము; మువ్వురు బిచ్చగాండ్రు)

1-వ బిచ్చ:—కన్నులెయనివా; కన్నులె. ఒకపైసా కాపడుంగో సామీ ఒకపైసా.

2-వ బిచ్చ:—కాలిల్లె అయ్యా; కాలిల్లె. రైలుకీదే కాల్ పోచి. ధర్మంచెయ్యుంగో సామీ; ధర్మంచెయ్యుంగో.

3-వ బిచ్చ:—

(అనుబంధము 28)

(పోలీసువారు తలుపులు వేయుదురు)

1-వ ప్రయాణి.—అయ్యా! బీగంచెయ్యి. పోర్టర్! బీగం.

పోలీసు.—అఱవవద్దయ్యా! అఱవవద్దు.

2-వ ప్రయాణి.—(బండినుండి దిగుచుండును)

పోలీసు.—ఏయ్. యెవరక్కడ దిగేది? ఎక్కు; లోపల పో.

(అని వానిని లోపల త్రోయుచుండు)

2-వ ప్రయాణీ.—ఏ. పోలీస్! తాకుతావా?

పోలీసు.—పో పో. లోపల పో. అరవవద్దు (వానిని లోపల త్రోసి తలుపుమూసి బీగము వేయును.

3-వ ప్రయాణీ.—పోర్టర్! పోర్టర్; కూలీ! కూలీ!

పోలీసు.—నిలువవయ్యా; యెందు కరుస్తావ్. లోగా పడియుండు; ప్యాసుపోర్టు లివ్వని.

దిగండి; దిగండి; అందరు దిగండి (అనగా కొందరు తమసామానులను తీసికొని దిగుచుండ), ఏ! నీ సామాను లుండనీలే. దిగండి. సామాను లెక్కడ పరిగెత్తిపోవులే. దిగండి. (అందఱును దిగి, వంకర వంకరగా నిలుచుండుదు) అందరు సరిగా నిలవండి. వరసగా నిలుచుకోండి.

4-వ ప్రయాణీ.—ఇదేమి తంటు; పోదు. కవాతు చేయించుచున్నారే?

ప్రయాణీ స్త్రీ.—అయ్యా! పోలీసయ్యా! చూడయ్యా. ఈ ముసవాడు పైన పడుచున్నాడయ్యా. కొంచెము దూరము నిలవనయ్యా.

పోలీసు.—దూర మేమి దూరం? బండిలో దూరమే కూర్చొని ఉంటివా? అటువంటి అమె రెండోక్లాసులో రావలె.

స్త్రీ.—(స్వ) ఈ ముండకొడుకుల కేమి గర్వము?

ఒక బాలుడు.—(ఏడ్చుచు అయ్యా! అయ్యా! ఈ ముసలివాడు నా కాలు తొక్కినాడయ్యా. కాలు తొక్కేను.

పోలీసు.—ఊరకుండు. అరవవద్దు. డాక్టర్ వస్తారు. అరవవద్దు.

బ్రాహ్మణుడు.—అయ్యా! పోలీస్! ఇతడు చూడయ్యా చుట్టతాగి పొగ విడుచుచున్నాడు.

పోలీసు.—నోరు ముయవయ్యా! నీ అబ్బసొంటు యేమిపోయినది పొగవిడిస్తే? ఆయన దుడ్డుపెట్టి ఆయన తాగుతాడు. నీకేమయ్యా? నీకు సరిపడకపోతే ముక్కు నోరు మూసుకో. అరవవద్దు డాక్టర్ గారు వస్తారు.

(ఇద్దరు బాలురు వరుసను ముందుగా నిలుచుండి యుందురు.)

పోలీసు.—సరిగా వరుసగా నిలువండి.

1-వ బాలుడు.—పో. పో. వరుసంట; మహావరుస. నానెసెన్సు. (Nonsense.)

పోలీసు.—ఏమి బెదరిస్తావు? సరిగా నిలవండి (అని త్రోయబోవ),

షష్ఠాంకము, ద్వితీయరంగము.

లేడీ డాక్టరు.—ఏమో, వక్రము. ఇంపర్టినెన్స్. Impertinence. నీ పని చూచుకొనుము.

(ప్రవేశము: పోలీసు ఇన్స్పెక్టరు)

ఇన్స్పెక్టర్.—పోలీసువారికి రిపోర్టులు వచ్చినవి 222 నంబరుగా.

(డాక్టరు వరుసగా అందరికేసి చేతులు పెట్టి చూచును.)

పోలీసు.—హాండీ; అందరు లోపల కూర్చోండి. బండిపోతున్నది. డాక్టరు, పోలీసు ఇన్స్పెక్టరు, పోలీసువారు రెండవక్లాసు బండిదగ్గర నిలువబడి

డాక్టర్.—అప్పాజిరావు, నాగూబాయి, సుందరీబాయి, వీరందరు క్రిందదిగండి.

ముసుగుతో దిగుదురు

ఇన్స్పెక్టర్.—అయ్యా! మీ పేరేమండీ?

అప్పాజి.—నా పేరు అప్పాజిరావ్ శ్రీమంత.

డాక్టర్.—సరే. మీరు తంజావూరునుండి కదా వచ్చుట?

అప్పాజి.—ఔను.

ఇన్స్పెక్టర్.—అక్కడనే గదా టిక్కెట్లు తంజావూరినుండి తెచ్చిరి? సుందరాంబకుకూడ మీతో ఉన్నదా?

అప్పాజి.—ఔను. మేము పెండ్లిచేసికొనినాము. ఆ సుందరికి నేను, మా బావ. మా చెల్లెలు పోయియుండెను. ఇప్పుడు మైసూరికి పోవుచున్నాము.

ఇన్స్పెక్టర్.—సరే. మీరు కొంచెము ఉండండి. మీతో మాట్లాడవలెను.

లేడీ డాక్టర్.—నాగూబాయిని పరీక్షించి, సుందరిని కొంచెము ప్రక్కకు పిలువవలెను. (ముసుగువేసికొని తలవంచుకొనియుండు సుందరిని చూచి, అమ్మాయీ! నీ పేరేమి?

సుందరి.—సుంద......(అని ఆగును.)

లేడీ.—ముసుగు తీయండి. బాగా వినబడదు. సుంద...ఏమి?

సుందరి.—(ముసుగు తీయకయే) సుందర......

లేడీ.—ఏమి మీకు తెలుగు తెలియదా? ఆ క్లైలె చేయుచున్నారు!

నాగు.—(దగ్గర వచ్చి) అమ్మా! క్రొత్తపెండ్లికూతురు. సిగ్గుపడుచున్నది. చిన్నది. కండి నే నంతయూ జెప్పెదను.

లేడీ.—మీ రూరకుండండి. మౌనముగ నిలువండి.

నాగూ.—ఇ దేమి కేడు.

ఇన్స్పెక్టర్.—ఊరక నోరుమూయుమమ్మా. అనవసరము.

అప్పాజి.—ఏమండీ ఇది అన్యాయము? గృహస్థుల నిట్లు చేయుచున్నారు! రెండవ క్లాసులో నుండుట మీకు తెలియదా? మైసూరికి రిపోర్టుచేసెదను.

ఇన్‌స్పెక్టర్.—అది యంతయు నుండనీ స్వామీ; నేను మిమ్ము కొన్ని ప్రశ్నలడిగెదను; వాటికి సరియైన జవాబు చెప్పండి.

(ప్రవేశము: ఇద్దరు పోలీసువారు)

పోలీసు.—సార్! రైలంతయు పరీక్ష చేసితిమి. ప్లేగు గుమాస్తాలు కూడా ప్రతి మనిషిని పేరు అడిగినారు. ఆ దీక్షితులు మాత్రము చిక్కలేదు. వారి చహరా గల మనిషియే లేడు. వారు బహుశః వెనుకటి స్టేషనులోనే దిగియుండవచ్చును. లేదా యీ రైలులోనే రాలేదేమో?

ఇన్‌స్పెక్టర్.—బాగుగా గాలించినారా? అయిన వాడు ఫస్ట్‌క్లాస్ కె. డి. (First class K. D) గా నుండవలెను.

2-వ పోలీసు.—నేను టెలిగ్రాఫ్ (Telegraph) మనిషి వేషము వేసికొని తంతి కవరు చేతపట్టుకొని "కామేశ్వరదీక్షితులు; కామేశ్వరదీక్షితులు" అని అరచితిని. ఎవ్వరును పలుకలేదు.

ఇన్‌స్పెక్టర్.—సరే. మంచియుక్తి చేసితిరి. ఉండనీ. ఇంక వీరిని విచారింతము.

లేడీ.—(సుందరి ముసుగు తీయుచు. మగవాడుగా కన్పించును) ఓ! పోలీస్. ప్రమాదము. ప్రమాదము. మగవాడు ఆడువేషము వేసుకొన్నాడు. ఆడదని యనుకొని వీనిని తాకితిని! సిగ్గుచేటు. ఎంత మోసము!

సుందరి.—(చీర విప్పివేయును. సుందరబాలుడగును. అంతయును ఆశ్చర్యము నొందెదరు. సుందరరాజని యెఱిగి శ్రీమంతులు, నాగాబాయి ఆశ్చర్యము నొందెదరు.)

ఇన్‌స్పెక్టర్.—సరి. అంతయు తెలిసెను. స్వామీ! తమ యొక్క చిన్నపిల్లను ఆమె సమ్మతి లేక యెత్తుకొని వచ్చితిరని తమపైన ఫిర్యాదు చేయబడినది. తంజావూరునుండి టెలిగ్రాము వచ్చినది. మిమ్ములను తంజావూరికి పంపవలెనని మా సూపరింటెండెంటు మాకు ఉత్తరవునిచ్చినారు. కాబట్టి మీరు మరల తంజావూరికి పోవలెను.

అప్పాజీ.—(స్వ) అయ్యో! గ్రహచారమా! నా దురదృష్టమున కేమందును! నా ధనమంతయు నాశనమైనను కన్య దొరకెనుగదాయని సంతసించితి. కన్య లేకపోయెగాని దొంగతనము మాత్రము మెడకి వచ్చెను. చింతించి యేమి ప్రయోజనము? అయిన కొంచెము మేలు. సుందరరాజు వేషము వేసికొనినందున నాపై నపరాధమేమో లేదు (ప్రకాశముగ) ఇన్‌స్పెక్టర్ గారూ! మీరు చెప్పినట్లు మాయొద్ద పిల్లయే లేదు కదా! అట్లుండ మాపై నేరమేమున్నది? నేనేల తంజావూరికి పోవలెను?

ఇన్స్పెక్టర్.—[illegible]
[illegible] శ్రీ వేషము [illegible]

[illegible].—[illegible]
[illegible]

ఇన్స్పెక్టర్.—[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ఈ పిల్లవాండు శ్రీవేషము [illegible]
[illegible]
[illegible] తంజావూరికి [illegible]
[illegible]
[illegible] తంజావూరి [illegible]

[illegible].—[illegible]
[illegible]
[illegible]
తెలియకున్నది. [illegible]

[illegible].—ఏమి చేయవలెను ! [illegible]
ద్రవ్యనష్ట [illegible] తెలియకున్న [illegible]
ఈపిల్లవాండెంత [illegible]
పంచుకొని యుండెను. [illegible]
[illegible] పెద్ద [illegible]
అసహ్యము.

ఇన్స్పెక్టర్.—పొండు పొండు. ఆ వైపున తంజావూరు [illegible]
ప్రొద్దైనది. [illegible] 222 [illegible] తంజావూరు [illegible]
[illegible] ఒప్పగించి రావలెను. జాగ్రత్త. పొండు. [illegible]

శ్రీ

సుందరీ విజయము.

―:౦:―

సప్తాంకము - తృతీయరంగము.

వీధి.

(ప్రవేశము; మహమ్మదీయ వేషమున దీక్షితులు)

(అనుబంధము. 29)

కీక్రీత.— (గడ్డమునుతీసి) ఎట్టికార్యములయందును దీర్ఘాలోచన యుండవలయు. ప్రపంచమున మోసమువలననే మోసమును జయింపవలయు. ఇట్లగునని తెలిసియే, అప్పాజీరావు మొదలగువారు రైలెక్కినస్టేషనులో నేను ఎక్కలేదు. వారు పోవు ఊరికి సైతము నేను టిక్కెట్టుతీసికొనలేదు. ఒకవేళ నాచహరాకలన నన్ను గుర్తుపట్టెదరేమోయని యీ తురకవానివేషము వేసికొనినందున నన్నెవ్వరును గుర్తింపజాలకపోయిరి. నాచహరాను సైతము తెలిపివారుకదా! నేను తొలుతనే జాగ్రత్తపడి యిట్లు చేయకయుండిన నెంతప్రమాద మగుచుండెను? ప్రమాదమేమి? నే నేమినేరము చేసియున్నాను? అయిన నేను తీసికొనిన ద్రవ్యమంతయు మరల నియ్యవలసి వచ్చుచుండెను. తుదకు నా సంభావనకూడ లేకపోవుచుండెను. ఆ వామనునిదయచే నాకు కంఠసరము బహుమానము దొరకెను. నా సంభావన యంతయు నాకు లభించినట్లయ్యె. పాప మా శ్రీమంతుఁడు చాల నష్టపడెను. అయిన, దానికి నే నేమి చేయుదును? ఎట్లైనను చేసి సప్తపది ముగింపవలయునని యుంటిని. అది కాలేదు, ప్రతి యొకటియు మోసముపైననే జరుపవలసివచ్చెను. అస్తిభారస్తో భద్రము లేదు; ఏమి చేయనగును? ఆనందభట్టు ఎంతమోసము చేసెను? (యోచించి) అట్లుండదు; వామనుడు అతనిని కూడ మోసగించి యుండును. శ్రీమంతులను తంజావూరికి పంపుటలో నెవరికి లాభము? అతఁడు మైసూరు చేరియుండిన

నందడికిని లాగనేమి, సుందరి మెల్లుగ తంజావూరిలోనే పొంచగా నా
నాడు జూచి సుందరిని శ్రీమంతుఁడు వలచుకొనిపోయినాఁడట. నందియము
వలన, ఆమెను నగల రక్షించుటకై చేసిన యుక్తి నాకు తోఁచుచున్నది.
ఎట్లైన నాకేమి? శ్రీమంతుని కేనా సుందరి లభించును. అంతవరకైనా
తన కిచ్చిన ద్రవ్యమును, నగలను నగల శ్రీమంతుని కిచ్చును. నాకేల వాని
చింత? నేను మాత్రము తంజావూరి కిప్పుడు పోరాదు. వివాహమునకు ముం
చిన పిమ్మట ఊరు చేరెదను. ఈ యూరిలో దేవాలయ మున్నదేమో!
ఊరు పోరాదు. కూడదు; కూడదు; పోలీసువారు గుర్తింతురు. ఇట్లే
తిరువణ్ణామలకు పోయెదను. అందు తేజోలింగము కలదు. మహాక్షేత్రము.
అందు పోయి ప్రతిదినమును, త్రికాలములయందును దర్శనము చేసికొనుచు
కొన్ని నాళ్లుండి అన్ని పాపములను పోఁగొట్టుకొని మరల ఊరు చేరెదను.

(నిష్క్ర.)

శ్రీ

సుందరీ విజయము.

సప్తమాంకము - ప్రథమరంగము.

తంజావూరు - వీధి.

(ప్రవేశము: వామనుడు.)

(అనుబంధము. లేదు)

వామనుడు— ఆహా. ఏమాశ్చర్యము! ఈ దీక్షితుని యుక్తియు శక్తియు లోకమున కెక్కదగిన వందునే! అయిన లోకవంచనమహాకార్యమునకు బూని యుండుట వలన పరిహాసయోగ్యుడని గణింపవలసివచ్చెను. మా ప్రయత్నము లన్నియు వారి యెడల నిరర్థకములు. ఎంచినసమయముననే మాయ మాయెను. ఎందు వెదకినను కానరాలేదు. వారియింటికి పోయి చూచిన వారివిద్యార్థులు తప్ప నెవ్వరును కానరాలేదు. ప్రప్రథమముననే యిది యున్నియు నేర్పాటు కాబడి యుండెననుటకు సందియము లేదు. పలాయనమునకు సిద్ధముగా నుండుకొనియుండె కాబోలు. ఎంత జాగ్రత్తతో నున్నను, ఎవరికి తెలియక ప్రియంతుడు తాను గోప్యముగానే కాక సుందరిని సైతము వెంటబెట్టుకొని మైసూరికి పోయినాడు. అన్ని కార్యములు నక్కడనే ముగింతురు కాబోలు. ఏమి చేయవలయు? కన్న తల్లిదండ్రులే తమ పిల్లల గొంతుకోయ నెంచిన తప్పించు వారెవరు? నగలు, వస్త్రములు, ఇవన్నియు మరల నియ్యవలసివచ్చునని యిట్లుచేసియుందురని నా నమ్మకము. దీక్షితుడే దీనికి సహాయము. ఆహా! ఇంకేమి చేయనగు? “శ్రేయాంసి బహువిఘ్నాని” యన్నట్లు నన్నియు శుభములు బహువిఘ్నాహతములు. కలియుగమున ధర్మమునకు జయముండ దనుటకు యథార్థమాయెను. ఆజ్ఞాలోటియు సుందరరాజును ఇంకను రాలేదు. నా కెట్టి నిద్ర వచ్చెను! నిర్భాగ్యులకు పెద్ద యొక్కరి యాచన నిక్కము ఉదయమున నైత్యే స్టేషనుకు పోవలెనని వాంఛించెను. వారందరు పోయియుందురు. విజయుడు

గ్రామమునుండి వచ్చి యుండును. నేను గూడ వెదకుచు ఒకచో కష్టపడుచు న్నున్నది.

(ప్రవేశము అణ్ణోజీ, విజయుండు)

అణ్ణోజీ.—విజయా! వీరే వామనశాస్త్రిగారు. నాకు మిక్కిలి ప్రియమిత్రులు. వీరి విషయమై నే నిదివఱకే నీకు చెప్పుచు వచ్చితిని.

విజయ.—శాస్త్రిగారూ! నమస్కారములు. మీయుపకారము చెప్ప జాలను. నాకొఱకు మీరు పడినకష్టము మిక్కిలియని చెప్ప నలవికాదు. నాజీవితకాల మంతయును మీకు కృతజ్ఞుడనై యుండెదను.

వామన.—దీర్ఘాయుష్మానస్తు. నే నేమిచేసి యేమి ప్రయోజనము! నా ప్రయత్నము లన్నియు నిరర్థకములయ్యెను. సుందరిని విడుచుకొని శ్రీరంగపట్టణమునకు పోయియున్నాడు. ఏమి చేయవలయును?

అణ్ణోజీ.—నీ వేమియు యోచన చేయకుము. నీ ప్రయత్నములు నిరర్థకములు కాలేదు. నా ప్రయోజనమైన విధమున నా పెద్దతండ్రి మనుష్యుల ప్రక్కనున్నవారికి మాటాడింపఁగోరి పోగా వారు శ్రీరంగపట్టణమునకు పోయినారని తెలియవచ్చినది. వీరి తండ్రియు సుందరియు గ్రామమున లేరని తెలిసెను. సుందరిరాజుగారి నేమైనను చేయుటకు కాలము నాకిప్పుడు లేదు. కనుక నాకు నమ్మకమైన వారి కట్టడి చేసితిని. వారితో నాలుగు దినములు గడచిన పిదప [illegible] తిని. ఇప్పుడు పోయి మఱల విచారింప వారందఱు మఱల శ్రీరంగపట్టణమునకే పంపఁబడినారని తెలిసెను. కొంతకాలము వారందఱు రాలేరు. కావున యోచన కలదు.

వామన.—అట్లయిన మిగుల మేలాయెను. మంచికార్యము చేసితివి. ఇంకను కాలము వ్యర్థముగా యుండక మిక్కిలి ప్రయాస నొందెదను. సుందరిగా రెక్కడ? అతనికి తెలియునా?

అణ్ణోజీ.—వారికి తెలిసియుండదు. ఇదివఱకు వారు రాలేదు. శ్రీఘ్రముగ వచ్చెదరని చెప్పియుండెను. బహుశః సిద్ధ మగుచుండవలయును. నేను మేల్కొంటిని.

వామన.—అట్లు చేయుము. నేను ఇదిగో పోయి స్నానసంధ్యలు తీర్చుకొని వచ్చెదను.

(నిష్క్రమించును)

విజయ.—అణ్ణోజీ! ఇత డెంత పరోపకారి! మంచి విద్వాంసుడు. కలకాలము మన్నాఁడు. ఇతఁడింతె చేయకయుండిన నెంత యనర్థము జరుగుచుండెను! పాపము; మాకొఱ కెంతశ్రమ పడినాఁడు! ఇతని యుపకార మెట్లు తీర్చవలెను! ఇంక నీ యుపకారము నెంతని కొనియాడవలయును! అశ్రద్ధ వహించక నీవు

కొంత జాగ్రత్త పుచ్చుకొని యిప్పు డింత చేయకుండిన నా జీవితము నిరర్థక మగుచుండెను. మా సుందరి నాకు లభించుచుండలేదు. మీ కందఱకిని కృతజ్ఞుడనై యుండెదను.

ఆహ్లాద.— స్నేహ మున్నచోట నింత స్తోత్రము చేయవలయునా? అందులో నీ కార్యము లోకోపకారము కదా! నీ వింత యడుగుకొనవలయునా? నేను వినుటలో సుందరి నిన్నెల్లప్పుడును తలంచుచుండెనట. ముఖ్యముగ మా సుగుణవతి గుణసంపద చూచి దైవ మామెకు మేలు కలుగఁజేసెను. మాచేత నేమి యున్నది?

విజయ.— ఇందు నాయపరాధములు విశేషముగ నున్నవి. దాని దృఢమానసము నెంత కొనియాడినను తీరదు. అంతేయుగ ఓమ్మట మాట్లాడవచ్చును. నేను కొంచెము వడిపై ప్రసవ పోయివచ్చెదను. నీవు సుందరరాజు ఇంటిలో నుండుము. నేనును నప్పటికివచ్చెదను. అందఱును చేరి సుందరి మొదలగువారు వచ్చునంతలో రైలు స్టేషనుకు పోవ్వవలెను. అందఱిని చూడవలయును. అందు మా సుందరిని చూచుటకు నామానస ముత్సుకమై యున్నది. ఇక దీక్షితుని, శ్రీమంతుని చూచియే తీరవలయును గదా!

ఆహ్లాద.— అట్లే చేయుము. అంతలో నేను సుందరరాజును లేపి అందు కాచుకొని యుందును.

(నిష్క్ర॥)

శ్రీ

సుందరీ విజయము.

—:○:—

ప్రథమాంకము - ద్వితీయరంగము.

సుందరరావు గృహము

ప్రవేశము - అజ్ఞోజి.

(అనుబంధము 3)

అజ్ఞోజి.— ఏమాశ్చర్య మిది! సుందరరావు ఇంటికి రాలేదు. రాత్రి యింటిలో పరుండలేదట. ఇంకను రాలేదట. వారి యునికెంతయు తెలియ చెప్పువారే లేరు. మంజరిని చూచి మాటాడుచున్న నన్ను చూచినప్పుడే లోపలికి పరుగెత్తి పోవును. అప్పుడే యెంత నెరిగినది! నాకన్ప్రారంభము, కావున కిన్క పోయిన జేసవిశాలములలో గచ్చియున్న ప్రేమ ముద్ర కావున నా కప్పుడెల్ల చేయుచుండెను. నేను చెప్పకయుండ నెంతయో యుత్సాహముతో వినుచుండెను. ఇంతసామర్థ్యము నేయుచుండెను? ప్రకృతము నను గాంచినను నమ్రతను లజ్జాభారమున వాలు చూపుల నామెడ కటాక్షసాయక సంపదల గావించుచున్నది; గాని నేడు యథార్థోష్మ విభాగరేఖ వోయన నొక్కయమానమైన మడుపువడుచున్నది. అహా! ఇది యెంతయు స్త్రీజనసామాన్య మగు ధర్మము. ఇదియే యువజనమనోల్లాసకరం బంధకీవాగురము. ఇయ్యదియే మదనసామ్రాజ్యసార వైభవము. (ప్రవేశము మంజరి ఫలాహారపానీయములతో; వానిని అజ్ఞోజియెదుట బల్లపై నుంచి పోవంబోవ అజ్ఞోజి కరగ్రహణము సలిపి) మంజరీ. ప్రేయసీ. కోపమా? దయ శ్రీయా వచనసుధారస బిందుసందోహముల నా డెందమును వానందము కలుగ జేయవేల? ఏల తోకకీన దరస్మిత చంద్రికల నా యెదతాపమార్చ కొరకింపవు?

మంజరి.— విడువుము. నా చెయి విడువుడు. నేఁబోవలయు అని తప్పించుకొని పోవ యత్నించును. అజ్ఞోజి విడువక)

అణ్ణోజీ.—మృగశావనయనా! నిను వదలుచుట కా నే నింతదూర మేతెంచుట? ఏదీ నీ హాస్యవ్యసనమున నా కానందముం గలిగింపుము. నీవును ఈ పానీయముం గైకొన్నచో నేను గైకొనెదను. లేనిచో గైకొనను. సుందరీ! నీ సోదరుఁడు సుందరరావెక్కడ?

మంజరి.—ఇప్పుడైన కూర్చుండి అయ్యా! నా సోదరుఁడు సుందరరావు ఇక్కడ లేఁడు. నిన్న రాత్రియే గ్రామాంతరమునకు పోయియున్నాఁడు.

అణ్ణోజీ.—నీ హాస్యోక్తు లిఁక చాలును. నిక్కముగా వచింపుము.

మంజరి.—నిజముగా నూరికి పోయియున్నాఁడు.

అణ్ణోజీ.—అట్లైనా! ఏయూరికి? నాతో నేల చెప్పలేదు?

మంజరి.—మీరు రేరాత్రి యిచ్చటికి రాకపోతిరి. కావున మీతో వచించుట కవకాశము లేకపోయెను. మైసూరికి శ్రీమంతుల వెంట పోయియున్నాఁడు. తమతో నీ సంగతి చెప్పు మనెను.

అణ్ణోజీ.—నీ బూటకములు హాస్యకరములైనను వీనులకు విం దొనర్చుచున్నవి. ఇంత కృపారసము నాపై యుదయించిన చాలును.

మంజరి.—స్వామీ! హాస్యమని యెంచరాదు. నిన్న లగ్నమూహూర్తమైన వెంటనే మా సుందరి మిక్కిలి వ్యసనముతో నుండెను. ఆ సమయమున నానందభట్టు రహస్యముగా తన భార్యతో సుందరిని శ్రీమంతుల వెంట నెవ్వరికి తెలియకుండ పంపవలయునని చెప్పుచుండుటను సుందరి వినెను. మఱియు దీక్షితులతో కూడ సుందరిని తోడ్కొని ప్రక్కనున్న యూరికి దేవతాదర్శన మను నెపమున శ్రీమంతులు పోవుటయు మా సుందరి విన్నది. అనియంతయు నాతో చెప్పెను. నేను మా సోదరునితో చెప్ప నతఁడు సుందరిని భోజనమునకు మా యింటికి పిలిచి యా రాత్రి మా యింట నుంచుకొనెను. అంతలో శ్రీమంతులవారి మోటారు బండి వచ్చి నిలిచెను. మా సుందరిని దేవతాదర్శనమునకు పోవలయునని పిలువ వచ్చిరి. మా యగ్రజుఁడు సుందరరావు సుందరి చీర కట్టుకొని, సుందరి వేషము వేసికొని వారివెంట పోయెను. సుందరి శోకాక్రాంతచిత్తయగుచు నా రాత్రి యంతయు నిదురింపక యుండెను. నే నెంతయో యూరడించితిని; ఫలము లేకపోయెను. ఆకల కొంచెము నిద్రించెను. మేలుకొన్న పిదప ఇక్కడికి రావచ్చును.

అణ్ణోజీ.—అట్లైనా మంచియుక్తి చేసినాఁడు. అచ్చట ని వినోదనాటకము మిక్కిలి చమత్కారముగ జరుగును. నేను నిన్న నామిత్రు నింట భుజింపవెళ్ళి మా పెద్ద

అంతటి శ్రీమంతుల్గాం మోసముచేయ గాలెను. వారందఱు సుందరితో మైసూరు పోయినా రని దిట్టితోడనే నాకు పెక్కులి కోప ముదయించెను. తోడనే పోలీసుస్టేషనుకుపోయి అపవాదము మోపితిని. పోలీసువాడు జోలాక్ వేటకు అంతటి విచ్చి శ్రీమంతుడు మొదలగువారిని మరల తంజావూరికి పంపుడని యచ్చటి పోలీసువారికి తెలిపెను. నేను మరియొకపరి విజయుండీ యూరికి వచ్చెను. మేమిరువురము మరల పోలీసువారిని విచారింప, జోలాక్ నేనుండి శ్రీమంతుడు మొదలగువారిని మరల తంజావూరికి పంపవలెనని యచ్చటి పోలీసువారు తంతియిచ్చినారని తెలిపిరి. కావున వారందఱు రేపుడు బండికి రాగలరు.

మంజరి.—అయిన పెక్కులి మేలయ్యె. విజయుడువచ్చెనా? ఇంక సుందరి ప్రాణములు నిలిచినవి. అతనినేల యిక్కడికి పిలుచుకొని రాకపోయితివి?

అణ్ణోజి.—అతడు నిమిత్తము పట్నము పోయియున్నాడు. ఇంతలోనె వచ్చును. అయిన నేనొక్క హాస్యముచేసితిని. ఏమన్న: నేను పోలీసువారికి తెలిపి శ్రీమంతుల విచ్చుటకై రప్పించుచున్నాను. నేనట్లుచేయక యుండిన వారందఱు మైసూరు చేరి మన సుందరీ రాజా వినోదబాలకముల నిర్విఘ్నులై పోవుచుండిరి. ఇప్పుడు సుందరీవిజయుల వివాహము జరిగిపోవుచుండెను. సువర్ణవస్త్రములుకూడ సిద్ధముగా నుండెను. ఇప్పుడిదో వారందఱు వచ్చిన వార్త నెట్లు జరుగగలదో తెలియదు.

మంజరి.—ఏమియు జరుగదు; కాని మనసుందరి మరల లగ్నము చేసికొనవచ్చునా? తెలుగు బ్రాహ్మణులలో మంగళసూత్రము కట్టినపిదప మరల లగ్నమా?

అణ్ణోజి.—సప్తపది యింకను ముగియలేదు. కావున శ్రీమంతుల లగ్నము జరిగినట్లెన్నవలయును. కావున మరల లగ్నము చేసికొనవచ్చును.

మంజరి.— అట్లయిన మాసుందరి ధన్యురాలు. పోయి పిలుచుకొనివచ్చెద (అని పోవబోవ).

అణ్ణోజి.—మనసార వచించిన మగనినే కన్యయుద్వాహ మాడవలయును. కావున మనము ... (అని కౌగిటబట్టుకొనును. మంజరి విడిపించుకొని లోన పరుగెత్తి పోవును.)

అణ్ణోజి.—కాంతలకు కాంతావలోకనమున నెంతయో సిగ్గు కలుగును. కానియిప్పుడు సుందరిని రానిమ్ము: దాని యెదుటనే మంజరీ పాణిగ్రహణము నిర్ధరించెద.

సుందరరాజు మంచి యుక్తి చేసినాఁడు. నాకు మంచి పెద్దమ్మ దొరకెను. అతఁడు వచ్చిన వెంటనే పెద్దమ్మయని పిలిచెదను.

(ప్రవేశము: మంజరి సత్వరముగ)

మంజరి.— సుందరి కానఁగాలేదు. ఏమో ప్రమాదము జరిగి యుండవచ్చును. ఆమె రాత్రియంతయు తన ప్రాణములపై కడువిసిగి యుండెను. ఎందు వెదకినను గానకున్నది. కొందఱు నదిపై పునకుఁ బోయె నని చెప్పుచున్నారు. నేను పోయి వారియింట చూచెదను. నీవు నదిపై పునకు పోయి చూడుఁడు.

(నిష్క్రాన్తి)

ఆస్తోజీ.— అహా. ఇది యేమో ప్రమాద మని తోఁచుచున్నది. నేను పోయి నదిపై ప్ర చూచెదను. స్త్రీ మానస మతిచంచలము. అతి సాహసము. విజయుఁడుకూడ నదిపై పునకే పోయియున్నాఁడు. సుందరరాజు వార్త చెప్పి సుందరిని వెదకి వచ్చెదను. (నిష్క్ర.)

శ్రీ

సంపద్విజయము.

—:౦:—

సప్తమాంకము - తృతీయరంగము.

కాశీనగరీతీరము.

(ప్రవేశము: విజయుఁడు.)

విజయ.— ప్రపంచమున స్థిరమానమైన వస్తు వెద్దియు లేదు. మిత్రులుగాని బంధువు లెన్నటికిని కారు. బంధుత్వము ద్రవ్యమున్నంతవఱకే.

సీ. బహుళశోకతమిస్రవారంబు నణఁచ నెట్టి
హేతువౌఁగా నీరజాప్తహితుండు గలఁడె
ప్రబలకష్టవిశేష వనపఙ్క్తి దహియింపఁ
జతకాఁడె ప్రజ్వలద్ధుతవహుండు
పేదవ్రతాంకురనిచయంబు పొదమింపఁ
జలదకాఁడె నిర్మలకేతకరుండు
భవ్యమానసజాత నవ్యేష్టసంసిద్ధి
వెయ్యాఁకాఁడె కల్పకవృక్షసముఁడు
ఆ. వె. వివిధ సుగుణచయపవిత్రుండు మిత్రుండు
మోదకార్యజాలముఖుఁడు సఖుఁడు
మోహజఙ్ఘ్రదజాలమహాఘాసి సహవాసి
అహితవిహితప్రహతిహేతుఁడు హితుండు.

ద్రవ్యమువలనే చిన్నదమ్ములకు, పితృసోదరులకు, మామ యిల్లుండ్రకు, తండ్రికొడుకులకు ప్రేమ యెక్కువయగుచుండును. ఆ విత్తము పోకవమాఁదు నా యొక్కరుఁడును రాఁడు.

మ. సిరిచెల్వారెడు వేళ నన్న యనుచున్ శైలేంద్ర మేమంచు సో
దరు లంచున్ బినతండ్రు లంచు మనబాంధవ్యంబు కల్పించి వ
త్తురు చుట్టంబులు సంపదల్ తొలఁగ బ్రాత్యుం డంచు దూరస్థులౌ
దురు ద్రవ్యంబె సమస్తకారణము సత్యంబాహా యీభూమిలోన్.

లోకమున దనతృష్ణాపీడితమానసు లెట్టి యకార్యములైనను చేయుదురు. ఎట్టి బంధుత్వమును దాని కడ్డమురాదు. ఎంతప్రేమ యుండిన నేమి? ఎంత కరుణ యుండిన నేమి? ఎంత నిరపరాధులైన నేమి? ద్రవ్యలాభ మొదవినచో వారి నందఱిని హింసింతురు. లోకాపవాదభూతము నైనను తిరస్కరింతురు. మహోన్నతవంశపరిపాటి నైనను పాటింపరు. నీచుల నొండె, హీనుల నొండె, స్త్రీల నొండె యాశ్రయించి ధనము నార్జింతురు. ధనమద మొకటి కలిగిన నెట్టి గౌరవపదమునం దున్నవారి నైనను నుపేక్షింతురు. విశ్వాసఘాతుకత్వ, స్త్రీహత్యా,శిశుహత్యాది దోషములన్నియు ధనాపేక్షవల ననే కదా జరుగుచున్నవి? కావుననే యీ యానందభట్టు ధనలోభపాశ పరిబద్ధహృదయుఁ డగుటచేతనే తన కన్నబిడ్డను వృద్ధుఁ డనక, కురూపి యనక, శ్రీమంతున కీయ పాల్పడెను. ధనతృష్ణచేతనే తన పుత్రికావాత్సల్యమును తెగనఱికెను. ఈ ధనాగమాపేక్షచేతనే స్వతనయాసుఖమును మొదలంట నున్మూలింప యత్నించెను. ఈ విత్తలోభమువలననే తన యాత్మజాత కకాల పరివర్తమాన వైధవ్య మహాదుఃఖమును పరకఁగొనఁ డయ్యెను. అహా! ఈ నీచధన మెంత పనినైన చేయించును కదా!

సీ. కులనీతిధర్మంబు తొలఁగి నీచుల సేవ
సలుపు శెల్లను నీదువలనఁ గాదె
అన్నలఁ దండ్రుల ననుజుల ద్వేషించి
బలుపాపు లౌట నీవలనఁ గాదె
నమ్మినయాప్తుల నెమ్మది వంచించి
ఖలద్రోహు లౌట నీవలనఁ గాదె
పాపంపుగతి పసిపాపల ముసలికి
బలి యిత్తు రకట నీవలనఁ గాదె

సీ. బలము, కీర్తియు, గుణము లీవలనఁ గాదె
పరఁగు సజ్జనసన్మార్గ బాధకంబు
దుష్టమానసకలుషసంవర్ధనంబు.
పాపిజనవాదనంబు మోహకరదనంబు.

నా మిత్రులు మాత్రము దీని కత్యంతరము కలిగింపరైరో యెంత యాశ్చర్య మగుచుండెను! నా బాల్యము నుండి యే కాంత వదనచంద్రికయును మది యందు స్మరించుచు కాలము గడుపుచుంటినో, ఏ రామామణి మందహాస చంద్రికలు నా దుఃఖతిమిరంబును బాఱఁద్రోలుచుండెనో, ఏ సుందరయాన మంద మందాక్ష విలసిత ప్రియసంభాషణంబులఁ దలంచి యిహలోకమునే మఱచుచుంటినో, ఏ సుందరాంగి సానురాగ కటాక్ష ప్రసర మాలికా సందో హంబులు నా మానసకమలమున ప్రతిఫలించుటచేత ఇంద్రపదవి నైన తిర స్కరించుచుంటినో, ఏ కేశాంతకాంత సమ్మోహన సంపదా సామ్రాజ్య సంతో షమును దలంచి నా జన్మమును సార్థకపఱుప యత్నించియుంటినో, అట్టి సుంద రాంగి, నా ముద్దుపెంపు చిలుక, నా మోహంపు బంతి, నా ప్రేమంపు పాంచ, నా సుందరి నాకు లభించుచుండలేదు గదా! హా! ఆ సుందరి సౌందర్య మహిమయందు మాత్రమే కాక సుగుణసంపదయందును నద్వితీయకదా! అట్టి భామ నాకు ద్వితీయగా లభించినందులకు నేనెంతయు సంస్తవనీయుఁడ. తలిదండ్రు లెంత వజ్ర వస్త్ర భూషణ సంపత్పరంపరల నాశ చూపినను తృణంబుఁబోలె తిరస్కరించి, ఆత్మబంధువు లెంత బోధించినను త్యజించి, ఆత్మసుఖపరంపరల నావలఁద్రోలి, పితరుల నిర్బంధమహాదుఃఖమును సహించి, నన్నే దైవముగా, నన్నే పెన్నిధానముగాఁ దలంచి నన్నే వరించెఁగా! భళిరే! ఇట్టి ధీరమానసకామినీమణులు భూలోకమున నుండువఱకు బాలమాతకు నావంతైన వంత కలుగదు. ఇందు నే నపరాధిని.

సీ. ఆశైశవంబుగ నమలానురాగ యై
యేనాఁటి చెలువాఁడ మానసమున
బాలయై దేహార్ధ వాగ్దాన సత్కీర్తి
మహిమ చెన్నారెడు మందయాన
ధీరయై యేనాఁటి దివ్యభోగవిభూష
ణావళి నిరసించె నాఁగవేణి

నినవైన ప్రేమామ యేరానుండిరి నెంచ
ననము మానసవీధి నబ్జనయన
గీ. అట్టి శుకవాణి, పికవాణి యబ్జపాణి
దివ్యగుణధామ వరరామ దివ్యభామ
మామసుందరి సౌందర్యమహిమవిజిత
మారసుందరి యెన్నఁడి మాన దహహా.

ఆహా! వేళయాయెః శ్రీమదాదులు వచ్చు వేళ యాయెను. రైల్వేస్టేషను కేఁగవలయును. వారి సందడిని గాంచవలయును. వారి సందడి యేల? నా సుందరిని గాంచవలయుఁగదా? మది దన్వత గాంచవలయుఁగదా? నేను నా సుందరిని గాంచి చాలాప్రొద్దు మాఁడు సంవత్సరంబులయ్యె. చిరకాలప్రోషిత మదీయ నేత్రములకు నేఁడు పండువు నవచ్చెడు. అయిన నన్ను గుఱుతించునో గుఱుతింపదో తెలియదు. నా శిరఃప్రకారమును, నా వేషంబును, పాశ్చాత్యదేశవాసాచారంబును ననుకరించుచున్నవి కదా? అట్టి నన్నుఁ జూచి గుఱుతింపదు. దాఁచెదఁ గాక. పోయి వచ్చెద. (అని ప్రక్కనున్న సుందరి నదిపై ప్రనకు పోవును).

(ప్రవేశము : సుందరి)

(అనుబంధము. 32)

సుందరి.—ఆహా! లోకానుభవమున మరణము మహాభయంకరమని యెంచియుంటిని; కాని యిప్పుడు నాకీ మరణమే పరమసుఖకర మనిపించుచున్నది. ఓ మరణమా! నా తలిదండ్రులు నిర్దయ మాపిరి. బంధువులు తిరస్కరించిరి. స్వజాతీయ బ్రాహ్మణనికరములు నన్ను చండాలినిగా చూడ సమకట్టిరి. వేయేల? లోకమంతయు నన్ను పరమ హేయురాలినిగ భావించెను. ఇఁక నీవైనను నన్నుఁ గనికరించి నా కించుకయైన తాప మొదవకుండ అన్నితాపములు కళవళం నీ సన్నిధికిఁ జేర్కొమ్ము. నీవు ఘోరదారిద్ర్యబాధితు లగువారికిని, దుర్భరఋణపరిపీడితు లగువారికిని, దుస్తరరోగపీడితు లగువారికిని, తత్కాల సంజాత మానహానినిశ్చిత ప్రాణావసానులగువారికిని, భర్తృనికేతనస్థశ్వశ్రూదేవరాదిజన పరమబాధాపూరితపుత్రులై తమ పతులు సైతము తమ్ము దూరీకరింప ప్రపంచ నిస్పృహులైన బాలాజనులకును, సమస్తజీవకోటికిని, దుఃఖము హరించు శక్తి కలిగి యెలంగు పరమబంధువవు.

సీ. సకలసామ్రాజ్యసంపదలు లక్ష్మి కనకేల
నన్నుల సేవించు నట్టి నీవె
పరమాద్భుతంబైన ప్రాసాదశిఖరాల
హంసతూలికల శయించు నీవె
నానాప్రకారవిచిత్ర నవరత్నసామ్రాజ్య
భోగంబులను గాంచినట్టి నీవె
ఉత్తమమగు పుణ్యపతివ్రతల లోనను
మాన్యతఁ గని మెచ్చు నట్టి నీవె

గీ. పొందెదవటె కూలికత్తెయై నేడు నీవె
మమ్ము నేఁటికి నిట్టి దైన్యంబు నీవె
సకలజనలోకదూషణ సహనమైతి
పరజనసేవ దాస్యవృత్తిని జేసి.

కావున నిన్ను నమ్మి నన్ను నిర్భాగ్యునకు నమ్ముడుపడి నీపాదములను నన్ను విడువకుము. ఆహా! మదీయజనకుని పరమప్రేమాస్పదమగు నా చిన్నినిట్టిగువని యొకనాఁడైనను దలంపరుగదా! మరుఁగాంచిన ప్రతిష్ఠయై కష్టపడుచు, పతిసామ్రాజ్యభోగముల నన్ను పరమభాగ్యశాలిని యనియు, నిరుపమసౌందర్యవతి యనియు కళ్యాణించిన నాఁడు ఒక్కరుండైనను నేఁ డిట్లు దుర్భరదుఃఖాక్రాంతయై, పరపురుషాధీనయై, దుస్సహశోకసంతప్తయై కష్టపడుచుండఁ జూచి పలుకరింపరు కదా! అయ్యో! మదీయజీవన మింక నెందులకు? కన్నకొడుకునైన మనుమసందునా కన్నాశ కలదయ్యె. ఉద్యోగహీనుఁడైన నా యాతఁడు ఏమి పెంపఁజాలని దాసుఁడైతి. భూమికి భారభూతనైతి. తల్లిదండ్రులు నన్ను విక్రయించుటచే వారిదానఁ గాకపోయితిని. సమస్తోత్తమావనశకటముల నవరత్నించిన శ్రీమంతుల ఋణమూఁ దరింపనిదాననైతి. తల్లిదండ్రుల త్యజించితిని. ఆత్మీయుల నావలఁ దోలితిని. కేవలము ప్రాణనాయకుని విజయునిసౌఖ్యమూల త్యజించితిని. అండఁజికిని కానిదాననైతిని. కావున నాకు మరణమే కదా ముఖ్యబంధువు? నా కొఱకై, యమనాయకుని కొఱకై, లోకనింద్య నగుదానికొఱకై, యెంతయో కష్టించిన నా మనశ్శాస్త్రికిని, నా కోదరునకును, నే నేమి యుపకృతి చేయుదును? ముందుజన్మమున నైన తీర్పఁగలను. దైవము

సాక్షిగా నిక్కెదను. అక్కటకటా! నేను మృతినొందిన వెంటనే నా జననీ జనకులు నాకొఱకై పరితపింతురు. నాసోదరుఁడు నన్నుఁ గానక యెంతయో శోకము మునిఁగిన క్లేశించును. వారి నూఱడించువా రెవరు? మదీయజననీగర్భ దుఃఖమును మాన్పువా రెవరు? ఆహా! నేఁటికి నాకీ ప్రపంచము లేదయ్యెఁ గదా? అభిమానమా! మదీయ జీవనాధారమా! నను వీడి చనుము. పంచ ప్రాణములారా! ఇఁక మీకును నాకును సంబంధము వీడినది. ఘనపిశాచబాధిత లోకకదంబమా! నన్నొక దృష్టాంతముగఁ గొని ధనతృష్ణను వదలి మీమీ పుత్రికలను విక్రయింపకుఁడు.

ఆహా! అం దెవ్వరో వచ్చుచున్నారు నాకడకే వచ్చుచున్నారు. కావునఁ గొంచెము నిలిచి నాయుద్యమమును నెఱవేర్చెద. (నిష్క్ర-)

(ప్రవేశము: వామనుఁడు.)

వామన.—అబ్బ! ఈ జనులెక్కడఁ జూచినను అసహ్యము చేసినారు. ఇంచుక దూర మేఁగఁగూడదా? జాగ్రత్తగా స్నానసంధ్యావందనములఁ దీర్చికొని శ్రీమఠా దుల చూచుట కేఁగెదను. మొదట ఆ దీక్షితుని మోముచూడవలయును. మంచి సమయముననే విజయుఁడు వచ్చెను. ఆహా! ఏమది? అం దెవ్వరో బాలికయొక్కతె కనిపించుచున్నది? ఇంత యుషఃకాలముననే స్నానమున కొంటరిగ వచ్చినది? అందు స్నానమున కనుకూలప్రదేశ ముండవచ్చును. కావున నేను నందేపోయెదను. (నిష్క్ర-)

(ప్రవేశము: విజయుఁడు)

విజయ:—ఆహా! తన నిరుపమాన శీతల నిర్మలజలప్రవాహముతోడ నెంతయు మనోహరమూర్తియై యీ కావేరీనది యెంత రాజిల్లుచున్నది! ఏతాదృశ కావేరీ పరమపూతజలంబుల నవగాహన మొనర్చి యెన్నిదినము లయ్యె! ఎన్నియో దేశములఁ గాంచితిని గాని మాతృదేశసమాగమసంతోష మనుభవింపనైతి. స్వదేశాభిమాన మెంతో సంస్తవనీయము!

ఉ. దేశము లెల్లఁ గాంచితి సుదీప్తపురంబులఁ గాంచినాఁడ నే
వాసిగ నాంగ్లదేశమున భాసుర లండను పత్తనంబునన్
వాసము చేసినాఁడ నిటు వచ్చిన తంజపురంబు చూడఁగా
మీసర నంతసంబొదవె మేదిని జన్మపురంబు సౌఖ్య మే
దేశమునందు లేదహహ దేవుఁడెఱుంగు నదేమి చిత్రమో!

అహా, అక్కడేమి. [illegible] మెఱుపు మొగ్గలవలె [illegible]; [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible].

(ప్రవేశము: సుందరి [illegible] [illegible] పట్టి)

సుందరి.—దైవమా! ఎంతకాలా [illegible] [illegible] నా [illegible] నాకైనఁ [illegible] నారాయణా! [illegible] [illegible] ముంచకుము.

(ప్రవేశము; విజయుండు, ఆమె వెనుక నిలుచుండి ఆమెను [illegible] వినుచుండును.

సుందరి.—పరాత్పరా! పరమపురుషా! నా జననీజనకులును, నా సోదరుడును, నా సోదరి [illegible], మద్విరహదుఃఖమున పరితపించుచుండిరి వారి [illegible] [illegible]. నా సోదరుఁ డగు సుందరరాజ[illegible], [illegible] [illegible] వాసుదేవశాస్త్రికిని పరమపదము నిచ్చి కాపాడుము. దేవా! ఈ జన్మమున నే నేమి పాపములఁ జేసియుంటినో వానిని క్షమించి నన్ను నిరాయాసముగ నీ చరణకమలముల చెంతకుఁ గొనిపొమ్ము. [illegible], నన్ను నీయందు చేర్చుకొని నాకు నిత్యసౌఖ్యము నొసంగుము. విజయా, నా ప్రేమంపు విజయా! నీతోఁ గలయు [illegible], ప్రేమయు [illegible] [illegible] భాగ్యము నాకు కలుగదయ్యె. నీ దివ్యమంగళమూర్తి [illegible] ఈ జన్మమున నాకు ప్రాప్తి లేదయ్యెఁగా! ఆనాఁడు నీవు [illegible] వెడలునపుడు "సుందరీ!" యని యమృతంపు తేటలైన నీ మాటలే కడ యాయెఁగదా! ప్రేమపరిపూర్ణసుఖసూచకంబులగు నీ నయనకటాక్షములు [illegible] [illegible] కడసారి యాయెఁగా! సర్వావస్థలయందును, సర్వకాలములయందును, నిన్నే దైవముగఁ బూజించుచు, నిన్నే పరమదైవముగా నెన్నుచు ప్రాణములఁ బాయుచున్నదానను. దేవాదిదేవా, [illegible]! నా కీ జన్మమున నా విజయుని పతిగా చేయఁజాలక పోయినను, మఱు జన్మమునందైనను నా పతిగాఁ జేయుము. అతనికి నిత్యకల్యాణము నిచ్చి కాపాడుము. (అని నదియందు పడఁబోవ విజయుఁడు పట్టుకొనును)

విజయ.—రాఁబోవు జన్మమున నేల? ఈ జన్మముననే లభింపఁగలవు.

(ప్రవేశము; వామనుఁడు)

వామన.—సుముహూర్తః సావధానా...

సుందరి.—ఎవరు వీరు? నన్ను విడువుఁడా; దయచేసి నను విడువుఁడు. మీకు నమస్కరింతును.

విజయ.—సుందరీ! నీ ప్రియుఁడగు విజయుని నింతలోనే మఱచితివా?

సుందరి.—హా విజయా! నా ప్రియవిజయా! (మూర్ఛిల్లును

విజయ.—అయ్యో! ఇం కేమి చేయుదును? ఈ తరుణి మూర్ఛిల్లెనే.

వామన.—నీ వేమియు భయపడకుము. (సుందరిని పరుండఁబెట్టి ముఖముపై నీళ్లు చల్లుచుండును)

(ప్రవేశము - అణ్ణాజీ; ఆనందభట్టు; సోనాబాయి; మంజరి)

సోనా.—కుమారీ! సుందరీ! హా! నా సుకుమారీ! (అని కౌఁగిలించును. ఆనందభట్టును మంజరియు సుందరిని చేరి పిలపింతురు)

వామన.—మీరు భయపడకుఁడు. ఈబిడ ప్రేమాధిక్యమువలన మూర్ఛిల్లియున్నది.

సుందరి (కన్నులు తెఱచి అందఱిని చూచి) జననీ! నీ వెప్పుడు వచ్చితివి?

సోనా.—అమ్మాయీ! ఇపుడే వచ్చితిని. అందఱును వచ్చియున్నారు చూడుము.

ఆనంద.—సీ. తనయరో మాపాలిదైవంబ నిన్నిటు
చూపె నీదినము బల్మదినమమ్మ
కన్నతండ్రులమయ్యు కఠినులమై నిన్నింత
బాధించితిమి తప్పు మఱవవమ్మ
విత్తాశచే నిన్ను వెతలఁబెట్టిన నన్ను
తండ్రి కాఁడని యాత్మఁ దలఁపవమ్మ
లోకవిఖ్యాతమై నీకీర్తిచంద్రిక
సాధ్వీభావంబును చాటెనమ్మ
గీ. చెలువ! నీవిజయుం డిటఁ జేరెనమ్మ
కరుణాదృష్టుల మ మ్మింత గాంచవమ్మ
నినువలన మా కుల మిటు నిలిచెనమ్మ
అమ్మరో! మమ్ము నందఱ నరయుమమ్మ.

[illegible]

[illegible]

సుందరరాజు.—[illegible]

వామన.—ఆ దీక్షితుడు [illegible] కార్యము నిర్వర్తింతము.

సుందరరాజు.—[illegible]

'అందఱు నిష్క్రమింతురు'

శ్రీ

సుందరీ విజయము.

సప్తమాంకము - తురీయరంగము.

లగ్నమంటపము.

(ప్రత్యేక లగ్నమంటపవేదికపైన సుందరీ విజయులును మంజరీ అణ్ణోజీ లును పీటలపైన కూర్చుండియుందురు. ముత్తైదువలు, సోనాబాయి, ఆనంద భట్టు, వామనశాస్త్రి, సుందరరాజు, బ్రాహ్మణులు, కూర్చుండియుందురు.)

(శ్రీమంతుఁడు ముందటికివచ్చి)

శ్రీమం.— ఇందు చేరియున్న సమస్తవైదికగృహస్థమండలికిని నమస్కరించి చేయు విన్నపము. దైవకృపచేత నేను ధనవంతుఁడనై, భార్యాసుఖము లేకుండుటచేత ను, సంతానవిరహితుఁడగుటవలనను, ఇతరుల యుపదేశమువలనను, వార్ధక ములో వివాహము చేసికొన నిశ్చయించి మైసూరునందు రాజకీయనిర్బంధ ముం డుటవలన ఈ పురమున యుక్తవయోవతులగు కన్నియ లుందురని యెంచి, ఈ యూరికే తెంచి యుద్వాహముకూడ నిశ్చయించితిని. అటులనే యీ నగరము చేరితిని. ఇందు కామేశ్వరదీక్షితులు నాకు లభించిరి. వారి ప్రోత్సాహమే నన్నింతకు తెచ్చెను. వీటికన్నిటికి ననుకూలముగ, కలకత్తా దైవజ్ఞునిచే నాకు లభించిన మాసద్వాయఫలజాతకము నాకింతటిదురాశను కల్పించెను. అతఁ డిట్లు వ్రాసియుండెను.

"మారదేశే గమనం, శుభకార్యార్థం ద్రవ్యవ్యయః, ఉచ్చస్థానలాభః, నాందీస్థాపనయోగః, శనిద్వితీయే...గురుదృష్టిః పుత్రలాభః, కన్యాలాభః, పునర్గృహప్రవేశః. ఇతి ద్విమాసఫలం." ఇదియంతయు నాతఁడు వ్రాసినట్లే జరుగుచు వచ్చెను. అయిన మొదట పుత్రలాభ మనియు, పిదప కన్యా లాభమనియు వ్రాసియుండుటచే నది ప్రమాదజనిత మని యోచించితిని; కాని,

[illegible]

తే. జనులు బ్రాహ్మణకర్మఫలానుభవముగ
బాలవిధవలు దైవవిధులు తలచి లజ్జ
యడఁగఁబోలునె తత్త్వంబు నరయకుండి
శాస్త్ర మెన్నంగ తప్పని జ్యోతిషంబు?

ఇఁక నేనో సభాసదులారా వెలుచ్చితిని. అందఱకు నా నమస్కృతి
యును. నా వయస్సు అఱువదిరెండు వత్సరములు. నాయట్టి వృద్ధులెవ్వరికిని వివాహ
మాడరాదు. తుదకు నా వయస్సులోని సగము వయస్సువారును వివాహ
మాడరాదు. ముప్పదివత్సరముల వయసు మీఱినతరువాత వివాహ మాడు
టయే యనర్థకరము. ఇఁక నఱువది డెబ్బదివత్సరములవారు వివాహమాడుట
సర్వానర్థమని వేఱుచెప్ప నవసరములేదు కదా! శాస్త్రవిరోధకరమై, నరక
పాపప్రదమై, సర్వదోషప్రదమై యనేకజీవహింసాకరమై యున్న వృద్ధవివా
హ మెన్నటికిని, ఎవ్వరును నంగీకరింపరాదని నా విన్నపము. నేను చేసికొనఁ
బూనినందులకు తగుఫలము ననుభవించితిని. సకలద్రవ్యనాశనమును, సర్వజనాప
వాదమును, లోకనిందయు, సజ్జనబాధయు, నీచజనసేవయు, నానా అవస్థాభావ
నాదిదోషకారితయు నాకు లభించెను. నా ప్రయత్నములన్నియు విఫలము
లయ్యెను. ఈయనర్థపరంపరాసముద్రప్రవాటిని వారించి సుజ్ఞానామృతసంయో
జనము నకీవామనశాస్త్రిగారే కారణభూతులు. వారు నాకొఱకై, సంఘక్షేమ
ము కొఱకై, దేశక్షేమముకొఱకై, యెంతయో శ్రమించి, తుదకు నిప్పటికాలమున
లోకోపకారులకు సహజముగ లభించు కారాగృహమునైన చేరి, లోకహిత మొన
ర్చిరి. నేను వారియెడ మిక్కిలి యపరాధినైతిని. వారిని క్షమింప శరణుఁజొచ్చు
చున్నాఁడను. (అని వామనునకు నమస్కరించి ముత్యములహారము నొసఁగును)

ఆనందబట్టుకును, సుందరీబాయికిని, సోనుబాయికిని చేనొసంగినభూషణ వస్త్రములు వారికేఁ జెందఁదగినవియేకాని నాకుచేరఁదగినవికావు. ఆసుందరీబాయి దృఢమానసమువలనను, ఆమెపట్టుదలవలనను, నాకును, ననుఁబోలిన వృద్ధులకును, సుజ్ఞానము జనించినది. ఇదియే నాచరిత్రము. ఈసుందరీబాయి తాను మనసార వరించిన విజయుని నుద్వాహమాడి మా కందఱికిని పరమానందము నొసంగుఁగాత! ఇఁక వివాహము జరుగనిండు. సభాసదు లందఱును ఈ వధూవరుల నాశీర్వదించి మత్సమర్పిత చందనతాంబూలముల స్వీకరించి నన్ను కృతార్థునిగా జేయుదురని వేడువాఁడను. (ద్విపద)

బ్రాహ్మ.—గంగాసింధుసరస్వతి...సులగ్నా సావధాన.........సుముహూర్త స్సావధానా.........(అందఱు మంగళాక్షతలు వేయుదురు.)

సుందరి.—(విజయునికంఠమున మాలిక వేయును. సుందరియు నదేరీతి అక్షోజి కంఠమున మాలిక వేయును.)

(అనుబంధము. ౩౩౩)

మంగళము.

శ్రీ

శంకర విజయము.

[illegible]

శ్రీమంతు — విమలాంబు జనన గోవిందార్య పద
పదముల పూజించి నేర్చెంబు నిష్ఠ
నచ్చి సేవించి యమలతత్త్వము తన
వసరి సిద్ధులు గాంచి కలుగాక కలుగ
మన దేశమునందు మనిని నంతదాయ
శ్రవణాభ్యసము లేని తీవ్ర సౌఖ్యము వీడి
పలుకు సత్త్వము లేని నావలెల నాలి
చెలగు దర్శనము పోవ చెలిమి నీవె
ముసలికి నాపల మొదయాగశాస్త్ర
వెస నారిముఖమ్ము వెతలను నోర్చి
ధర్మిత్రుణ్ణ కలిగించె ధర్మంబు నయము
మనుని హామనమొంచె కలుషంబు నెంచె
ఆనందపట్టుకు నాకే కల్పించె
కానంగ నప్పుడు కాంచన పెల్లి
వారించె నాతని పలుమారు చెప్పి
నరితాత్ము లుండిన దోసంబు నుండి
దేశంబు నాశిల్లు దత్తి నాశిల్లు
వాషిసంతానంబు నాశిల్లుడగ శ్రీ

వామనుఁ గంటిరే వరగుణధాము
నేమని పొగడుదు మీమహామహుని
తనసుఖమును బాపె ధర్మంబు దాపె
తనదుఃఖమును నోర్చె తాల్మినిదార్చె
తనదేశక్షేమంబు తానె చేకూర్చె
మనినంతకాలంబు మన్ననఁ బాసె
కారాగృహముచేరె కలుషుల దూరె
వారించె వ్యాగవివాహంబు భువిని
ఎందఱుచెప్పి నేమియిచ్చినను
ముందుహేమప్రరాశి మొనయఁగూర్చినను
తృణలీల నెంచె సద్ధీరత్వ మెంచెఁ
ఘనమురాచారంబు గారించె నిట్టి
మహాపియులుండిన మనదేశమెల్ల
నహహా! యుచ్చస్థితి నందదె మిగుల?
ఆనందభట్టును నరయరే యింత
హీనధనాశచే ఇంత తాఁ జేసె
తనపుత్త్రియే యని తలఁపకపోయె
తనగర్భమే యని తలఁపకపోయె
మాంసవిక్రయ మని మది నెంచఁడాయె
పాంసులత్వము నింత భావింపఁడాయె
మఱిపుత్త్రిదోషంబు తోఁపకపోయె
మఱిపుత్త్రిశోకంబు తొలఁగకపోయె
పుత్త్రిక కోరకపోయిన నేమి
పుత్త్రి విధవయై పోయిన నేమి
పుత్త్రిక జన్మంబు పోయిన నేమి

[illegible]
[illegible]
[illegible] [illegible]
కంటికన్నైకి [illegible]
కంటికన్నైకి [illegible]
కన్నైకి [illegible] గలకన్నై [illegible]
కన్నైకి [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible]
[illegible] కాలంబు [illegible]
[illegible]
తెలివి [illegible] [illegible]
కలిమి శ్రీమంతునై [illegible]
[illegible] [illegible]
అనఘ [illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible] గాంచి
[illegible] చెడితి
వృద్ధుడు [illegible] [illegible] పట్టి
[illegible]
[illegible]
[illegible] చెడితి
[illegible]
[illegible]
[illegible] కలుగానికి [illegible]
[illegible]

[illegible]

[illegible]

కృష్ణదివ్యనామంబు [illegible]
కృష్ణదివ్యనామంబు [illegible]
కృష్ణదివ్యనామంబు [illegible]
కృష్ణదివ్యనామంబు [illegible]
[illegible]
